ముహూర్తం

శ్రీ హేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘమాసం, తిథి: బహుళ సప్తమి మ. 12.33 వరకు, అనంతరం అష్టమి; నక్షత్రం: స్వాతి మ. 3.48 వరకు, అనంతరం విశాఖ; అమృతకాలం: ఉ. 6.50 నుండి 8.30 వరకు; వర్జ్యం: రా. 9.53 నుండి 11.35 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.36 నుండి 12.24 వరకు; రాహుకాలం: మ. 12.00 నుండి 1.30 వరకు; యమగండం: ఉ. 7.30 నుండి 9.00 వరకు;

ఆంధ్రప్రభ

Estd 1938

www prabhanews com

Journalism first!

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం

KAPIL GROUP

Visit Us: www.kapilchits.com

38 Securing Your Future

కపిల్ చిట్స్

కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

sricharanamedia.com

సంపుటి:56 • సంచిక:297 • బుధవారం 7 ఫిబ్రవరి 2018 • హైదరాబాద్ * పేజీలు:12+4 • వెల: 5.00 • Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

రైల్వే బడ్జెట్‌లో



రూ.1813 కోట్లు కేటాయింపు

దండిగా నిధులు



దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్

కొత్త రైలు మార్గాల సర్వేకు కేంద్రం పచ్చజెండా

విద్యుదీకరణ వసతులకు బడ్జెట్‌లో పెద్దపీట

గతంతో పోల్చితే 5% నిధులు అధికంగా కేటాయింపు

- ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులకు విలువ
- రాష్ట్రంలో పలుచోట్ల రోడ్‌ఓవర్ బ్రిడ్జిలకు, రోడ్ అండర్ బ్రిడ్జిలకూ మోక్షం
- యాదాద్రికి ఎంఎంటీఎస్ పొడిగింపునకు నిధుల కేటాయింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రూ. 1729 కోట్లు కేటాయించగా, 2018 - 19 ఆర్థిక సంవత్సరంలో 5 శాతం పెంచి రూ. 1813 కోట్లను కేటాయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన అనేక కొత్త రైలు మార్గాల సర్వేకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. రైలు మార్గాల విస్తరణ, డబ్లింగ్, విద్యుదీకరణ, రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపర్చడంలో ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తులు బడ్జెట్ కేటాయింపులలో ప్రతిబింబించాయి. ప్రభుత్వం రైలు ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడంతో తెలంగాణలోని అనేక రోడ్ ఓవర్ బ్రిడ్జీలు, రోడ్ అండర్ బ్రిడ్జీలకు ఈ బడ్జెట్‌లో మోక్షం లభించింది. పటాన్‌చెరు - సంగారెడ్డి - జోగిపేట - మెదక్ కొత్త రైలు మార్గం సర్వేకు బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. అదే విధంగా నిజామాబాద్ - నిర్మల్ - అదిలాబాద్ రైలు మార్గం, మానకొండూరు - హుజూరాబాద్ - ఎల్కతుర్తి కొత్త రైలే మార్గం సర్వేకు కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఎంఎంటిఎస్‌ను యాదాద్రి వరకు పొడిగించడం, చర్లపల్లిలో శాటిలైట్ టెర్మినల్ ఏర్పాటుకు నిధులు కేటాయించింది. కాజీపేటలో వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు ➪ 9వ పేజీలో...

భారత్ అగ్నిని పరీక్షిస్తే

చైనా దాన్ని తిప్పికొట్టే క్షిపణిని పరీక్షించింది!

9లో



అగ్ని-1 క్షిపణి



చైనా విధ్వంసక క్షిపణి

ముంచుకొస్తున్న నీటి ముప్పు

వేగంగా పడిపోతున్న భూగర్భ జలాలు

ప్రమాదకర స్థాయిలో నీటి నిల్వలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎండాకాలం నీటి ముప్పు ముంచుకొస్తోంది. ఫిబ్రవరి ఆరంభంలోనే భూగర్భ జలాలు గణనీయంగా పడిపోవడం రానున్న దుర్భిక్షానికి ప్రతీకగా నిలుసక్తున్నాయి. రాష్ట్రంలో వేగంగా నీటి మట్టం గరిష్టస్థాయికి పడిపోతోంది. నీటి కష్టాలతో కరవు ఛాయలు ముదురుతున్నాయి. ఎండలు ముదరకముందే భూగర్భ జలాలు అధఃపాతాళానికి చేరడం కలవరం కలిగిస్తోంది. మండే ఎండలు తీవ్ర రూపం దాల్చకమునుపే భూగర్భ జలాలు అడుగుంటి రాష్ట్రం మొత్తం ➪ 10వ పేజీలో...

భారత్‌లో ప్రజల్లేని స్వామ్యం!



హక్కుల హననం

ప్రాభవాన్ని కోల్పోతున్న డెమొక్రసి • ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛకు గండి • పౌరహక్కులకు తీవ్ర విఘాతం • భారత్‌లోనూ అదే పరిస్థితి • అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి: పాలనా విధానాల్లోనే అత్యున్నతమైన ప్రజాస్వామ్యం రానురాను తన ప్రాభవాన్ని కోల్పోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాల్లో పౌరహక్కులు దిగజారుతున్నాయి. భావ ప్రకటనాస్వేచ్ఛకు గండిపడుతోంది. రాజకీయ ప్రేరేపిత వర్గాలు ప్రజల హక్కుల్ని హరిస్తున్నాయి. పోలీస్, మిలటరీ జులుం పెరిగింది. అంతర్జాతీయ మీడియా సంస్థ ది ఎకనామిస్ట్ 2006నుంచి ది ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ పేరిట ప్రతిఏటా అధ్యయనం జరిపి అంతర్జాతీయ ప్రజాస్వామ్య సూచిని వెలువరిస్తోంది. మంగళవారం ఈ సంస్థ 2017 ప్రజాస్వామ్య సూచిని ప్రకటించింది. దీని మేరకు భారత్ 2016తో పోలిస్తే ప్రజాస్వామ్య విలువల్లో పాయింట్లు కోల్పోయింది. మొత్తం 165ప్రజాస్వామ్య ➪ 3వ పేజీలో...

యూనివర్సిటీల్లో 1,551 పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మౌలిక సదుపాయాల కల్పనకు రూ.420 కోట్లు మంజూరు

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,551 అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం తెలిపారు. అలాగే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.420 కోట్లు మంజూరు చేశారు. తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థను ఆవిష్కరించి దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. ఉత్తీర్ణులకన్నా ఎక్కువగా ఉన్న కళాశాలల్లో సీట్లను రెగ్యులేట్ చేశామని, ఇబ్బడిముబ్బడిగా కళాశాలలకు అనుమతి ఇవ్వకుండా తగిన ప్రమాణాలు పాటిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన దశల వారీగా విద్యాశాఖలో ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు. 8,792 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఇటీవల షెడ్యూల్ విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు. జూన్‌లో పాఠశాలలు ప్రారంభం నాటికి కొత్త టీచర్లందరూ విధుల్లో చేరే విధంగా ➪ 3వ పేజీలో...

కనిపించని కరెన్సీతో

కోట్లు గల్లంతు!



మదుపరులను ముంచేసిన బిట్‌కాయిన్

- పలు దేశాల ఆంక్షలతో విలువ పతనం
- భారత్‌లోనూ భారీగా అక్రమార్కుల పెట్టుబడి
- గుర్తించిన కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు
- లాభాలు గడించిన వారికి నోటీసులు
- నాలుగో త్రైమాసిక వసూళ్లపై భారీ అంచనాలు
- సాధారణ మదుపరుల్లో తగ్గుతున్న ఆసక్తి

(న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

క్రిప్టో కరెన్సీ విలువ వేగంగా పడిపోతోంది. మంగళవారం లగ్జంబర్గ్‌లోని బిట్‌స్టాంప్ ఎక్స్ఛేంజ్‌లో బిట్‌కాయిన్ ధర సుమారు 6వేల డాలర్లకు పతనమైంది. మూడు మాసాల క్రితం దీని విలువ 20వేల డాలర్లకు పైగానే పలికింది. డిసెంబర్‌లో కూడా ఇది 19,940డాలర్ల విలువ పొందింది. కేవలం రెండుమాసాల్లోనే మూడింట ఒకవంతుకు బిట్ కాయిన్ విలువ దిగజారడంతో అంతర్జాతీయంగా లక్షలాదిమంది క్రిప్టో కరెన్సీ మదుపుదార్లు మిలియన్ల డాలర్ల విలువైన సంపదన కోల్పోయారు. క్రిప్టో కరెన్సీ గత కొంతకాలంగా సమాంతర నగదుమారకంగా అభివృద్ధి చెందుతోంది. పలు దేశాల అధికారిక కరెన్సీకంటే కూడా క్రిప్టో కరెన్సీకి విలువపెరిగింది. ప్రపంచ ఆర్థికరంగంలో ఇదో పోటీదారుగా అవతరించింది. దీంతో ఇప్పుడు బిట్‌కాయిన్‌పై పలుదేశాలు రకరకాల ఆంక్షలు విధిస్తున్నాయి. ఇదే ట్రేడింగ్‌లో దీని విలువ పతనం కావడానికి కారణమైంది. బ్రిటన్, అమెరికాలో అయితే క్రెడిట్‌కార్డుల ద్వారా బిట్‌కాయిన్‌ల మారకంపై నిషేదం విధించారు. తాజా కేంద్ర బడ్జెట్‌లోను భారత్ బిట్ కాయిన్‌ను అనుమతించేదిలేదంటూ తేల్చేసింది. ఇలాంటి చర్యల్తో ఇప్పుడు సమాంతర కరెన్సీ భవిష్యత్ డోలాయమానంలో పడింది. రోజు రోజుకు దీని విలువ తగ్గుతోంది. ఇదే వారంలో కాయిన్ విలువ ఐదువేల డాలర్లకు కూడా పతనమయ్యే అవకాశాలున్నట్లు ట్రేడింగ్ నిపుణులు తేల్చేశారు. దీంతో బిట్‌కాయిన్‌ల మదుపుదార్లు వీలైనంత తొందరగా వీటిని విక్రయించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా వేగంగా విలువ దిగజారడానికి దోహదపడుతున్నాయి. బిట్ కాయిన్.. ఇలాగే ➪ 3వ పేజీలో...

షేర్ మార్కెట్

విలవిల



మూడ్రోజులుగా భారీ పతనాలతో ఇన్వెస్టర్ల బేజారు • 2007 తర్వాత ఈ స్థాయిలో మార్కెట్ మహాపతనం ఇదే • మార్కెట్ క్రాష్‌లో కేంద్ర బడ్జెట్ ప్రభావమెంత?

(కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి)

షేర్ మార్కెట్ ఇన్వెస్టర్లను షేక్ చేస్తోంది. బడా పెట్టుబడిదారులు సైతం బేజారెత్తిపోతున్నారు. బుల్ పరుగులకు బ్రేక్ పడింది. బేర్ దెబ్బకు బుల్ డీలా పడింది. కేవలం మూడ్రోజుల్లోనే సెన్సెక్సు 2 వేల పాయింట్లును కోల్పోవడంతో మదుపర్లు వణికిపోతున్నారు. మార్కెట్ క్రాష్‌తో షేర్ల పేరు చెబితేనే చిన్న, మధ్య తరగతి వర్గాల మదుపర్లు బేజారెత్తిపోతున్నారు. క్షణాల్లో కంటి ముందరే తమ కంపెనీల షేర్లు కుప్పకూలి పోతుండటంతో మదుపర్లు చేసేది లేక నోట మాటరాని మూగవారయ్యారు. 2007లో భారీ పతనాన్ని చూసిన మన మార్కెట్లు.. ఆ తర్వాత అంతగా పతనమవ్వడం ఇదే. ఇటీవలకాలంలో అమెరికా, భారత్, జపాన్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పరుగులు పెట్టాయి. ట్రంప్ అమెరికా ఫస్ట్ అంటూ.. మన ప్రధాని మేకిన్ ఇండియా అంటూ ఆలపించిన సంస్కరణల గీతాలాపనకు పెట్టుబడులు లక్షల కోట్లుగా వచ్చిపడ్డాయి. అమెరికా, ఇండియా మాదిరే జపాన్ మార్కెట్ సైతం ఆ దేశాధ్యక్షులు షింజో అబేకూడా సస్కరణల బాట పట్టారు. వీరి వెనుకనే ఆసియా, ఐరోపా దేశాల మార్కెట్లు పైపైకే అన్నట్లు దౌడు తీసాయి. మార్కెట్‌లోని అన్ని రంగాల షేర్లు అసలెందుకు పెరుగుతున్నాయో తెలియని విధంగా ఆకాశమే హద్దుగా చెలరేగాయి. చాలా షేర్లు రికార్డులు బద్దలు కొడుతూ పెరిగాయి. మదుపర్ల సంపద రోజు..రోజుకూ అమాంతంగా పెరిగాయి. మోడీపై నమ్మకంతోనే విదేశాలనుండి భారీ ఎత్తున పెట్టుబడులు ఇండియాకు వచ్చాయి. మార్కెట్‌లో లిక్విడీ పెరిగిపోవడంతోనే మార్కెట్‌లు ముందుకే అన్నట్లు ➪ 3వ పేజీలో...

సీన్ రిపీట్..!

6లో

- సెన్సెక్స్ 561 పాయింట్లు ఢమాల్
- గ్లోబల్ మార్కెట్ల ప్రభావం
- మదుపరుల సొమ్ము రూ.5 వేల కోట్లు ఆవిరి

రైలు కిందపడి కానిస్టేబుల్ ఆత్మహత్య

ఫేస్‌బుక్ ప్రేమాయణం వికటించి...



వివరాలు లోపలి పేజీల్లో...

చెరువులో దూకిన కుటుంబం
నలుగురి మృతి

ఆడపిల్లలు పుట్టారని అత్త, ఆడపడుచుల వేధింపులు! • మృతుల్లో భార్యాభర్త, ఇద్దరు చిన్నారులు



ఔరా..!



హైటెక్ ఉగ్రవాది పరార్



- శ్రీనగర్ ఆస్పత్రిలో ఉగ్రవాదుల కాల్పులు
- ఇద్దరు కానిస్టేబుళ్లు మృతి
- ఉగ్రవాది నవీద్‌ను చాకచక్యంగా తప్పించిన మిలిటెంట్లు

వివరాలు 11లో...

మాట్లాడుకుందాం రండి!

- ఆర్థిక లోటును భర్తీ చేస్తాం
- స్పెషల్ ప్యాకేజీపైనా సానుకూలమే
- ప్రత్యామ్నాయ యంత్రాంగం రూపొందిద్దాం
- జైట్లీ నుంచి ఏపీ సీఎం కార్యాలయానికి పిలుపు
- అధికారులను తక్షణమే పంపించాలని సలహా
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, ఆర్థిక శాఖ కార్యదర్శి ఢిల్లీకి పయనం
- రైల్వే జోన్‌పై సంప్రదింపులు జరుగుతున్నాయని పీయూష్ గోయల్ పార్లమెంటులో ప్రకటన

10లో



చేస్తాం.. చూస్తామంటే కుదరదు

హామీలతో కాదు... చేతల్లో చూపండి: ఏపీ సీఎం చంద్రబాబు



దిగొస్తున్న కేంద్రం?

నిరసనలతో దద్దరిల్లిన పార్లమెంట్

"Everyday NewsPapers"



ఓఆర్ఆర్ చుట్టూ ఫారెస్ట్

● బ్లాకులను అభివృద్ధి చేయాలి ● అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశాలు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : హైదరాబాద్ చుట్టుపక్కల ఔటర్‌రింగ్ రోడ్డు ఫారెస్టు బ్లాక్‌లను అభివృద్ధి చేయాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తగిన కార్యాచరణ రూపొందించాలని మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషితో కలిసి ఓఆర్ఆర్ పరిధిలోని ఫారెస్టు బ్లాకుల అభివృద్ధిపై ఆయన సమీక్ష జరిపారు. హెచ్ఎండీఏ పరిధిలోని 194 బ్లాక్‌లలో 58,329 హెక్టార్ల అటవీ భూమి ఉందని, సీఎం ఆదేశాలకు అనుగుణంగా అటవీ భూములను కాపాడుకోవాలన్నారు. దీంతోపాటు ఫారెస్టు బ్లాకులను అభివృద్ధి పరచడానికి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో అర్బన్ లంగ్స్ స్పేస్‌లను అభివృద్ధి చేయాలని దీనికి అవసరమైన నిధులను సమ కూర్చుకోవడంపై దృష్టి సారించాలన్నారు. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో నగర పౌరులకు ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించ డంతో పాటు టూరిజంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నగరం చుట్టుపక్కల వెలెనెస్ టూరిజం, మెడిసినల్ టూరి జం, డిస్టినేషన్ టూరిజం, ఎకో టూరిజం, లాంటి అంశా లను దృష్టిలో ఉంచుకొని పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని మంత్రి కేటీఆర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను కేబీఆర్ పార్కుల మాదిరిగా వాక్‌ను రూపొందించుకోవాలన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా అటవీశాఖ విజయ వంతంగా పనిచేస్తుందన్నారు. హైదరాబాద్ పరిసరాల్లో వివిధ శాఖలు తగిన మైల్‌స్టోన్స్‌ను ఏర్పాటు చేసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా చూడాలన్నారు. నిధులకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేటు కంపెనీల ద్వారా నిధులు సేకరించేలా చూడాలన్నారు. హైదరాబాద్ పరిసరాల పరిధిలో పార్కుల అభివృద్ధిపై అటవీశాఖలో ప్ర్యతేక ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాల న్నారు. వివిధ శాఖల సమన్వయం కోసం నోడల్ అధికా రిని నియమించాలన్నారు. అటవీజోన్‌ల అభివృద్ధిలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలు ముఖ్య పాత్ర నిర్వహించా లన్నారు. పార్కుల అభివృద్ధిలో పౌరులు, వాకర్స్ అసోసి యేషన్లను భాగస్వాములు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న వివిధ అర్బన్ లోకల్ బాడీల్లో ఎవెన్యూప్లాన్ టేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, నర్సరీల పెంపకంలో అటవీశాఖ సహకారం అందించాలని మంత్రి కోరారు. ఓఆర్ఆర్ వెంట మొక్కల పెంపకంపై అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి 10 కిలోమీటర్లలో రంగురంగుల మొక్కలను నాటాలన్నారు. వివిధ ప్రాంతాల్లో మైనింగ్‌జోన్స్ క్వారీలను గుర్తించి వాటిని పూడ్చివేసి పార్కులుగా అభివృద్ధి చేసే విషయమై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. హెరిటేజ్ రాక్స్‌ను గుర్తించి వాటి సమీప ప్రాంతాలను టూరిజం సైట్స్‌గా అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి మాట్లాడుతూ సీఎం, మంత్రి ఆదేశాలకనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చేసిన ఫారెస్టు బ్లాకుల్లో కార్యకలాపాల నిర్వహణ కోసం నిపుణులతో ప్రత్యేక ప్రాజెక్టు సెల్‌ను ఏర్పాటు చేసి ప్రాజెక్టు మోడ్‌లో పనిచేస్తామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 1360 హెక్టార్లలో 13 ఫారెస్టు బ్లాక్‌లు ఉన్నాయని అందులో 5 బ్లాక్‌లు పూర్తిగాను, 8 పాక్షికంగా అభివృద్ధి చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, టూరిజం కార్యదర్శి బి. వెంకటేశం, హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, పి.కె.ఝా, సునీతాభగవత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రహదారుల అభివృద్ధి
నీటి ప్రాజెక్టులకు సహకరించండి

● కేంద్రమంత్రులకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : తెలంగాణలో రహదారుల అభివృద్ధి, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరించాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టీఆర్ఎస్ ఎంపీలు జితేందర్ రెడ్డి, వినోద్ కుమార్, బూర నర్సయ్య గౌడ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సీతారాం నాయక్, తెలంగాణా భవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ అశోక్ కుమార్‌లతో కలిసి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని మంగళవారం ఢిల్లీలోని పరివాహన్ భవన్‌లోని ఆయన కార్యాలయంలో తుమ్మల మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రహదారుల అభివృద్ధి, విస్తరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ కృషిని గడ్కరీకి ఆయన వివరించారు. కొత్త జిల్లాలు ఏర్పడిన నేపథ్యంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి కోరారు. అనంతరం కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి హర్షవర్ధన్‌తోనూ తుమ్మల ఎంపీలతో కలిసి సమావేశమయ్యారు. తమ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్ట్, పాలమూరు ఎత్తిపోతల పథకానికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ త్వరతగతిన అనుమతులు కేటాయిస్తున్న నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో మరింత వేగం సాగేందుకు మిగిలిన అనుమతులు కూడా త్వరగా ఇవ్వాలని తుమ్మల కోరారు. ఇద్దరు కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కేవలం 2 వేల కిలోమీటర్ల రోడ్లు మాత్రమే పూర్తయ్యాయని, కానీ తెలంగాణ ఏర్పాటు తర్వాత దాదాపు 3 వేల కిలోమీటర్ల రోడ్లను నిర్మించుకున్నామని అన్నారు. 3 వేల కిలోమీటర్లకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని గడ్కరీని కోరినట్టు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధి, విస్తరణపై దృష్టి పెట్టిందని, అందుకు సంబంధించిన డీపీఆర్‌ను గతంలోనే కేంద్రానికి అందించామని తుమ్మల తెలిపారు. అయితే ఈ డీపీఆర్‌లకు అనుగుణంగా టెండర్లను పిలిచి పనులు పూర్తి చేయాలని కేంద్రమంత్రిని కోరినట్లు చెప్పారు. పనుల టెండర్లపై స్పందించిన మంత్రి మార్చి లోపు 10 వేల కోట్లకు సంబంధించిన పనులకు టెండర్లు పిలుస్తామని హామీ ఇచ్చారని, కొత్త జిల్లాల ఏర్పాటవడంతో ప్రతి జిల్లా కేంద్రాలను కలిపేలా జాతీయ రహదారులను నిర్మించాలని క ూడా కేంద్ర మంత్రిని కోరామని తుమ్మల నాగేశ్వర రావు వివరించారు.

రాష్టాన్ని సస్యశ్యామలం చేసేలా సీఎం కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని, 10 లక్షల ఎకరాలకు నీరందించే సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మొదటి దశ అటవీ, పర్యావరణ అనుమతులు ఇచ్చిందని ఆయన తెలిపారు. వన్య ప్రాణుల సంరక్షణకు సంబంధించిన అనుమతులు ఇంకా రావాల్సి ఉందని మంత్రి అన్నారు. దీనికి సంబంధించి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి అధ్యక్షతన త్వరగా సమావేశం ఏర్పాటు చేసి అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తుమ్మల వెల్లడించారు. తమ విజ్ఞప్తులపై హర్షవర్ధన్ సానుకూలంగా స్పందించారని... రెండు, మూడు రోజుల్లో అనుమతులు మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు.

మీ వైఖరేంటో చెప్పండి?

● కాంగ్రెస్‌కు మంత్రి హరీశ్‌రావు సూటిప్రశ్న



హైదరాబాద్, ఆంధ్రప్రభ : కాంగ్రెస్ రైతులపక్షమా లేక రైతు వ్యతిరేకపక్షమో తేల్చాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు సవాల్ విసిరారు. ప్రాజెక్టులను అడ్డుకోవడమంటే రైతు ఆత్మహత్యలను ప్రోత్సహించ డమేనంటూ మంత్రి మండిపడ్డారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ప్యాకేజీ 10లో మిడ్‌మానేరుకు అనుసంధానంగా జరుగుతున్న టన్నెల్, అనంతగిరి రిజర్వాయర్ నిర్మాణ పనులను మంగళవారం మంత్రి పరిశీలించారు. సిద్ధిపేట-సిరిసిల్ల జిల్లాల శివారులోని ఇల్లంతకుంట మండలం తిప్పారం గ్రామంలో ఈపనులు జరుగుతుండగా.. పురోగతిని అధికారులతో సమీక్షించారు. మిగిలిన పనులు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేసి నీళ్ళు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై మంత్రి తీవ్రంగా విరుచుకుపడ్డారు. రైతుల శ్రేయస్సు కోరే వారెవరూ ప్రాజెక్టులు అడ్డుకోరన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నుండి తీసుకునే రెండు టీఎంసిల నీటిలో ఒక టిఎంసి నీటిని ఎస్సారెస్పీ, నిజామాబాద్, వరంగల్,యాదాద్రి జిల్లాలకు, మరో టిఎంసి నీటిని అనంతగిరి రిజర్వాయర్, మల్లన్నసాగర్, కొండ పోచమ్మసాగర్ రిజర్వాయర్లను నింపి వాటి ద్వారా సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాలకు సాగునీరు అందిస్తామన్నారు. అనంతగిరి, రంగనాయకసాగర్ పనులు ఈ ఏడాదిలో పూర్తిచేస్తామన్నారు. ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తయ్యాయని, ఇంకా 60వేల క్యూబిక్‌మీటర్ల మట్టి మిగిలి ఉన్నదన్నారు. గ్రామస్థుల సహకారంతో 3బండ్‌లు పూర్తి చేశామని మంత్రి వివరించారు. అనంతగిరి రిజర్వా యర్‌కు సబ్‌స్టేషన్ కావాలని, దానిపై ప్రత్యేక దృష్టిపెట్టి త్వరిత గతిన పూర్తిచేసేలా చర్యలు చేడుతున్నామన్నారు. భూ నిర్వాసితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉన్నదని, ఇళ్ళకు నష్ట పరిహారం అందజేస్తున్నదన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాలతో నిర్వాసితుల కోరిక మేరకు పునరావాస కాలనీలు నిర్మిస్తున్నామన్నారు. నిర్వాసితులకు శాశ్వత ఆదాయం కల్పించేలా ప్రభుత్వం తరుపున గట్టి చర్యలు చేపడుతున్నామన్నారు. మంత్రి వెంట కాళేశ్వరం సిఈ హరిరాం, పాల్గొన్నారు.

ఇంటింటికి ఇంటర్నెట్ ప్రాధాన్యంపై
ప్రపంచ ఐటీ సదస్సులో చెప్పాలి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటికి ఇంటర్నెట్ ద్వారా కలిగే ప్రయోజనాలను రానున్న ప్రపంచ ఐటి సదస్సులో ఇ-నెట్ వర్క్ ద్వారా ప్రదర్శిస్తామని ఐటిశాఖ మంత్రి కేటీ రామారావు చెప్పారు. యూనిట్ వర్క్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిందిగా ఆ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌ను మంత్రి ఆదేశించారు. పరిశ్రమలు, ఐటిశాఖ పరిధి లో కొనసాగుతున్న పలు కార్యక్రమాలను టిఎస్- ఐఐసి కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో మంగళవారం సమీక్షిం చారు. ఐటిశాఖలోని టి-ఫైబర్, టి-వర్క్స్, టి-క్లౌడ్ తదితర కార్యక్రమాల పురో గతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. టి-ఫైబర్ ఆధ్వర్యంలో చేపడుతున్న టెక్నా లజీ డెమాన్స్ట్రేషన్ నెట్‌వర్క్ (టిడిఎన్) మరో రెండు వారాల్లో పూర్తవు తుందని అధికారులు మంత్రికి తెలిపారు. మహేశ్వరంలోని నాలుగు గ్రామాల్లో ఈ నెట్‌వర్క్ పనులు కొనసాగుతున్నాయని, ఇవి పూర్తయితే ఈ-హెల్త్, ఈ-ఎ డ్యుకేషన్, ఈ-గవర్నెన్స్ రంగాల్లో టి-ఫైబర్ ప్రాజెక్టు ద్వారా రానున్న మార్పులను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. హార్డ్‌వేర్ ఇంక్యుబేటర్‌గా అభివృద్ధి చేస్తున్న టి-వర్క్స్ డిజైన్లకు తుది ఆమోదం లభించిందని కేటీఆర్ అధికారులకు చెప్పారు. ఈ డిజైన్ మేరకు టి-వర్క్స్ మొదటి దశ జూన్ నాటికి పూర్తవుతుందని ఆయన చెప్పారు. టి-క్లౌడ్ ఏర్పాటు కోసం ఐటిశాఖ చేపడుతున్న కార్యక్రమాన్ని మంత్రి సమీక్షించారు. టి-క్లౌడ్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఇలాంటి కార్యక్రమం చేపట్టిన దేశాలు, రాష్ట్రాలు ఉంటే వాటి అనుభవాలను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు.

గొలుసుకట్టు చెరువులకు పూర్వవైభవం

● వలసప్రాంతంలో కృష్ణా గలగలలు
● వనపర్తిలో మిషన్ కాకతీయ మ్యాజిక్
● వందేళ్లలో మూడోసారి పొంగిన గణప సముద్రం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మూడుదశాబ్దాల తర్వాత అక్కడి చెరువులు పొంగిపొర్లాయి. వనపర్తి జిల్లా గణపసముద్రం చెరువు 30 ఏళ్ళ తర్వాత పొంగిపొర్లుతోంది. ఈ చెరువు మిగతా చెరువుల లాంటిది కాదు. వందేళ్ళలో మూడో సారి మత్తడి దుంకడం ఈ చెరువు ప్రత్యేకత. ఇక వర్షా కాలం కాకుండా.. ఫిబ్రవరి మాసంలో.. వేసవి ముఖద్వారం దగ్గర ఈ అద్భుతం ఆవిష్కృ తమైంది. ఒక్క గణపసముద్రమే కాక దీనికి లింక్‌గా ఉన్న సప్తసముద్రాల చెరువులు జలకళ సంతరించుకుని పదివేల ఎకరాలకు పైగా ఆయకట్టుకు భరోసానిస్తున్నాయి. పూర్వ పాలమూరు జిల్లాలోని ఘనపురం మండలం కరువు దుర్భి క్షానికి, వలసలకు మారుపేరు. చుట్టూ సప్తసముద్రాలుగా పిలుచుకునే చెరువులున్నా.. చుక్క నీటిబొట్టుకు ఘనపురం అల్లాడిపోయిం ది. గత పాలకవర్గాల నిర్లక్ష్యం, అలసత్వం వల్ల గణపసముద్రం పూర్తిగా పూడుకుపోయింది. కల్వకుర్తి ప్రాజెక్టు నుండి తొలిసారి ఘనపురం బ్రాంచ్‌కెనాల్‌కు సాగునీటిని విడుదల చేయ డంతో గణపసముద్రం చెరువు అలుగుబారు తున్నది. మిషన్ కాకతీయ రెండోదశ కింద గణపసముద్రం ఫీడర్ ఛానల్ మరమ్మత్తులు చేపట్టి.. పూడిక తొలగించి దానిని పునరుద్దరిం చడం వల్ల ఈ విజయం

సాధ్యమైంది. కరెంట్ మోటార్లు లేకుండానే కృష్ణా జలాలు పొలాల్లో ప్రవహిస్తున్నాయ్. చాలాకాలం తర్వాత నీటి కోసం చూసిచూసి కళ్ళుకాయలు కాయగా, ఇపుడు రైతుల కళ్ళల్లో ఆనంద బాష్పాలు రాలుతున్నాయి. గణపసముద్రం మత్తడి దుంకడం అనేది ఊహకు అందని



సంఘటన, ఇక్కడి రైతులు కలలో కూడా అలాంటిది సాధ్యమవుతుందని అనుకోలేదని రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజ నరెడ్డి అన్నారు. కల్వకుర్తి పనులు వేగంగా పూర్తిచేసేందుకు రేయింబవళ్ళు శ్రమిస్తూ.. ఘనపురం బ్రాంచి కెనాల్‌కు నీటివిడుదలకు మంత్రి హరీష్ ఆదేశాలిచ్చారని ఫలితం గానే ఎన్నడూలేని రీతిలో చెరువు మత్తడిదుంకుతోందని నిరంజనరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

సప్తసముద్రాలకు.. పునరుజ్జీవం

గణపసముద్రం నిండడంతో ఆ పరిసరాల్లో పాతాళ గంగ ఉబికి వస్తోంది. నీళ్ళు ఊటలా పెల్లుబుకు తున్నాయి. నిన్న మొన్నటివరకు 600మీటర్ల లోతున భూమిని తొలిచినా.. బోర్లలో నీళ్ళు వచ్చేవి కావు. ఇపుడు గణపసముద్రం పరిసరప్రాంతాల్లో 200కు పైగా బోర్లు రీఛార్జ్ అయ్యాయని నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. గణపసముద్రం చెరువు దిగువభాగాన ఉన్న ప్రాంతాల్లో10 మీటర్లు తవ్వకుండానే భూగర్భ జలసంపద లభిస్తున్నదని గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో 2016-17లో 74చెరువులను మిషన్ కాకతీయ ద్వారా చేపట్టి కల్వకుర్తి లిఫ్ట్ ద్వారా నింపి 12,399ఎకరాలకు సాగునీరు అందిం చారు. 2017-18లో 246చెరువులను మిషన్ కాకతీయ రెండోదశ పనులు జరిగాక నింపగా.. మొత్తం 22,539ఎకరాలకు సాగునీరు అందించారు. మిషన్‌కాకతీయతో చెరువులు పునరుద్దించి, చెరువుల్లో నీళ్ళు నింపడంతో.. రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వనపర్తిలో రంగసముద్రం, గోపాల సముద్రం, శంకరమ్మ సముద్రం, మహబూపాల సముద్రం, రాయసముద్రం, కృష్ణస ముద్రం, వీరసముద్రం వంటి ఏడు భారీచెరువులుండగా.. వీటికింద పదివేల ఎకరాలకు సాగునీరు అందేది. చారిత్రక ప్రాధాన్యమున్న ఈ చెరువులు గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురికాగా, వీటిని పునరిద్దరించడంతో పాటు ప్రాజెక్టులను లింక్ చేయడంతో.. దశాబ్దాల కష్టాలు తొలుగుతు న్నాయి.

వనపర్తిని కేంద్రంగా చేసుకుని పరిపాలన సాగించిన సంస్థానాల రాజులు ఈ సప్తసముద్రాల చెరువులను నిర్మించగా.. మిషన్‌కాకతీయ ధ్వంసమైన చెరువులను పునరుజ్జీవం చేసింది. రైతుల మోముల్లో సంతోషం తీసుకొచ్చింది.

పంచాయతీ బిల్లుపై మేథోమథనం

● న్యాయ నిపుణులతో కసరత్తులు ● పాత చట్టాల అధ్యయనం ● కోర్టు కేసులు.. తీర్పుల పరిశీలన



హైదరాబాద్, ఆంధ్రప్రభ : స్థానిక సంస్థల స్వపరిపాలన ద్వారా గ్రామసీమల అభివృద్దే లక్ష్యంగా టీఆర్ఎస్ సర్కారు చేపట్టిన పంచాయతీరాజ్య వ్యవస్థ ప్రక్షాళన చివరి ఘట్టానికి చేరుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ బిల్లు రూపకల్పనలో వేగం పెరిగింది. మంత్రివర్గ ఉపసఘం పలు దఫాలుగా చర్చలు జరిపి పలు రకాల అభిప్రాయాలు , సూచనలు , సలహాలను క్రోడికరించి బిల్లు ప్రతిపాదనలను రూపొందించింది. ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ ముసాయిదా ప్రతిపాదనలు పరిశీలనార్థం న్యాయశాఖకు పంపింది. నూతన పంచాయతీరాజ్ బిల్లునుపై ఏవిధమైన న్యాయపరమైన చిక్కులు ఏర్పడకుండా ప్రభుత్వం తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రభుత్వం తలపెట్టిన నూతన పంచాయతీరాజ్ ముసాయిదా ప్రతిపాదనల్లో గ్రామ పంచాయతీలకు సర్పంచులను నేరుగా ఓటర్లే ఎన్నుకునే విధానానికి స్వస్తి పలకాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. కొత్త చట్టంలో సర్పంచులకు పరోక్ష ఎన్నికల విధానం అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్న వార్తలతో ప్రతిపక్షాలు ఒక్క సారిగా ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాయి. రాష్ట్ర పంచాయతీరాజ్ సర్పంచుల సంఘం నిర్వహించిన రౌండు టేబుల్ సమావేశాల్లో కూడా సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంధోల్ కృష్ణతోపాటు పలు జిల్లాల సర్పంచులు కూడా గ్రామ పంచాయతీ సర్పంచులకు ప్రత్యక్షల ఎన్నికల విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. పరోక్ష ఎన్నికల విధానాన్ని అడ్డుకుంటామని అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. ఈ నేపద్యంలో ప్రతిపక్షాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా నూతన పంచాయతీరాజ్ ముసాయిదా రూపకల్పనపై (టీఆర్ఎస్ సర్కాలు అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. ముసాయిదా ప్రతిపాదనల్లో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుడా న్యాయనిపుణుల ద్వారా గత వారం రోజులుగా బిల్లుపై మేధోమధనం జరుగుతోంది. . బ్రిటీష్ పాలనలో కేవలం రెండు పేజిలతో ప్రారంభమైన పంచాయతీరాజ్ వ్యవస్థ మాన్యవల్ స్వాతంత్ర్యానంతరం స్థానిక స్వపరిపాలన అవసరాలకు తగ్గట్టుగా పలు మార్పులు చేర్పులు , సరవనలతో ఇపుడు మహాగ్రధంగా రూపుదిద్దుకుంది. అయితే ఇప్పటివరకూ పంచాయతీరాజ్ చట్టాలు , సరవరణలు , నియమ నిభంధనలు తదితర అంశాలపై ఎంతో మంది న్యాయ స్ధానాలకు కూడా వెళ్లారు. ప్రభుత్వానికి అనుకూలంగా , వ్యతిరేకంగా న్యాయ స్ధానాలనుంచి ఎన్నో తీర్పులు కూడా వెలువడ్డాయి. ప్రభుత్వం ఇపుడు ఆటు వంటి కేసులు , వాటికి సంబంధివంచిన తీర్పులను తిరగదోడి వాటని న్యాయ నిపుణుల ద్వారా క్షున్నంగా పరిశీలన చేయిస్తోంది. పంచాయతీరాజ్ వ్యవస్థ చట్టాల్లో ఉన్న లొసుగులపై కూడా మేధోమదనం చేస్తున్నారు. కొత్త చట్టంలో విమర్శలు , ఆరోపణలకు ఏవిదమైన అవకాశాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతే కాకుండా ఎవరైనా న్యాయ స్ధానాన్ని ఆశ్రయించినా అందులో కూడా బిల్లులోని అంశా లపై న్యాయస్ధానాలు తప్పు పట్టేందుకు వీలు లేకుండా అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం జరిపి న్యాయపరంగానే పంచాయతీరాజ్ ముసాయిదాను సిద్ధం చేసే పనిలో ఉన్నట్టు న్యాయ విభాగానికి చెందిన ఒక అధికారి పేర్కొన్నారు. పది రోజుల్లో తుదిమెరుగులతో ముసాయిదాను ప్రభుత్వానికి అందచేసే అవకాశాలు ఉన్నట్టు చెబుతున్నారు. వచ్చే నెల 12 నుంచి రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఈసమావేశాల్లో పంచాయతీరాజ్ బిల్లుకు ఆమోదముద్ర వేయించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది.

నెరవేరుతున్న మిడ్‌మానేరు కల

● వేగంగా 26 గేట్ల బిగింపు పనులు
● నెలరోజుల్లో రిజర్వాయర్ సిద్ధం ● ప్రాజెక్టును సందర్శించిన ఆంధ్రప్రభ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మూడున్నర దశాబ్దాల స్వప్నం మిడ్‌మానేరు ఫలం రైతులకు దక్కబోతోంది. ఇప్పటికే ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తికాగా, గేట్ల బిగింపు పనులు జరుగుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో మూడున్నర దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు గడచిన ఏడాదిన్నర కాలంలోనే పరుగుపెట్టి.. పూర్త య్యేదశకు చేరడం విశేషం. ఈ ప్రాజెక్టు నిర్మాణప్రాంతాన్ని సందర్శించిన ఆంధ్రప్రభ క్షేత్రస్థాయిలో పనుల తీరుపై అందిస్తున్న ప్రత్యేక కథనం. 25.875టిఎంసిల సామర్ధ్యం గల ఈ రిజర్వాయర్ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని లక్ష ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ ప్రాజెక్టే తెలంగాణ.. సాగునీటిరంగానికి జీవనాడిగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు కీలక మలుపుగా మారనుంది. వరదకాల్వ ద్వారా మిడ్‌మానేరులోకి వచ్చిన కాళేశ్వరం జలాలు.. ఇక్కడి నుండి అనంతగిరి రిజర్వాయర్‌లోకి వెళతాయి. 3టిఎంసిల సామర్ధ్యమున్న అనంతగిరి రిజర్వాయర్‌ను నింపుతాయి. మరోవైపు ఎస్సారెస్పీ నుండి నీటిని తీసుకునే వెసులుబాటు కూడా ఈ ప్రాజెక్టుకు ఉంది. బహుముఖ మార్గాలున్న కీలక ప్రాజెక్టుగా ఇది రూపొందింది. నీటిని ఎక్కడినుండయినా తీసుకునేందుకు.. ఎక్కడికైనా పంపేందుకు ఈ ప్రాజెక్టుకు పలు వెసులుబాట్లు ఉన్నాయి. 1984లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగ్గా, ఆ తర్వాత కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు కూడా శిలాఫలకాలు వేసినా.. పనులు జరగలేదని అక్కడి రైతులు ఆంధ్రప్రభకు చెప్పారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. వర్క్ ఏజెన్సీని మార్చాక గత ఏడాదిన్నర కాలంలోనే పనులు వేగంగా జరిగి పూర్తయినట్లు ఆయకట్టు రైతు ఎల్లారెడ్డి ఆంధ్రప్రభకు తెలిపారు. వర్కింగ్ ఏజెన్సీని మార్చడం.. పనుల తీరుపై ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా పర్యవేక్షించడం, మంత్రి హరీష్‌రావు నిరంతరం అధికారులతో టచ్‌లో ఉండి సమస్యలు పరిష్కరిస్తుండడంతో ప్రాజెక్టు పనులు కొలిక్కివచ్చాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ చిక్కులు తీవ్రంగా ఉండగా.. అన్నింటినీ మంత్రి, జిల్లా అధికారుల సమన్వయంతో నేర్పుగా పరిష్కరించారు. తొమ్మిది గ్రామాలు పూర్తిగా, మరో తొమ్మిది గ్రామాలు పాక్షికంగా ఈ ప్రాజెక్టులో ముంపుకు గురయ్యాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ సతీమణి శోభ స్వగ్రామం కొదురుపాక కూడా.. ఈ ప్రాజెక్టు నిర్వాసిత గ్రామం. మార్చి ఆఖరుకల్లా పనులు పూర్తికానుండగా.. ఖరీఫ్‌కు మిడ్‌మానేరు ఆయకట్టుకు సాగునీరు అందించబోతున్నారు. దశాబ్దాలుగా కదలని పనులు చూసి నిస్సత్తువ ఆవహించిన.. రైతులు ఏడాదిన్నరలో కళ్లముందే పరుగెత్తిన పనులు చూసి ఆశ్చర్యపోయారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఎలా పనులు జరుగుతాయి.. బలమైన సంకల్పం తీసుకుంటే ఎలా పనులు జరుగుతాయన్నదానికి మిడ్ మానేరే ఒక ఉదాహరణ. ఇక్కడి ప్రజలు రెండురకాలుగా పనులు చేసిన ప్రభుత్వాలను చూశారు. మొత్తంగా మిడ్ మానేరు కల సాకారమై.. తమ బీళ్ళలోకి నీరు మళ్లనుండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

"Everyday NewsPapers"

కనిపించని కరెన్సీతో కోట్లు గల్లంతు!



(మొదటిపేజీ తరువాయి)

పది రకాల వర్చువల్ కరెన్సీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చలామణిలో ఉంది. ఇది ఫిజికల్‌గా ఎవరికీ కనిపించదు. ఇది ఏ దేశానికి చెందింది కూడా కాదు. ఇది కేవలం డిజిటల్ కరెన్సీ మాత్రమే. ఇంటర్‌నెట్ ద్వారానే దీని క్రయవిక్రయాలు, మార్పులు జరుగుతాయి. నెట్ ద్వారానే దీని చెల్లుబాటు చేయగలుగుతాం. దీన్నే క్రిప్టో కరెన్సీగా కూడా పిలుస్తారు. ఈ పదింటిలోనూ అత్యధికంగా ప్రాచుర్యం పొందింది బిట్‌కరెన్సీయే. దీన్ని కంప్యూటర్ పరిభాషలోనే లెక్కిస్తారు. కంప్యూటర్‌లో ప్రతిదాన్ని బిట్‌లు, బైట్‌లలోనే కొలుస్తారు. ఎనిమిది బిట్‌లు కలిస్తే ఒకబైట్. అంటే ఒక అక్షరం లేదా సంఖ్య లేదా ఒకసారి కీ బోర్డ్‌లో మీటనొక్కడం. అందులో ఎనిమిదో వంతును బిట్‌గా పిలుస్తారు. ఇది మొత్తం కంప్యూటర్ ద్వారా ఇంటర్‌నెట్ సహాయంతో జరిగే ట్రేడింగ్ కావడంతో దీనికి బిట్‌కాయిన్‌గా పేరెట్టారు. ఇదిప్పుడిప్పుడే భారత్‌లో ప్రాచుర్యం పొందింది. కానీ 2008లోనే దీన్ని సతోషినకమొటో అనే కంప్యూటర్ ఇంజనీర్ తయారు చేశారు. ఆ ఏడాది ఆగస్టు 18న బిట్ కాయిన్. ఓఆర్‌జి పేరిట ఓ వెబ్‌సైట్‌ను కూడా ఆయన ప్రారంభించారు. ఆదిలో ఈ వెబ్‌సైట్‌కు పెద్దగా ఆదరణుండేదికాదు. ఇందులో బిట్‌కాయిన్‌ను కూడా ఎవరూ పట్టించుకునేవారుకాదు. కానీ 2010నాటికి అంచెలంచెలుగా బిట్‌కాయిన్ విలువ పెరగింది. మార్చి చివరికిది 0.003అమెరికన్ డాలర్లుగా నమోదైంది. అప్పట్నుంచి వాస్తవ కరెన్సీతో దీని ట్రేడింగ్ మొదలైంది. ఇక సాఫ్ట్‌వేర్ నిపుణులు దీనిపై దృష్టిపెట్టారు. సాఫ్ట్‌వేర్ ద్వారా ట్రేడింగ్ చేసే వ్యాపార సంస్థలు మదుపుకిదొక మార్గంగా ఎంచుకున్నారు. తమ ఖాతాదార్లను బిట్‌కాయిన్‌ల వైపు మళ్ళించడం మొదలెట్టారు. ఆదాయపన్ను, అమ్మకపుపన్ను ఇలా.. ప్రభుత్వ నిబంధనలు, ఒత్తిళ్ళు ఏమాత్రం లేని క్రిప్టో కరెన్సీ పట్ల మదుపరులు అనూహ్యంగా ఆకర్షితులుకావడంతో దీని విలువ అదే స్థాయిలో పెరిగింది. పైగా వివిధ దేశాల వాస్తవ కరెన్సీల విలువ హెచ్చుతగ్గులకు లోనౌతున్న సమయంలో కూడా బిట్ కాయిన్ విలువ పెరుగుతూనే ఉండడంతో దీనిపట్ల మరింత ఆసక్తి వెల్లడైంది. ఇలా గతేడాది చివరివరకు బిట్‌కాయిన్ ధర పెరుగుతూ ఏకంగా 20వేల డాలర్లను దాటేసింది. దీనిపట్ల ఆసక్తిపెరగడానికి అనేక కారణాలున్నాయి. ఇతర షేర్ల ట్రేడింగ్‌ల్లో మధ్యవర్తుల పాత్ర అధికం. కానీ బిట్‌కాయిన్ కొనాలన్నా, అమ్మాలన్నా మధ్యవర్తులుండరు. ప్రత్యక్షంగా లావాదేవీలు జరుగుతాయి. ఒకప్పుడు ఆన్‌లైన్ గేమింగ్ సైట్లకే పరిమితమైన బిట్‌కాయిన్ లావాదేవీలు అనంతరం పలు కొత్త సైట్లు కూడా ఆవిర్భవించాయి. కేవలం కొద్దిపాటి ప్రాసెసింగ్ ఫీజ్ మాత్రం చెల్లించి ఈ సైట్ల ద్వారా బిట్‌కాయిన్‌ల ఆర్థిక లావాదేవీలు పూర్తి చేసుకోవచ్చు. పైగా వీటి కొనుగోలుకు ఫిజికల్ కరెన్సీ అవసరం లేదు. అందుకు బదులుగా వర్చువల్ కరెన్సీని వినియోగిస్తే చాలు. దీనివల్ల ఎలాంటి తలనొప్పులుండవు. కనిపించని ఆర్థికనష్టాలకు అవకాశముండదు. బిట్‌కాయిన్‌లపై మదుపరులు పెరిగే కొద్ది ప్రపంచంలోని పలు దేశాలు కూడా వీటిపై దృష్టిపెట్టడం మొదలెట్టాయి. కొన్ని ప్రభుత్వాలైతే బిట్‌కాయిన్‌ను వాస్తవ కరెన్సీగా పరిగణించే అవకాశాల్ని అధ్యయనం చేశాయి. ఈ వార్తలు గుప్పుమనడంతో బిట్‌కాయిన్ విలువ మరింత వేగంగా పెరిగింది. అన్నింటికి మించి బిట్‌కాయిన్‌ల కొనుగోలుదార్లెవరు, అమ్ముతున్న వారెవరన్నది వారిద్దరికే తప్ప మరెవరికీ తెలిసే అవకాశంలేదు. ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీక్కూడా దీనివివరాలు అందుబాటులో ఉండవు. అన్నీ సందర్భాల్లోనూ అత్యంత గోప్యత అమలౌతుంది. దీంతో అనధికార ఆదాయాన్ని మదుపుచేసు కునేందుకు ఉద్యోగులు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు కూడా ఈ క్రిప్టో కరెన్సీ కొనుగోలుకు ప్రాధాన్య తని చ్చారు. ఇవి పెరగ డంతో కేవలం బిట్‌కాయిన్ లావాదేవీల నిర్వహణ కోసం కొన్ని ఏక్సేంజ్ ‌లేర్పడ్డాయి. వీటి ద్వారా బిట్ కాయి న్‌ను వాస్తవ కరెన్సీలోకి మార్చుకోవచ్చు. ఇందుకోసం నిర్దేశిత రుసుం చెల్లిస్తే చాలు. బిట్ కాయిన్‌ల సమాచారం మొత్తం కంప్యూటర్లలోనే నిక్షిప్తమై ఉంటుంది. దీనికి సంబం ధించి న సాఫ్ట్‌వేర్ హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదాన్ని శంకించిన సంస్థలు ఇందుకోసం ప్రత్యేకంగా యాంటీ హ్యాకర్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. తాజాగా ఒక స్టెప్‌డౌన్‌గ్రేడ్ చేసి సాఫ్ట్‌వేర్ వెర్షన్‌ను మార్చే శారు. దీంతో గరిష్టస్థాయిలో సాఫ్ట్‌వేర్ రక్షణ చర్యలు చేపట్టారు.

సాధారణ కరెన్సీకంటే అత్యంత వేగంగా వినియోగించుకుంటున్న బిట్‌కాయిన్ ట్రేడింగ్ పట్ల ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అన్ని దేశాలు మదుపరుల్ని హెచ్చరించాయి. ఇది సొంత రిస్క్‌తోనే చేసుకోవాలని, ఏ ప్రభుత్వం కూడా దీనికి పూచీకత్తుగా నిలవదని స్పష్టం చేశాయి. కేవలం మార్కెటింగ్ హెచ్చుతగ్గుల కనుగుణంగానే బిట్‌కాయిన్ ధరలు పెరుగుతున్నాయి తప్ప ఇదెప్పటికీ ఫిజికల్ కరెన్సీకి పోటీకాదని కూడా స్పష్టం చేశాయి.

ప్రపంచ క్రిప్టో కరెన్సీలో భారతీయుల పెట్టుబడి అనూహ్యంగా పెరిగింది. ఏకంగా 11శాతం వరకుంటుందని ఇటీవల రాజ్యసభలో ఓ ప్రశ్నకు బదులిస్తూ ఆర్థికమంత్రి స్పష్టం చేశారు. దేశంలో బిట్‌కాయిన్‌ల క్రయవిక్రయాలకు ప్రత్యేకంగా డీలర్ల వ్యవస్థ కూడా ఏర్పాటైనట్లు ప్రభుత్వం గుర్తించింది. ఒక్క 2017లోనే భారత్‌లో బిట్‌కాయిన్‌ల మార్కెట్ విలువ 2వేల రెట్లు పెరిగినట్లు ఆర్థికశాఖ తన అధ్యయనంలో గుర్తించింది. దేశంలో నగదు రహిత ఆర్థిక లావాదేవీల్ని పెంచడంతో అక్రమ మార్గాల్లో సమకూర్చుకున్న సొమ్మును అడ్డదారుల్లో పెట్టుబడులు పెట్టేందుకు బిట్‌కాయిన్ల మార్కెట్‌ను ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ కారణంగానే తాజా బడ్జెట్‌లో బిట్‌కాయిన్‌లకు భారత్‌లో చట్టబద్ధత లేదంటూ అరుణ్‌జైట్లీ హెచ్చరించారు. దేశంలో బిట్‌కాయిన్‌లపై పెట్టుబడిదార్ల పట్ల కఠిన చర్యలు తప్పవని కూడా స్పష్టం చేశారు. పైగా ఊహాజనిత కరెన్సీ బిట్‌కాయిన్‌లో పెట్టుబడిదార్లను గుర్తించి వాటివిలువపై పన్నులు విధించనున్నట్లు కూడా కేంద్ర ప్రత్యక్షపన్నుల బోర్డ్ ప్రకటించింది. ఇప్పటికే బిట్‌కాయిన్‌లలో పెట్టుబడుల ద్వారా లక్షలాదిమంది కోట్లాదిరూపాయల లాభాల్ని పొందిన విషయాన్ని ఈ సంస్థ గుర్తించింది. వీరందరికీ నోటీసులు జారీ చేయడం మొదలెట్టింది. ఈ కారణంగానే 2017-18ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం పన్ను వసూళ్ళు భారీగా ఉంటాయని అంచనాలేస్తోంది.

ఈ నేపథ్యంలో ఒక్క భారత్‌లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా వర్చువల్ కరెన్సీ వినియోగంపై ప్రభుత్వాలు కఠిన చర్యలు మొదలెట్టాయి. ఇంతవరకు స్విట్జర్లాండ్ తదితర కొన్ని పన్ను ఎగవేతదార్ల స్వర్గధామ దేశాల్లోని బ్యాంకుల్లో నిల్వ చేసుకున్న అక్రమ సంపాదనను బిట్‌కాయిన్‌లు, తదితర క్రిప్టో కరెన్సీ ఆర్థిక వ్యవహారాల్లో పెట్టుబడిగా పెట్టిన పన్ను ఎగవేతదార్లకు తాజా పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగించడం తథ్యమని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులు క్రిప్టో కరెన్సీ పట్ల సాధారణ మదుపరుల్లో కూడా ఆసక్తిని తగ్గిస్తాయని విశ్లేషిస్తున్నారు.

షేర్ మార్కెట్ విలవిల



(మొదటిపేజీ తరువాయి)

సాగాయి. మోడీ బిజెపి ప్రధాని అభ్యర్థిగా ఖరారైనప్పటి నుండి వచ్చిన మార్కెట్‌లోని బుల్ పరుగులు నిన్నా.. మొన్నటి వరకూ ఉన్నాయి. కేంద్ర బడ్జెట్ రోజున మార్కెట్ పై ఉన్న అంచనాలు తప్పడంతో ఎనలిస్టులు ఖంగు తిన్నారు. ఆ తర్వాత వరుసగా మూడ్రోజుల్లోనే 2 వేల పాయింట్లు భారీ పతనమవ్వడంతో ఇన్వెస్టర్లు గుండెలు బాదుకుం టున్నారు. దేశీయంగా లక్షల కోట్లు సంపద ఆవిరై పోవడంతో స్వదేశీ మదుపర్లు డీలా పడుతున్నారు. షేర్ మార్కెట్‌లో అయ్యో ..పెట్టుబడులు పెట్టలేక పోయామే.. తాము కూడా లాభాలను అంది పుచ్చుకోలేక పోయామే అని తెగ బాధ పడిపోయిన వారికి కరెక్షన్ ఓ మంచి అవకాశమే. పేక మేడలా కుప్పకూలిన మార్కెట్ మళ్లీ అలానే పెరిగిపోతుం దనుకోడానికి అవకాశాలెంత వరకు ఉన్నాయన్నది అనుమానంగానే ఉంది. ఎందుకంటే ముందున్నది ఎన్నికల కాలం కావడమే. అన్ని రాజకీయ పార్టీలకు సంక్షేమమే ప్రధానం కాగలదు. సంస్కరణలను సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడం అనేది కత్తిమీద సాము లాంటిదే కాగలదు. రాజకీయ సమీకరణాల మార్పులు..చేర్పులు సంస్కరణలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. గత మూడున్నరేళ్లుగా దేశీయంగా మన మార్కెట్లు రయ్ మంటూ రాకెట్లలా ముందుగు పరిగెట్టాయి. అంతా మోడీ జపంలోనే ఇవి పెరిగాయి. ఫండమెంటల్స్ సరిగా లేని కంపెనీలు కూడా గుంపులో గోవింద మాదిరి అమాంతంగా పెరిగి పోయాయి.

మహాపతనం..

శుక్ర, సోమ, మంగళవారాల్లో మన మార్కెట్లు మహా పతనాన్నే చవిచూశాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు పేక మేడల్లా అల్లాడాయి. బిఎస్‌సి సెన్సెక్సు సూచీల్లోని సుమారు 188 కంపెనీల షేర్లు నేల చూపులు చూస్తూ 52 వారాల కనిష్టానికి పడిపోయాయి. బ్యాంకింగ్ రంగ షేర్లు భారీగానే నష్టాలను మూట గట్టు కున్నాయి. పెరుగుట.. విరుగుటకే అనే సామెత మన మార్కెట్లకు సరిగ్గా సరిపోతుంది. గతంలో మార్కెట్లు పతనమైనా కాని మళ్లీ పుంజుకునేవి. కాని ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే జర జాగ్రత్తన్నట్లే ఉంది. ప్రధానంగా చిన్న మదుపర్లు వేచి చూసే ధోరణితోనే కాసుకుని ఉంటే మం చి రేట్లకే షేర్లు అందుకోవచ్చంటున్నారు.

కోస్తాలోనూ.. భారీ నష్టాలే..?

కోస్తా జిల్లాల్లోనూ షేర్ మార్కెట్లో పెట్టు బడులు పెట్టే వారి సంఖ్య గణనీయంగానే ఉంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పలు రంగాలకు చెందిన వారు భారీగానే షేర్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారు. కోస్తా జిల్లాల్లో కేవలం పట్టణాలకే కాకుండా.. మారుమూలున్న పల్లె వాసులూ ఈ మధ్యన షేర్ మార్కెట్‌కు ఆకర్షితులయ్యారు. డీ మ్యాట్ ఖాతాలు తెరిచి పెట్టు బడులు పెట్టారు. కాకినాడు, రాజమండ్రి వంటి నగరాల్లోనే కాకుండా.. కోనసీమ లోనూ, పలు నియోజకవర్గ కేంద్రాల్లోనూ, అలాగే పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, జంగారెడ్డిగూడెం వంటి సెంటర్లలో షేర్ల కోనుగోలు చేసే ఆన్‌లైన్ టెర్మినల్స్ బాగానే వెలిసాయి. మహిళలు సైతం పలు ప్రాంతాల్లో షేర్లులో లావాదేవీలు చేసే పరిస్థితులున్నాయి. షేర్లుపై ప్రచారం బాగా సాగడంతో వేలం వెర్రిగా డీ మ్యాట్ అక్కౌంట్లు తెరుచుకున్నాయి. లావాదేవీలన్నీ ఆన్‌లైన్లోనే. క్యాష్ మార్కెట్ కాకుండా ఫ్యూచర్స్ లో చేసే లావాదేవీలు చాలా ప్రమాదకరంగా ఉంటాయి. లాభాలైనా..లకే నష్టాలైనా సరే రిస్కు ఎక్కువగా ఉంటుంది. మార్కెట్‌పై పట్టున్నవారు మాత్రమే ఫ్యూచర్లలో లావాదేవీలు చేస్తుంటారు. లక్షల కోట్లలో మదుపర్ల సంపద ఆవిరైనట్లు గత మూడ్రోజుల మార్కెట్ గణాంకాలు చెబుతున్నాయి. ఈ లెక్కన చూస్తే కోస్తా జిల్లాల్లో వేల కోట్ల రూపాయల్లో తీరని నష్టం మదుపర్లకు వాటిల్లింది.

కుదేలైన బ్యాంకింగ్ రంగ షేర్లు..

బ్యాంకింగ్ రంగ షేర్లు ఘోరంగా పతనమౌతున్నాయి. ప్రధానంగా పబ్లిక్ సెక్టార్‌లోని ప్రభుత్వ రంగ షేర్లు భారీగా పతనమయ్యాయి. ఇటీవల ఓ పెద్ద పియుసి బ్యాంకు బడా పారిశ్రామిక వేత్తలైన పలువురికి వందలు, వేల కోట్లలో తీసుకున్న రుణాలను మాఫీ చేసింది. కార్పొరేట్ సెక్టార్లోనే కాకుండా, రైత్వారీలోనూ, సామాన్య, మధ్య తరగతి వర్గాల్లో ఈ చర్య ఎంతగానో ప్రతికూలంగా మారింది. బ్యాలెన్స్ షీట్లను క్లియర్ చేసుకోమంటే ఏకంగా బడా కార్పొరేట్లకు తామిచ్చిన రుణాలన్నింటినీ మాఫీ చేసి పడేయడం పై ఆర్థిక వేత్తలు, మార్కెట్ ఎనలిస్టులు దుమ్మెత్తి పోస్తున్నారు. బహుశా ఈ కారణంగానే బ్యాంకులు దివాలా దిశగా సాగుతున్నాయా..? అనే సందేహాలు మధ్య తరగతి వర్గాల్లోనూ రేకెత్తుతున్నాయి. సామాన్యునికి రూ. పది వేలు రుణమంజూరు చేయాలంటే సవా లక్షప్రశ్నలు, షూర్టీలతో ..అదీ బ్యాంకు చుట్టూ కాళ్లరిగేలా తిరిగితే తప్ప బ్యాంకర్లు కరుణించరు. అలాంటిది విజయమాల్యా లాంటి ఆర్థిక నేరగాళ్లకు బ్యాంకులు ఎలా రుణ మాఫీలు చేస్తాయనే ఆగ్రహాన్ని సగటు భారతీయుడు నిలదీస్తున్నాడు. సరిగ్గా ఈ తరుణంలోనే గత మూడ్రోజుల మార్కెట్ మహా పతనంలో పబ్లిక్, ప్రైవేటు అనే తేడా లేకుండా బ్యాంకింగ్ రంగ షేర్లు బోక్క బోర్ల పడ్డాయి. అసలివి ఇప్పట్లో కోలుకుంటాయా..? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. రైతులకు రుణ మాఫీ చేయాలంటే మీన మేషాలు లెక్కించే ప్రభుత్వాలు, నేతలు, ప్రజా ప్రతినిధులు వేల కోట్ల రూపాయలను పారిశ్రామికవేత్తలుకు మాఫీ చేస్తుండటం పెద్ద విమర్శగా మారింది.

మార్కెట్‌కుప్పకూలడంతో..
కేంద్రంలోని పెద్దలు డీలా

ఇంత కాలం ఆకాశమే హద్దుగా పెరుగుతూ పోయిన మార్కెట్లు తమ గొప్పలుగానే చెప్పుకున్న నేతలు నేడు ముఖం దించుకుంటున్నారు. ప్రధాని మోడీ చేపట్టిన సంస్కరణల ఫలితమే మార్కెట్ పరుగులుగా చెప్పే వారికి తాజా మార్కెట్ల క్రాష్ మింగుడు పడకుంది. జైట్లీ కేంద్ర బడ్జెట్ రోజే మార్కెట్ ఆల్‌టైం హై రికార్డులను చేరుకుంది. అనూహ్యంగా 36 వేల సెన్సెక్సు మైలు రాయి నుండి మళ్లీ నేల చూపులతో కుదేలౌతూ షేర్లు సరి కొత్త కనిష్టాలను తాకుతున్నాయి. అసలెందుకు మార్కెట్లు పెరుగు తున్నాయి.. మరెందుకు పడిపోతున్నా యంటూ..ఇదేదో మాయా బజార్‌ని తలపించేదిగా ఉందంటూ వామ్మో.. మార్కెట్ మన కొద్దంటూ పలువురు హడలెత్తిపోతున్నారు. ఆర్థికాభివృద్ధికి ..జిడిపిల వంటి వాటికి సెన్సెక్సు, నిఫ్టీలే ఆధునిక ఆర్థిక వ్యవస్థలకు కొలమానాలుగా ఎనలిస్టులు సైతం చెబుతున్న తరుణంలో మార్కెట్ల మహా పతనాలు ఏ పరిణామాలకు సంకేతాలనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీటికి కేంద్రంలోని ఆర్థిక వేత్తలేవిధమైన సమాధానాలిస్తారో మరి వేచి చూడాల్సిందే.

సాగు, సంక్షేమానికి పెద్దపీట

- ఆర్థిక శాఖ అధికారులకు సీఎం ఆదేశాలు



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు దిశా నిర్దేశం మేరకు ఆర్థిక శాఖాధికారులు మంగళవారం బడ్జెట్ కసరత్తు చేశారు. ఈ కస రత్తులో ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణారావు తది తరులు పాల్గొన్నారు. 2018 -19 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన వార్షిక బడ్జెట్‌పై సోమ వారం సీఎం కేసీఆర్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ప్రధానంగా వ్యవసాయం, సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తూ బడ్జెట్ రూపొందించాలని ఆదేశించిన మేరకు అధికారులు ఏఏ పద్దుకు ఎంత మొత్తం నిధులు కేటాయించాలనే విషయమై చర్చించారు. బడ్జెట్ శాస్త్రీయంగా, వ్యయానికి అనుగుణంగానే ఉండాలని సీఎం నిర్దేశం మేరకు అధికారులు చర్చలు జరిపారు. 2017-18 కి సంబంధించి ప్రభుత్వం రూ.1,49,646 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ పరిమాణం 15 నుంచి 20 శాతం వరకు పెరుగుదల ఉండే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. కేంద్ర పన్నులవాటా, రాబడులు, పన్ను వసూళ్లు ఆశాజనకంగా ఉన్నట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో వివిధ శాఖలకు కేటాయింపులపై కేసీఆర్ సూచనల మేరకు అధికారులు కసరత్తు చేశారు.

యూనివర్సిటీల్లో 1,551 పోస్టుల భర్తీకి
ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించడానికి తమ ప్రభుత్వం జీవో 16ను విడుదలచేస్తే కొంతమంది గిట్టని వాళ్ళు కోర్టుకు వెళ్ళి నిలుపుదల చేయించారని తెలిపారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని జూనియర్ లెక్చరర్ల వేతనాన్ని రూ.18వేల నుంచి రూ.36వేలకు, డిగ్రీ లెక్చరర్ల వేతనాన్ని రూ.41వేలకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. గత మూడేళ్ళల్లో 540 గురుకుల పాఠశాలలను మంజూరుచేసి రికార్డు సృష్టించామన్నారు. కేజీ టు పీజీ విద్యా విధానంలో భాగంగా 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు రెసిడెన్షియల్ కళాశాలలను నెలకొల్పుతున్నామన్నారు. విదేశాల్లో ఉన్నత చదువులు అందుబాటులోకి తీసుకువస్తూ ప్రతి విద్యార్థికి రూ.20 లక్షల చొప్పున ఉపకార వేతనాన్ని మంజూరు చేస్తున్నామన్నారు.

శాసనసభ ప్రోరోగ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర శాసనసభను ప్రోరోగ్ చేస్తూ గవర్నర్ నరసింహన్ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలంగాణ తొలి శాసన సభ 8వ సమావేశం అక్టోబర్ 27న ప్రారంభమై 19 రోజులు సమావేశాలు జరి గిన తర్వాత శాసనసభ స్పీకర్ సభను నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే.

హక్కుల హననం

(మొదటిపేజీ తరువాయి)

దేశాలు, రెండు స్వతంత్ర రాజ్యాల్లో ఈ అధ్యయనం జరిగింది. అయితే కేవలం 19దేశాల్లో మాత్రమే పూర్తిస్థాయి ప్రజాస్వామ్య విలువలు అమలౌతున్నాయి. మొత్తం ప్రపంచ జనాభాలో 4.5శాతం మంది మాత్రమే ఈ పూర్తిస్థాయి ప్రజాస్వామ్య దేశాల్లో జీవిస్తున్నారు. ఇందులో నార్వే మొదటి స్థానంలో ఉంది. విలువల్లో పదికి 9.87పాయింట్లు నార్వేకు దక్కాయి. రెండో స్థానంలో ఐస్లాండ్ ఉంటే మూడోస్థానంలో స్వీడన్ నిల్చింది. న్యూజిలాండ్, డెన్మార్క్, ఐర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, లగ్జంబర్గ్, జర్మనీ, యుకె, ఆస్ట్రియా, మారిషస్, మాల్టా, ఉరుగ్వే, స్పెయిన్‌లు ఈ పూర్తిస్థాయి మనుగడ సాగుతున్న దేశాల జాబితాలో ఉన్నాయి. ఇక 57దేశాల్లో లోపభూయిష్ట ప్రజాస్వామ్యం నెలకొంది. ప్రపంచ జనాభాలో 44.8శాతం మంది ఇలాంటి దేశాల్లోనే ఉన్నారు. భారత్ కూడా ఈ జాబితాలోనే ఉంది. మరో 39దేశాల్లో నియంత్రిత ప్రజాస్వామ్యం రాజ్యమేలుతోంది. 16.7శాతం ప్రజలు ఈ దేశాల్లో ఉంటే 52దేశాల్లో అప్రకటిత నియంతృత్వం అమలౌతోంది. 34శాతం జనాభా ఈ దేశాల పరిధిలోనే ఉన్నారు. ఇలా చూస్తే కేవలం 49శాతం మంది ప్రజలు మాత్ర మే ప్రజాస్వామ్య హక్కుల్ని పొందుతున్నారు. మిగిలిన 51 శాతం మంది ప్రత్యక్ష లేదా పరోక్ష నియంతృత్వంలో మగ్గుతున్నారు.

ఎన్నికల నిర్వహణా విధానం, పౌరహక్కులు, ప్రభుత్వ పనితీరు, భావ ప్రకటనాస్వేచ్ఛ, రాజకీయ స్వచ్ఛతలకు సంబంధించి 60అంశాల అధ్యయన నివేదికకనుగుణంగా పాయింట్లు నిర్దేశిస్తున్నారు. 2016లో 167దేశాల సగటు పాయింట్లు 5.52కాగా 2017పనితీరుకొచ్చేసరికివి 5.48కి పడిపోయాయి. 89దేశాల్లో ప్రజాస్వామ్యం దిగజారింది. 27దేశాల్లో గతేడాదికంటే మెరుగైన ప్రజాస్వామ్య తీరు కనిపించింది. 51దేశాల్లో మాత్రం ఎలాంటి మార్పు, చేర్పులు చోటు చేసుకోలేదు. విలువల పతనం ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాలేదు. ఆరు ఖండాల్లోనూ ఇదొకేలా ఉంది. గతేడాదితో పోలిస్తే భావ ప్రకటనా స్వేచ్ఛ తీవ్ర ఒత్తిడికి లోనౌతోంది.

ఇక భారత్ విషయానికొస్తే గతేడాది 7.81పాయింట్లతో 32వ స్థానంలో ఉంది. 2017కిది 7.23పాయింట్లతో 42వ స్థానానికి చేరుకుంది. 2010లో కనిష్టంగా 7.28పాయింట్లను మాత్రమే భారత్ సంపాదించింది. 2017లో వాటికంటే కూడా కిందకు దిగజారిపోయింది. ఇక మీడియా స్వేచ్ఛలో భారత్49వ స్థానాన్ని దక్కించుకుంది. మొదటి స్థానం సాధించిన నార్వేలో ఎన్నికల నిర్వహణకు పదికి పది పాయింట్లు వచ్చాయి. అలాగే రాజకీయ స్వచ్ఛత, సంస్కృతికి సంబంధించి కూడా పదికి పది పాయింట్లు లభించాయి. పౌరహక్కుల విషయంలో నార్వే 9.71పాయింట్లు సాధిస్తే ప్రభుత్వ పనితీరులో 9.64పాయింట్లు పొందింది. అదే భారత్ విషయానికొచ్చేసరికి ఎన్నికల నిర్వహణలో 9.17 పాయింట్లు లభించగా ప్రభుత్వ పాలనాతీరుకు 6.79పాయింట్లే దక్కాయి. ఇక రాజకీయ స్వచ్ఛత విషయంలో 7.22పాయింట్లే భారత్ దక్కించుకుంది. రాజకీయ సంస్కృతిలో 5.63పాయింట్లొస్తే పౌరహక్కుల పరిరక్షణలో 7.35పాయింట్లకు పరిమితమైంది. పురాతన ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే అమెరికా కూడా 21వ స్థానానికే పరిమితం కాగా ఈ దేశంలోనూ పౌరహక్కుల అమలుకు 8.24పాయింట్లే లభించాయి. ఇక ఫ్రాన్స్ 29వస్థానంలో, బ్రెజిల్ 49వ స్థానంలో నిల్చాయి. జపాన్ 23, దక్షిణకొరియా 20, తైవాన్ 33, స్లోవెనియా 36వ స్థానాల్లో ప్రజాస్వామ్య విలువల్లో భారత్‌కంటే ముందున్నాయి. దక్షిణాఫ్రికా కూడా భారత్ కంటే ముందుగా 41వ స్థానంలో నిల్చింది. ఇక సింగపూర్ 69వ స్థానంలోనూ, హంకాంగ్ 71, శ్రీలంక 62, బంగ్లాదేశ్ 92, నేపాల్ 94, పాకిస్థాన్ 110, కువైట్ 119, చైనా 139వ స్థానాల్లో నిల్చాయి.



భావ ప్రకటనా స్వేచ్ఛలో చైనాకు 1.47పాయింట్లు మాత్రమే దక్కాయి. రష్యాకు 4.41, పాకిస్థాన్‌కు 4.71, నేపాల్‌కు 5.59, బంగ్లాదేశ్‌కు 5.29, మెక్సికోకు 6.18పాయింట్లే లభించాయి. చైనాలో ఎన్నికల నిర్వహణ విధానంలో ప్రజాస్వామ్య విలువలకు 0.00పాయింట్లు మాత్రమే పొందింది. వియత్నాం కూడా 0.00పాయింట్లే లభించాయి. అలాగే ఖతార్, ఇథియోపియా దేశాల్లో కూడా జీరో పాయింట్లే వచ్చాయి. పాకిస్థాన్‌లో 6.50, థాయిలాండ్‌కు 3, నేపాల్‌కు 4.33, హాంకాంగ్ 3.92, సింగపూర్ 4.33 పాయింట్లు మాత్రమే సాధించుకున్నాయి. ఈ విషయంలో భారత్ మెరుగైన స్థానంలో ఉంది. 9.17పాయింట్లు పొందింది. అమెరికా కూడా ఇందులో 9.17పాయింట్లను మాత్రమే పొందగలిగింది. కేవలం నార్వే, ఐస్లాండ్, న్యూజిలాండ్, డెన్మార్క్, ఆస్ట్రేలియా, లగ్జంబర్గ్, ఫిన్లాండ్, ఉరుగ్వేలు మాత్రమే ఎన్నికల్లో పదిపాయింట్లు సాధించాయి. ఇక పౌరహక్కుల పరిరక్షణలో ఐర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియాలు పదికి పది పాయింట్లు పొందగలిగాయి. మెరుగైన రాజకీయ వ్యవస్థల విభాగంలో ఒక్క నార్వే మాత్రమే పదికి పది పాయింట్లు సాధించింది. మంచి రాజకీయ సంస్కృతికి సంబంధించి నార్వే, ఐస్లాండ్, స్వీడన్, ఐర్లాండ్‌లు పూర్తిస్థాయి పాయింట్లు సాధించగలిగాయి.

ఇందులో 8నుంచి 10పాయింట్లను పూర్తిస్థాయి ప్రజాస్వామ్యంగా, 6నుంచి 7.99పాయింట్ల వరకు లోపభూయిష్ట ప్రజాస్వామ్యంగా, 4 నుంచి 5.99పాయింట్ల వరకు నియంత్రిత ప్రజాస్వామ్యంగా 3.99పాయింట్ల వరకు పరోక్ష నియంతృత్వ వ్యవస్థలుగా పరిగణించారు. తాజా నివేదికపై అంతర్జాతీయ ప్రముఖులు విభిన్న రీతుల్లో స్పందించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రజాభాగస్వామ్యం తగ్గిపోడమే ప్రజాస్వామ్య విలువల పతనానికి కారణంగా పేర్కొన్నారు. 97దేశాల్లో మీడియాపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఒత్తిడి, నియంత్రణ సాగడం కూడా విలువల పత నానికి ఓ కారణంగా కొందరు నిర్దేశించారు. యూరోపియన్ యూనియన్ రిఫరెండం అనంతరం యునైటెడ్ కింగ్‌డమ్ రాజకీయ వ్యవస్థలో ప్రజాభాగస్వామ్యం పెరగడం తోనే అక్కడ వరుసగా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని కొందరు విశ్లేషించారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు అమెరికా, భారత్‌లలో పాయింట్లు తగ్గడం పట్ల అంతర్జాతీయ వ్యవస్థ విస్తుబోతోంది. ఈ రెండు దేశాల్లో పౌరహక్కుల నియం త్రణ పరిమిత స్థాయిని దాటిపోయిందన్న ఆందోళన వ్యక్తమైంది.

రూ. 257 కోట్లతో సీసీ రోడ్లు


పనులు వెంటనే ప్రారంభించాలి: మంత్రి జూపల్లి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో గ్రామీణ రోడ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంబించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి అన్ని జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 257.78కోట్లతో 6834 కి.మీ సీసీ రోడ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు వెంటనే పంపి పనులు ప్రారంబించా లన్నారు. ఇంకా 12 జిల్లాల నుంచి ప్రతిపాదనలు అందలేదన్నారు. గత ఏడాది పూర్తిచేయని 5వేల పనులను కూడా ఈ ఏడాదిలో పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం రూ199కోట్ల నిధులు కూడా ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ పనులు వివిధ దశల్లో ఉన్నాయని , గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్లు వేస్తే రోడ్డుకు ఇబ్బందులు లేకుండా చూసు కోవాలన్నారు. బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేసిన వెంటనే ఎఫ్‌టిఓలు అప్‌లోడ్ చేయాలన్నారు. ఉపాధి కూలీల వేతనాలు ఎప్పటికపుడు చెల్లిస్తున్నప్పటికీ సస్పెండ్ , రివైజ్డ్ ఖాతాల వల్ల కొందరికి వేతనాల చెల్లింపు జరగడం లేదన్నారు. నెలాఖరులోగా అందరికీ వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ సీడింగ్ కూడా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. గ్రామాల్లో కూలీలను పనుల్లో పాల్గొనేలా అప్రమత్తం చేయాలన్నారు. మార్చిలోపు లక్ష్యాలు చేరుకోవాల న్నారు. ఉపాధి పనుల్లో చూపిన పురోగతి ప్రాతిపదికనే డీఆర్డీఓల పనితీరును అంచనా వేస్తామని మంత్రి మంత్రి జూపల్లి హెచ్చరించారు. కమీషనర్ నీతూ ప్రసాద్ మాట్లాడుతూ వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిగిన గ్రామాల్లో సోషల్ ఆడిటింగ్ కోసం జిల్లాల వారీగా బృందాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి, సీఈ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ అప్పుల భారం రూ.2,16,027 కోట్లు

పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి వెల్లడి



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : కొత్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌పై గతేడాది మార్చి నాటికి ఉన్న అప్పుల భారం అక్షరాలా రూ. 2,16,027 కోట్లని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పొన్ రాధాకృష్ణ మంగళ వారం రాజ్యసభలో వెల్లడించారు. వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఈ అప్పులపై 2017-18 ఆర్థిక సంవత్సరంలో 14, 738 కోట్ల రూపాయలను వార్షిక వడ్డీ కింద చెల్లించాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిపారు. పద్నాలుగవ ఆర్థిక సంఘం వివిధ రాష్ట్రాలకు సంబంధించి రూపొందించిన ద్రవ్య సూచిక ప్రకారం ఏపీ రాష్ట్ర రుణ-స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి నిష్పత్తి 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను 25.09 శాతం ఉంటుందని అంచనా వేసింది. అయితే 2017-18 రాష్ట్ర బడ్జెట్‌లో అది 28.11 శాతానికి చేరే అవకాశం ఉన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి తలసరి అప్పు ఎంత ఉందో చెప్పడానికి అధికారిక గణాంకాలు ఏవీ అందుబాటులో లేవని ఆయన అన్నారు.

అమరావతికి రుణం ఆమోదం దశకు చేరలేదు

అమరావతి రాజధాని నగరం నిర్మాణ ప్రాజెక్ట్ కోసం 3,324 కోట్ల రూపాయల రుణం మంజూరు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తి ఇంకా ప్రపంచ బ్యాంక్ పరిశీలన దశలోనే ఉన్నట్లు ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర మంత్రి రాధాకృష్ణ జవాబు చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రపంచ బ్యాంక్ బృందం ప్రస్తుతం మదింపు చేస్తున్నందున దీనికి సంబంధించిన ప్రాథమిక అంచనాలు, అధ్యయనాలు కొనసాగుతున్నాయని, అవి పూర్తయిన తర్వాత రుణం మంజూరుపై సంప్రదింపులు జరుగుతాయని వివరిం చారు. ఇదే అంశంపై గత శీతాకాల పార్లమెంట్ సమావేశంలో అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి జవాబిస్తూ, అమరావతికి ప్రపంచ బ్యాంక్ రుణం అంశం మదింపు దశలో ఉందని తెలి పారు. అయితే దానికి విరుద్ధంగా అమరావతి నగ ర నిర్మాణ ప్రాజెక్ట్‌కు రుణం ఇవ్వడానికి ప్రపంచ బ్యాంక్ ఆమో దం తెలిపినట్లుగా అమరావతి కేపిటల్ సిటీ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఉన్నతాధికారి ఒకరు మీడియా ప్రతినిధుల వద్ద చేసిన ప్రకటనను శ్రీ వి.విజయసాయి రెడ్డి ప్రస్తావించగా, ఆర్థిక మంత్రి ప్రకటనకు విరుద్ధంగా తాము ఏమీ మాట్లాడలేదని ఏపీ కేపిటల్ రీజి యన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి వివరణ ఇచ్చినట్లు రాధాకృష్ణన్ ప్రకటించారు.

ఏదైనా ప్రాజెక్ట్‌కు సంబంధించి క్షుణ్ణంగా మదింపు చేసి, రుణ షరతులు, నియ మ, నిబంధనలపై సంప్రదింపులు సంతృప్తికరంగా ముగిసిన తర్వాతే ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల బోర్డు రుణా నికి ఆమోదం తెలుపుతుందని రాధాకృష్ణ జవాబు చెప్పారు.

డీ ఫార్మ్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగావకాశాలకు చర్యలు

ఫార్మ్.డి గ్రాడ్యుయేట్లకు ఉద్యోగావకాశాల కల్పన కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ప్రకటించారు. ఆరేళ్ళ ఫార్మ్.డి కోర్సు పూర్తి చేసిన గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ ఆరోగ్య విభాగంలోను, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులలో తమ అర్హతకు తగిన ఉద్యోగాలు రాక అలమటిస్తూ, మానసిక సంక్షోభానికి గురవుతున్నారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం ఏవిధమైన పరిష్కార మార్గాలు చూపిస్తుంది అంటూ విజయసాయి రెడ్డి లేవనెత్తిన ప్రశ్నకు మంత్రి ఫార్మ్.డి గ్రాడ్యుయేట్లకు వారి విద్యార్హతకు తగిన ఉద్యోగాల కల్పన కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సుదీర్ఘమైన సమాధానంతో వివరించారు. దేశవ్యాప్తంగా 233 ఫార్మ్.డి కళాశాలలు ఉండగా, అందులో 59 ఆంధ్రప్రదేశ్‌లోను, 60 తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని మంత్రి సమాధాన మిచ్చారు. ఏపీలో ప్రస్తుతం ఎన్ఏబీహెచ్ అక్రెడేషన్ కలిగిన హాస్పిటల్స్ 22 ఉన్నాయని, మరో 17 ప్రభుత్వ హాస్పిటల్స్‌కు అక్రెడేషన్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవసరమైన ప్రక్రియను చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్
ఆంధ్రప్రభ
బుధవారం 7 ఫిబ్రవరి 2018

ఆంక్షలే పాక్‌కి ముకుతాడు!

పాకిస్తాన్‌పై తమ దేశం అనుసరిస్తున్న విధానం విఫలమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలస్యంగానైనా గుర్తించడం, ఆ దేశానికి సహాయం నిలిపివేస్తున్నామని ప్రకటించడం ఆహ్వానించదగినదే. అయితే, అగ్రరాజ్యం సహాయం నిలిపివేసినంత మాత్రాన పాకిస్తాన్‌లో కదలిక వస్తుందనుకోవడం వట్టి భ్రమ. ఉగ్రవాదులను అటు ఆఫ్ఘనిస్థాన్‌లోకి, ఇటు భారత్‌లోకి పాక్ సైన్యం ఉసిగొల్పుతూనే ఉంది. కవ్వింపు కాల్పులకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పాక్ సైన్యం కాల్పుల్లో భారత జవాన్లు నలుగురు మరణించారు. వీరిలో కెప్టెన్ కపిల్ కుందు కూడా ఉన్నారు. పాక్‌కి తగిన గుణపాఠం చెప్పేందుకు మరోసారి సర్జికల్ స్ట్రయిక్ (మెరుపుదాడులు) జరిపే అంశాన్ని మన దేశం పరిశీలిస్తోంది. అమెరికా సాయం నిలిపివేయడం, మరోసారి భారత్ మెరుపు దాడులు జరపడం వంటి చర్యల కన్నా, కఠినమైన ఆంక్షలు విధిస్తేనే పాక్ దిగి వస్తుందన్నది నిపుణుల అభిప్రాయం. ఉగ్రవా దాన్ని పెంచి పోషిస్తున్న మత పెద్దల అదుపాజ్ఞ లలోనే పాక్ ప్రభుత్వం నడుస్తోందన్నది లోకవిదితం. సాయం నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించగానే పాక్ నాయకులేమీ కలవరపడలేదు.. అమెరికా నుంచి ఇలాంటి హెచ్చరిక ఏక్షణంలోనైనా రావచ్చని ఊహించే పాక్ చైనా పంచన చేరింది. సాయం ఒక్కటే కాదు, పాకిస్తాన్ చాలా కాలంగా అమెరికా నుంచి ఇంకా అనేక ప్రోత్సాహ కాలనూ, ఇతర విధాల సహాయాన్ని పొందుతూ వస్తోంది. ముఖ్యంగా, జార్జి బుష్ అమెరికా అధ్యక్షునిగా ఉన్న కాలం లో ఆనాటి సైనిక పాలకుడు జనరల్ ముషారఫ్ ఈ విష యాన్ని స్వయంగా అంగీకరించారు. బుష్‌పై ఒత్తిడి తెచ్చి అనేక రాయితీలు, ప్రోత్సాహ కాలను రాబట్టారు. అవన్నీ ఇంకా కొనసాగుతున్నాయి. పాక్ ప్రభుత్వం ఇప్పటికీ పొరుగున ఉన్న ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లతో పోరాడుతున్న అమెరికన్ సైనికుల పైకి హఖానీ గ్రూపు ఉగ్రవాదుల దాడులకు ఊతం ఇస్తోంది. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ఆఫ్ఘనిస్థాన్ లో పదహారేళ్ళుగా అమెరికన్ సైనికులు తిష్ట వేశారు. అయినా పరిస్థితి ఇంకా కుదుట పడలేదు. సొంత సైనికులు ఎంత మంది ఉన్నా, అమెరికన్ సైనికులే ఆఫ్ఘనిస్థాన్‌కి ఇప్పటికీ దిక్కు. ఆఫ్ఘన్- పాక్ సరిహద్దుల్లో అమెరికా వైమానికదళం తరచూ దాడులు జరుపుతున్నా, తాలిబన్లు ఇప్పటికీ ఆఫ్ఘన్ రాజధాని కాబూల్‌లోకి విరుచుకుని పడుతూనే ఉన్నారు. కాబూల్‌ని ఇటీవల ముట్టడించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆఫ్ఘన్‌కు అదనంగా మూడువేల మంది సైనికులను పంపారు. అయినా పరిస్థితిలో మార్పు లేదు. ఆఫ్ఘనిస్థాన్ లో ఉగ్ర దాడులు జరుపుతున్న హఖానీ గ్రూపు సభ్యులంతా పాక్‌లోనే తలదాచుకున్న సంగతి అమెరికాకీ తెలుసు. ఉగ్రవాదులను అదుపు చేయడం పాక్ ప్రభుత్వం చేతుల్లో కూడా లేదు. సైనిక దళాలే ఉగ్రవాద సంస్థలకూ, వాటి నాయకులకూ రక్షణ కవచంగా ఉన్నాయి. పాక్ ఆర్మీ జనరల్స్ ముల్లాలకూ, ముఫ్తీలకూ సాయపడుతున్నారు. పాక్ గడ్డపై ఉగ్రవాదం పెచ్చు పెరగడానికి సాయపడుతున్నారు. తమ దేశ భద్రతకు సవాల్‌గామారిన వారినీ, తమ సైనికులను లక్ష్యంగా చేసుకున్న వారిని మాత్రమే పాక్ దళాలు మట్టుబెడుతున్నాయి. అమెరికా ఎన్నిసార్లు హెచ్చరించినా, హఖానీగ్రూపు సభ్యులపై ఇంతవరకూ పాక్ ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదు. అందుకే, ట్రంప్ అమెరికా సాయాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. అయితే, ఇందులో కూడా చిత్తశుద్ధి లేదు. అమెరికన్ సైనికుల మరణాలకు పాక్ జనరల్స్‌ని జవాబుదారీ చేయడానికి బదులు వారికి పెద్ద మొత్తాల్లో నిధులూ, ప్రోత్సాహ కాలను ఇప్పటికీ అందజేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రపంచంలో ఏ దేశమూ అమెరికా నుంచి పొందనంత సాయాన్ని పాకిస్తాన్ పొందుతోంది. పాకిస్తాన్ ప్రధాన సైనిక అకాడమీకి పక్కనే గుహల్లో అంతర్జాతీయ ఉగ్రవాది బిన్ లాడెన్ పదేళ్ళపాటు తలదాచుకున్న సమయంలో కూడా పాకిస్తాన్‌కి అమెరికా సహాయం అందించిందంటే, అప్పట్లో పాక్‌ని ఎంతగుడ్డిగా నమ్మిందో స్పష్టం అవుతోంది. ఈ సాయాన్ని నిరవధికంగా కొనసాగించడం వల్ల పాక్ సైనికాధికారులు మరింత బలపడ్డారు. పాకిస్తాన్‌పై ఆంక్షల కోసం అప్పట్లో భారత్ అమెరికాపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చింది. అయితే, అమెరికా పెడ చెవిన పెట్టింది. భారత, పాక్ జాతీయ భద్రతా సలహాదారులు రహస్యంగా కలుసుకో వడం వంటివన్నీ అమెరికా ప్రోద్బలంతోనే జరిగాయి. అమెరికా అనుసరించిన ఈ విధానం పాక్‌లో తిష్టవేసిన ఉగ్రవాద సంస్థలు భారత్‌పై మరిన్ని దాడులు చేసేందుకు పురికొల్పింది. వైట్‌హౌస్ భద్రతా వ్యవహారాల విభాగానికి అందిన సమాచారం ప్రకారం పాక్ గడ్డపై చురుకుగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థల సభ్యుల నుంచి అమెరికాకు ఏనాటి నుంచో ముప్పు ఉంది. ఈ విషయాన్ని 2009 లోనే ఆనాటి అమెరికా విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ హెచ్చరించారు. ఇంతకాలానికి అమెరికా కళ్ళు తెరిచింది. పాక్ పట్ల తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం విఫల మైందని తప్పని పరిస్థితుల్లో ట్రంప్ ప్రకటించారు.. పాకిస్తాన్‌కి సహాయం నిలిపివేస్తున్నట్టు ప్రకటిస్తే చాలదు. పాక్‌ని ఉగ్రవాదులకు స్వర్గ ధామంగా అమెరికా ప్రకటించాలి. అలా చేయలేకపోతే కనీసం 2004లో పాకిస్తాన్‌కి ఇచ్చిన నాటోయేతర మిత్ర దేశం హోదాను రద్దు చేయాలి. నాటో దేశాలకు మాత్రమే అందుబాటులో ఉండే అమెరికా ఆయుధాలు, సైనిక శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానపరంగా సాయం వంటివి ఈ హోదావల్ల పాక్‌కి అందుతున్నాయి. వాటిని వెంటనే బంద్ చేయాలి. అంతేకాక, పాకిస్తాన్‌కు ఆర్థిక పరమైన, వాణిజ్యపరమైన సాయాన్ని నిలిపివేయాలి. ఎగుమతుల విషయంలో ఇస్తున్న ప్రాధాన్యాన్నీ, రాయితీలనూ రద్దు చేయాలి. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) నుంచి 6.7 బిలియన్ డాలర్ల సొమ్మును తీసుకున్నందుకు పాకిస్తాన్ 68 ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించేందుకు అంగీకరించింది. ఇలాంటి రుణ సదుపాయాలు నిలిపివేయాలి. పాక్‌పై ఆంక్షలు విధించేందుకు చర్యలు తీసుకోవాలి. ఆర్థికంగా దిగ్బంధనం చేయడం ద్వారానే పాకిస్తాన్‌ని దారికి తెచ్చుకునేందుకు వీలవుతుంది. పాకిస్తాన్ అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలకు గట్టి గుణపాఠం చెప్పాలి. అప్పుడే పాక్ దారికి వస్తుంది. సహాయం నిలిపి వేత వంటి చర్యలు తాటాకు చప్పుళ్ళే...

మాల్దీవుల సంక్షోభంలో భారత్ పాత్ర?

మాల్దీవులంటే టూరిజం స్పాట్లే కాదు. కల్లోలానికీ కేంద్రాలే. సంక్షోభాలు ఆ చిన్ని దేశానికి కొత్త కాదు. ఆపత్కాలంలో ఆదుకోవడం భారత్‌కూ కొత్త కాదు. విచిత్రమైన విషయమేమిటంటే... మాలెలో ఏ సంక్షోభం ఏర్పడినా దాని వెనుక మూలం న్యాయ వ్యవస్థ అయి ఉంటోంది. జడ్జిలు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఇచ్చే ఆదేశాలను తోసి రాజనడం అధ్యక్షులకు రివాజు. తాజాగా అలాంటి వివాదమే ఏర్పడింది. భారత్ తలదూర్చాల్సిన ఆవశ్యకతా నెలకొంది.



మాల్దీవులు అనగానే గుర్తొచ్చేది అందమైన.. ఆహ్లాదభరితమైన ప్రకృతి సోయగాలు. పర్యాటకులను మైమరిపించే దృశ్యాలు. పూలమాల మాదిరిగా ఉన్న ద్వీప సమూహం కాబట్టే దీనికి మాల్దీవులు అనే పేరొచ్చింది. మాల అంటే దండ.. దండలా ఉన్న ద్వీపాలు మాల్దీవులుగా అవతరించాయి. యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి 1965 జులై 26న స్వాంతంత్ర్యాన్ని పొంది రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవ్స్‌గా ఆవిర్భవించింది. 298 కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన ఈ దీవుల జనాభా 2016 లెక్కల ప్రకారం 4 లక్షల 27 వేలు. శ్రీలంక, భారత దేశాలకు ఆగ్నేయంగా బంగాళాఖాతంలో విస్తరించిన ఈ దీవులు తమ ఉనికిని చాటుకుంటూనే ఉన్నాయి. తరచూ సంక్షోభంలో కూరుకుపోవడం.. భౌగోళిక ప్రాధాన్యత రీత్యా భారత్ జోక్యం చేసుకోక తప్పకపోవడం సాగుతూనే ఉంది. తాజాగా మాల్దీవులలో జడ్జిల అరెస్టు మరోసారి అక్కడ పరిస్థితుల్ని అల్లకల్లోలంగా మార్చింది.

మొదటిసారి అక్కడ 2011-12లో అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పటి అధ్యక్షుడు నషీద్ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ప్రజలు శాంతియుతంగా ఆందోళనకు దిగారు. వేతనాలలో వ్యత్యాసాల పట్ల కూడా వారు తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా గయూమ్ అవినీతిపై సక్రమంగా విచారణ చేపట్టడం లేదనే కారణంతో నషీద్ సుప్రీం కోర్ట్ ఆఫ్ మాల్దీవ్స్ అబ్దుల్లా మొహమ్మద్‌ను అరెస్టు చేయించారు. ఈ చర్యతో ఆందోళనలు మరింత ఉద్ధృతమయ్యాయి. ఆందోళన తీవ్రతకు అధ్యక్షుడు తలొగ్గక తప్పలేదు. పదవికి రాజీనామా చేశారు. మాజీ అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్ సారథ్యంలోని ప్రతిపక్ష పార్టీ ధివేహి రయ్యతుంగ ఆందోళనకు నేతృత్వం వహించింది. గయూమ్ 30ఏళ్ళ పాటు మాల్దీవులకు అధ్యక్షునిగా వ్యవహరించారు. 2012 ఫిబ్రవరి 7న నషీద్ రాజీనామా చేశారు. ఉపాధ్యక్షుడు మహ్మద్ హసన్ వహీద్ మాణిక్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడుతూ, నషీద్ దానిని ఆచరణలో పెట్టడం లేదనేది గయూమ్ ఆరోపణ. నషీద్ రాజీనామా అనంతరం 2013 జులైలో ఎన్నికలను నిర్వహించారు.

నిరంకుశ పాలన, మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలతో గయూమ్‌కు వ్యతిరేకంగా 2004లో ఇదే మాదిరిగా నషీద్ ఆందోళనలు చేపట్టారు. నషీద్ పార్టీ నిర్వహించిన ఆందోళనలు తారాస్థాయికి చేరడంతో గయూమ్ దిగొచ్చి, అనేక సంస్కరణలు చేపట్టారు. ఇందులో భాగంగానే అనేక పార్టీలకు ఎన్నికలలో పోటీచేసే అవకాశం కలిగింది. 2008లో నిర్వహించిన ఎన్నికలలో నషీద్ మాల్దీవుల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. బహుళ పార్టీ ప్రజాస్వామ్యంలో ఆయనే తొలి అధ్యక్షుడయ్యారు. 2004లో సంభవించిన సునామీ కూడా ఆ దేశం ఆర్థికంగా చితికిపోవడానికి కారణమైంది. అంటే ప్రకృతి కూడా ఆ దేశంపై పగబట్టినట్టే కనిపించింది. 2007-08లో తలెత్తిన వరల్డ్ ఫుడ్ ప్రైస్ క్రైసిస్ ప్రభావం సైతం మాల్దీవులపై పడింది. ఆ దేశాన్ని ద్రవ్యోల్బణం దెబ్బతీసింది. ఆర్థికంగా కుదేలు చేసింది. అత్యంత తక్కువ అభివృద్ధిని నమోదు చేసిన దేశాలలో మాల్దీవులను చేర్చింది. పార్లమెంటు సభ్యుల మూకుమ్మడి రాజీనామాలు అప్పటి అధ్యక్షుడు నషీద్‌కు పరీక్షపెట్టాయి. 1968 నుంచి 78 వరకూ ఇబ్రహీం నసీర్, 1978 నుంచి 2008 వరకూ మమూన్ అబ్దుల్ గయూమ్, 2008 నుంచి 2012 వరకూ మహమ్మద్ నషీద్, 2012 నుంచి 2013 వరకూ వహీద్ హసన్ అధ్యక్షులుగా వ్యవహరించారు. 2013 నుంచి అబ్దుల్లా యమీన్ అధ్యక్ష బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

ఆసియాలోనే అత్యంత చిన్న దేశమైన మాల్దీవులలో తాజా సంక్షోభానికీ న్యాయమూర్తులే ఆలంబనయ్యారు.

రాజకీయ ఖైదీలను విడుదల చేయాల్సిందిగా సుప్రీం కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను యమీన్ ఆచరించపోవడంతో మాల్దీవులలో తాజా సంక్షోభం నెలకొంది. తక్షణం ఆయన దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. మాజీ అధ్యక్షుడు గయూమ్‌ను గృహ నిర్బంధంలో ఉంచారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు సైన్యాన్ని పంపాలని యమీన్ భారత్‌కు విజ్ఞప్తి చేశారు. అక్కడితో ఆగకుండా తనను అభిశంసించే చర్యలను అడ్డుకోవడానికి సుప్రీం కోర్టుకు సైన్యాన్ని పంపారు. సుప్రీం కోర్టు తన ఉత్తర్వులలో నషీద్ విచారణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొనడం యమీన్‌కు పుండుమీద కారం జల్లినట్లయ్యింది. ఈ నేపథ్యంలో దేశంలో అత్యవసర స్థితిని తక్షణం ఎత్తేయాలని యునైటెడ్ కింగ్‌డమ్ విదేశాంగ కార్యదర్శి బోరిస్ జాన్సన్ మాల్దీవ్స్ అధ్యక్షుని కోరారు. దేశ ఆర్థిక స్థితికి అవసరమైన పర్యాటకంపై ఆధారపడిన మాల్దీవులలోని పరిస్థితిని ప్రపంచమంతా ఆందోళనతో గమనిస్తోందని విదేశాంగ శాఖ ఒక ట్వీట్ కూడా చేసింది.


మాల్దీవులతో భారత్‌కు ఎప్పుడూ సత్సంబంధాలే ఉన్నాయి. 2010లో ఆ దేశం తీసుకున్న చర్య ఇరు దేశాల సంబంధాలనూ దెబ్బతీశాయి. ఇబ్రహీం నజీర్ అంతర్జాతీయ విమానాశ్రయ ఆధునికీకరణ పనులకోసం మన దేశానికి చెందిన జీఎమ్ఆర్ వేసిన టెండర్ ఒప్పందాన్ని రద్దుచేయడం దీనికి ప్రధాన కారణం. మాల్దీవ్స్ ఎయిర్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ ఈ బాధ్యతలను చేపట్టింది. న్యాయపరమైన పోరాటం మధ్య ఆ టెండర్‌ను రద్దు చేసుకుంది. నషీద్ న్యాయశాస్త్ర విరుద్ధంగా ఈ టెండర్‌ను జీఎమ్ఆర్‌కు కేటాయించారని ఆరోపించింది. అవినీతి నిరోధక సంస్థ ఒకటి దీనిని తిరస్కరించింది. తరువాత విమానాశ్రయ అభివృద్ధి పనులు చైనా సంస్థకు ధారాదత్తం చేసింది. ఈ కేసులో జీఎమ్ఆర్ గెలుపొందింది. జీఎమ్ఆర్‌కు నష్టపరిహారంగా ఎంత చెల్లించాల్సిందీ ఇంకా నిర్ణయించాల్సి ఉంది. సింగపూర్‌లోని ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ దీనిని పర్యవేక్షిస్తోంది. 1988లో ఈలం అనుకూల సంస్థ ఒకటి మాల్దీవులలో తిరుగుబాటుకు ప్రయత్నించింది. ఆ సందర్భంలో భారత సైన్యం ఆపరేషన్ కాక్టస్ ద్వారా తిరుగుబాటును అణిచేసింది. అప్పటి నుంచి మాల్దీవులలో భారత నావికా దళం స్థావరాన్ని ఏర్పాటుచేసుకుంది. 2009లో మాల్దీవుల విజ్ఞప్తి మేరకు ఈ చర్య తీసుకుంది. భారత సైన్యం ఆదుకోకుంటే 50 ఏళ్ళ స్వాతంత్ర్యాన్ని కోల్పోయి ఉండేవారమని అప్పటి అధ్యక్షుడు యమీన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పి భారత్ పట్ల తన కృతజ్ఞత చాటుకున్నారు. 2004 డిసెంబర్ 26న సంభవించిన సునామీ ప్రభావంతో అల్లకల్లోలంగా మారిన మాల్దీవులలో సహాయ చర్యలు చేపట్టడానికి భారత కోస్ట్‌గార్డుకు చెందిన డోర్నియర్ ఇబ్రహీం నజీర్ విమానాశ్రయంలో దిగింది.

రక్షణ, సరఫరా సామగ్రితో ఆ విమానం వెళ్ళింది. భారత సాయానికి కృతజ్ఞతగా యుఎన్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో భారత దేశానికి శాశ్వత సభ్యత్వాన్ని కల్పించే తీర్మానానికి మద్దతు తెలిపింది. మాల్దీవులకు నీటి సరఫరా చేసే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం సంభవించి, జనరేటర్ ధ్వంసమైన సందర్భంలో భారత్ 2014 డిసెంబర్ 5న మాలెకు మంచినీటిని పంపింది. చైనాతో నెరపుతున్న సంబంధాలకారణంగా మాల్దీవులతో భారత్‌కు అసంతృప్తి మొదలైంది. మాల్దీవులలో చైనా తన స్థావరాన్ని నెలకొల్పుకునేందుకు ప్రయత్నిస్తోం దన్న వార్తలు మన దేశాన్ని చికాకు పరిచేవే. ఇందుకోసం ఒక దీవిని లీజుకివ్వాలని కోరుతోంది. యమీన్ తీసుకొచ్చిన సరళీకరణ విధానం ఇందుకు కారణమైంది. ఈ వార్తలను మాలే, బీజింగ్ రెండూ ఖండిస్తున్నాయి. ఆ దేశ మాజీ అధ్యక్షుడు ఒకటి కంటే ఎక్కువసార్లు చైనా అనుకూల వైఖరిని ప్రకటించారు. మౌలిక సౌకర్యాల కల్పన ప్రాజెక్టులలో చైనా మాల్దీవులకు సహకరిస్తోంది. వీటిలో హుల్‌హుమాలే-మాలె దీవుల మధ్య వంతెన నిర్మాణం కూడా ఉంది. ఈ రెండు దీవుల మధ్య ఫెర్రీలో ప్రయాణించడానికి పది నిముషాలు పడుతుంది. సిల్క్ రోడ్ ప్రాజెక్టులో కూడా మాల్దీవులపై చైనా కన్నేసింది. భారత్ జోక్యంతో అది పక్కకు వెళ్ళింది. ఈ నేపథ్యంలో తమ దేశంలో చైనా ప్రాజెక్టులు భారత్‌తో సంబంధాలను దెబ్బతీయలేవని మాలె ఒక ప్రకటనలో పేర్కొంది. నషీద్ అధ్యక్షునిగా ఎన్నికైన తరవాత, ఆయన్ను దింపేసేందుకు అనేక ప్రయత్నాలు సాగాయి. తిరుగుబాట్లూ చోటుచేసుకున్నాయి. హిందూ మహాసముద్రంలోని ఈ ద్వీప సమూహం అనేక రాజకీయ సంక్షోభాలను ఎదుర్కొంది. నషీద్ ఒక పర్యాయం భారత హై కమిషన్ కార్యాలయంలో తలదాచుకున్నారు. మాజీ అధ్యక్షుడు మహ్మద్ వహీద్ తనను అరెస్టు చేయిస్తారని ఆయన భయపడ్డారు.

మాల్దీవులకు భారత్ ఎన్నికల ప్రక్రియలో ఎంతగానో చేయూతనిచ్చింది. పరిశీలకులను పంపి కూడా ఉపసంహరించుకుంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగకపోవడమే దీనికి కారణం. యమీన్‌ను అధికారం నుంచి తప్పించేందుకు మాల్దీవియన్ ప్రభుత్వం అనేక చర్యలకు దిగింది. చీఫ్ జస్టిస్, పోలీసు ఉన్నతాధికారుల తొలగింపు, ఉపాధ్యక్షుడు, మాజీ రక్షణ మంత్రిని అరెస్టు చేయడం ఇందులో కొన్ని. ఈ చర్యలు ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు తావిచ్చాయి. ఇదే నేపథ్యంలో హిందూ మహాసముద్రం పరిధిలోని దేశాల పర్యటన నుంచి నరేంద్ర మోడీ మాల్దీవులను 2016లో మినహాయించుకున్నారు. తాజా సంక్షోభాన్ని మాల్దీవులు ఎలా అధిగమిస్తాయనేది ఇప్పుడు ఆసక్తికరం. భౌగోళిక రీత్యా భారత్‌కు మాల్దీవుల అవసరం ఎంతగానో ఉంది. చిన్న దేశమైనప్పటికీ వ్యూహాత్మకంగా వ్యవహరించడం భారత్‌కు తప్పనిసరి పరిస్థితి. ఆదుకోకుంటే చైనా వచ్చి అక్కడ తిష్టవేసే ప్రమాదముంటుంది. అసలే భారత సరిహద్దులో వీలైనప్పుడల్లా చైనా చికాకులను సృష్టిస్తోంది. తాజాగా మాల్దీవులలో సుప్రీం కోర్టు జడ్జిలనే అరెస్టు చేయడం సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది. దీన్ని పరిష్కరించడంలో భారత్ ఎటువంటి చర్యకు దిగుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఆపరేషన్ కాక్టస్ మాదిరిగా మరొక తీవ్రమైన అడుగు వేస్తుందా లేక దౌత్యపరమైన ఒత్తిడితో మాల్దీవులను ఒడ్డున పడేస్తుందా? వేచి చూడాల్సిందే.

● సుబ్రహ్మణ్యం.వి.ఎస్.కూచిమంచి

చరిత్రలో ఈ రోజు



1812: ఆంగ్ల రచయిత చార్లెస్ డికెన్స్ జననం. 1836లో ది పిక్‌విక్ పేపర్స్ అనే ప్రచురణతో ఆయన రచనా వ్యాసాంగం మొదలైంది.

1971: స్విట్జర్లాండ్ దేశంలో మహిళలకు ఓటు హక్కును అనుమతించారు.

1984: స్పేస్‌వాక్ చేసిన తొలి వ్యోమగామిగా బ్రూస్ క్యాండ్లెస్ చరిత్రకెక్కారు.

1990: సోవియట్ యూనియన్ ఇతర రాజకీయ పార్టీలను ఎన్నికలలో పోటీ చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ ఆమోదం తెలిపింది.

2005: అతి వేగంగా ప్రపంచాన్ని చుట్టిన వ్యక్తిగా బ్రిటన్‌కు చెందిన అలెన్ మాక్ అర్థర్ ఘనత సాధించారు.



మేధావులు ఎటువైపు..?

నేడు రాష్ట్రంలో, దేశంలో ఆదివాసీలు అస్థిత్వం కోసం అల్లాడిపోతుంటే, తమ హక్కుల కోసం గొంతెత్తి విల్లంబులు ఎక్కుపెడుతుంటే, రాజ్య హింసలో రాలిపోతుంటే అభివృద్ధి ముసుగులో అంతమైపోతుంటే ఆదివాసీల వైపు నిలబడాల్సిన కలాలు, గళాలు ఎందుకు మూగబోతున్నాయి..? ఎందుకు భయపడుతున్నాయి. గిరిజనేతర ఆధిపత్యాన్ని ఎదిరించడంలో ఆదివాసీలకు అండగా నిలవాల్సిన ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాలు, మేధావులు, విద్యావంతులు, రచయితలు, కవులు, కళాకారులు రాజకీయ విశ్లేషకులు, సామాజికవేత్తల నోళ్లు ఎందుకు మూగబోతున్నాయి. వారి ప్రయాణం ఎటువైపు..? తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలు తమ రిజర్వేషన్స్ కోసం భూమి కోసం, భుక్తి కోసం ఎస్‌టి జాబితా నుండి లంబాడీలనూ తొలగించడం కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు మిలిటెంట్ ఉద్యమాలు చేస్తుంటే, ఆదివాసీల ప్రజాస్వామిక డిమాండ్‌లను ఎందుకు ఆమోదించట్లేదు. తెలంగాణ ఆదివాసీ ప్రాంతంలో లంబాడీలకూ - ఆదివాసీలకు మధ్య తీవ్రమైన వైరుధ్యం సంఘర్షణ నెలకొంటే లంబాడీలు ఉద్యోగాలు, రిజర్వేషన్స్ భూములు దోచుకుంటుంటే ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఎందుకు నోరువిప్పటం లేదో సమాధానం చెప్పాలి...? ఈ దేశం కోసం, స్వయం పాలన కోసం రక్తం చిందించిన చరిత్ర ఆదివాసీలది. నేడు అదే కొమరంభీమ్ స్ఫూర్తితో, ఇంద్రవెల్లి పోరాటాన్ని పుణికి పుచ్చుకొని ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని గత 10 సంవత్సరాలుగా ఉద్యమాలు ఆదివాసీలు చేస్తుంటే కనీసం మద్దతు ఇవ్వకుండా స్పందించకుండా పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఆదివాసీ అస్థిత్వ ఉద్యమాలను అవమానిస్తున్నారు? మరోవైపు ఏజెన్సీ ఉద్యమాలను నిర్వహిస్తున్న ఆదివాసీలను అణిచివేస్తుంటే ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విప్లవ సంస్థలు, కవులు, కళాకారులు, రచయితలు మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అసలు ఈ బుద్ధిజీవులు లంబాడీల వైపా? ఆదివాసీల వైపా? తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఏజెన్సీలో నెల రోజులుగా 144 సెక్షన్ విధించి ఆదివాసీల గొంతు నొక్కుతుంటే ఈ నాగరిక సమాజం ఎందుకు మౌనం వహిస్తోంది. ఏజెన్సీలో ఆదివాసీల ఉద్యమ వార్తలపై ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ, నిరంకు శత్వపు శాసనాలు జారీచేస్తుంటే ఆదివాసీల వైపు నిలబడాల్సిన ప్రజాసంఘాల నాయకులు, రచయితలు ఏమయ్యారు? అడవిలో అన్నలు సైతం ఆది వాసీల ప్రజాస్వామిక ఉద్యమాల పట్లా అగ్రవర్ణ భావజాల వైఖరి కల్గి ఉండటం మోసం చేయటమే అవుతుంది. ఆదివాసులను అడ్డు పెట్టుకుని ఉద్యమాలు చేస్తున్న అన్నలు ఆది వాసీలకు జరుగుతున్న అన్యాయాలపైనా, దోపిడీ పైనా గళం ఎత్తకుండా రెండు కళ్ళ సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఏజెన్సీలో అనునిత్యం ఆదివాసీ ల హక్కుల గురించి మాట్లాడే విప్లవ సంస్థలు, వ్యక్తులు, శక్తులు నేడు ఆదివాసీల ఓట్లతో గెలిచి ఎన్నికైన ఎర్రజెండా పార్టీలు, బూర్జువా పార్టీలను ఆదివాసీల వైపు నిలబడకపోవడం, లంబాడీల పక్షాన మాట్లా డటం ఆత్మహత్య సదృశ్యంగా కనిపిస్తుంది. ఆదివాసీ సమాజంలో మనుగడ సాగిస్తున్న ఎర్ర భూస్వామ్య పార్టీలు కమర్షియల్ కమ్యూనిస్టు పార్టీలు మాట్లాడకపోవడం దారుణమే. స్వయంపాలన కోసం తపిస్తున్న ఆదివాసీల ప్రజాస్వామిక ఉద్యమాలకు మద్దతు ఇస్తారా లేదా లంబాడీ ఉద్యమాలకు మద్దతు ఇస్తారా? లంబాడీల ఆర్థిక, రాజకీయ, అంగబలాన్ని చూసి భయపడుతున్నారా? నేడు ఆదివాసీ సమాజానికి చెప్పాల్సిన అవసరం ఉంది. . ఆదివాసీలు ఈ దేశ పౌరులు కారా? వాళ్ళు మనుషులు కారా? ఈ దేశ మూలవాసులు కాదా? ఈ దేశ చట్టాలు, సంస్కృతి, పాలకవర్గాల సంక్షేమ పథకాలు ఇక్కడి ఆదివాసులకు చెందవా? ఆదివాసీలపై ఎందుకంత నిర్లక్ష్యం? పవిత్రమైన ఆదివాసీ ఉద్యమాలపైన ఎందుకు అంత ఉదాసీన వైఖరి? పవిత్రమైన ఆదివాసీ ఉద్యమానికి మావోయిస్టు ముద్ర వేయటం ఎంతవరకు సమంజసం. మావోయిస్టు ముద్రవేసి ఆది వాసీల గొంతు నొక్కాలని చూస్తున్నా కూడా మేధావులు, కవులు, కళాకారులు ఎందుకు స్పందించరు? లంబాడీల చరిత్ర, ఆర్థిక, రాజకీయ నేపథ్యం, చరిత్ర పరిశీలించకుండా లంబాడీలను ఎస్‌టిలు గా ఎలా పరిగణిస్తున్నారో, నేటి ప్రజా సంఘాలు ఆదివాసీ లకు సమాధానం చెప్పాలి. లేకపోతే లంబాడీల ఓటు బ్యాంకు రాజకీ యాలకు భయపడుతున్నారా? సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సైతం ఎస్‌టి వర్గీకరణ గురించి మాట్లాడుతూ ఆదివాసుల్ని తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారు. సాయుధ పోరాటం మొదట చేసింది ఆదివాసీలు. ఆదివాసుల్ని చూసి మిగతా విప్లవ పార్టీలు నేడు సాయుధ పోరాటం చేస్తున్నాయి. నేడు భారత దేశంలో 5, 6వ షెడ్యూల్ ఆదివాసీ భూభాగంలో ఉన్న గిరిజనేతరుల గురించి, గిరిజనేతరుల దోపిడీ గురించి, గిరిజనే తర సామ్రాజ్య వాదం గురించి మాట్లాడ కుండా కేవలం ఆదివాసీల గురించి, ఆదివాసీల హక్కుల గురించి మాట్లాడటం వృథా అవుతుంది. ఒకే బోనులో పులి, జింక ఎలా జీవిస్తాయో, ఒకే బోనులో ఒకే కలుగులో ఎలుక, పిల్లి ఎలా జీవిస్తా యో కూడా నేడు గిరిజనేతర విప్లవ పార్టీలు సమాధానం చెప్పాలి. నేడు కాలక్రమేణ ఏజెన్సీలో గిరిజనేతర హక్కుల గురించి మాట్లాడు తున్నారు. కాని అదే ఏజెన్సీలో భారత రాజ్యాంగంలో ఉన్న ఆదివాసీల హక్కులు ఎలా ఎందుకు అమలు కావట్లేదో ఈ గిరిజనేతర విప్లవ పార్టీలు, గిరిజనేతర ప్రజా సంఘాలు ఆదివాసీలకు సమాధానం చెప్పాలి. అన్ని పార్టీలు ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్పి గిరిజనేతర ఆధిపత్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. లంబాడీల వైపయితే ఈ రాష్ట్రంలో ఏజెన్సీలో 5వ షెడ్యూల్ ఆదివాసీ ప్రాంతంలో ఏ గిరిజనేతర రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఉండాల్సిన అవసరం లేదు. ఆదివాసీ ఉద్యమాలకు మద్దతు ఇవ్వని రాజకీయ, విప్లవ పార్టీలను, ప్రజా సంఘాలను ఏజెన్సీలో బహిష్కరించాల్సిన సమయం ఆసన్నమైంది.

● వూకె రామకృష్ణ దొర, 9866073866

వేమన పక్ష భావజాలం!

నిత్యం సత్య ప్రమాణంగా మనకు నచ్చినా నచ్చకపోయినా అనేక భావజాలాలతో జలదరించిపోతుంటాము. మనిషికే కాదు. మార్జాలాని(పిల్లి)కి కూడా, మహత్తరమైన భావజాలం వుంటుంది. తను పాలు తాగుతూ, ఎవరూ చూట్టం లేదనుకుంటుంది. అది దాని భావజాలం.

అలాగే, జనాభా లెక్కలకు తక్కువ కాకుండా గుట్టలు గుట్టలుగా పుట్టుకొస్తున్న జనంలో కూడా, అచ్చం ఇలాంటి భావజాలం వున్న వాళ్ళు కూడా చాలామందే వున్నారు. ముఖ్యంగా లంచం అనే మంచంపైన పవళించే వాళ్ళు, తమ తెలివితేటల్ని ఎవరూ పసికట్టడం లేదనుకొంటారు. మానవ మాత్రులు పసికట్టలేకపోయినా, ఈనాటికీ ఎవరికీ అర్థంకాని, కొన్ని మానవాతీత శక్తులు, ఎప్పుడూ వీళ్ళవెంట పడుతూనే ఉంటాయన్న సంగతి వీళ్ళకు తెలియదు.

కాలచక్రంలో మాత్రం అందరూ సమానులే కదా! వాళ్ళరోజులు బాగా లేనప్పుడు, ఈ శక్తులు లేవనే వాళ్ళను కూడా వదలిపెట్టవన్న సంగతి, బహుశా వాళ్ళకు కూడా తెలిసుండకపోవచ్చు. అవి ఎప్పుడో అప్పుడు చప్పుడు కాకుండా, వాళ్ళకు మాత్రమే, ఆ చప్పుడు వినపడేలా చేసి, పదే పదే వినిపించి, మానసికంగా కృంగదీస్తుంటయ్. అలాంటి సందర్భాలలో కూడా గంభీర వదనాలతో దీర్ఘోపన్యాసాలతో, అందర్నీ ఆకట్టుకోవడానికి, కనికట్టు చేయడానికి, వివిధ ప్రక్రియల్నీ, శాస్త్రీయ ఆధునిక విజ్ఞానాన్ని, ప్రయోగించి, విరుచుకుపడే ప్రయత్నం చేస్తుంటారు. అయినా ఏం లాభం? వీళ్ళపని వీళ్ళు చేస్తుంటే, వాళ్ళను బాధించేలా వాటిపని అవి చేస్తూనే ఉంటాయి.

ఎవరి విషయంలోనైనా సరే తెలియక చేసిన తప్పుల్ని క్షమిస్తామేమో గానీ, తెలిసి చేసిన తప్పుల్ని ఏమాత్రం క్షమించకపోగా, వాళ్ళ గుట్టురట్టు చేసి ఏదో ఒక రోజున, అందరిముందూ తలదించుకొనేలా చేస్తాయి. మందుతాగి, వాహనాలను నడుపుతూ, అనేకమంది విలువైన ప్రాణాలను అంతమొందించే వాళ్ళనూ, మానభంగ ప్రవీణులనూ, అవినీతి సామ్రాట్టులనూ, చట్టం పరిధిలోకి తీసుకువచ్చి శిక్ష పడేలా చేస్తాయ్. అయినా, ఎంతోనైపుణ్యం కలిగిన వీళ్ళకు, ఈ చట్టాల్ని కాగితపు గొట్టాల్లా మార్చుకొనే అవకాశాలు కోకొల్లలు. బెయిల్ అనే దివ్యశక్తి, రోబోలా వీళ్ళ వెంటపడి కనికరిస్తూనే ఉంటుంది వాళ్ళ యోగం బాగున్నంతవరకూ.

ఇటువంటి ప్రస్తుత సమాజ నేపథ్యంలో, ఒక్కొక్కరి భావజాలం ఒక్కో విధంగా వుంటున్నందున, అప్పుడప్పుడూ, బంధుమిత్ర సపరివారంగా, మా ఇంటికి వచ్చేవారిలో కొందరు మీది ఏ పక్ష భావజాలం? అని అడుగుతుంటారు.

అయ్యో! అది కూడా మీకు తెలియదా? అందరిలోను దాదాపుగా ఒకే ఒక భావజాలం ఎప్పుడూ వుంటూనే ఉంటుంది. అదే పక్షపాత భావజాలం, ఆ తర్వాతనే, ఎవరెన్నుకొన్న భావజాలంతో వాళ్ళు సతమతమవుతుంటారు. అలాగే నేను కూడా వేమనపక్ష భావజాలాన్నే ఎన్నుకొని విహరిస్తుంటాను. అని అంటుంటాను.



ఎందుకంటే ఆయన చెప్పిన ప్రతి విషయంలోనూ నేడు మనం చూస్తున్న వింతప్రకృతి, వికృతి, సంస్కృతి, రకరకాలుగా కనువిందు చేస్తూనే ఉన్నాయి. ఆత్మశుద్ధిలేని ఆచారం, భాండశుద్ధిలేని పాకం, చిత్తశుద్ధిలేని శివపూజగురించి చక్కగా వివరించారాయన. అలాగే గంగిగోవు పాలు, మేడిపండు, వంటి వాటి గుణగణాలు చెప్తూనే అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను, కులములోన నొకడు గుణహీనుడుండిన అల్పబుద్ధి వాని కధికారమిచ్చిన ఎలుక తోలు తెచ్చి ఏడాది ఉతికినా, ఆశ పాపజాతి అన్నింటికంటే, చెప్పులోన రాయి... ఇంటిలోని పోరు ఇంతింతగాదయా అంటూ ఇలా ఎన్నో విషయాలను ఆయన తన వేమన శతకంలో చెప్పారు.అంతేకాదు అందరి మనస్థత్వాలకూ సరిపడే భావజాలాన్ని అందించిన మహనీయు డు యోగి వేమన. భవిష్యద్దర్శనం చేసిన దైవాంశ సంభూతుడు. కనుకనే నాస్తికులకు నచ్చేట్లుగా, ఆస్తికులు మెచ్చేట్లుగా, ఆస్తిపరులు పరవశించేలా, వివిధరకాల చాతుర్యాలతో, చాతుర్వర్ణాలనూ చమత్కరిస్తూ, తర్కిస్తూ ప్రతి మనసునూ, స్పర్శిస్తూ, స్పందింపజేసే సందేశమిచ్చిన సాంఘిక సంస్కర్త.

ఆయన్ను స్మరిస్తూ ఆయన భావజాలాన్ని ఆకళింపు జేసుకొని, ఎవరి తప్పులను వారు సరిదిద్దుకొంటూ, ఒకరి తప్పులను మరొకరిపై రుద్దకుండా, ఒకరొకరూ గుద్దుకోకుండా, సద్దుమణిగి, సద్గుణ సంపన్నులుగా వ్యవహరించాలన్న ఆయన భావజాలాన్ని మించిన మరో భావజాలమేదో వుంటుందని నేననుకోను. అందుకే వేమనపక్ష భావజాలమంటేనే నాకిష్టం. అందరి అభీష్టం కూడా ఇదేకావాలని ఆశిద్దాం!

● షణ్ముఖశ్రీ, 8897853339

"Everyday NewsPapers"

గాంధీలో సేవల బంద్

● ఎమర్జెన్సీ మినహా అన్ని సేవలు నిలిపివేత ● సూపరింటెండెంట్‌ను తప్పించాలని ఆస్పత్రి ఎదుట ధర్నా ● సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు : జూ.డా సంఘ అధ్యక్షుడు సంజయ్



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : గాంధీ ఆస్పత్రిలో మంగ ళవా రం పీజీ విద్యార్థులు విధులను బహిష్కరించి ఆస్పత్రి ఎదుట ధర్నాకు దిగారు. సూపరింటెండెంట్ మాకొద్దంటూ వారు నినాదాలు చేశారు. ఈ సంఘటనతో రోగులు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సోమ వారం సూపరింటెండెంట్ వల్ల ఇబ్బందులు పడుతు న్నామని, ఆయన పరుషపదజాలంతో తిడుతున్నాడని సూపరింటెండెంట్ చాంబర్‌ను చుట్టుముట్టిన సంగతి తెలిసిందే. దీంతో సూపరింటెం డెంట్ శ్రావణ్‌కుమార్ పీజీ విద్యార్థుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మంగళవారం ఇదే విషయమై సూపరింటెండెంట్‌ను తొలగించేదాకా తాము విధులకు హాజరుకామని విద్యార్థులు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగా రు. దీంతో రోగుల సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఎమర్జెన్సీ మినహాయించి అన్ని సేవలను వైద్యులు బహిష్కరించారు.

వైద్యులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డా.సంజయ్

ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ వైద్యులకు కనీస సౌకర్యాలను కల్పించడం లేదని, పనిభారం పెరిగిం దని ఇవన్నీ సమస్యలు పరిష్కరించాలన్నందుకు మాపై సూపరింటెండెంట్ కక్షగట్టి ఇలా వ్యవహరిస్తున్నారని పీజీ వైద్య విద్యార్థినులను సైతం బూతులు తిడుతున్నాడని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఎమర్జెన్సీ మినహాయించి అన్ని సేవలను తాము బహిష్కరిస్తున్నామన్నారు. చాలా హెచ్‌ఓడీలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరి స్తున్నారని తప్పంతా వారిదే పెట్టుకొని మాపై బురదజల్లు తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో మా పోరాటానికి ప్రభుత్వ వైద్యుల సంఘం క ూడా మద్దతు ప్రకటించే అవకాశం ఉందన్నారు. 15 సంవత్సరాలుగా ఇక్కడ అవినీతి రాజ్యమేలుతుందని ప్రస్తుతం మాపై వాటిని రుద్దడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. చాలా హెచ్‌ఓడీలపై సూపరింటెండెంట్ పర్యవేక్షణ కొరవడిందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆయన హెచ్‌ఓడీగా ఉన్న గ్యాస్ట్రో ఎంటాలజీలో కూడా చాలా కుంభకోణాలు జరిగాయని దానిపై నిలదీస్తే ఏమి మాట్లాడడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయమై సీరియస్‌గా తీసుకొని మాతో చర్చలు జరిపి మా సమస్యలను పరిష్కరించడంతో పాటు సూపరింటెండెంట్‌ను మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. సుమారు 600 మంది పీజీ విద్యార్థులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు దీనిని ఇలానే కొనసాగిస్తామని ఆయన హెచ్చ రించారు.

ఇది మా ఇంటి సమస్య..త్వరలోనే పరిష్కరించుకుంటాం గాంధీ సూపరింటెండెంట్, డాక్టర్ శ్రావణ్‌కుమార్

ఇది మా ఇంటి సమస్య లాంటిది. త్వరలోనే దీనిని పరి ష్కరించుకుంటాం. పీజీ విద్యార్థులు కొన్ని సమస్యలను లేవనెత్తారు. వాటిని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిం చాల్సి ఉంటుంది. అన్ని హెచ్‌ఓడీలతో సమావేశం నిర్వహించా. విద్యార్థులు లేవనెత్తిన సమస్యలను కూడా వారితో చర్చించాను. పీజీ విద్యార్థులు లేవనెత్తిన అంశాల్లో మొదటగా చెప్పుకోదగినది 317 మిషన్లు గాంధీలో మరమ్మత్తులను చేయించాల్సి ఉంది. ప్రస్తుతం దానికి సంబంధించి ఒక ప్రముఖ కంపెనీని టెండర్ ద్వారా పిలిచి వాటిని రిపేర్ చేయిస్తున్నాం. సుమారుగా సంవత్సరంలోపు ఈ యంత్రాలను రిపేర్ పూర్తి అవు తుంది. నేను విధి నిర్వహణలో కచ్చితంగా ఉండాలని చెపి ్పనందుకు వారు బాధపడ్డారు. మన ఇంట్లో వాళ్లు ఒక్కోసారి మన మీద అలగడం సహజమే కదా. అందుకే ఇది మా ఇంటి సమస్యగా పేర్కొంటున్నా. ఒకపెద్దమ నిషిగా నేను కోపం వ్యక్తం చేయడం వారికి నచ్చలేదు. త్వరలోనే ఆస్పత్రిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం.



రోడ్డెక్కిన ఫార్మ్ డీ వైద్యులు

ఆరు రోజులైనా స్పందన కరువు

కరీంనగర్, ప్రభన్యూస్ బ్యూరో : ఫార్మ్ డీ వైద్యులు, విద్యార్థులు ఆరు రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. ఆరు సంవత్సరాల కోర్సును పూర్తిచేసినా ఫలితం లేకపోవడంతో ఆందోళన బాట పట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ఫార్మ్ డీ కళాశాలలు 118 ఉండగా తెలంగాణ రాష్ట్రంలో 65 ఉన్నాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో తిమ్మాపూర్‌లో చైతన్య, వాగేశ్వరీ, జోతిష్మతి, ఎల్కతుర్తిలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఈ కోర్సులు ఉన్నాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 13 కళాశాలలు ఉన్నాయి. 2008లో ఈ కోర్సును ప్రవేశపెట్టగా 2014లో మొదటి బ్యాచ్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు బయటకు వచ్చిన నాలుగు బ్యాచ్‌ల నుంచి 3500 మంది డాక్టర్ పట్టా పొందారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అభ్యసించిన వారు 350 వరకు ఉన్నారు. వీరందరికి డాక్టర్ పట్టా కూడ లభించింది. తెలంగాణ ప్రభుత్వం 2015లో కమిటీ రిపోర్టు ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పంది కాని ఇప్పటివరకు ఆ దిశగా భర్తీలు జరగలేదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఫార్మ్ డీ వైద్యులు, విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించి హామీ ఇవ్వగా తెలంగాణ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి నుంచి ఎలాంటి స్పందన రాక పోవ డంతో ఆందోళన కొనసాగించాలని నిర్ణయించారు. వరంగల్‌లో ర్యాలీ నిర్వహించి ఆందోళన కొనసాగిస్తుండగా కరీంనగర్‌తోపాటు ఇతర జిల్లాల్లో దీక్షలు చేపట్టారు.

హైదరాబాద్‌లో, కరీంనగర్‌లో ర్యాలీలకు అను మతులు లభించలేదు. సీఎల్‌పీ ఉప నాయకుడు టీ.జీవన్ రెడ్డి, మాజీ మంత్రి డీ.శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ సంతో`ష్‌కు మా ర్‌తోపాటు వివిధ పార్టీల నేతల దీక్షలకు సంఘీ భావం ప్రకటించారు. క్లినికల్ ఫార్మసీ సేవలను భారతదేశంలో వినియోగించడానికి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) డాక్టర్ ఆఫ్ ఫార్మసీ కోర్సును 2008లో ప్రవేశపెట్టారు. ఈ కోర్సులు చేరే వారు ఐదు సంవత్సరాలు కళాశాలలో, ఒక సంవత్సరం పూర్తిగా హాస్పిటల్‌లో శిక్షణ పొందుతారు.

ఫార్మ్ డీ డాక్టర్లు ఔషధ సేవలను అందించడంలో ఎండీ వైద్య నిపు ణులతో సరిసమానమైన నైపుణ్యత కలిగి ఉంటారు. అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో క్లినికల్ ఫార్మసీ అవ సరాన్ని గుర్తించి రోగి సేవలకు విని యోగిం చుకోవలసిన అవసరం ను ప్రభుత్వం గుర్తిం చడం లేదు. వందకోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశం లో వీరి సేవల వినియోగం ఎంతగానో అవసరం ఉండగా తెలుగు రాష్ట్రాల్లో వీరి సేవలను గుర్తిం చడంలేదు.

టీఎస్-పాస్ విజయవంతం చేసిన

అధికారులకు నేడు సన్మానం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నూతన పారిశ్రామిక పాలసీ (టిఎస్-పాస్)ని విజయవంతంగా అమలుచేసి అనుకున్న లక్ష్యాలను సాధించడంలో కీలకపాత్ర పోషించి రిపబ్లిక్ డే సందర్భంగా గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా అవార్డు లను అందుకున్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి పి.సత్యనారాయణరెడ్డి, తెలంగాణ ఫ్యాక్టరీస్ డైరెక్టర్ పీఎం చంద్రమోహన్, ఎన్‌పిడిసిఎల్ సీఎండి జి.రఘుమారెడ్డి, పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ సంగ సురేష్, పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ బాబును తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ (టిఐఎఫ్) తరపున ఈనెల 7న సన్మానిస్తున్నట్లు ఫెడరేషన్ అధ్యక్షుడు కె.సుధీర్‌రెడ్డి తెలిపారు. పాశమైలారం ఇండస్ట్రియల్ అసోసియేషన్, ఆల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్స్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ సన్మాన కార్యక్రమానికి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ పారిశ్రామికవేత్తలు విజయవంతం చేయాలని కోరారు. కేవలం 15 రోజుల్లో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులను ఇవ్వడం ద్వారా కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి పుంజుకునేలా ఈ ఐదుగురు అధికారులు వారి శాఖల తరపున విశేషకంగా కృషి చేశారని సుధీర్‌రెడ్డి తెలిపారు.

కీసర పోలీసులకు మన్ననలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కీసరలోని పెద్దమ్మ చెరువులో దూకి ఓ నిండు కుటుంబం ప్రాణాలు తీసుకున్న కేసులో కీసర పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. సీఐ, ఎస్ఐ ఇతర కానిస్టేబుళ్లు డ్యూటీలో నిబద్ధత చాటుకున్నారు. చెరువులోకి దూకి శవాలను వెలికితీశారు. సాధారణంగా నీళ్లో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటనల్లో పోలీసులు ఒడ్డున ఉండి.. స్థానికులనో.. గత ఈతగాళ్లనో రంగంలోకి దింపి మృతదేహాలను బయటకు తీయించే ప్రయత్నం చేయిస్తారు. కానీ కీసర పోలీసులు మాత్రం స్వయంగా చెరువులోకి దిగి మృతదేహాలను బయటకు తీసి అందరి మన్ననలు పొందారు.

ఇద్దరు రైతుల ఆత్మహత్య

ఆదిలాబాద్, ప్రభన్యూస్ బ్యూరో : అప్పుల బాధతో నిర్మల్ జిల్లా, ముథోల్‌లో ఒక రైతు, మంచిర్యాల జిల్లా, దేవునిగూడ గ్రామంలో మరో యువరైతు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముథోల్ మండల కేంద్రంలోని కోలీగల్లీకి చెందిన బర్మోల్ల శంకర్ (48) అనే రైతు మంగళవారం అప్పుల బాధతో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కోదాడి రాజు తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్ తనకున్న రెండేకరాల వ్యవసాయ భూమిలో పంటలను సాగు చేస్తున్నాడు. పంట దిగుబడులు అనుకున్న రీతిలో పండకపోవడంతో రూ. 2లక్షల నుండి రూ. 3 లక్షల వరకు అప్పులు చేశాడు. మనస్తాపంతో బావిలో దూకి శంకర్ శవమై తేలాడు. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామానికి చెందిన సుద్దగోనె రవీందర్ (35) అనే రైతు అప్పుల బాధతో క్రిమి సంహారక మందు తాగి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా ఇరుగు పొరుగు వారు మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. రవీందర్ మంచిర్యాలలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు గ్రామ సర్పంచ్ గవ్వాల లక్ష్మి శ్రీకాంత్ మంగళవారం తెలిపారు.

వైద్య ఆరోగ్యపథకాలు భేష్

● కేసీఆర్ కిట్ల పథకం వెరీ స్పెషల్ ● కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రీతిసూడాన్ ● రాష్ట్రంలో పథకాల అమలు తీరుపై సంతృప్తి ● మరిన్ని నిధులు రావడానికి కృషి చేస్తానని మంత్రి లక్ష్మారెడికి హామీ

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : తెలంగాణ వైద్య ఆరోగ్య పథకాలు బాగున్నాయని అందులో కేసీఆర్ కిట్ల పథకం వెరీ స్పెషల్‌అని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రీతిసూడాన్ పేర్కొన్నారు. మంగ ళవారం ఆమె వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం తరపున పలు ప్రతిపాదనలు అందాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథ కాల గురించి మంత్రితో ఆమె సమీక్షించారు. అలాగే వైద్య మంత్రి రాష్ట్రం తరుపున కేంద్రానికి పలు ప్రతిపాదనలు చేశారు.

ప్రతిపాదనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి

ఎయిమ్స్ రాష్ట్రానికి ఇవ్వడానికి అధి కారి కంగా ఎలాంటి సమస్య లేదని ఆమె మం త్రితో పేర్కొన్నారు. అయితే ఈ విషయం కేంద్ర ప్రభు త్వం పరిధిలో ఉందని రాజకీయ నిర్ణ యం జర గాల్సి ఉందన్నారు. కొత్తగా ఏర్పా టు చేస్తున్న సిద్దిపేట, సూర్యాపేట, నల్లగొండ, వైద్య కళా శాలకు మరిన్ని నిధులు ఇవ్వడానికి ప్రయ త్నిస్తామన్నారు.



మరోవైపు ఆయా కాలేజీల్లో నేషనల్ పూ ల్ కింద యూజీ, పీజీ సీట్ల పెంపు, వైద్య విద్య అభివృద్ధి పరిశోధనలకు తగిన ప్రోత్సాహం అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన మాతా శిశు వైద్యశాలలను పరిశీలించిన ఆమె మరికొన్ని మాతాశిశు ఆస్పత్రులు మంజూరు చేస్తామన్నారు. దేశంలోనే తెలంగాణకు ఉత్తమ అవార్డు దక్కడంపై ఆమె అభినందనలు తెలిపారు.

బస్తీ దవాఖానలకు వెన్నుదన్నుగా నిలుస్తాం

కొత్తగా మరిన్ని నవజాత శిశువు, ఐసీయూ, డయాలసిస్, క్యాన్సర్, వ్యాధి నిర్ధారణ, కేంద్రాలకు అవసరమైన నిధుల విషయం పరిశీలిస్తామన్నారు. తెలంగాణలో అవయవ మార్పిడిలు విజయవంతంగా అమలు జరుగుతున్న తీరును మంత్రి ఆమెకు తెలియచేశారు. దీంతోపాటు వెల్‌నెస్ కేంద్రాల నిర్వహణ తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. దీనికి మరిన్ని ప్రోత్సాహకాలు అవసరం ఉందని మంత్రి ఆమెతో పేర్కొన్నారు. అధునాతన ఆపరేషన్ థియేటర్లు, ఇతర పరికరాలు, సదుపాయాల కోసం తగిన ప్రోత్సాహం అందే విధంగా చూడాలని మంత్రి ఆమెను కోరారు. సెంట్రల్ హెల్త్ స్కీంకు మించి ఉచితంగా అందిస్తున్న మందులు ఇతర వివరాలను ఆమె శ్రద్ధగా విన్నారు. అలాగే ఈ మధ్య ప్రారంభించిన బస్తీ దవాఖానలకు వెన్నుదన్నుగా నిలుస్తామని ఆమె మంత్రితో తెలిపారు. నిజామాబాద్, కరీంనగర్‌లకు పీఎం స్వాస్థ్య సమృద్ధి యోజన పథకం కింద మరింత సాయం చేస్తామని ఆమె తెలిపారు.

ఇక అంగన్‌వాడీల్లోనూ ఆధార్ నమోదు

నిర్వాహకులకే బాధ్యతలు

ఆంధ్రప్రభ, హైదరాబాద్: ఆధార్ నమోదును మరింత సులభం కానుంది. రాష్ట్రంలో ఆధార్ కష్టాలకు ప్రభుత్వం కల్పిస్తున్న వెసులుబాటుతో చెక్ పడనుంది. ఇక మీదట అంగన్‌వాడీ కేంద్రాలన్నీ ఆధార్ నమోదుకు శ్రీకారం చుట్టనున్నాయి. గ్రామస్థాయిలోని ప్రజలకు మేలు కల్గించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అవలంభిస్తోంది. మీ సేవలు పట్టణ, మండల కేంద్రాల్లోనే ఉండటంతో గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా జన్మించిన పిల్లలు, ఆధార్ కార్డు లేనివారికి ఇబ్బందులు ఉన్నాయని గుర్తించిన ప్రభుత్వం ప్రజల భారాన్ని నివారించేందుకు ఈ వెసులుబాటుకు సిద్దమవుతోంది. పరిస్థితిని చక్కదిద్దేందుకు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులకే ఆధార్ నమోదు బాధ్యతలు అప్పగించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. మహిళా,శిశు సంక్షేమ శాఖకు ఆధార్ రిజిస్ట్రార్‌గా అధికారాలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఐసీడీఎస్‌లను ఆధార్ నమోదు ఏజెన్సీలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏజెన్సీల పర్యవేక్షణలో ప్రధన అంగన్‌వాడీ కేంద్రాలు ఆధార్ నమోదు బాధ్యతలు నిర్వహించనున్నాయి. కాగా రాష్ట్రంలో 149 ఐసిడిఎస్ ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ఇందులో 99 ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల్లో ఉండగా, 25 ప్రాజెక్టులు పట్టణాల్లో, మరో 25 ప్రాజెక్టులు ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్నాయి. వీటి పరిధిలో 35వేల 700ల అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఐసీడీఎస్ పరిధిలోని సీడీపీవో (శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి)కు ఆధార్ ఏజెన్సీ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించడంతో 149 ఆధార్ ఏజెన్సీలు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.

డాక్టర్ పట్టా ఉంది...ఉద్యోగాలివ్వండి

లేకపోతే బలిదానాలకు సిద్ధం:ఫార్మా డీ పట్టభద్రులు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డిగ్రీలు ఉన్న తమకు ఉద్యోగావకాశాలు కల్పించి ఆదుకోవాలని తెలంగాణ ఫార్మాడి డాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆరు సంవత్సరాల క్లీనికల్ ఓరియంటెడ్ కోర్సు పూర్తి చేసిన తమకు ఫార్మాసిస్ కేడర్ కల్పించి ఉద్యోగాలు ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. బలిదానాలు చేసుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామంటే అందుకు తాము సిద్ధంగా ఉన్నామని చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ రామ లక్ష్మి, డాక్టర్ గంధం జేరూషా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రంజిత్, కార్యదర్శి ప్రశాంత్,సంయుక్త కార్యదర్శి డాక్టర్ బారి నరేష్‌తో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఫార్మాడి కోర్సును ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వం అనుమతితో దేశవ్యాప్తంగా 2008 లో ప్రారంభించిందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా 4 బ్యాచ్‌లకు చెందిన 6 వేల మంది విద్యార్థులు తమ కోర్సును పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వైద్యుల కంటె తామేం తక్కువ కాదనీ,వైద్యులు ప్రిస్కిప్షన్ రాస్తే ....దాన్ని ఎలా వాడాలో సంపూర్ణ పరిజ్ఞానం తమకు ఉంటుందన్నారు. నిబం ధనల మేరకు మొదటి మూడు సంవత్సరాలు పాఠ్యాంశాలతో పాటు ప్రాక్టికల్స్‌తో పాటు ఆస్పత్రి సందర్శనలు ఉంటాయని తెలిపారు. నాల్గో సంవత్సరంలో తరగతులకు హాజరవడంతో పాటు వారానికి నాలుగు సార్లు ఆస్పత్రి సందర్శనలు చేసి రోగు లకు సేవలందిస్తామని, ఐదో సంవత్సరంలో వార్డుల్లో రౌండ్లు,బెడ్ సైట్ ట్రైనింగ్, ఆరో`సంవత్సరంలో ఆసుపత్రిలోనే పూర్తిగా ఇంటర్న్ షిప్ చేయాల్సి ఉంటుందని చెప్పారు.రెసిడెన్సీ ప్రోగ్రాంలో ఆరు నెలల పాటు జనరల్ మెడిసిన్, తర్వాత ఒక్కో విభాగంలో రెండు నెలల చొప్పున మూడు స్పెషాలిటీలలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.ఔషద సేవలందించడంలో ఎండి నిపుణులతో పాటు సరిసమానమైన నైపుణ్యం తమకు ఉంటుం దని,రోగి లక్షణాలు మందులకు సంబంధించిన లాభ,నష్టాలను గూర్చి పూర్తి అవగాహన ఉంటుందని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమం

17నుంచి డీఎంహెచ్ఓ ఆఫీసుల ఎదుట ధర్నాలు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : త్వరలో సమస్యల సాధనకై మూడు దఫాలుగా ఉద్య మించడానికి సమాయత్తం అవు తున్నామని ప్రజారోగ్య మరియు వైద్య ఉద్యోగుల యూ నియన్ తెలంగాణ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. హిమాయ త్‌నగర్ ఆదర్శనగర్‌లోని ఎన్ఎస్ఎస్‌లో మంగ ళవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర స్థాయి ఉద్యో గులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఈసందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత కూడా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని,తమను ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జన వరి 27వ తేదీన సమ్మె నోటీసు అందరూ ఉన్నతాధికారులతో మంత్రి, సీఎంకు కూడా ఇచ్చామన్నారు. ఈనెల 17వ తేదీన అన్ని జిల్లాల్లోని డీఎంహెచ్ఓ ఆఫీస్‌ల ఎదు ట ధర్నాలు చేయా లని నిర్ణయించినట్టు తెలిపారు. 27వ తేదీ నుంచి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీసు ఎదుట నిరాహార దీక్షలు చేపడతామన్నారు.

డ్రగ్స్‌ముఠా గుట్టు రట్టు

● నైజీరియన్‌తో సహా ఇద్దరు నిందితుల పట్టివేత ● 75ఎల్ఎస్‌డీ డ్రగ్స్‌స్టాంప్స్ స్వాధీనం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భాగ్యనగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టును సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, నారాయణ గూడ పోలీసులు సంయుక్తంగా రట్టు చేశారు. ముగ్గురు సభ్యులుగా గల ముఠాను అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితుల వద్ద నుంచి భారీ మొత్తంలో డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు స్వాధీనం చేసు కున్న వాటి లో దాదాపుగా నాలుగు లక్షల విలువైన 75 ఎల్ఎస్‌డీ డ్రగ్స్ స్టాంప్స్, 30 గ్రాముల చరాస్, 30 గ్రాముల గంజాయి, ఒక గ్రాము హెరాయిన్ ఉన్నాయి. వీటితో పాటు ఒక ఫోర్డ్ ఎండీవర్ కారు, నాలుగు సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. అరెస్టయిన ముగ్గురు నిందితుల్లో ఒకరు నైజీరియన్ కావడం గమనార్హం. వివరాల్లోకి వెళితే.. నైజీరియన్ అగలా అలూమా ఫ్రైడే(30), జమ్మూకాశ్మీర్‌కు చెందిన అబిద్ నజీర్(27), హైదరా బాద్ బాగ్ అంబర్‌పేటకు చెందిన యాష్ సుంకర((19)లు హైదర్‌గూడ మధుశాల బార్ అండ్ రెస్టారెంట్ వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. కాలేజీ విద్యార్థులనే వీరు టార్గెట్ చేస్తున్నారని పోలీసులు తెలిపారు. నిందితుడు యాష్ సుంకర హిమాయత్‌నగర్ సెయింట్ పాల్స్ డిగ్రీ కళాశాలలో బీబీఏలో గ్రాడ్యుయేట్ చేశాడు. తరచూ గోవా విజిట్ చేస్తుంటాడు. ఇంట్లో మాత్రం ముంబైకి వెళుతున్నానని చెప్పేవాడు. గత సంవత్సరం సుంకర గోవా విజిట్ చేసిన సందర్భంలో గోవాలో ఉంటూ జమ్మూ కాశ్మీర్‌కు చెందిన డ్రగ్స్ సరఫరాదారుడు అబిడ్ నజీర్ పరిచయమయ్యాడు. తన స్నేహితుడి అడిగిన మేరకు ఎల్ఎస్‌డీ డ్రగ్స్‌ను నజీర్ వద్దనుంచి సుంకర తీసుకు రావడమే కాదు.. నజీర్‌తో ఫ్రెండ్‌షిప్‌ను వృద్ధి చేసుకున్నాడు. దీంతె పలుమార్లు సుంకర గోవా వెళ్లేవాడు. గోవా వెళ్లే సమయంలో స్నాప్‌షాట్ అప్లికేషన్‌లో తన స్టేటస్‌ను పొందుపర్చి స్నేహితులనుంచి, తనకు తెలిసిన కస్టమర్ల నుంచి ఆర్డర్లను స్వీకరించేవాడు. తదనుగుణంగా నజీర్ నుంచి ఎల్ఎస్‌డి, చరాస్, హెరాయిన్ తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చేవాడు. ఉదాహరణకు ఎల్ఎస్‌డీ స్టాంప్ ఒక్కింటికి నజీర్ వద్ద రూ.1,000 నుంచి రూ.1,500 వరకు కొనుగోలు చేసి దానిని ఇక్కడ రూ.2,000 నుంచి రూ.3,000 వరకూ విక్రయించి అక్రమార్జనకు పాల్పడేవాడని పోలీసులు తెలిపారు. కాగా, నజీర్ డ్రగ్స్ సరఫరా దారైన నైజీరియన్ అగలా అలూమా ఫ్రైడే నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసేవాడు. కొద్ది రోజుల క్రితం సుంకర..నజీర్‌తో ఎల్ఎస్‌డీ, చరాస్‌కు భాగ్యనగరంలో మంచి డిమాండ్ ఉందని, ఇక్కడకు వాటిని తీసుకురమ్మని తెలిపాడు. దీంతో, నజీర్, నైజీరియన్ ఫ్రైడేలతో కలిసి నగరానికి చేరారు. సుంకరతో కలిసి ఈ ఇద్దరు డ్రగ్స్ విక్రయిస్తున్న తరుణంలో ఈ ముఠా సభ్యులు పోలీసులకు చిక్కారు. కాగా, నైజీ రియన్ ఫ్రేడే రెండు నెలల టూరిస్ట్ వీసా(20-05-2013 నుంచి 19-07-2013) పై నాలుగేళ్ల క్రితం ఇండియాకు వచ్చాడు. వీసా గడువు పూర్తయినా ఇండియాలోనే ఉండి డ్రగ్స్ బిజినెస్‌ను కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



కాగా, ప్రధానంగా విద్యార్థులు ఈ డ్రగ్స్‌కు బానిసలవుతున్నట్లు తెలుస్తోందని, తల్లిదండ్రులు వీరి కదలికలపై నిఘావుంచాలని, డ్రగ్స్ మత్తులో వారు బాని సలవ్వకుండా చూడాల్సిన బాధ్యత ముమ్మాటికీ తల్లిదండ్రులదేనని టాస్క్‌ఫోర్స్ డీసీపీ పి.రాధాకృష్ణారావు తెలిపారు. ఈ ముగ్గురు ముఠా సభ్యులు పట్టుబడటం ఇదే ప్రథమమని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వీరి వెనుక ఏ ముఠాలు లేవని ఆయన స్పష్టం చేశారు. గతంలోనూ వీరు పట్టుబడలేదని స్పష్టం చేశారు.

సౌదీలో నిజాంపేట వాసి

ఆత్మహత్య



ఫైల్

నిజాంపేట, ప్రభన్యూస్ : ఆర్థిక ఇబ్బం దు లు తాళలేక బతుకుదెరువు కోసం అరబ్ దేశాలకు వెళ్ళి అక్కడ సరియైన పని దొరకక, డబ్బులకు ఇబ్బందులు పడుతూ ఎందరో నిరుపేదలు మృత్యువాత పడుతున్నారు. తాజాగా మరో నిరు పేద బతుకుదెరువు కోసం సౌదీకి వెళ్ళి ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకున్న సంఘ టన వెలుగులోకి వచ్చింది. మెదక్ జిల్లా, నిజాం పేట మండల కేంద్రానికి చెందిన దాల మల్లేశం(36) రెండు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం సౌదీకి వెళ్ళాడు. రెండు సంవత్సరాలుగా అక్కడే పనిచేసుకుంటూ చాలీచాలని డబ్బులు ఇక్కడ నివాసముంటున్న కుటుంబానికి పంపిస్తున్నాడు. అయితే మంగళవారం సౌదీ నుంచి అతని స్నేహితులు ఫోన్ చేసి మల్లేశం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందించారు. దీంతో కుటుంబసభ్యులు లబోదిబోమంటూ రోధించారు. మృతునికి భార్య లక్ష్మీ, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. రెండేళ్ళ క్రితం బీడీ కంపెనీలో ప్యాకింగ్ బాయ్‌గా పనిచేసేవాడు. చాలీ చాలనీ వేతనంతో కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉండడంతో అప్పు చేసి సౌదీకి వెళ్ళాడు. సాఫీగా సాగుతుందనుకుంటున్న సమయంలో ఉరివేసుకొని సౌదీలో ఆత్మహత్య చేసుకున్నట్లు అక్కడే ఉన్న అతని స్నేహితులు తెలపడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పో యింది. ఈ విషయంలో నిజాంపేట ఎస్.ఐ ఆంజనేయులును వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం అందలేదని, కుటుంబీకులు కూడా సమాచారం అందించలేదని తెలిపారు.

రైలు కిందపడి

కానిస్టేబుల్ ఆత్మహత్య



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రైలు కిందపడి ఓ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మౌలాలీలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. లాలాపేట ఇందిరానగర్‌కు చెందిన సందీప్‌కుమార్(28) మొఘల్‌పురాలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతడికి కొద్దిరోజుల క్రితం ఫేస్‌బుక్ ద్వారా ఓ వివాహితతో పరిచయం అయింది. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారితీయడంతో వివాహిత భర్త సదరు కానిస్టేబుల్ సందీప్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులు శాఖాపరమైన చ ర్యలు తీసుకున్నారు. ఓ వైపు మీడియాలో కథనాలు.. మరోవైపు శాఖాపరమైన చర్యల కారణంతో మనస్తాపానికి లోనైన సందీప్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. సందీప్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు పోలీసుల దర్యాప్తులో ఉంది.

"Everyday NewsPapers"

Andhraprabha business 2018
బిజినెస్
BUSINESS

ప్రిఫరెన్షియల్ షేర్లుతో రూ.9వేల కోట్ల సేకరణ: ఎస్‌బీఐ

న్యూఢిల్లీ : ఈ నెల 9వ తేదీన జరగనున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బోర్డు సమావేశంలో ప్రభుత్వానికి ప్రెపరెన్షియల్ షేర్లను కేటాయించి రూ.8,800కోట్లు సేకరించనున్నట్లు ఎస్‌బీఐ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. ప్రభుత్వం గతేడాది అక్టోబర్‌లో 21 పీఎస్‌యు బ్యాంకులకు రూ.2.11 లక్షల కోట్ల మూలధనం సమకూరుస్తామని ప్రకటించింది. పీఎస్‌యు బ్యాంకుల్లో భారీగా పేరుకుపోయిన మొండిబకాయిల కారణంగా ప్రభుత్వం ఈ మూలధనం సమకూరుస్తుంది. రూ.2.11 కోట్ల మూలధనం సమకూర్చడానికి ముందు రూ.80వేల కోట్లను మొదటి విడతగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. దాని కంటే ముందు ప్రభుత్వం ఆరు సూత్రాలను బ్యాంకుల ముందు ఉంచుతోంది. దీని ద్వారా భవిష్యత్తులో బ్యాంకులు తిరిగి ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొరాదనేది ప్రభుత్వం ఉద్దేశం.



సీన్ రిపీట్!

- సెన్సెక్స్ 561 పాయింట్లు ఢమాల్
- గ్లోబల్ మార్కెట్ల ప్రభావం
- మదుపరుల సొమ్ము రూ.5వేల కోట్లు ఆవిరి

ముంబై : ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 1వ తేదీ నుంచి స్టాక్ మార్కెట్లు రోజు రోజుకు పతనం కావడమే తప్ప.. లాభాల రుచిని చూసిన పాపానపోలేదు. బడ్జెట్ తర్వాత రోజు నుంచి మార్కెట్లో ఇన్వెస్టర్లు అమ్మకాలు తప్ప షేర్లు కొనుగోలు చేయడం లేదు. దీనికి తోడు గ్లోబల్ మార్కెట్లు కూడా ఇదే రూటులో పయనిస్తుండటంతో సెంటిమెంట్ ప్రకారం దాని ప్రభావం భారతీయస్టాక్ మార్కెట్లపై కనిపిస్తోంది. మంగళవారం నాడు బీఎస్‌ఈ 561 పాయింట్లు పతనమైంది. దీంతో మదుపరుల సొమ్ము రూ.2.72 లక్షల కోట్లు ఆవిరయ్యింది. సెన్సెక్స్ నెల కనిష్టానికి 34,195.94 పాయింట్లకు దిగివచ్చింది. నిఫ్టీ కూడా 168.30 పాయింట్లు నష్టపోయి 10,498.25 వద్ద ముగిసింది.

వాల్‌స్ట్రీట్ భారీ నష్టాల్లో కూరుకుపోవడంతో దాని ప్రభావం గ్లోబల్ మార్కెట్లపై పడి ఇక్కడా కూడా స్టాక్ మార్కెట్లు భారీగా పతనం అయ్యాయి.

సోమవారం నాడు అమెరికాలోని డోజోన్స్ గతంలో ఎన్నడూలేని విధంగా భారీగా నష్టపోయింది. ఎస్‌అండ్‌పీ 500 భారీగా క్షీణించింది. ఇక దేశీయ ఇన్వెస్టర్లు బుధవారం నాడు జరిగే ఆర్‌బీఐ ద్రవ్యపరపతి సమీక్షలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో అని ఆత్రుతో ఎదురుచూస్తున్నారు. మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం నేపథ్యంలో ఆర్‌బీఐ వడ్డీరేట్లను యధావిధిగా కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు.

ఇక మంగళవారం నాటి ట్రేడింగ్ విషయానికి వస్తే సెన్సెక్స్ ప్రారంభంలో ఏకంగా 1275 పాయింట్ల వరకు పతనమైంది. సూచి 34వేల మార్కుకంటే కిందికి దిగివచ్చింది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే నిఫ్టీ కూడా 390 పాయింట్ల వరకు నష్టపోయింది. అటు తర్వాత అంటే మధ్యాహ్నం నుంచి మదుపరులు ఆకర్షణీయమైన షేర్లను కొనుగోలు చేయడంతో సూచి కాస్తా కోలుకుంది. మార్కెట్ ముగిసే నాటికి సూచి 561.22 పాయింట్లు కోలుకొని 34,195.94 వద్ద ముగిసింది. నిఫ్టీ విషయానికి వస్తే 168.30 పాయింట్లు నష్టపోయి 10,498.25 వద్ద ముగిసింది. ఇంట్రాడేలోనిఫ్టీ 10,276 నుంచి 10,594.15 మధ్య ఊగిసలాడింది.

ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు చూస్తే సెన్సెక్స్ 1769.08 పాయింట్ల వరకు నష్టపోయిం ది. బడ్జెట్‌లో జైట్లీ దీర్ఘకాలిక మూలధనంపై పది శాతం పన్ను విధించడంతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. దీంతో పాటు ద్రవ్యలోటు లక్ష్యాన్ని ఉదాహ రంగా మరింత పెంచడం కూడా మార్కెట్లకు రుచించలేదు. అమెరికా మార్కెట్ల ప్రభావం: స్టాక్ మార్కెట్లు కుప్పకూలడా నికి ప్రధాన కారణం స్టాక్ మార్కెట్లకు తల్లి అయిన అమెరికా డౌజోన్స్ రెండు రోజుల్లో 2200 పాయింట్లు నష్టపోయిం ది. దీని ప్రకంపనలు గ్లోబల్ మార్కెట్ల కు విస్తరించాయి. అమెరికా మార్కెట్లో అమ్మకాలు ఒత్తిడి పెరగడానికి ప్రధాన కారణం యూఎస్ ఫెడరల్ రిజర్వువ డ్డీరేట్లు పెంచుతుందన్న అనుమానం. అమెరికా మార్కెట్లు కుప్పకూలితే దాని ప్రభావం గ్లోబల్ మార్కెట్లపై కనిపిస్తోంది. ఇక్కడ భారత్ మార్కెట్లో అదే జరిగింది. మార్కెట్ నిపుణుల ప్రకారం ప్రస్తుతం భారత్ మార్కెట్లో షేర్ల ధరల వాస్తవం కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. స్టాక్ మార్కెట్ల సమాచారం ప్రకారం విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లు సోమవారం నాడు రూ.1263.57 కోట్ల షేర్లు విక్రయిస్తే.. దేశీయ సంస్థాగత మదుపరులు రూ.1,163.64 కోట్ల షేర్లు కొనుగోలు చేశారు. బీఎస్‌ఈలో అత్యధి కంగా నష్టపోయిన షేర్ల విషయానికి వస్తే టాటామో టార్స్ 5.45 శాతం, టీసీఎస్ 3.58 శాతం క్షీణించింది. నష్టపోయిన ఇతర షేర్ల విషయానికి వస్తే రిల్, డాక్టర్ రెడ్డీస్, సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టి, ఎంఅండ్‌ఎం, హీరోమోటోకార్ప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, విప్రో, పవర్‌గ్రిడ్, బజాజ్ ఆటో, కొటక్‌మహీంద్రా బ్యాంకులు 2.70 శాతం వరకు నష్టపోయాయి.

స్టాక్‌మార్కెట్లో పెట్టుబడులు పెట్టిన మదుపరులు మూడు రోజుల్లో సుమారు రూ.9.6 లక్షలకోట్ల సంపద కోల్పోయారు. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో దాని ప్రభావం భారతీయ మార్కెట్లపై కనిపించింది. మంగళవారం నాడు సెన్సెక్స్ ఏకంగా 1274.35 పాయింట్ల వరకు నష్టపోయి అటు తర్వాత కోలుకుంది. వరుసగా గత కొన్ని రోజుల నుంచి స్టాక్ మార్కెట్లో

మూడు రోజుల్లో రూ. 9.6 లక్షల కోట్లు హాంఫట్

అమ్మకాల ఒత్తిడి పెరగడంతో మదపరులు సొ మ్ము గత మూడు రోజుల్లో రూ.9,60,938 కోట్లు క్షీణించి రూ. 1,43,39,062 కోట్లకు దిగివచ్చింది. సోమవారం నాడు సెన్సెక్స్ 309.59 పాయింట్లు నష్టపోతే శుక్రవారం నాడు 839.91 పాయింట్లు నష్టపోయింది. వరుసగా గత ఆరు ట్రేడింగ్ సెషన్‌ల నుంచి స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగుస్తోంది.

బీఎస్‌ఈలో ఐటీ సూచి 2.80 శాతం, కన్స్యూమర్‌డ్యూర బుల్స్, టెక్, రియల్టీ, హెల్త్‌కేర్, ఎఫ్‌ఎంసీజీ, పీఎస్‌యు, ఆటో, మెటల్, పవర్, చమురు సహజ వాయువు, బ్యాంకింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు నష్టాలతో ముగిశాయి. ఇక గ్లోబల్ మార్కెట్ల విషయానికి వస్తే ఆసియా మార్కెట్లతో పాటు యూరోపియన్ మార్కెట్లు నష్టాలతోముగిశాయి.

మార్కెట్లు నష్టపోవడానికి కారణాలు ఏంటి?

గత ఆరు ట్రేడింగ్ సెషన్‌ల నుంచి భారతీయ స్టాక్ మార్కెట్లు పేకమేడల్లా కుప్పకూలుతున్నాయి. దీనికి దేశీయ పరిణామాలు కొన్ని అయితే.. విదేశాల్లో జరిగేకొన్ని పరిణామాలు కొన్ని జతఅయ్యాయి. అమెరికా మార్కెట్లు గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా సోమవారం నష్టపోయాయి. యూఎస్‌ఫెడ్ వచ్చే నెలలో వడ్డీరేట్లు పెంచితే యూఎస్ బాండ్ల ఈల్డింగ్ పెరిగిపోతుందని.. ఇప్పటికే 2.89 శాతానికి చేరింది.. గత నాలుగు సంవత్సరాల్లో ఇదే అత్యధికం.. గత నెల జనవరి నుంచి బాండ్ల ఈల్డింగ్‌క్రమంగా పెరుగుతూ వస్తోంది. దీన్ని బట్టి చూస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతున్నట్లు లెక్క. అయితే దీంతో పాటు ద్రవ్యోల్బణం పెరుగుతుందని, రుణాలు ఖరీదైన వ్యవహారంగా మారుతాయన్న అంచనాతో గ్లోబల్ మార్కెట్లతో పాటు అమెరికా మార్కెట్లు చిగురుటా కుల్లా వణికిపోతున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్లు ఆరు సంవత్సరాల కనిష్ఠానికి పడిపోయాయి. మదుపరులు లాభాల స్వీకరణకు పాల్పడ్డం కూడా మార్కెట్లు నష్టపోవడానికి కారణంగా చెప్పుకోవచ్చు.ఆసియా మార్కెట్ల ప్రభావం కూడా దేశీయ మార్కెట్లపైకనిపించింది. దీంతో పాటు మంగళ, బుధవారాల్లో జరిగే రిజర్వుబ్యాంకు ద్రవ్యపరపతి సమీక్షలో వడ్డీరేట్లు పెంచే అవకాశాలు కనిపించడం లేదు. ద్రవ్యోల్బణం క్రమంగా పుంజుకోవడంతో వడ్డీరేట్లు తగ్గించే ప్రసక్తి లేదని ఆర్‌బీఐ ఇప్పటికే కుండబద్దలు కొట్టినట్లు చెప్పింది. ఇవన్నీ కలిసి దేశీయ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడిని పెంచాయి.



రూ.11.703 కోట్ల ఎఫ్‌డీఐలకు మోక్షం

గతేడాది ఏప్రిల్ - డిసెంబర్‌లలో



న్యూఢిల్లీ : ఈ ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సుమారు రూ.11,703 కోట్ల 67 ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆర్థిక శాఖ సహాయమంత్రి పీ రాధాకృష్ణన్ ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రూ.532 కోట్ల మెటాఫినిటి ప్రైవేట్ లిమిటెడ్ హోల్డింగ్ కంపెనీ రూ.532 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనను ఆమోదించిందని మంత్రి తెలిపారు. మరో ప్రశ్నకు సమాధానమిస్తూ.. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం (ఎస్‌సీఎస్‌ఎస్) పరిమితిని రూ.15 లక్షలకు మించిపెంచడం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకులతో పాటు మూడు ప్రైవేట్ బ్యాంకులు, యాక్సిస్‌బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు ఎస్‌సీఎస్‌ఎస్‌లు నిర్వహించుకోవడానికి అనుమతులు మంజూరు చేసింది. వీటితో పాటు తపాలాశాఖకు కూడా అనుమతులు మంజూరు చేసింది.

పసిడి తళ తళలు

- 14 నెలల గరిష్ఠానికి
- పది గ్రాములు రూ.31,600



న్యూఢిల్లీ : బంగారం ధరలు మళ్లీ చుక్కలనుంటు తున్నాయి. గ్లోబల్ మార్కెట్లతో పాటు దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా కుప్పకూలడంతో పసిడి ధరలు 14 నెలల గరిష్ఠానికి ఎగబాకాయి. దేశరాజధానిలో పది గ్రాములు రూ.31,600కు ఎగబాకింది. మంగళవారం నాడు పది గ్రాములు ఏకంగా రూ.330 పెరిగింది. రాబోయే పెళ్లిళ్ల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని నగల వ్యాపారులు పెద్దెత్తున బంగారం కొనుగోలు చేయడం కూడా ఒక కారణంగా చెప్పుకోవచ్చు. బంగారంతో పోటీ పడి వెండి కూడా కిలో రూ.40వేల మార్కును దాటిపోయింది. పారిశ్రామిక యూనిట్లు, వెండి నాణెల తయారీదార్లు పెద్దెత్తున కొనుగోళ్లకు పాల్పడ్డమే దీనికి ప్రధాన కారణం. ఇక్కడి వర్తకుల సమాచారం ప్రకారం గ్లోబల్‌మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్లో స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోవడంతో మదుపరులు తమ పెట్టుబడులకు బంగారమే శ్రీరామరక్ష అని భావించి పెట్టుబడులు పసిడివైపు తరలిస్తున్నారు. సింగపూర్‌లో ఔన్స్ 0.27 శాతం పెరిగి 1342.60 డాలర్లకు, వెండి ఔన్స్ 0.84 శాతం పెరిగి రూ.16.85 డాలర్ల పలికింది. దేశ రాజధానిలో 99.9 శాతం, 99.5 శాతం మేలిమి బంగారం పది గ్రాములురూ.330 పెరిగి రూ.31,600, రూ.31,450 మార్కుకు చేరింది. చివరగా నవంబర్9, 2016 నాటి స్థాయికి ఎగబాకింది. ఎనిమిది గ్రాముల సావరిన్ బంగారం ధర రూ.24,800లో ఎలాంటి మార్పులేదు.

బిట్ కాయిన్ ఆదాయంపై పన్ను సీబీడీటీ చైర్మన్ సుశీల్ చంద్ర



న్యూఢిల్లీ : బిట్‌కాయిన్‌లపై ఆదాయం సంపాదించిన వారు జర జాగ్రత్త! సీబీడీటీ చైర్మన్ సుశీల్ చంద్ర బిట్‌కాయిన్‌లపై ఆదాయం సంపాదించిన వారిపై పన్ను వసూలు చేస్తామని మంగళవారం నాడు స్పష్టం చేశారు. దీంతో పాటు వారికి ఆదాయం వచ్చే మార్గాలు ఏమిటి.. తదితర అంశాల గురించి ప్రశ్నిస్తామని.. ఒక వేళ వారు పన్ను చెల్లించని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని చంద్ర అన్నారు. సీబీడీటి లేదా ప్రత్యక్ష పన్ను కేంద్ర బోర్డు దేశంలో ప్రత్యక్ష పన్నుల విధాన నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రభుత్వం ఇప్పటికే బిట్‌కాయిన్ల ట్రేడింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు కూడా చేసింది. దీంతో పాటు బిట్‌కాయిన్‌లకు చట్టబద్ధత లేదని స్పష్టం చేసింది. ప్రభుత్వం సోమవారం నాడు ఒక ప్రకటనలో క్రిప్టోకరెన్సీ చట్టవిరుద్ధమని ప్రకటించబోతోందని, దీని ద్వారా జరిగే లావాదేవీలన్నీ చట్టవిరుద్ధమని, దీనిపైకూడా ఒక నియంత్రణా సంస్థను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి ఎస్ సీ గార్గ్ ఒక ప్రైవేట్ చానల్‌తో సోమవారం నాడు మట్లాడుతూ చెప్పారు. క్రిప్టోకరెన్సీకి సంబంధించి ఒకప్యానెల్ ఏర్పాటు చేస్తోందని.. ఈ ప్యానెల్ మార్చి 31 నాటికి నివేదిక అందిస్తుందని చెప్పారు. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్ ప్రసంగంలో క్రిప్టోకరెన్సీకి చట్టబద్ధత లేదనిస్పష్టంచేశారు.

జీఎస్టీ పరిధిలోకి రియాల్టీ, చమురు, సహజవాయువు

ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ



న్యూఢిల్లీ : చమురు సహజ వాయువుతో పాటు రియల్టీని త్వరలోనే వస్తు సేవల పన్ను (జీఎస్టి) పరిధిలోకి తీసుకువస్తామని ఆర్థికమంత్రి చూచాయిగా తెలిపారు. త్వలోనే వంటగ్యాస్, రియల్ ఎస్టేట్‌ను తీసుకువచ్చి.. అటు తర్వాత పెట్రోల్, డిజిల్, ఆల్కాహాల్‌ను కూడా తీసుకువస్తామన్నారు. బడ్జెట్ తర్వాత ఫిక్కీ ఏర్పాటు చేసిన సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని మెజారిటి రాష్ట్రాలు పెట్రోల్, డిజెల్‌ను జీఎస్టి పరిధిలోకి తీసుకురావడా నికి సుముఖంగా లేవన్నారు. తన అంచనా ప్రకారం రాబోయే రోజుల్లో సహజవాయువు, రియల్ ఎస్టేట్‌ను జీఎస్టి పరిధిలోకి వచ్చే అవకాశాలున్నాయన్నారు. ఈ రెండు జీఎస్టి పరిధిలోకి వచ్చిన తర్వాత పెట్రోల్; డిజిల్, ఆల్కాహాల్‌ను జీఎస్టి పరిధిలోకి తీసుకువచ్చే అవకాశాలున్నాయని, అయితే ఈ వస్తువులను జీఎస్టి పరిధిలోకి తేవాలనుకుంటే మాత్రం జీఎస్టి కౌన్సిల్ అనుమతి పొందాల్సి ఉంటుందని ఆయన అన్నారు. గతేడాది జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టిలో ముడిచమురు, విమానాలకు వినియోగించే ఇంధనం, సహజవాయువు, డిజెల్, పెట్రోల్‌ను జీఎస్టి పరిధిలోకి తేలేదు. ప్రస్తుతం ఈ వస్తువులపై గతంలో మాదిరిగానే సెంట్రల్ ఎక్సైజ్, వ్యాట్ విధిస్తున్నారు. త్వరలోనే ఈ -వేబిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పన్ను ఎగ్గొట్టడానికి ఇక వీలుండదన్నారు. ప్రస్తుతానికి జీఎస్టి వసూళ్లు క్రమంగా గాడినపడుతున్నాయన్నారు. అన్నీ సవ్యంగా కొనసాగుతున్నాయని, ప్రతి జీఎస్టిసమావేశంలో పన్ను రేట్లు హేతుబద్ధం చేస్తున్నామన్నారు. ఇప్పటికే పరోక్ష పన్ను చెల్లింపుదారులు కూడా పెరిగారన్నారు. కొత్త సాఫ్ట్‌వేర్‌ను తీసుకురానున్న నేపథ్యంలో పన్ను ఎగ్గొట్టడం కూడా తగ్గుతుందన్నారు. దీంతో జీఎస్టి పన్ను వసూళ్లు మెరుగుపడతాయన్నారు. ప్రభుత్వానికి రెవెన్యూ వసూళ్లు పెరిగితే రాబోయే సంవత్సరాల్లో ద్రవ్యలోటు అదుపులోకి వస్తుందన్నారు.

ఎల్‌టీసీజీ పన్నుకు ఆదియా సమర్థన

గ్లోబల్ మార్కెట్ల ప్రభావంతోనే నష్టాల్లో మార్కెట్లు



న్యూఢిల్లీ : దీర్ఘకాలిక మూలధనంపై పన్నును ఆర్థికశాఖ కార్యదర్శి హస్ముఖ్ ఆదియా సమర్థించారు. ఎల్‌టీసీజీ టాక్స్ వల్ల స్టాక్ మార్కెట్ల నష్టపోతాయన్న వాదనతో ఆయన అంగీకరిం చడం లేదు. 14 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత ఈ పన్నును తీసుకువస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రాతిపదికన పెట్టుబడులు పెట్టి దానిపై లాభాలు ఆర్జిస్తే పన్ను చెల్లించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లో పెద్దమొత్తంలో పెట్టుబ డులు వస్తున్నాయని.. మ్యూచువల్ ఫండ్స్‌కూడా మార్కె ట్లో పెట్టుబడులు పెడుతుండటంతో వాస్తవ విలువ కంటే షేర్ల ధరలు పలు రెట్లు ఎక్కువ పలుకుతున్నాయన్నారు. ఇది ప్రమాదకరపరిస్థితికి దారితీస్తుందని, చిన్న ఇన్వెస్టర్లు దెబ్బతింటారని ఆదియా పీహెచ్‌డీ చాంబర్ ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో కూరుకుపో వడానికి ప్రధాన కారణం గ్లోబల్ మార్కెట్లేనని దీర్ఘకాలిక మూలధనం పన్ను కానేకాదన్నారు. ఫిబ్రవరి 2, ఫిబ్రవరి 5 వ తేదీన మార్కెట్లు కుప్పకూలడానికి ప్రధాన కారణం గ్లోబల్ మార్కెట్లో స్టాక్ మార్కెట్లు నష్టపోవడమేనని ఆది యా సమర్థించుకున్నారు. ఇప్పటికే విదేశీ ఇన్వెస్టర్లకు భారత్ మార్కెట్ ఆకర్షణీయంగా ఉందని ఆదియా అన్నారు. మంగళవారం నాడు కూడా ఎఫ్ఐఐలు పెద్దమొత్తంలో షేర్లను కొనుగోలు చేశారని తెలి పారు. సమాజంలోని సామాన్య ఉద్యోగి నుం చి పన్ను వసూలు చేస్తున్నప్పుడు స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టి దానిపై లాభాలను ఆర్జిస్తే పన్ను విధించడంలో ఎలాంటి తప్పులేదని ఆయన సమర్థించుకు న్నారు. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా స్టార్టప్‌లు లేదా అన్‌లిస్టెడ్ కంపెనీల్లో లేదా స్థిరాస్తుల్లో పెట్టుబడులు పెట్టుకోవచ్చు.. లేదా ఈక్విటీ ఆధారిత మ్యుచువల్ ఫండ్ లేదా నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టుకోవచ్చునని సూచించారు. మొత్తం నాలుగు లేదా ఐదు పెట్టుబడులకు అవకాశాలున్న చోట్ల పన్ను విధించి ఒక చోట పన్ను విధించక పోతే అక్కడే పెద్దమొత్తంలో పెట్టుబడులు వస్తాయి.. దీంతో దాని విలువ వాస్తవం కంటే పలురెట్లు పెరిగిపోతుంద న్నారు. అక్కడే రిస్కు ఉంటుందని ఆయన వివరించారు. ప్రస్తుతం స్వల్పకాలిక మూలధనం లాభాలపై 15 శాతం పన్ను విధిస్తున్నారు. షేర్లు కొనుగోలు చేసి ఏడాదిలోగా విక్రయిస్తే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కేంద్రబడ్జెట్‌లో జైట్లీ రూ.1 లక్షల విలువ చేసే షేర్లను విక్రయిస్తే ఎల్‌టీసీజీ కింద పది శాతం పన్ను విధిస్తున్నారు. జనవరి 31, 2018 వరకు లాభాలపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

ఇంధన రంగ అభివృద్ధికి 'కెల్టాన్' టెక్నాలజీ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : దేశ వ్యాప్తంగా ఇంధనరంగ సంస్థలు ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు కెల్టాన్ టెక్నాలజీ ఎంతో దోహదపడుతుందని కెల్టాన్ టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ చైర్మన్ నిరంజన్ చింటమ్ తెలిపారు. 2022 నాటికి తమ సేవలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్న లక్ష్యంతో ముందడుగు వేస్తున్నట్లు పేర్కొన్నా రు. ఈ సందర్భంగా మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంధన ఉత్పత్తి సంస్థల్లో సులభతర పద్ధతుల్లో లక్ష్యాలను చేరుకోవడమే ప్రధానమైన ఉద్దేశంగా సాంకేతిక సేవలను విస్తరిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే దేశవ్యాప్తంగా 500లకు పైగా బిజినెస్ సెంటర్లను నెలకొల్పి సాంకేతిక సమస్యల పరిష్కారానికి అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. డిజిటల్ ట్రాన్స్‌పార్మేషన్ ఎంటర్‌ప్రైజ్ మొబిలిటీ రంగంలో దేశంలోనే అగ్రస్థానం లో ఉన్న కెల్టాన్ టెక్నాలజీ రిటైల్, ట్రావెల్, ఇ-కామర్స్, ఎడ్యుకేషన్, హాస్పిటాలిటీ, అడ్వర్టైజింగ్, మార్కెటింగ్ రీసెర్చ్, మాన్యుపాక్చరింగ్, కంజ్యూమర్ గూడ్స్, లాజిస్టిక్ రంగాల్లో సేంలను విస్తరించించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఆన్‌లైన్ డిస్కౌంట్ మాయలో పడొద్దు

- హైటెక్స్‌లో వస్త్ర ట్రేడ్ ఫెయిర్ ప్రారంభం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : అనేక బ్రాండ్ ఉత్పత్తులను డిస్కౌంట్ల పేరుతో ఆన్‌లైన్ వ్యాపారంలో పాత నిల్వలను అందిస్తు న్నారని, దీనిపట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కేరళకు చెందిన కళ్యాణ్ సిల్క్ అధిపతి టిపి సీతారామన్ హెచ్చరించారు. ప్రతి వస్తువు ఉత్పత్తి తేదీల ను గమనించాలని, తాజా ఉత్పత్తులైతేనే నాణ్యంగా, ఎక్కువ కాలం మన్నుతాయని ఆయన చెప్పారు. అపెరల్ మాన్యుఫ్యాక్చ రర్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఐ) ట్రేడ్ ఫెయిర్‌ను ఆర్‌ఎస్ బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధిపతి సురేష్ రాజమౌళి మంగళవారం ప్రారంభించారు. హైటెక్స్‌లో ప్రారంభమైన ఈ ట్రేడ్ ఫెయిర్ నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రఖ్యాత 137 అపెరల్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సీతారామన్‌తో పాటు తమిళనాడుకు చెందిన రవీంద్రన్, నల్ల పెరుమాల్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతారామన్ మాట్లాడుతూ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో ఇ-కామర్స్, ఆన్‌లైన్ వ్యాపారంతో చిరు వ్యాపారులు గట్టి పోటీని ఎదుర్కొటొందని ఆందోళన వ్యక్తంచేశారు. ఆన్‌లైన్ వ్యాపారం కాలంతో పాటు కనుమరుగవుతుందని, అపెరల్ వ్యాపారులు నిబద్ధతతో తమ వ్యాపారం కొనసాగించాలని ఆయన సూచించారు. చిరు వ్యాపారులు ఆన్‌లైన్ వేదికపై రానిస్తున్నపుడు తాము కూడా మంచి నాణ్యత, ఉత్పత్తిని వినవియోగదారులకు ప్రత్యక్షంగా అందించి తమ వ్యాపారాన్ని విస్తృతపరచుకోవాలని ఆయన చెప్పారు. ఎఎంఐ ముఖ్య నిర్వాహకుడు నిఖిల్ ఫరియా మాట్లాడుతూ, జిఎస్‌టి అమలుతో సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానం చేసుకోవడంలో చిరు వస్త్ర వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రూ.1000లోపు వస్త్రాలపై 5 శాతం, ఆపై విలువ ఉన్న వస్త్రాలపై 12 శాతం పన్ను విధించడంతో వ్యాపారంలో అసమానతలు ఎదురవుతున్నాయని చెప్పారు. జిఎస్‌టి విధానంలో అన్ని కొనుగోళ్ళపై ఒకే పన్నురేటు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. జిఎస్‌టి ప్రభావం నుంచి వస్త్ర పరిశ్రమ బయటపడి పెళ్ళిళ్ల సీజన్‌తో వ్యాపారం మరింత పెరగనుందని ఆయ న ధీమా వ్యక్తంచేశారు.



ఈ ప్రదర్శనలో ఎథోస్, గివంకీ, ఎరా, ఫైనల్ ఛాయిస్, దివ్య డిజైన్ స్టూడియో, బిజ్‌బజార్, ఫెయూన్ ట్రూప్, ఫెమి డిజైన్ లాంటి ప్రముఖ బ్రాండ్లు తమ ఉత్పత్తులను ఉంచాయి.

గల్ఫ్ ఆయిల్ లాభంలో 59% వృద్ధి

న్యూఢిల్లీ : హిందూజా గ్రూపునకు చెందిన గల్ఫ్ ఆయిల్ లూబ్రికెంట్ ఇండియా లిమిటెడ్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికరలాభంలో 59.14 శాతం వృద్ధితో రూ.42.49 కోట్లు ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.26.70కోట్లు నమోదు చేసింది. రెవెన్యూ 34.4 శాతం వృద్ధితో రూ.355.96 కోట్లకు చేరింది.

లూపిన్ లాభంలో 65% ఆవిరి

క్యూ3 లాభం రూ.222 కోట్లు

న్యూఢిల్లీ : ప్రముఖ ఔషధ కంపెనీ లూపిన్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికరలాభంలో 64.97 శాతం క్షీణించి రూ.221.73 కోట్లు దిగివచ్చింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసి కంలో కంపెనీ రూ.633.11 కోట్లు నికరాభాన్ని ఆర్జించిందని బీఎస్‌ఈకి సమాచారంఅందిం చింది. రెవెన్యూ కూడా తగ్గి రూ.3,900.36 కోట్లకు దిగిరాగా.. క్రితం ఏడాది ఇదే త్రైమా సికంలో రూ.4,404.94 కోట్లని ప్రకటనలో పేర్కొంది.

ఆర్బీఐ రెండు రోజుల ఎంపీసీ సమావేశం షురూ

నేడే కీలక వడ్డీరేట్లపై నిర్ణయం

ముంబై: రిజర్వుబ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్ నేతృత్వంలో రెండు రోజుల పాటు జరిగే మానిటరీ పాలసీ కమిటి (ఎంపీసీ) మంగళవారం నుంచి మొదలైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో కీలక వడ్డీరేట్లపై బుధవారం సమావేశాల వివరాలు వెలువడుతాయి. క్రమంగా ద్రవ్యోల్బణం పుంజుకోవడంతో ఆర్‌బీఐ వడ్డీరేట్లను గత కొన్ని నెలలుగా యధావిధిగా కొనసాగిస్తూ వస్తోంది. ఈ సారి జరిగే సమావేశంలో కూడా ఆర్‌బీఐ వడ్డీరేట్ల తగ్గింపు జోలికిపోయే అవకాశాలు మాత్రం లేవు. దీనికి ప్రధాన కారణం రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ కోరలు చాచడమేనని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

టాటా కెమికల్స్ లాభం మూడు రెట్లు

క్యూ3 లాభం రూ.759 కోట్లు

న్యూఢిల్లీ : టాటా కెమికల్స్ క్యూ3 నికరలాభం మూడు రెట్లు పెరిగి రూ.759.07 కోట్లకు చేరింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.263.63 కోట్లని బీఎస్‌ఈకి సమాచారం అందించింది. రెవెన్యూ విషయానికి వస్తే స్వల్పంగా పెరిగి రూ.2,591.07 కోట్లకు చేరగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.2524.44 కోట్లని తెలిపింది.

కాలుష్య నివారణకు స్మార్ట్ బైకులు

హైదరాబాద్‌లో 5 వేల సైకిళ్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పెరిగిపోతున్న వాహన కాలుష్యానికి చెక్ పెట్టేందుకు స్మార్ట్‌బైక్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు హైదరబాద్ బైస్కిల్ క్లబ్ వెల్లడించింది. మంగళ వారం ఏర్పాటు చేసిన మీడియా సమవేశం వరల్డ్ సైక్లింగ్ అలయెన్స్ ప్రతినిధి డి.వి. మనోహర్ మాట్లాడుతూ ప్రపంచంలోని 120 నగరాల్లో స్మార్ట్ బైక్ కార్యక్రమాన్ని చేపడు తున్నట్టు వెల్లడించారు. మన దేశంలో కూడా డిల్లీ ,హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తది తర ప్రధాన నగరాల్లో స్మార్ట్‌బైక్‌లను ప్రవేశపెడుతున్నామన్నారు. ఈ ఏడాది ఇందుకోసం వంద కోట్లు పెట్టుబడి పెడుతున్నట్టు వెల్లడించారు.హైదరాబాద్ నగరంలో కూడా స్మార్ట్ బైక్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మెట్రో స్టేషన్లకు ఇరువైపులా పబ్లిక్ బైక్ షేరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు మెట్రోరైల్ సంస్థ అనుమతి ఇచ్చిందన్నారు. నగరంలో 5000 స్మార్ట్‌బైక్‌లను ప్రవేశపెట్టేందుకు అనువైన బైక్‌స్టేషన్లను ఎంపిక చేశామ న్నారు. అత్యాధినిక టెక్నాలజీతో రూపోందించిన ఈ స్మార్ట్ బైక్‌లను విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నామని, త్వరలోనే హైదరాబాద్ ,ఢిల్లీ కేంద్రాల్లో స్మార్టబైక్ విడి బాగాల అసెంబ్లింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు. స్మార్ట్ బైక్‌ను అరగంటపాటు ఎవరైనా ఉచితంగా ఉపయోగించుకోవచ్చన్నారు. ఆ తరువాత టారీఫ్ ప్రకారం చార్జీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీక్లీ ,మంత్లి పాస్‌లు కూడా ఇవ్వను న్నామన్నారు. హైదబాద్ బైస్కిల్ క్లబ్‌లో సభ్యత్వాలు కూడా ప్రారంభిస్తున్నట్టు మనోహర్ పేర్కొన్నారు.

ఎక్సలెన్స్ అవార్డుల కమిటీ పునరుద్దరణ

ఆంధ్రప్రభ, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఎక్సలెన్స్ అవార్డుల కమిటీని పునర్ నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 3న జారీ చేసిన ఆదేశాల్లో స్వల్ప సవరణలు చేస్తూ మంగళవారం ఈ జీవోను విడుదల చేసింది. స్పెషల్ సీఎస్ సురేష్‌చందా చైర్మన్‌గా శాలినీమిశ్రా సభ్య కన్వీనర్‌గా నియమించిన కమిటీలో రెవెన్యూ స్పెషల్ సీఎస్ రాజేశ్వర్‌తివారీ, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రామకృష్ణారావు, అటవీ శాఖ కార్యదర్శి రజత్‌కుమార్‌లను సభ్యులుగా నియమించారు.

'ర్యాలీవాగు' నుండి ఫీల్డ్‌ఛానల్స్ తొలగింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆయకట్టు లేని కారణంగా మంచిర్యాల జిల్లా ర్యాలివాగు మధ్యతరహా ప్రాజెక్టులో భాగంగా నిర్మించాల్సి ఉన్న 8ఎల్ డిస్ట్రిబ్యూటరీ ఫీల్డ్ ఛానల్స్ నిర్మాణ ప్రతిపాదనను ప్రణాళిక నుండి తొలగిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి మంగళవారం జారీచేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ తొలగించిన పనుల విలువ రూ.21.98లక్షలుగా ఉత్తర్వులలో పేర్కొన్నారు.

విడాకుల తీసుకున్న ముస్లిం మహిళలకు

వక్ఫ్‌బోర్డు ద్వారా ఆర్థిక సాయం: దాన కిషోర్

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : చట్టబద్ధంగా విడాకులు తీసుకున్న ముస్లిం మహిళల కుటుంబ నిర్వహణకు వక్ఫ్ బోర్డు ద్వారా ఆర్థిక సహాయం అందించే విషయమై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం దానకిషోర్ ఆదేశించారు. మంగళవారం ఆయన వక్ఫ్ బోర్డు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం 2013 ద్వారా విడాకులు తీసుకున్న మహిళలు మెయింటెనెన్స్ తీసుకోవడానికి అర్హులని ఈ విషయంపై సరైన అవగాహన లేనందువల్ల వారు ఆర్థిక సహాయం తీసుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని తెలిపారు. ఏ ఆదాయం లేని వారు, పిల్లల బాధ్యతలు నిర్వహించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే, కుటుంబ కోర్టు లేదా , ఇతర జ్యుడీషియరీ సంస్థలు చట్టబద్ధంగా విడాకులు తీసుకున్నట్లు నిర్ధారించాల్సి ఉందని దాన కిషోర్ పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు ఆర్థిక సహాయానికి సంబంధించిన అదనపు సమాచారం కోసం వక్ఫ్ బోర్డు సీఈఓ లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారులను సంప్రదించాలని సూచించారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు మినీ స్టేడియం

ఆంధ్రప్రభ, హైదరాబాద్: మహబూబ్‌నగర్ జిల్లాలో మినీ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది ఈ మేరకు మంగళవారం పరిపాలనా అనుమతులను మంజూరీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సిసికుంట మండలం అలిపురం గ్రామంలో రూ.1.29కోట్లతో స్టేడియం నిర్మాణానికి ఆమోదం తెలిపింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండీ కోరిక మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది.

అమూల్ అధికారి నియామకంతో

విజయ డెయిరీని దెబ్బతీశారు

టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు బిఎన్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన విజయ డెయిరీలో గుజరాత్ లోని అమూల్ డెయిరీకి చెందిన అధికారులను నియమించి విజయ డెయిరీని నష్టాల ఊబిలోకి నెట్టివేశారని టిఎన్‌టియూసి అధ్యక్షుడు బిఎన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర విభజనకు ముందు ఆరున్నర లక్షల లీటర్ల పాలు సేకరించి 1700 మంది డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ఆ పాలను విక్రయించే వారని ఆయన తెలిపారు. తెరాస ప్రభుత్వ అవగాహన లోపంతో సంస్కరణల పేరిట గుజరాత్ నుంచి ఒక అధికారిని తీసుకువచ్చి విజయ డెయిరీలో నియమించారని మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. ఈ అధికారి 1700 మంది డిస్ట్రిబ్యూటర్లను తొలగించడంతో వారంతా విజయ పాలకు బదులు అమూల్ పాలను మార్కెట్ చేస్తున్నారని చెప్పారు. దీంతో విజయ డెయిరీ పాల విక్రయం ఆరున్నర లక్షల నుంచి మూడున్నర లక్షలకు పడిపోయిందని ఆయన చెప్పారు. లక్షల్లో విలువజేసే ప్యాకింగ్ మిషిన్లను తెప్పించి మూలన పడేశారని, ప్రభుత్వ వైఫ్యలంవల్లే విజయ డెయిరీ నష్టాలను ఎదుర్కొంటోందని బిఎన్ రెడ్డి ఆరోపించారు. తెరాస ప్రభుత్వం అసమర్థత వల్లే నిజాం షుగర్స్, సిర్పూర్ లాంటి చిన్న, మధ్యతరహాకు చెందిన దాదాపు 8వేల పరిశ్రమలు మూతపడ్డాయని ఆయన చెప్పారు. విజయ డెయిరీని ఆధునీకరించి సమర్థంగా నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏజీఐ విడుదల అధికారాన్ని

ప్రిన్సిపల్స్‌కు తిరిగి అప్పగించాలి

విద్యాశాఖ కమిషనర్‌కు పీఆర్‌టీయూ వినతి

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాల్స్‌కు ఏజీఐ విడుదల చేసే అధికారం తొలగించడాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ పీఆర్ టీయూ పాఠశాల విద్యా కమిషనర్ మరియు సంచాలకుడికి వినతిప్రతం ఇచ్చినట్టు పీఆర్ టీయూ అధ్యక్షుడు మర్రి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.చెన్నయ్య మంగళ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మోడల్ స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయులు పీజీటీ, టీజీటీలకు యాన్‌వల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇచ్చే అధికారం ప్రిన్సిపల్ నుంచి తొలగించడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ విషయమై తమరి దృష్టికి తీసుకువస్తున్నామని, జిల్లాల పునర్విభజన తరువాత డీఈఓ కార్యాలయాల్లో సిబ్బంది కొరతతో ఇప్పటికే పని ఒత్తిడితో సరిగ్గా కార్యక్రమాలు జరగడం లేదని వారు ఆరోపించారు.

యాంకర్ అనసూయ జబర్‌దస్త్...

సెల్ఫీ అడిగిన బాలుడి ఫోన్ పగులగొట్టి దుర్భాషలు


హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రముఖ తెలుగు యాంకర్, సినీ నటి అనసూయపై పోలీస్‌స్టేషన్లో ఓ మహిళ ఫిర్యాదు చేసింది. అనసూయ తమ ఫోన్ పగలగొట్టడంతో పాటు దుర్భాషలాడిందని సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తార్నాక ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకోగా.. బాధితురాలు ఉస్మానియా యూనివర్సిటీ పరిధి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే.. తార్నాక ప్రాంతానికి ఏదో పని మీద అనసూయ వచ్చారు. అదే సమయంలో తన తల్లితో పాటు అటుగా వెళుతున్న ఓ బాలుడు అనసూయ కనిపించగానే అభిమానంతో ఆమె వద్దకు వెళ్లి సెల్ఫీ కోసం ప్రయత్నించాడు. అయితే సదరు బాలుడు సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నించడంతో యాంకర్ అనసూయ కోపోద్రిక్తురాలైంది. బాలుడి చేతిలోని ఫోన్ లాక్కుని నేలకేసి బద్దలు కొట్టింది. దీంతో తల్లీ కొడుకులతో పాటు అక్కడున్న వారంతా షాకయ్యారు. తమ ఫోన్ బలవంతంగా లాక్కుని బద్దలు కొట్టడంపై తల్లీ కొడుకులు ఆమెను ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా అనసూయ వారిని దుర్భా షలాడుతూ అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ ఘటన జరిగినప్పుడు ఉన్న స్థానికులు సైతం అనసూయదే తప్పని చెబుతుండటం గమనార్హం. ఇలాంటి దానికి నేను వివరణ ఇవ్వాల్సి వస్తుందని ఊహించలేదు. సోమవారం మా అమ్మను కలిసేందుకు తార్నాక వెళ్లాను. అక్కడ నేను కారు దిగి నడుచుకుంటూ వెళుతుంటే ఓ ఉమెన్, వాళ్ల బాబు స్కూటీ మీద వెళుతూ నా వీడియో తీశారు. అలా చేయ వద్దని చెప్పాను. నెక్ట్స్ టైమ్ వచ్చినప్పుడు సెల్ఫీ ఇస్తానని చెప్పాను.. అని అనసూయ తెలిపారు. నేను ఎంత చెప్పినా వారు వినలేదు. బైక్ నా ముందు వరకు వచ్చి వీడియో తీయడానికి ట్రై చేశారు. నేను నా ఫేస్ కవర్ చేసుకున్నాను. కొంచెం కోపంగా తిట్టాను. కానీ ఫోన్ పగలగొట్టలేదు. ఆ అబ్బాయిని కూడా ఏమి అనలేదు.. అని అనసూయ చెప్పారు.

చెరువులో దూకిన కుటుంబం

- నలుగురి మృతి
- ఆడ పిల్లలు పుట్టారని

అత్త, ఆడపడుచుల వేధింపులు







మేడ్చల్, ప్రభన్యూస్ : అత్త, మామ వేధింపులు తాళలేక ఓ కుటుంబం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలో మంగళవారం చోటు చేసుకొంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మలిపడిగె రమేష్ (30) మలిపడిగె మానస (22)కు గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు చిన్నారులు గీతశ్రీ (2) మనశ్రీ 6 (నెలలు) ఉన్నారు. అయితే వీరికి ఇద్దరు ఆడపిల్లలు పుట్టారని తరచూ అత్త, మామ, ఆడపడుచు వేధించే వారని వారి బంధువులు ఆరోపిస్తున్నారు. కాగా వారం రోజుల క్రితం శామీర్‌పేట్ మండలం ఉద్దమర్రిలో జాతర ఉండడంతో మానస తన ఇద్దరు పిల్లలతో కలసి పుట్టింటికి వెళ్లింది. మానస తిరిగి సోమవారం కొండాపూర్‌లోని అత్తగారి ఇంటికి వచ్చింది. అత్త, మామ వేధింపులు యథావిధి కావడంతో తన భర్తకు సమాచారం అందించింది. దీంతో కలత చెందిన భర్త ఇంటికి చేరుకొని భార్య, ఇద్దరు చిన్నారులను స్కూటర్‌పై తీసుకొని కీసర పెద్ద చెరువులో పడి మృతి చెంది ఉండొవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అత్త, మామ వేధింపులు తాళలేకనే అన్యోన్యంగా జీవనం కొనసాగిస్తున్న కుటుంబం చెరువులో దూకి ఆత్యహత్య చేసుకుందని బంధువులు ఆరోపిస్తున్నారు. చెరువులోని రమేష్, మానస, మనశ్రీ, గీతశ్రీ మృతదేహాలను పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో బయటికి తీసి, పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర సీఐ సురేందర్‌గౌడ్ తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్ పోస్టర్‌ను విడుదల చేసిన నాయిని

హైదరాబాద్, ఆంధ్రప్రభ: స్వఛ్ఛ సర్వేక్షన్ పోస్టర్‌ను రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి మంగళవారం సచివాలయంలో విడుదల చేశారు. హైదరాబాద్‌లో 12న భారీ స్థాయిలో నిర్వహించనున్న స్వఛ్ఛ సర్వేక్షన్ కార్య క్రమంలో 15వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొన నున్నారు. ఇందులో నాయినితో పాటు మంత్రి కేటీఆర్, పోచంపల్లి హ్యాండ్లూమ్ ఇండియా అంబాసిడర్ రేష్మీటా గూర్ తది తరులు పాల్గొన నున్నారు. భారత దేశంలోనే అత్యధిక జనాభా కలిగిన నగరాల్లోఒకటైన హైదరాబాద్‌లో పరిశుభ్రంగా ఉండా లనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. హైదరాబాద్ లోని బాగ్‌లిం గంపల్లిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాల సమీపంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

పురపాలక ప్రతినిధులతో

ఆర్థిక కమిషన్ ముఖాముఖి

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : జిల్లా పరిషత్ ,పురపాలక సంఘాల ప్రజాప్రతినిధులతో రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి ఈ రాజేశం గౌడ్ 11 న ముఖాముఖి కార్యక్రమం నిర్వాహించనున్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగ నుంది. రాష్ట్ర ఆర్థికకమిషన్ చేపడుతున్న కార్యక్రమాలను గూర్చి ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఏర్పా టు చేసినట్లు సం ఘం కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన లో తెలియ జేసింది.

MANAPPURAM FINANCE LTD.

వేలం నోటీసు

CIN-L65910KL1992PLC006623
IV/470A (old) W638A(New), Manappuram House,
Valapad, Thrissur, Kerala - 680 567.

[illegible] 28.02.2018 [illegible] ఉదయం 10 గంటల నుండి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. [illegible] (ఏదైనా ఉంటే) [illegible]

121750700019448, 9488, 9494, 9531, 9615, 9693, 9700, 9826, 9833, 9990, 121750700020032, 0076, 0096, 0098, 0108, 0110, 0128, 0145, 0215, 0226, 0234, 0256, 0268, 0276, 0278, 0317, 0373, 0379, 0389, 0510, 0565, 0579, 0580, 0607, [illegible]

[illegible]

7543, 7544, 7545, 7546, 7552, 7553, 7554, 7557, 7558, 7559, 7560, 7569, 7570, 7575, 7576, 7577, 7584, 7590, 7591, 7596, 7597, 7607, 7608, 7612, 7615, 7616, 7619, 7626, 7633, 7638, 7641, 7642, 7645, 7646, 7654, 7657, 7674, 7687, 7692, 7702, 7703, 7719, 7720, 7722, 7728, 7729, 7732, 7745, 7749, 7752, 7754, 7773, 7777, 7778, 7779, 7780, 7781, 7784, 7785, 7786, 7804, 7805, 7807, 7810, 7819, 7830, 7832, 7834, 7843, 7844, 7852, 7854, 7860, 7862, 7867, 7868, 7870, 7875, 7877, 7878, 7882, 7883, 7885, 7886, 7891, 7901, 7906, 7912, 7927, 7934, 7936, 7949, 7954, 7957, 7958, 7965, 7969, 7971, 106630730000281, 0301, సికింద్రాబాద్ సుభాష్ రోడ్డు 104840700015976, 5981, 6033, 6037, 6078, 6137, 6268, 6463, 6986, 6988, 6989, 6997, 6999, 7007, 7010, 7012, 7021, 7023, 7026, 7027, 7030, 7040, 7048, 7051, 7052, 7053, 7055, 7058, 7071, 7078, 7079, 7081, 7084, 7085, 7087, 7091, 7097, 7099, 7109, 7111, 7125, 7126, 7135, 7140, 7154, 7157, 7165, 7167, 7169, 7172, 7175, 7178, 7179, 7180, 7181, 7183, 7185, 7187, 7188, 7190, 7192, 7195, 7196, 7201, 7212, 104840730000050, 0051, సికింద్రాబాద్ 100820700730621, 0644, 0700, 0759, 0775, 0996, 1011, 1019, 1032, 1039, 1040, 1048, 1073, 1093, 1102, 1158, 1159, 1173, 1186, 1197, 1218, 1240, 1264, 1305, 1306, 1420, 1454, 1939, 1979, 2006, 2018, 2020, 2027, 2028, 2034, 2041, 2045, 2049, 2050, 2051, 2052, 2053, 2061, 2063, 2064, 2065, 2068, 2084, 2086, 2089, 2090, 2091, 2093, 2095, 2096, 2101, 2102, 2103, 2104, 2130, 2146, 2147, 2152, 2153, 2161, 2173, 2184, 2185, 2187, 2194, 2195, 2197, 2198, 2199, 2200, 2203, 2204, 100820730000074, 0109, 0115, 0186, 0187, 0192, 0193, 0197, 0201, సికింద్రాబాద్ [illegible] 108330700013128, 3362, 3368, 3391, 3400, 3404, 3406, 3412, 3439, 3448, 3459, 3466, 3478, 3492, 3495, 3510, 3515, 3516, 3524, 3660, 3674, 3681, 3718, 3724, 4101, 4104, 4105, 4106, 4107, 4108, 4119, 4122, 4124, 4125, 4130, 4132, 4143, 4144, 4145, 4146, 4147, 4151, 4157, 4158, 4160, 4164, 4166, 4167, 4169, 4173, 4183, 4188, 4189, 4193, 4195, 4207, 4209, 4212, 4217, 4219, 4228, 4229, 4230, 4231, 4237, 4243, 4260, 4264, 4265, 4276, 4278, 4279, 4285,

[illegible] రూ. 25,000/- [illegible] ఫోన్ నెం. 09388404174 సంప్రదించగలరు.

అధీకృత అధికారి
మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

"Everyday NewsPapers"

బీసీ స్టడీ సర్కిల్ దరఖాస్తుల ఆహ్వానం

రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ కేంద్రం (తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్) నందు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేడ్-2 కొరకు ఉచిత శిక్షణకై అర్హులైన బీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కమిషనర్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

క్షుద్ర పూజలకు చిన్నారి బలి

- భార్య ఆరోగ్యం కోసం నరమేథం
- హైదరాబాద్‌లోని చిలుకానగర్‌లో ఘటన
- నిందితుడు రాజశేఖర్‌గా గుర్తింపు
- పూజారి సహా ఆరుగురు అరెస్ట్
- దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు



నిందితుడిని విచారిస్తున్న పోలీసులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఉప్పల్ చిలుకానగర్ చిన్నారి హత్య కేసును పోలీసులు ఛేదించారు. భార్య శ్రీలత అనారోగ్యం పాలవ్వడంతో సంపూర్ణ చంద్రగ్రహణం రోజును నరబలి ఇస్తే ఆమె ఆరోగ్యం మెరుగుపడుతుంది అని పూజారి చెప్పిన మాటలను విశ్వసించిన ఇంటి యజమాని రాజశేఖర్ ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఆ రోజు రాత్రి రాజశేఖర్ ఇంట్లో క్షుద్రపూజలు చేసినట్లుగా పోలీసులకు ఆధారాలు లభించాయి. అతని కారులోనూ ఆనవాళ్లు కనిపించాయి. సదరు చిన్నారిని కరీం నగర్‌లోని ఓ గిరిజనతండాలో కొనుగోలు చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. చిన్నారి తలవెంట్రుకలు, తదితరాలు సమీపంలోని ఓ డస్ట్‌బిన్‌లో పడేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి ఆదినుంచి పోలీసులతో పాటు స్థానికులు కూడా క్షుద్రపూజలకు చిన్నారిని బలి ఇచ్చి ఉంటారన్న అనుమానాలను వ్యక్తం చేశారు. పోలీసులు ఈ దిశగా కూడా దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసులో ఎలాంటి క్లూలు లభించకపోవడం పెద్ద సవాల్‌గా పరిణమించింది. దీంతో ఎస్వోటీ పోలీసులను దర్యాప్తులో భాగం చేశారు. పూజారితో సహా ఈ కేసులో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు త్వరగా పరిష్కరించాలని పోలీసు ఉన్నతాధికారులు సైతం ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసు బృందాల సంఖ్యను పెంచి స్థానికంగానే కాదు.. జిల్లాలకు దర్యాప్తును విస్తరించారు. ఇంటి యజమాని రాజశేఖర్ శైలి అనుమానం కలిగించడంతో అతడిని తమదైన శైలిలో విచారించడంతో అతను నిజం ఒప్పుకున్నట్లుగా సమాచారం.నిందితులు పట్టుబడడంతో చిన్నారి మొండేన్ని ఎక్కడ దాచారు. ఎవరి వద్ద పాపను కొనుగోలు చేశారు? ఎప్పుడు తీసుకువచ్చారు? వంటి అంశాలపై దర్యాప్తును ముమ్మరం చేశారు. నిందితులను బుధవారం మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్న మంత్రి


మాజీ మంత్రి కోమటిరెడ్డి ఆరోపణ

హైదరాబాద్,ఆంధ్రప్రభ : రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అయ్యారు. జిల్లాలో హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తు న్న మంత్రి జగదీశ్‌రెడ్డి.. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని కోమటిరెడ్డి హెచ్చరించారు. నాగారం హత్య కేసు, నూక బిక్షం, కడారి రాంరెడ్డి, హత్య కేసులో జైలులో ఉన్నది వాస్తం కాదా..?. మదన్‌మోహన్‌రెడ్డి హత్య కేసులో జగదీశ్‌రెడ్డి ఏ2 అంటూ మంత్రిపై కోమటిరెడ్డి మండి పడ్డారు. మంగళవారం ఆయన అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. నల్లగొండలో జరిగిన శ్రీనివాస్ హత్యపై కాల్‌డేటా ఆధారంగా విచారణ చేస్తామని పోలీసులు తనకు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అయితే మంత్రి జగదీష్‌రెడ్డి మాత్రం తప్పుడు కాల్‌డేటా అంటున్నారని ఆయన విమర్శించారు. సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరోపణలు చేసే ముందు తనపై ఒక కేసు కూడా నమోదు కాలేదనే విషయం తెలుసుకోవాలన్నారు. కాల్‌డేటా ఆధారంగా సీబీఐ విచారణ జరిపించాలని సీఎం కేసీఆర్‌ను కోరుతున్నట్లు ఆయన కోరారు. జిల్లా మంత్రిగా బొడ్డుపల్లి శ్రీను హత్యను ఇప్పటి వరకు ఎందుకు ఖండించలేదన్నారు. సీఎం కేసీఆర్ రిటైర్ తర్వాత హరీశ్‌రావు, కేటీఆర్‌లు కొట్టుకుంటారని ఆయన ఆరోపించారు.

సీఎస్‌తో ఆర్టీసీ ఎండీ భేటీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కే. జోషిని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. రమణారావు మంగళవారం మర్యాదపూర్వకంగా సచివాలయంలో కలుసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ పురోగతి కోసం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఆర్టీసీ ప్రధాన పౌరసంబంధాల అధికారి కిరణ్ రెడ్డి కూడా ఎస్.కే.జోషికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఆర్టీసీలో కార్మికుల భవిష్యనిధి నిర్వహణలో లోపాలు వెలుగు చూడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటి వరకు జమ చేయని మొత్తాలను దశల వారీగా జమ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. కార్మికుల చందా జమ చేయడంలో జాప్యం వాస్తవమేనని అధికారులు అంగీకరించారు. నిధుల లభ్యత లేని కారణంగా చెల్లింపులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రతి నెల ఉద్యోగుల వాటాగా రూ. 29 కోట్లు, యాజమాన్య వాటాగా రూ. 19 కోట్లు భవిష్యనిధి ట్రస్టులో జమ చేయవలసి ఉంటుంది. ఈ విధంగా జమచేసిన మొత్తాలను బాండ్లు, ఇతర పెట్టుబడులుగా పెట్టడం, వాటి పై వచ్చిన వడ్డీని అదనపు ఆదాయం కింద ట్రస్టులో జమ చేయడం నిరంతర ప్రక్రియ అని అధికారులు తెలిపారు.

పాలపుంత వెలుపల గ్రహాలున్నాయ్..



హూస్టన్: పాలపుంత బయట గ్రహాలున్నాయని తాజా పరిశోధనలో వెల్లడైంది. ఈవిషయాన్ని యూనివర్సిటీ ఆఫ్ ఒక్లహామాకు చెందిన శాస్త్రవేత్త జిన్యు దాయ్ బయటపెట్టారు. అంతరిక్షంలోని నాసా ఎక్స్ రే లేబొరేటరీ సమాచారం ఆధారంగా బయటి గెలాక్సీలోని గ్రహాలను చూడగలిగినట్లు దాయ్ వెల్లడించారు. ఈ గ్రహాలు మన చంద్రుని పరిమాణం నుంచి సౌర కుటుంబంలోనే పెద్దదైన గురు గ్రహ పరిమాణం లోనూ ఉన్నట్లు చెప్పారు. సౌర కుటుంబం బయట కూడా భూమిలాంటి గ్రహాలు ఏడున్నాయని ఇటీవల శాస్త్రవేత్తలు కనిపెట్టిన నేపథ్యంలో, పాలపుంత వెలుపలి గ్రహాల అంశం ఆసక్తిని రేకెత్తిస్తోంది. వాస్తవానికి మన పాలపుంత బయటి గ్రహాలను గుర్తించే టెలిస్కోపులు ఎక్కడాలేవు. అయితే వీటిని గుర్తించేందుకు ప్రత్యేక కొలమానాలున్నాయి. ఐన్‌స్టీన్ థియరీ ఆఫ్ రిలేటివిటీ పద్ధతి ద్వారా దాయ్ ఈ గ్రహాల జాడను గుర్తించారు. మైక్రోలెన్సింగ్ అనే విధానంతో పాలపుంత బయటి గ్రహాలను చూడగలిగారు. బయటి గెలాక్సీల్లో ఒక్కో నక్షత్రానికి 2 వేల గ్రహాలు ఉన్నట్లు దాయ్ అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన కొన్ని లక్షల కోట్ల గ్రహాలు ఆ గెలాక్సీల్లో ఉండే అవకాశం ఉంది. గతంలోనూ మైక్రోలెన్సింగ్ ద్వారా కొత్త గ్రహాలను కనిపెట్టినా, అది మన పాలపుంత లోపలి గ్రహాలకే పరిమితమైంది. తొలిసారి ఈ పద్ధతి ద్వారా పాలపుంత బయటి గ్రహాలను దాయ్ చూడగలిగారు.

NIHAR INFO GLOBAL LTD.
Regd. Off: Nihar House, Plot No. 34, Ganesh Nagar, West Marredpally, Secunderabad-026.
NOTICE
Notice is hereby given that pursuant to Regulation 47 (1) (a) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 the Meeting of the Board of Directors of Nihar Info Global Limited, will be held on Wednesday, 14th February, 2018 at the Registered office of the Company to consider approve and take on record, the Unaudited Financial Results of the Company for the Third Quarter ended 31st December, 2017 besides various other matters.
Further, pursuant to SEBI (Prohibition of Insider Trading) Regulations and Company's internal code for Prevention of Insider Trading, the trading window for dealing in securities of the company shall remain closed for all designated persons from 6th February, 2018 to 16th November, 2018 (both days inclusive).
For Nihar Info Global Ltd.,
Sd/-
BSN Suryanarayana
(Managing Director)
(DIN: 01499145)
Date : 07.02.2018
Place : Secunderabad

Integrated Thermoplastics Ltd.
(CIN: L25209TG1994PLC016939)
Regd. Office: Sy.No.375, Manoharabad (V), Toopran (M), Medak Dist. – 502 334, Telangana
Tel/Fax No: 040-23235200,
Website: www.integratedthermo.com
Email Id: itlhyd1@yahoo.com
NOTICE
Notice is hereby given that 1st /2018 meeting of the Board of Directors of the Company will be held on Wednesday, the 14th February, 2018 at 4:00 P.M at Plot No.188, Phase II, Kamalapuri Colony, Srinagar Colony, Hyderabad – 500 073, to consider and approve inter alia the Un-audited financial results of the Company for the quarter ended 31.12.2017.
By order of the Board
For Integrated Thermoplastics Limited
Sd/-
Sureshkumar Shastry Vemuri
Whole Time Director
Place: Hyderabad Date: 00.02.2018

కాప్రికార్న్ సిస్టమ్స్ గ్లోబల్ సొల్యూషన్స్ లిమిటెడ్
IN : L52510AP1985PLC043347
Ph:040-23547889, Fax: 040-23547889
Web : www.capricornsys-global.com
Email : complianceofficer@capricornsys-global.com
ప్రకటన

LANCO
Always Inspiring
లాంకో ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్
L45200TG1993PLC015545
ప్రకటన
www.lancogroup.com
www.nseindia.com
www.bseindia.com
లాంకో ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్
సం/-
ఎ. వీరేంద్రకుమార్
కంపెనీ సెక్రటరీ
గుర్గ్రామ్
06-02-2018

In10s
ఇన్‌టెన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్
CIN: L30007TG1990PLC011510
email : info@intense.in,
Website: www.in10stech.com
ప్రకటన
www.in10stech.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్ www.bseindia.com మరియు www.nseindia.com లో చూడవచ్చును.
ఇన్‌టెన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్
తరుపున
సం/-
సి.కె. శాస్త్రి
మేనేజింగ్ డైరెక్టర్
స్థలము : సికింద్రాబాద్
తేది : 06-02-2018

PHOTON CAPITAL ADVISORS LTD.
(CIN: L65910TG1983PLC004368)
Regd. Office: # Plot No.90-A, Rd # 9, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, India.
Tel/Fax No: 9951339995,
Website: http://www.pcalindia.com,
E-mail Id: info@pcalindia.com
NOTICE
Notice is hereby given that a meeting of the Board of Directors of the Company will be held on Wednesday, the 14th February, 2018 at 3:00 p.m. at the registered office of the Company at # Plot No.90-A, Road No.9, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, India to consider and approve inter alia the unaudited financial results of the Company for the quarter ended 31.12.2017.
Further details are available at the website of the Company and stock exchange i.e. www.bseindia.com
Sd/-
Place:Hyderabad Tejaswy Nandury
Date:02-02-2018 Whole Time Director

కౌకుంట్ల దగ్గర విరిగిన రైలు పట్టా

గార్డు అప్రమత్తతతో తప్పిన ముప్పు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర(మ) కౌకుంట్ల దగ్గర రైలు పట్టాలు విరిగిపడటాన్ని గుర్తించిన గార్డు సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో రెండు గంటలుగా రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రైల్వే సిబ్బంది వెనువెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చర్యలు చేపట్టారు. మరోవైపు ఆ ప్రాంతం వైపు వచ్చే రైళ్లను సమీప స్టేషన్లలోనే నిలిపివేశారు.

హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ పురుషోత్తంరెడ్డికి

ఏసీబీ లుక్ అవుట్ నోటీసులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ పురుషోత్తంరెడ్డికి లుక్ అవుట్ నోటీసులను ఏసీబీ జారీ చేసింది. ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తారన్న ముందస్తు సమాచారం తో ఏసీబీ అధికారులు తన ఇంటికి చేరుకోకమునుపే కుటుంబంతో సహా పురుషోత్తంరెడ్డి పరారయ్యారు. దీంతో ఏసీబీ అధికారులు బంజారాహిల్స్ లోని సాగర్‌సొసైటీలోని ఆయన ఇంటిని వారం రోజుల క్రితం సీజ్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో పరారైన పురుషోత్తంరెడ్డికి ఎవరూ ఆశ్రయం కల్పించినా వారిపై కూడా కఠిన చర్యలుంటాయని ఏసీబీ అధికారులు హెచ్చరిస్తున్నారు. వారం రోజులవుతున్న దృష్ట్యా ఆయన దేశం విడిచి వెళ్లే అవకాశం ఉండటంతో ఏసీబీ అధికారులు ఈ లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అయితే పురుషోత్తంరెడ్డి స్నేహితులు, బంధువుల ఇళ్లలో ఇప్పటికే ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి విలువైన సమాచారాన్ని సేకరించారు. దాదాపు రూ.20 కోట్ల అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. మంచిర్యాలలో ఆరు ఎకరాల్లో విల్లాల నిర్మాణానికి చేసుకున్న ఒప్పందం తద్వారా చేపట్టే బిజినెస్ ద్వారా రూ.100 కోట్లు అక్రమంగా ఆర్జించే విధంగా పురుషోత్తంరెడ్డి యత్నించారని తెలుస్తోంది. ఇదే క్రమంలో ఏసీబీ అధికారులకు ఫిర్యాదు రావడంతో రంగంలోకి దిగిన ఏసీబీ పురుషోత్తంరెడ్డి కార్యాలయంలోనూ, ఆయన కూతురు ఇంట్లోతో పాటు తార్నాక, మియాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లోని ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలువైన సమాచారాన్ని రాబట్టారు. మరోవైపు లుక్ అవుట్ నోటీసు జారీ చేసిన సందర్భంలో ఏసీబీ అధికారులు ఇమ్మిగ్రేషన్ అధికారులను సైతం మరోవైపు అప్రమత్తం చేశారు. కాగా, ఆ సమయంలో ఏకకాలంలో 11 చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే వారం రోజుల క్రితం ఇంటి నుంచి కుటుంబంతో సహా ఆయన పరారవ్వడంతో ఏసీబీ అధికారులు మంగళవారం లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు.

విదేశీయులకు వైద్య సర్‌చార్జి రెట్టింపు

బ్రిటన్ ప్రభుత్వం తాజా నిర్ణయం

బ్రిటన్: విదేశీయులపై మరింత భారం మోపేలా థెరిసా మే సర్కారు నిర్ణయం తీసుకుంది. దీర్ఘకాల పర్యాటకులు, విదేశీ విద్యార్థులపై మరింత పన్నుభారం వేసేందుకు సిద్ధమైంది. హెల్త్ సర్‌చార్జీ పేరుతో వసూలు చేస్తున్న మొత్తాన్ని ఏకంగా రెండింతలు పెంచుతూ రెండు రోజుల కిందట ఆదేశాలు జారీచేసింది. ఈ ప్రభావం భారతీయులపై కూడా పడనుంది. ఆరు నెలలు, అంతకంటే ఎక్కువ కాలం బ్రిటన్‌లో ఉండే విదేశీయులు ఈ సర్‌చార్జి చెల్లించాల్సి ఉంటుంది. 2015 ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన ఈ సర్‌చార్జి 200 పౌండ్లుగా ఉండేది. ఇప్పుడు దానిని డబుల్ చేయడంతో400 పౌండ్లకు చేరింది. మొదటి నుంచీ ఇందులో విద్యార్థులకు కొంత మేర రాయితీ ఉంది. 150 పౌండ్లుగా ఉన్న విద్యార్థుల ఆరోగ్య సర్‌చార్జీ తాజా నిర్ణయంతో 300 పౌండ్లకు చేరింది. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న జాతీయ ఆరోగ్య సేవల పథకానికి జీవం పోసేందుకు థెరీసా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని హెల్త్ అండ్ సోషల్ కేర్ ప్లాన్స్ విభాగం వెల్లడించింది.

ఈ సర్‌చార్జి చెల్లించడం ద్వారా జాతీయ ఆరోగ్య పథకం ద్వారా విదేశీయులు వైద్యసేవలు పొందేందుకు వీలవుతుంది. మిగతా దేశాలతో పోల్చుకుంటే బ్రిటన్‌లో వైద్య సేవల వ్యయం తక్కువగా ఉందని ఇమ్మిగ్రేషన్ మంత్రి కరోలిన్ నోక్స్ తెలిపారు. సర్‌చార్జి నిధులు నేరుగా ఎన్‌హెచ్ఎస్ నిధికి చేరతాయి. తద్వారా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన వైద్యసేవలు వినియోగించుకోవచ్చు అని ఆమె వివరించారు. వాస్తవానికి ప్రతి పౌరుడికి ఏడాదికి సగటును 470 పౌండ్లను ఎన్‌హెచ్ఎస్ ఖర్చు చేస్తోంది. తాజా పెంపుతో ఏడాదికి 220 మిలియన్ పౌండ్లు సమకూరతాయి. ఎన్‌హెచ్ఎస్ సేవల పరిపుష్టానికి దోహదపడుతుందని నోక్స్ తెలిపారు.

కేంద్ర ఉద్యోగులకు వేతనాలు పెంపు!

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోడీ సర్కారు తీపికబురు ఇవ్వనుంది. ఏప్రిల్ తర్వాత వేతనాల పెంపు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 7వ వేతన సంఘం సిఫార్సుల మేరకు, 1 నుంచి ఐదు తరగతుల ఉద్యోగుల వేతనాలను పెంపు అంశానికి ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం. 6వ వేతన సంఘం కింద కేంద్ర ఉద్యోగులు 2.57 ఫిట్‌మెంట్ ఫార్ములా ప్రకారం ప్రాథమిక వేతనం పొందుతున్నారు. అయితే దీనిని 3 రెట్లకు పెంచే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఒకవేళ ఈ ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభిస్తే, వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి సవరించిన వేతనాలు పొందే అవకాశం ఉంటుంది. తాజా బడ్జెట్‌లోనూ వేతన జీవులకు ఊరట కలిగించే చర్యలు లేవన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కనీస ప్రాథమిక వేతనాన్ని పెంచాలన్న దీర్ఘకాల డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. 7వ వేతన సంఘం అమల్లోకి వచ్చిన తర్వాత, ఫిట్‌మెంట్ ఫార్ములా 2.57 ప్రకారం ఉద్యోగుల కనీస వేతనం 7వేల నుంచి 18వేలకు చేరింది. దీనిని 2016 జనవరి 1 నుంచి వర్తింపజేశారు. కాగా, 3.7 ఫార్ములా అమలు చేసి కనీస వేతనాన్ని రూ. 26వేలు చేయాలన్నది ఉద్యోగుల డిమాండ్‌గా ఉన్నది.

అల్పాహారానికి రూ. 68 లక్షలు

డెహ్రాడూన్: ప్రజాధనం అంటే పాలకులకు లెక్కలేకుండా పోతోంది. విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ, దర్పాన్ని ప్రదర్శిస్తుంటారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్ర సింగ్ రావత్ ఈ కోవలో చేరారు. అతిథి మర్యాదల పేరుతో లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని మంచినీటి ప్రాయంగా ఖర్చు చేశారు. క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారికి మర్యాద చేయడం అలవాటుగా మారిన సదరు సీఎం, అల్పాహారం, టీ కోసం పది నెలల్లో అక్షరాలా 68 లక్షల రూపాయలు తగలేశారు. గతేడాది మార్చి 18న ముఖ్యమంత్రింగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు టీ, అల్పాహారం కోసం ఎంత ఖర్చు చేశారని నైనిటాల్‌కు చెందిన ఓ సామాజిక కార్యకర్త స.హ. దరఖాస్తు ద్వారా ప్రశ్నించారు.

ట్రంప్.. మెలానియా.. విడివిడిగా..

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేయి అందించడం.. ఆయన సతీమణి మెలానియా సున్నితంగా తిరస్కరించడం.. ఈ సన్నివేశం ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ అయింది. గతేడాది ట్రంప్‌నకు రెండు సార్లు ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. తాజాగా మరోసారి స్వదేశంలోనే తన ఇంటి ఎదుటే అలాంటి అనుభవమే ఎదురైంది. ట్రంప్, మెలానియాతో కలిసి సోమవారం ఒహాయో బయల్దేరారు. ఆ సమయంలో విమానం ఎక్కేందుకు శ్వేతసౌధం నుంచి ఇద్దరూ కలిసి వస్తుండగా, మెలానియా చేతిని అందుకునేందుకు ట్రంప్ ప్రయత్నించారు. కానీ మెలానియా దూరంగా జరిగింది. తన చేతులను కప్పేసేలా పొడవాటి ఓవర్‌కోట్ ధరించడంతో మెలానియా చేయిని ట్రంప్ అందుకోలేకపోయారు. దీంతో ఇద్దరూ విడివిడిగా నడుచుకుంటూ ముందుకు సాగిపోయారు. ఈ దృశ్యం మీడియా కంటపడింది. ఈ వీడియోను ఎన్‌బీసీ న్యూస్ తన ట్విటర్‌లో షేర్ చేయడం.. నెటిజన్లు విపరీతంగా కామెంట్లు పెట్టేయడం చకచకా జరిగిపోయాయి. గతేడాది మేలోనూ ఇజ్రాయిల్ పర్యటనలో ట్రంప్ దంపతులు విమానం దిగగానే అక్కడి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అంతా నడుచుకుంటూ కారు వరకు వెళ్లారు. ఆ సమయంలో మెలానియా కాస్త వెనుక ఉండటంతో ట్రంప్ ఆమెకు చేయి అందించారు. అప్పుడు మెలానియా ట్రంప్ చేతిని నెట్టేశారు.



SMS LIFESCIENCES INDIA LIMITED
Regd. Office: Plot No.19-III, Opp. BVBP School, Road No.71, Jubilee Hills, Hyderabad - 500 096
CIN: U74930TG2006PLC050223, Email:cs@smslife.in, www.smslife.in
31 డిసెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికం మరియు 9 నెలల కొరకు ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం
(₹ లక్షలలో)

క్ర.సం	వివరములు	ముగిసిన త్రైమాసికం 31.12.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన 9 నెలలు 31.12.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.12.2016 (ఆడిట్ చేయనివి)
1	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం (నికరం)	6,681.05	16,547.44	6,151.53
2	నికర లాభం/(నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు)	306.03	574.34	622.01
3	నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత కాలానికి (అసాధారణ ఐటంల తర్వాత)	247.58	452.98	433.77
4	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి (పన్ను తరువాత) లాభం / (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది)	238.05	432.97	425.95
5	ఈక్విటీ వాటా మూలధనం	302.33	302.33	1.00
6	ప్రతి వాటా ఆర్జనలు (అసాధారణ ఐటంలకు ముందు / తరువాత) (రూ. 10/- చొప్పున)			
	బేసిక్	8.19	14.98	4,337.68
	డైల్యూటెడ్	8.19	14.98	14.35

గమనిక: SEBI (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ www.smslife.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్ www.bseindia.com (ID:540679) & www.nseindia.com (ID: SMSLIFE) పైన కూడా అందుబాటులో ఉన్నది.
By Order of the Board
For SMS LIFESCIENCES INDIA LIMITED
Sd/-
TVVSN Murthy
Managing Director
Place: Hyderabad
Date : 05.02.2018

KEERTHI INDUSTRIES LIMITED
Regd.Office: Mellacheruvu Village & Mandal, Suryapet Dist. Telangana -508246 CINNo.:L26942TG1982PLC003492
31 డిసెంబర్, 2017తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం
(రూ.లక్షలలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన మూడు నెలలు 31.12.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన మూడు నెలలు 31.12.2016 (ఆడిట్ చేయనివి)	ముగిసిన తొమ్మిదినెలలు 31.12.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన తొమ్మిదినెలలు 31.12.2016 (ఆడిట్ చేయనివి)
1.	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	4449.23	5314.28	14600.70	14565.45
2.	నికర లాభం/(నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన / లేదా అసాధారణ ఐటంలకు ముందు)	45.42	824.78	1298.30	1482.84
3.	నికర లాభం/(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన / లేదా అసాధారణ ఐటంల తరువాత)	(34.63)	824.78	1218.06	1482.84
4.	నికర లాభం/(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(139.73)	526.50	644.48	1066.43
5.	మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి (పన్ను తరువాత) లాభం / (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది).	0.00	0.00	0.00	0.00
6.	ఈక్విటీ వాటా మూలధనం	801.67	801.67	801.67	801.67
7.	ఇతర ఈక్విటీ	5522.91 (31 మార్చి, 2017 నాటికి)			
8.	ప్రతి వాటాకు ఆర్జనలు (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) (బేసిక్ & డైల్యూటెడ్)	(1.74)	6.57	8.04	13.30

సూచనలు :
ఎ) పైన తెల్పినది సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.keerthiindustries.com లో అందుబాటులో గలవు.
బి) పై ఫలితాలు 05 ఫిబ్రవరి 2018న కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు సమావేశంలో రికార్డులోకి తీసుకోబడినవి. ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్ష చేయబడినవి.
For Keerthi Industries Limited
Sd/-
(Er.J.S.RAO)
Managing Director & CFO
Place : Hyderabad
Date : 05.02.2018

ఉలిక్కిపడ్డ నల్లమల

- మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

నంద్యాల, ప్రభ న్యూస్ : ఐదు జిల్లాల్లో విస్తరించిన నల్లమల ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఒకప్పుడు మావోయిస్టులకు షెల్టర్ జోన్ అయిన నల్లమల అటవీ ప్రాంతంలో భారీ డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆత్మ కూరు మండల పరిధిలోని నాగలూటి వీరభద్రస్వామి దేవాలయం సమీపంలో డంప్‌ను గుర్తించి వెలికి తీశారు. 2004 అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చర్చలకు వచ్చిన మావోయిస్టులు దాచిన డంప్‌గా పోలీసులు భావిస్తున్నారు. ప్రభుత్వంతో మావోయిస్టుల చర్చల అనంతరం జన జీవన స్రవంతిలో కలసిన మాజీ మావోయిస్టులు అందించిన సమాచారంతో వెలుగు చూసింది. డంప్‌లో జిలెటిన్ స్టిక్స్ లైవ్ గ్రానైట్స్, క్లైమోర్ మైన్స్ ఉన్నాయి. పోలీసు ఉన్నతాధికారుల సమాచారంతో ఆత్మకూరు సబ్ డివిజన్ పోలీసులు డంప్‌ను బయటకు తీశారు. వివరాల్లోకి వెళ్లితే.. ఒకనాటి మావోయిస్టుల పురిటిగడ్డ అయిన నల్లమలలో మావోయిస్టుల డంప్ లభ్యమైంది. 2004 ప్రభుత్వంతో చర్చలకు ముందు నల్లమలలో దాచిన డంప్‌ను మాజీ మావోల సమాచారంతో ఆత్మకూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఆత్మకూరు డీఎస్పీ ఎస్‌వి మాధవరెడ్డి నేతృత్వంలో సీఐ క్రిష్ణయ్య, ఎస్ఐలు వెంకటసుబ్బయ్య, సుధాకర్ రెడ్డిలు మావోయిస్టులు దాచిన డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో 35కు పైగా జిలెటిన్‌స్టిక్స్, ఒకటి లైవ్‌గ్రానైట్స్, మోటారోలా కంపెనీకి చెందిన విహెచ్ఎఫ్ సెట్, 35కు పైగా గ్రానైట్స్, అందుకు ఉపయోగించే వైర్లు గుర్తించారు. కర్నూలు జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలోని నాగలూటి వీరభద్ర ఆలయం సమీపంలో డంప్ ఉందన్న ఖచ్చితమైన సమాచారం మేరకు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ ఎస్‌వి మాధరెడ్డి వెల్లడించారు. ఇదిలా ఉండగా 2004 సంవత్సరానికి ముందు మావోయిస్టుల శాంతి చర్చల భాగంగా మావోయిస్టులు నల్లమలలో అక్కడక్కడ ఆయుధాలు , కరెన్సీ డంప్‌లు దాచినట్లు పోలీసులకు సమాచారం ఉంది. అయితే చర్చలు విఫలం కావడంతో కొందరు మావోయిస్టులు ఊచ కోతకు గురి కావడం మరికొందరు కనుమరుగు కావడం, కొందరు లొంగిపోవడం జరిగింది. వీరిలో మాజీ మావోయిస్టులు పోలీసులకు ఖచ్చితమైన సమాచారం ఇవ్వడంతో ఏడాదికి ఒకటో రెండో డంప్‌లు పోలీసులు స్వాధీనం చేసు కుంటున్నారు. మంగళవారం లభించిన డంప్‌లో 2007కు సంబంధించిన లైవ్ గ్రానైట్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల నల్లమలలో మళ్లీ మావోల సంచారం జరుగుతుందన్న సమాచారం తెలు సుకున్న పోలీసులు గ్రేహౌండ్స్ బలగాలతో నల్లమలను జల్లెడ పట్టిస్తు న్నారు. ఈ నేపథ్యంలోనే మాజీ మావోయిస్టు సానుభూతిపరులు సమాచారం అందించడంతో డంప్ స్వాధీనమైనట్లు తెలుస్తోంది.



"Everyday NewsPapers"

రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు

దండిగా నిధులు

(మొదటి పేజీ తరువాయి)

అంశంలో ఇంకా నిర్ణయం తీసుకోవలసి ఉంది. అక్కడ గుర్తించిన 150 ఎకరాల భూ వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో కీలక నిర్ణయం ప్రకటించలేదని తెలిసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలోని అత్యధిక రైలు మార్గాలు విద్యుదీకరించే అవకాశం ఏర్పడింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పర్చడంతో పాటుగా కాజీపేట స్టేషన్‌ను కూడా అభివృద్ధి పర్చడం జరుగుతుంది. అన్ని రైల్వేస్టేషన్లల్లో ప్లాట్‌ఫామ్‌లను విస్తరించడం, ఎస్కిలేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేయడం, వికలాంగులకు వీల్ ఛైర్లు సమకూర్చడం కోసం కూడా నిధులను కేటాయించారు. ప్రజా ప్రతినిధులు కోరిన విధంగా కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను కొత్త స్టేషన్లల్లో నిలుపుదల చేయడం, కొన్ని రైళ్లను పొడిగించడం జరుగుతుంది.



తెలుగు రాష్ట్రాల రైల్వే బడ్జెట్ సంగ్రహణ రూపం

వివిధ ప్రాజెక్టులకు నిధులను కేటాయించడంతో పాటుగా మౌలిక వనరులకు కూడా భారీ మొత్తంలో నిధులను కేటాయించడం జరిగింది. కొత్త రైలు మార్గాల సర్వేతో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్ బ్రిడ్జిలకు కూడా నిధులను కేటాయించడం జరిగింది. తెలంగాణలో 195.37 కోట్లతో ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు నిర్మించడం జరుగుతుందన్నారు, అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఆర్‌యూబీలు, ఆర్ఓబీలకు రూ. 703 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. ప్రయాణికుల సౌకర్యాలను మెరుగు ఎర్చడానికి రూ. 450 కోట్లు ఖర్చు చేయడానికి వెసులబాటు కల్పించారు. ప్రయాణికుల సౌకర్యాలను కల్పించడంలో జనరల్ మేనేజర్లకు నిధులు సమకూర్చే అవకాశం కూడా ఈ బడ్జెట్‌లో కల్పించడం జరిగింది. పెద్దపల్లి - కాజీపేట, వికారాబాద్ - వాడి, పగిడిపల్లి - భువనగిరి, భువనగిరి - శంకర్ పల్లి, విష్ణుపురం - జాన్‌పాడ్, నిజామాబాద్ - ముడ్‌ఖేడ్‌లో బైపాస్ లైన్లను నిర్మించడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఎంఎంటిస్ రెండవ దశను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేస్తామని జనరల్ మేనేజర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ వాటాగా రూ. 356 కోట్లు అందవలసి ఉందన్నారు. ఈ మొత్తం అందిన వెంటనే మిగిలిపోయిన పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. చర్లపల్లిలో శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి 150 ఎకరాల స్థలం అవసరమైందన్నారు. ఈ విషయం కూడా తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తెచ్చామని వినోద్ కుమార్ యాదవ్ తెలిపారు. ఇప్పటి వరకు రూ. 470 కోట్లు ఈ ప్రాజెక్టుకు వ్యయం చేశామని వివరించారు.

లైన్ల విద్యుదీకరణ

- లింగంపేట - నిజామాబాద్ రైలు మార్గం విద్యుదీకరణకు రూ. 80.29 కోట్లు
- వికారాబాద్ - పర్లి వైజానాథ్ మార్గం విద్యుదీకరణకు రూ. 262.12 కోట్లు
- గద్వాల - రాయచూర్ మార్గం విద్యుదీకరణకు రూ. 46.10 కోట్లు
- తెనాలి -రేపల్లె మార్గం విద్యుదీకరణకు రూ. 25.98 కోట్లు
- నంద్యాల - ఎర్రగుంట్ల మార్గం విద్యుదీకరణకు రూ. 111.48 కోట్లు
- ధర్మవరం - పాకాల మార్గం విద్యుదీకరణకు రూ. 210.47 కోట్లు
- పూర్ణ - అకోలా మార్గం విద్యుదీకరణకు రూ. 211.58 కోట్లు
- గుంతకల్లు - కల్లూరు మార్గం విద్యుదీకరణకు రూ. 15 కోట్లు
- నల్లపాడు - పగిడిపల్లి మార్గం విద్యుదీకరణకు రూ. 291.75 కోట్లు
- పెద్దపల్లి - లింగపేట (జిగిత్యాల) మార్గం విద్యుదీకరణకు రూ. 33.31 కోట్లు
- మన్మాడ్ - ముడ్‌ఖేడ్ - డోన్ మార్గం విద్యుదీకరణకు రూ. 115 కోట్లు
- గుంతకల్లు - బళ్లారి మార్గం విద్యుదీకరణకు రూ. 50 కోట్లు
- పింపల్ కుట్టి - ముడ్‌ఖేడ్ మార్గం విద్యుదీకరణకు రూ. 224.17 కోట్లు



కొత్త మార్గాల సర్వే

- పటాన్‌చెరు - సంగారెడ్డి - జోగిపేట - మెదక్ 95 కిలో మీటర్ల కొత్త రైలు మార్గం లైన్ సర్వేకు అనుమతి
- నిజామాబాద్ - నిర్మల్ - ఆదిలాబాద్ కొత్త రైలు మార్గం సర్వేకు అనుమతి
- మానుకొండూరు - హుజూరాబాద్ - ఎల్కతుర్తి కొత్త రైలు మార్గం సర్వేకు అనుమతి
- అక్కన్న పేట - మెదక్ కొత్త రైల్వే లైన్‌కు రూ. 130 కోట్లు
ఓబులవారిపల్లె - కృష్ణపట్టణం కొత్త రైల్వే లైన్ కు రూ. 200 కోట్లు
- గుంటూరు - తెనాలి డబ్లింగ్ పనులకురూ. 40 కోట్లు
- మనోహరాబాద్ - కొత్తపల్లి కొత్త రైల్వే లైన్‌కు రూ. 125 కోట్లు
- మునిరాబాద్ - మహబూబ్‌నగర్ కొత్త రైలు లైను కోసం రూ. 275 కోట్లు
- భద్రాచలం - సత్తుపల్లి కొత్త రైలు మార్గం కోసం 120 కోట్లు
- కాజీపేట - బలార్ష మూడో రైలు లైన్ కోసం రూ. 301 కోట్లు
- నడికుడి -శ్రీకాళహస్తి కొత్త రైలు మార్గం కోసం రూ. 420 కోట్లు
- కడప - బెంగుళూరు కొల్ల రైల్వే లైన్ కోసం రూ. 175 కోట్లు
- విజయవాడ - గుంటూరు - అమరావతి కొత్త రైలు లైన్ కోసం రూ. 10 కోట్లు
- గుంతకల్లు - కల్లూరు డబ్లింగ్ పనుల కోసం రూ. 76.52 కోట్లు
- గుంటూరు - గుంతకల్లు డబ్లింగ పనుల కోసం రూ. 200 కోట్లు
- విజయవాడ - భీమవరం - నిడదవోలు రైల్వేలైన్ డబ్లింగ్, విద్యుదీకరణ పనులకు గాను రూ. 200 కోట్లు
- కోటిపల్లి - నరసాపురం కొత్త రైలు మార్గం కోసం 200 కోట్లు
- సికింద్రాబాద్ - మహబూబ్‌నగర్ మార్గం డబ్లింగ్ పనుల కోసం రూ. 250 కోట్లు
- గుత్తి - ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ. 76 కోట్లు
- ఘట్ కేసార్ - యాదాద్రి రెండవ విడత ఎంఎంటిఎస్ విస్తరణ కోసం రూ. 21.25 కోట్లు
- విజయవాడ, కాజీపేట, రేణిగుంట, వాడి, గుత్తి బైపాస్ లైన్ల కోసం రూ. 30.80 కోట్లు
- చర్లపల్లిలో శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి రూ. 5 కోట్లు







గోల్డ్ స్టోన్ ఎలక్ట్రిక్ బస్ ఇదే

బైలడిల్ల-ఉల్వనూరు రైలుమార్గం అధ్యయనానికి రూ. 2కోట్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : చత్తీస్‌గఢ్‌లోని బైలడిల్ల నుంచి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడ జిల్లా ఉల్వనూర్ వరకు రైల్వే మార్గ నిర్మాణ సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సెయిల్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ పెట్టాలని ప్రతిపాదించింది. దీనికి అవసరమైన ఇనుప ఖనిజం లభ్యతపై భూ భౌగోళిక అధ్యయన సంస్థ (జిఎస్‌ఐ) అన్వేషణ చేసి ఈ ప్రాంతంలో వివిధ రకాల గ్రేడ్లలో 302 టన్నుల ఇనుప ఖనిజం లభిస్తుందని ఒక నివేదికలో తెలిపింది. అయితే బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర గనులు, భూగర్భశాఖ డైరెక్టర్ నేతృత్వంలో కేంద్ర ఉక్కు పరిశ్రమ మంత్రిత్వశాఖ ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుచేస్తే బైలడిల్ల ప్రాంతం నుంచి ఇనుప ఖనిజాన్ని దిగుమతి చేసుకునేందుకు అవసరమైన రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ రైలు మార్గానికి అవసరమైన అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది.

భారత్ అగ్ని-1 సక్సెస్

బాలసోర్: భారత అమ్ములపొదిలో మరో అణ్వాస్త్రం చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన స్వల్ప శ్రేణి అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణి అగ్ని -1 ను ఒడిశాలోని బాలసోర్ లోని డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం ఐస్లాండ్ నుంచి మంగళవారం ఉదయం 8.30 గంటలకు విజయవంతంగా పరీక్షించారు. 700 కి.మీ ల దూరంలోని లక్ష్యాన్ని చేధించగల అగ్ని-1 క్షిపణి భూ ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించవచ్చు. ఆపరేషనల్ రెడీనెస్ కోసం భారతీయ ఆర్మీకి చెందిన స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ అగ్ని-1 18వ వర్షన్ క్షిపణిని ప్రయోగించినట్లు రక్షణ శాఖ తెలిపింది. అగ్ని-1 2004లో సర్వీసులో చేరినప్పటికీ తాజా వెర్షన్ నేవిగేషన్ వ్యవస్థ ద్వారా లక్ష్యాలను చేధించగలదని పేర్కొంది. అత్యవసర సమయాల్లో అతి తక్కువ కాలంలో అగ్ని-1ను ప్రయోగించి లక్ష్యాలను చేధించవచ్చు.12 టన్నుల బరువుండే అగ్ని-1 వెయ్యి కిలోల వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు. అగ్ని-1ను డిఫెన్స్‌రిసెర్చ్ డెవలప్‌మెంట్ ల్యాబరేటరీలోని అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ల్యాబరేటరీలో అభివృద్ధి చేశారు.

చైనా విధ్వంసక క్షిపణి ప్రయోగం

బీజింగ్: తమ దేశం వైపు దూసుకొచ్చే క్షిపణులను విధ్వంసం చేయగల మరో క్షిపణిని చైనా విజయవంతంగా ప్రయోగించింది. మొదట ఖండాంతర క్షిపణి(ఐసీబీఎం)ను ప్రయోగించిన చైనా ఆ మిస్సైల్ భూ వాతావరణం దాటగానే రక్షణ క్షిపణితో కూల్చివేసింది.భారత్ అగ్ని-1ను పరీక్షించిన రోజే చైనా మధ్యస్థ భూ ఆధారిత క్షిపణిని పరీక్షించినట్లు పేర్కొనడం గమనార్హం. క్షిపణి పరీక్ష విజయం ద్వారా ఆరంభ లక్ష్యాన్ని అధిగమించినట్లు చైనా రక్షణ శాఖ ప్రకటించింది. బాలిస్టిక్ క్షిపణులను సైతం నాశనం చేయగల సామర్థ్యం ఈ మిస్సైల్‌కు ఉందని పేర్కొంది. క్షిపణి పరీక్ష చైనాలోనే నిర్వహించినట్లు పేర్కొంటున్నప్పటికీ పూర్తి వివరాలను మాత్రం బయటపెట్టలేదు. ఉత్తర కొరియా అణ్వాయుధాలను పరీక్షించిన నెలల్లోనే చైనా క్షిపణి ప్రయోగం చేయడం గమనార్హం. తాము కూడా క్షిపణి ప్రయోగాలకు సిద్ధమౌతున్నట్లు అమెరికా ప్రకటించిన నేపథ్యంలోనే చైనా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించేందుకు ఈ ప్రయోగం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా పరీక్షించిన క్షిపణి..తమ దేశానికి చెందిన క్షిపణుల కదలికలను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు పంపనుందని రక్షణ శాఖపేర్కొంది.

'మేడారం' హుండీ లెక్కింపు ప్రారంభం



వరంగల్, ప్రభన్యూస్ బ్యూరో :మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు ప్రారంభమైంది. జాతర ప్రాంగణంలో 452 హుండీలను ఏర్పాటు చేశారు. మరో 24 క్లాత్ హుండీలు, మూడు వడిబియ్యం హుండీలను దేవాదాయశాఖ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. శనివారం నాటితో జాతర ముగిసింది. మేడారం హుండీలను సోమవారం నాడు హన్మకొండకు తరలించారు. తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో మంగళవారం నుంచి లెక్కింపు ప్రారంభమైంది. భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ అమయ్ కుమార్ లెక్కింపు ప్రారంభించారు. పది రోజుల పాటు హుండి లెక్కింపు కొనసాగనుంది. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో 300 మంది దేవాదాయ శాఖ సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు లెక్కింపులో భాగస్వాములవుతున్నారు. సీసీ కెమెరాల నిఘాలో లెక్కింపు సాగుతుంది. 2016లో జాతర హుండీల ద్వారా రూ. 8.91 కోట్ల ఆదాయం వచ్చింది. తొలి రోజు లెక్కింపులో రూ. 1,72,40,085 ఆదాయం సమకూరినట్లు సమాచారం.

నేడు తెలంగాణ తెదేపా సమావేశం

● హాజరుకానున్న చంద్రబాబు ● మోత్కుపల్లిపై చర్యలకు రంగం సిద్ధం!

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బుధవారం ఎన్‌టిఆర్ భవన్‌లో జరిగే తెదేపా తెలంగాణ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. ఉదయం విజయవాడ నుంచి హైదరాబాద్ వచ్చి మధ్యాహ్నం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు. అదేరోజు రాత్రి హైదరాబాద్ నుంచి దుబాయ్ పర్యటనకు వెళతారు. పార్టీ నేతలతో సమావేశమై తెలంగాణలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చిస్తారు. కొందరు పార్టీ సీనియర్ నాయకులతో ముఖాముఖి చర్చించి పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకుంటారు. ఇదిలా ఉండగా, పార్టీని తెరాసలో విలీనం చేయాలని వ్యాఖ్యానించిన పొలిట్‌బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులుపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్టానం భావించినట్లు తెలిసింది. నర్సింహులు చేసిన వ్యాఖ్యతో పార్టీ శ్రేణుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని కొందరు నేతలు చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చారు. అయితే మోత్కుపల్లి వ్యాఖ్యల అనంతరం పార్టీ జాతీయ కమిటీ, పొలిట్ బ్యూరో సమావేశానికి రాకపోవడంతో ఆయన పార్టీని వీడుతారన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత ఎన్‌టి రామారావు వర్ధంతి రోజైన జనవరి 19న వివాదా స్పతమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ ఇంతవరకు దానిపై వివరణ ఇచ్చేందుకు ఆయన ముందుకు రాలేదు. దీంతో పార్టీని వీడాలని నిర్ణయించుకున్న నేపథ్యం లోనే మోత్కుపల్లి ఈ వ్యాఖ్యలు చేశారని పార్టీ సీనియర్లు ఆరోపిస్తున్నారు. మోత్కుపల్లి వ్యాఖ్యల అనంతరం పార్టీ కార్యకర్తల్లో గందరగోళం నెలకొనడంతో ఆయనను పార్టీ నుంచి బహిష్కరించి కార్యకర్తలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలని రాష్ట్ర నాయకులు కొందరు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. సీనియర్ నేతపట్ల దూకుడుగా వ్యవహరిం చకూడదన్న ఆలోచనతో 20 రోజుల సమయం ఇచ్చి సంయమనం పాటించిన చంద్రబాబు నేటి విస్తృత సమావేశంలో క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.గతంలో మహబూ బాబాద్ నియోకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన సిపిఐ శాసనసభ్యుడు బండి పుల్లయ్య నేడు తెదేపాలో చేరనున్నారు. 1994లో తెదేపా మిత్రపక్షంగా ఎమ్మె ల్యేగా గెలిచిన బండి పుల్లయ్య సిపిఐలో రాష్ట్రస్థాయి నాయకుడిగా పనిచేశారు. గత కొంత కాలంగా ఆ పార్టీకి దూరంగా ఉంటున్న పుల్లయ్య తెదేపాలో చేరాలని నిర్ణయించుకున్నారు.

Heritage
HEALTH AND HAPPINESS

హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 6-3-541/సి, పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082.
CIN : L15209TG1992PLC014332 - www.heritagefoods.in - Tel: 040 - 23391221/23391222
Fax: 30685458, Email- hfl@heritagefoods.in

31 డిసెంబర్ 2017తో అంతమైన మూడు నెలలు మరియు తొమ్మిది కాలానికి ఏకీకృతం చేసిన మరియు ఏకీకృతంకాని ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు సంగ్రహణ

(₹ లక్షలలో)

వివరములు	ఏకీకృతం చేసిన						ఏకీకృతంకాని					
	అంతమయ్యే మూడు నెలలు			అంతమయ్యే తొమ్మిది నెలలు		అంతమయ్యే సంవత్సరం	అంతమయ్యే మూడు నెలలు			అంతమయ్యే తొమ్మిది నెలలు		అంతమయ్యే సంవత్సరం
	31-12-2017 (ఆడిట్ కాని)	30-09-2017 (ఆడిట్ కాని)	31-12-2016 (ఆడిట్ కాని)	31-12-2017 (ఆడిట్ కాని)	31-12-2016 (ఆడిట్ కాని)	31-03-2017 (ఆడిట్ కాని)	31-12-2017 (ఆడిట్ కాని)	30-09-2017 (ఆడిట్ కాని)	31-12-2016 (ఆడిట్ కాని)	31-12-2017 (ఆడిట్ కాని)	31-12-2016 (ఆడిట్ కాని)	31-03-2017 (ఆడిట్ కాని)
నిర్వహణ నుండి మొత్తం ఆదాయం (నికరం)	58286.15	82808.41	46648.29	216233.91	140369.07	214556.16	57551.24	81978.91	46040.64	213916.39	138491.02	212185.26
సంబంధిత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను మరియు అసాధారణ ఐటమ్స్‌కు ముందు)	2438.69	964.53	3051.78	5808.15	9464.68	32339.92	2375.26	1112.76	2920.46	5626.73	9146.74	32331.36
సంబంధిత కాలానికి నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటమ్స్‌కు తదుపరి)	2438.69	964.53	3051.78	5808.15	9464.68	32339.92	2375.26	1112.76	2920.46	5626.73	9146.74	32331.36
సంబంధిత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను మరియు అసాధారణ ఐటమ్స్‌కు తదుపరి)	1671.48	742.28	2287.48	4280.64	7191.64	29094.36	1501.63	887.62	2155.52	3986.92	6871.51	29257.63
సంబంధిత కాలానికి మొత్తము సమగ్రమైన ఆదాయం (సంబంధిత కాలానికి కలిగి ఉన్న లాభం/(నష్టం) (పన్ను తదుపరి) మరియు ఇతర సమగ్రమైన ఆదాయం (పన్ను తదుపరి)	1626.79	7752.37	2070.99	15875.52	5433.36	36007.52	1452.91	7898.36	1981.96	15574.80	5206.65	35737.54
ఈక్విటీ మూల ధనం	2319.90	2319.90	2319.90	2319.90	2319.90	2319.90	2319.90	2319.90	2319.90	2319.90	2319.90	2319.90
రిజర్వులు (గత గణాంక సంవత్సర ఆస్తి అప్పుల పట్టిక ప్రకారము రివాల్యుయేషన్ రిజర్వులు మినహా) *						56724.79						57,002.43
వాటాకు ఆర్జన (ఒక్కొక్కటి రూ. 5/-) కొనసాగిస్తున్న కార్యకలాపాలు												
బేసిక్ (వార్షికం చేయలేదు) (రూ)	3.51	1.57	4.84	9.08	15.14	62.31	3.24	1.91	4.65	8.59	14.81	63.06
డైల్యూటెడ్ (వార్షికం చేయలేదు)(రూ)	3.51	1.57	4.84	9.08	15.14	62.31	3.24	1.91	4.65	8.59	14.81	63.06
వాటాకు ఆర్జన (అసాధారణ ఐటమ్స్ తదుపరి) (ఒక్కొక్కటి రూ. 5/-) నిలిపివేసిన కార్యకలాపాలు)												
బేసిక్ (వార్షికం చేయలేదు)(రూ)	-	-	(0.51)	-	(3.92)	(3.02)	-	-	(0.37)	-	(3.59)	(3.78)
డైల్యూటెడ్ (వార్షికం చేయలేదు) (రూ)	-	-	(0.51)	-	(3.92)	(3.02)	-	-	(0.37)	-	(3.59)	(3.78)
వాటాకు ఆర్జన (ఒక్కొక్కటి రూ. 5/-) కొనసాగిస్తున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాలు												
బేసిక్ (వార్షికం చేయలేదు) (రూ)	3.51	1.57	4.33	9.08	11.22	59.29	3.24	1.91	4.27	8.59	11.22	59.28
డైల్యూటెడ్ (వార్షికం చేయలేదు)(రూ)	3.51	1.57	4.33	9.08	11.22	59.29	3.24	1.91	4.27	8.59	11.22	59.28

గమనిక :
1. కంపెనీ 1 ఏప్రిల్, 2017 నుండి ఇండియన్ అక్కౌంటింగ్ స్టాండర్డ్స్ ("Ind AS") ను ఎంపిక చేసి మరియు తదనుగుణంగా ప్రస్తుత మూడు నెలలు మరియు గత త్రైమాసికములు / సంవత్సరములకు ("Ind AS")ను గుర్తించిన మరియు ప్రామాణిక సూత్రములకు అనుగుణంగా మరియు సాధరణంగా భారత దేశంలో అంగీకరించిన కలిపి చదువుకొనవలసిన సంబంధిత రూల్స్ మరియు ఇతర ప్రకటనలకు అనుగుణంగా కంపెనీ చట్టం 2013 సెక్షన్ 133 క్రింద రూపొందించిన మరియు జారీ చేసిన మధ్యంతర ఆర్థిక నివేదికను (Interim Financial Reporting) అనుసరించి కంపెనీ ఫలితాలు రూపొందించింది.
2. 31 డిసెంబర్ 2017 తో అంతమైన మూడు నెలల కాలానికి సంబంధించిన పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు మరియు సంవత్సరం నుండి 1 ఏప్రిల్ 2017 నుండి 31 డిసెంబర్ 2017 కాలానికి సంబంధించిన ఫలితాలు ఆడిట్ కమిటీచే రివ్యూచేయబడినవి మరియు 06 ఫిబ్రవరి, 2018న జరిగిన సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదింపబడినవి.
3. 31 డిసెంబర్, 2017 తో అంతమైన మూడు నెలల కాలానికి సంబంధించిన పైన తెలిపిన ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు మరియు సంవత్సరం నుండి 1 ఏప్రిల్ 2017 నుండి 31 డిసెంబర్ 2017 కాలానికి సంబంధించిన ఫలితాలు ఆడిట్ కమిటీచే రివ్యూచేయబడినవి.
4. గత కాలము (లు) / సంవత్సరము (లు) లకు చెందిన అంకెలు అవసరమైన చోట్ల పునఃవర్గీకరణ మరియు పునఃసమీకరణ చేయబడినవి.
5. పైన తెలిపిన సంగ్రహణ చేసిన మూడు నెలల ఆర్థిక ఫలితాల పూర్తి వివరణ రెగ్యులేషన్ 33 సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015, క్రింద దాఖలు చేయబడినవి. పూర్తి వివరణ గల ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com మరియు బియస్ఇ లిమిటెడ్ www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.heritagefoods.in లో అందుబాటులో ఉన్నది.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల తరపున
సం/-
ఎన్. భువనేశ్వరి
వైస్ ఛైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
(DIN : 00003741)

స్థలము : హైదరాబాద్
తేది : ఫిబ్రవరి 6, 2018

"Everyday NewsPapers"

సాగు భూమికే ఊతం

జీఎస్‌డీపీలో వాటా పెంచే దిశగా సర్కార్ చర్యలు

- వ్యవసాయ భూముల గుర్తింపునకు గ్రామసభలు
- మార్చి 2వ వారంలో కార్యాచరణ
- ఈలోగా ధరణిలో రికార్డుల అప్‌డేట్



ఆంధ్రప్రభ, హైదరాబాద్ : సాగుకు యోగ్యమైన భూముల గుర్తింపునకు గ్రామ సభలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. రైతుకు పెట్టుబడి సాయం అందజేతలో సాగు భూములకే దక్కేలా ప్రభుత్వం కార్యచరణ చేస్తున్న సంగతి తెలిసిందే. సాగుకు యోగ్యంగా లేని భూములు, ఎటువంటి పంట వేయని భూముల వివరాలను వ్యవసాయ, రెవెన్యూ శాఖలు గుర్తించగా తాజాగా భూ రికార్డుల ప్రక్షాళనలో సమగ్రంగా తేల్చారు. ఎకరాకు రూ. 4వేలు తొలి విడత సాయం మే 15 నాటికి అందించాలని కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ఈలోగానే సాగు భూములనిగ్గు తేల్చేందుకు గ్రామ సభలే మేలని భావిస్తోంది. ఇందుకు మార్చి రెండో వారంలో గ్రామ సభల నిర్వహణకు షెడ్యూల్‌ను సిద్ధం చేస్తోంది. మొత్తంగా 1.42 కోట్ల ఎకరాలని ఒకసారి, అసైన్డ్‌భూములతో కలుపుకుని 1.62కోట్ల ఎకరాలని లెక్కలు తేలాయి. దీంతో భిన్నమైన విస్తీర్ణాలతో ప్రభుత్వం అసలు లెక్కలు తేల్చేందుకు గ్రామ సభలే కీలకమని నిర్ణయించింది.

మార్చి రెండో వారంలో మార్గదర్శకాలు

మార్చి రెండో వారంలో మార్గదర్శకాలు... మార్చి రెండవ వారంలోగా మార్గదర్శకాలు సిద్ధం చేయాలని ప్రభుత్వం వ్యవసాయ, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. వివాదరహిత వ్యవసాయ భూములకు చెందిన రైతుల పేర్లు, విస్తీర్ణం, బ్యాంకు ఖాతాల సేకరణ, పాస్ పుస్తకాల జారీ వంటి చర్యలను పూర్తిచేయాలని చూస్తోంది. ఫిబ్రవరి 2వ వారంలో యూనిక్ నెంబర్లు, పాస్ పుస్తకాల కోడ్‌లను ధరణి వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేయాలని చూస్తున్నారు. ఆ తర్వాత గ్రామసభలు నిర్వహించి సాగు యోగ్య భూములనే ప్రాతిపదికగా తీసుకుంటారు. గ్రామసభలు వేదికగా వీటిని నిర్ధారించి రైతులు, రైతు సమన్వయసమితిల ఆధ్వ ర్యంలో వాటిని వెబ్‌సైటలో అప్‌లోడ్ చేయాలని నిర్ణయించారు. రైతు సమగ్ర సర్వేకు ముందు 55 లక్షలకమతాల్లో 1.06కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి రికార్డుల్లో ఉంది. వ్యవసాయ శాఖ సర్వేలో ఇది 1.24 కోట్ల ఎకరాలుగా తేల్చారు.

జీఎస్‌డీపీలో వ్యవసాయ వాటా...

కాగా తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో, జీఎస్‌డిపి పెరుగుదలలో వ్యవసాయ రంగం ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలో సమర్ధవంతంగా జరుగుతోన్న భూ రికార్డుల ప్రక్షాళనలో వ్యవసాయానికి జరుగుతున్న నష్టం వెలుగులోకి వచ్చింది. తొలుత 1.42 కోట్ల ఎకరాలకు సాయం అందించాలని నిర్ణయించారు. ఆయా భూము లన్నీ వివాదరహిత భూములు, రైతులు కొనుగోలు చేసి సాగుచేస్తున్న భూము లుగా గుర్తించారు. పేదలకు ప్రభు త్వం అసైన్డ్ చేసిన భూమిలో నిజమైన లబ్దిదారు పొజిషన్‌లో ఉండి సాగు చేస్తున్న దాదాపు 20 లక్షల ఎకరాలను గుర్తిం చారు. మొత్తంగా 1.62 కోట్ల ఎకరాలకుగానూ 56లక్షల ఎకరాలకు ఖరీఫ్, రబీ సీజన్లల్లో రూ.4వేలు సాయంగా ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నారు. మిగిలిన కోటీ 31లక్షల ఎకరాలకు వానాకాలంలో రూ.4వేలు ఇవ్వాలని యోచిస్తున్నట్లుగా సమాచారం. రెండింటికీ కలిపి రూ.9700కోట్లు అవసరం కానున్నట్లు అంచనా. గత దశాబ్దకాలంగా జీఎస్‌డీపీలో వ్యవసాయ వాటా తగ్గుదల దిశగా పయనిస్తోందని అనేక నివేదికలు ధృవీకరించాయి. అభివృద్ధి అంటే పారిశ్రామిక, సేవా రంగాలేనని భావించేలా పరిస్థితి మారింది. ఈ క్రమంలో స్థూల జాతీయోత్పత్తిలో ఆయా రంగాల వాటా పెరుగుతూ వ్యవసాయ రంగం వాటా తగ్గుతూ వస్తోంది. తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తిని వ్యవసాయం రంగం కుంగదీస్తోందని అనేక సందర్భాల్లో రుజువైంది. అయితే వ్యవసాయ, సాగునీటి రంగాల ప్రగతిలో కరవు అడ్డంకిగా నిలిచిందని గుర్తించిన ప్రభుత్వం సాగునీటి పారుదల రంగంతోపాటు వ్యవసాయ భూముల పరిరక్షణకు కీలక చర్యలు తీసుకుంది. కరువుతో సాగు విస్తీర్ణం మందగించడం, వ్యవసాయ భూములు ఇతర రంగాలకు మళ్లడం వంటి కారణాలతో వ్యవసాయ విస్తీర్ణం తగ్గడంద్వారా ఆహార భద్రతపై ప్రభావం పడుతుందని ఇటీవలే ఇక నివేదిక ప్రభుత్వానికి అందింది. 2010-11లో 13.75 లక్షల హెక్టార్లుగా ఉన్న రెండో పంట నికర సాగు భూమి 2015 మార్చి నాటికి 9.38 లక్షల హెక్టార్లకే పరిమితమైంది. రాష్ట్ర స్థూల విలువ కల్పనలో 2014-15లో వ్యవసాయ వాటా 8.6 శాతమే నమోదైంది.

చట్టంలో...

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్చే విధానంలో పరిమితులకు తొలుత వచ్చిన చట్టం నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అసెస్‌మెంట్ చట్టం-1963.ఈ చట్టం ప్రకారం మొదట వసూలు చేయాల్సిన పన్ను ఆ భూమి శిస్తుకు మించి ఉండకూడదు అనేది నిబంధన. ఆ తర్వాత సవరణలతో కూడిన చట్టం వచ్చింది. జనాభాను బట్టి సెస్‌లను నిర్ధారించారు. నిర్ధారిత సెస్‌ను ఫసలీ వారీగా భూయజమానాలు చెల్లించాల్సి వచ్చేది.

దీనిని తప్పించుకునేందుకు అప్పట్లో కొందరు వ్యవసాయ భూములను వ్యవసాయేతరంగా చూపారు. ఆ తర్వాత పరిశ్రమల ప్రోత్సాహం కోసం అప్పటి ప్రభుత్వాలు 2000-2005 వరకు వ్యవసాయేతర పన్నునుండి పరిశ్రమలు, విద్యుశ్చక్తితో నడిచే కుటీర పరిశ్రమలకు మినహాయింపునిచ్చింది. అప్పటినుంచీ వ్యవసాయ భూమికి ఇదే అమలవుతూ వచ్చి నియంత్రణ లేకుండా పోయింది. తర్వాత 2006లో నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ కన్వర్షన్-2006 చట్టం రావడంతో పాత చట్టాలు రద్దయ్యాయి. 2016లో ఈ చట్టంలోమార్పులు తెచ్చిన ప్రభుత్వం వన్‌టైం సెటిల్‌మెంట్ పన్నును 9నుంచి 3 శాతానికి తగ్గించింది.

ఖైదీల క్షమాభిక్షలో నిర్లక్ష్యం

జైళ్లశాఖ డీజీకి మోమో జారీ చేసిన హోంశాఖ?

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఖైదీల క్షమాభిక్ష దస్త్రాన్ని సకాలంలో ప్రభుత్వానికి అందజేయలేదన్న ఆరోపణలపై జైళ్లశాఖ డైరెక్టరేట్ జనరల్ వీకే సింగ్‌కు తాఖీదులందాయి. ఈ మేరకు హోంశాఖ కార్యదర్శి రాజీవ్ త్రివేది ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణంగా గణతంత్ర దినో త్సవానికి ముందు జైళ్లలో ఏళ్లతరబడి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను విడిచిపెట్టే ఆన వాయితీ ఉంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియను జైళ్లశాఖ సిద్ధం చేసి ప్రభు త్వానికి పంపిస్తే వాటిపై శాఖాపరంగా నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీ చేస్తారు. ఈ విషయంలో జైళ్లశాఖ విపరీత జాప్యం చేసిందని, దీంతో, జైళ్ల నుంచి రావాల్సిన ఖైదీలు ఇంకా మగ్గిపోతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం అంతర్గత విచారణ జరపగా ఆలస్యానికి కారణం జైళ్లశాఖదేనని తేల్చింది. ఈ శాఖకు బాస్‌గా వ్యవహరిస్తున్న డీజీ సింగ్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి వాటిని పాటించని కారణంగా తాఖీదులు అందుకున్నారు.

పోలీస్‌శాఖలో బదిలీలకు రంగం సిద్ధం?

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పోలీసుశాఖలో బదిలీలకు రంగం సిద్ధమైంది. పెద్ద ఎత్తున జిల్లా ఎస్పీలతో పాటు వివిధ విభాగాల్లో పనిచేస్తున్నవారికి స్థానచలనం కలిగే అవకాశం ఉంది. మహేందర్‌రెడ్డి డీజీపీ అయిన తర్వాత మొదటిసారి జరగబోతోన్న ఈ బదిలీల్లో తన మార్క్ కనిపిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఉన్నప్పుడు అనేకసంస్కరణలు చేపట్టిన మహేందర్‌రెడ్డి వాటిలో విజయవంతమైన వాటిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే యోచనలో ఉన్నారు. ఇందుకు తగ్గట్టుగానే పోస్టింగ్‌లు ఇవ్వొచ్చని భావిస్తున్నారు. అనేకమంది అధికారులు వెయిటింగ్‌లో ఉండటం, కొన్ని జిల్లాల్లోని కమిషనరేట్ల అధికారులకు రెండేళ్ల కాలపరిమితి ముగిసిపోవడం, మరికొందరి పనితీరు అంచనాలకు తగ్గట్టుగా ఉండటం లేదని భావిస్తున్న నేపథ్యంలో భారీ స్థాయిలో బదిలీలు ఉండే అవకాశం ఉంది. కేంద్ర సర్వీసుల నుంచి డిప్యూటేషన్ పూర్తి చేసుకుని తిరిగి రాష్ట్ర క్యాడర్‌కు వచ్చిన అదనపు డీజీ సంతోష్ మెహ్రా, ఐజీలు అనిల్‌కుమార్, చౌహాన్‌లు దాదాపు మూడు నెలలుగా వెయిటింగ్‌లో ఉన్నారు. ఆదివాసీలు, లంబాడీలకు మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో బదిలీ చేసిన కరీంనగర్ డీఐజీ రవివర్మ, ఆదిలాబాద్ ఎస్పీలుగా పనిచేసిన శ్రీనివాస్‌ల పరిస్థితి ఇదే. ఇక అబ్కారీశాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సంచాలకులుగా పనిచేస్తున్న అకున్ సబర్వాల్ కాలపరిమితి ఈ నెలాఖరుతో ముగిసిపోతుంది. ఆయన మళ్లీ పోలీసు శాఖకు వచ్చే అవకాశం ఉంది. వీరందరిని సర్దుబాటు చేయాలి. దాంతో ఆయన పోస్ట్ ఖాళీ అవుతుంది. మహేందర్‌రెడ్డి డీజీపీ అయిన తర్వాత హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఎవర్నీ నియమించలేదు. అదనపు కమిషనర్ శ్రీనివాసరావుకే ఆ బాధ్యతలు అప్పగించారు. దీనిని భర్తీ చేయా ల్సి ఉంది. ఐజీ సజ్జనార్ దాదాపు ఐదేళ్లుగా ప్రత్యేక ఇంటెలిజెన్స్ విభాగంలోనే పనిచేస్తున్నారు. ఆయనను మార్చాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే.. జిల్లాల్లో కొంతమంది ఎస్పీల పనితీరుపై ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉంది.


ముంచుకొస్తున్న నీటి ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

కరువు కోరల్లోకి జారుకుంటోంది. 24 గంటల నిరంతర విద్యుత్ అందజేత కూడా కొంత ప్రతికూలంగా మారింది. అవసరం ఉన్నా లేకపోయినా నీటిని బోర్లద్వారా తోడేస్తుండటంతో వేగంగా నీటి వృధా అవుతోందని భూగర్భ జలశాఖ అంచనా వేస్తోంది. ప్రతీనెలా భూగర్భ జలశాఖ 584 మండలాల్లో 868 పరిశీల బావులద్వారా భూగర్భ జల మట్టాలను విశ్లేషిస్తోంది. ఈ ఏడాది జనవరి చివరన నిర్వహించిన విశ్లేషణా పరిశీలనలో భయానక పరిస్థితి సాక్షాత్కారానికి నిలువుటద్దంగా నిల్చింది. ఈ ఏడాది జనవరి 2018 నాటికి రాష్ట్రంలో 852 మిల్లీమీటర్ల వర్షపాతానికిగానూ 776మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే గతేడాదితో పోలిస్తే వర్షపాతంలోనూ 9శాతం తక్కువగా నమోదైంది. ఇక నీటి వినియోగం మాత్రం భారీగా పెరుగుతూ ఆందోళన కలిగిస్తోంది. ఇబ్బడిముబ్బడిగా భూగర్భ జలాలను తోడేస్తూ నీటి రీచార్జిని అలక్ష్యం చేస్తున్న తీరుతో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయి. గతేడాది జనవరి మాసంలో 9.36 మీటర్ల రాష్ట్రసరాసరి నీటి మట్టాలుండగా ఈ ఏడాది జనవరి చివరినాటికి 10.04 మీటర్లకు చేరింది. భూగర్భజలమట్టాల్లో 0.68 మీటర్ల తగ్గుదల నమోదైంది. మొత్తం 31 జిల్లాల్లో జనవరి 2017నుండి ఈ ఏడాది జనవరితో పోల్చితే కేవలం 9 జిల్లాలు మినహామిగతా 22 జిల్లాల్లో -3.94మీటర్ల నుండి 0.08 మీటర్లకు పడిపోయినట్లుగా తేలింది. ఈ ఏడాది కనిష్ట నీటి మట్టాల స్థితిలో వనపర్తి జిల్లా 6.25 మీటర్లకు చేరింది. గరిష్ట నీటి మట్టాల రికార్డులో 16.07 మీటర్లతో మెదక్ జిల్లా చేరుకుంది. ఇక పెరుగుదల విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లా ఈ ఏడాదిలో 4.16 మీటర్లు గరిష్ట పెరుగుదలను సంతరిం చుకుంది. కనిష్ట పెరుగుదలలో 0.22 మీటర్లతో హైదరాబాద్ జిల్లా స్థానం సంపాదించింది. రాష్ట్ర రాజధానికి మంచినీటిని అందించే ఆరు ప్రధాన జలాశయాల్లో పరిస్థితి ఏమంత బాగాలేదని తెలుస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయానికి, పారిశ్రా మిక, దైనందిన అవసరాలకు భూగర్భ జలాలే పెద్దదిక్కుగా ఉండటంతో ప్రజాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. తెలంగాణ రాష్ట్రంలో గతేడాది జనవ రిలో 10.97 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలు ప్రస్తుతం సిద్దిపేటలో 13.44 మీటర్ల లోతుకు దిగజా రాయి. దేశంలోనే అత్యధికంగా భూగర్భ జలాల క్షీణత తెలంగాణలో నెలకొన్నాయని ఘణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తలసరి నీటి లభ్యత కూడా మరోవైపు దయనీయ స్థితికి కారణమవుతోంది. 1951లో దేశంలో తలసరి వార్షిక నీటి లభ్యత 5177 ఘనపు మీటర్ల ఉండగా నేడు అది 1820కి పడిపోయింది.

మాట్లాడుకుందాం.. రండి!

- దిగొచ్చిన కేంద్రం.. హస్తినకు ఏపీ అధికారులు
- ప్యాకేజీ నిధులపై కసరత్తుకు ఢిల్లీ రావాలని ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శికి పిలుపు
- రెవెన్యూలోటు కింద ఇప్పటికే రూ. 3,900 కోట్లు ఇచ్చాం: జైట్లీ



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఏపీ పునర్విభజన చట్టంలోని అంశాల అమలుకు తాము కట్టుబడి ఉన్నామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ వెల్లడించారు. పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల ఆందోళనకు స్పందించిన ఆయన ఈ మేరకు ఉభయసభల్లోనూ ప్రకటన చేశారు. ఏపీ విభజన చట్టంలోని హామీలను అమలు చేస్తూ వస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలు సంస్థలు నెలకొల్పామని, నిధులు అందజేశామన్నారు. అయితే కేవలం రెండు అంశాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రత్యేక హోదా కేవలం పర్వత రాష్ట్రాలకు, ఈశాన్య రాష్ట్రాలకు మాత్రమే వర్తిస్తుందని 14వ ఆర్థిక సంఘం వివరించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో సమానమైన ప్రత్యేక ప్యాకేజీని ఇస్తున్నామన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్రాలకు 90:10, సాధారణ రాష్ట్రాలకు 60:40 శాతం నిధులు వస్తాయన్నారు. ఈ నేపథ్యంలో హోదా వల్ల అదనంగా వచ్చే 30శాతం నిధులను విదేశీ సంస్థల ఆర్థికసాయంతో చేపట్టే ప్రాజెక్ట్(ఈఏపీ) నిధుల రూపంలో అందజేసి హోదా వల్ల కలిగే ప్రయోజనాలను అందించాలని గతంలోనే నిర్ణయించామన్నారు. అయితే వీటిని నాబార్డు ద్వారా ఇప్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖ రాశారని, అయితే దీని వల్ల రాష్ట్రానికి రుణాలు తెచ్చుకునే సౌకర్యం కుంచించుకుపోతుందని అన్నారు. అలాగే ద్రవ్యలోటు సమస్య ఉత్పన్నమవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో నిధుల అందజేసేందుకు ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రత్యేక ప్యాకేజీ నిధులకు సంబంధించి ఎలా అందజేయాలన్న దానిపై కసరత్తు జరిపేందుకు రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శిని ఢిల్లీకి పిలిపిస్తామని అన్నారు. కేంద్ర వ్యయకార్యదర్శితో ఈ అంశాలపై కసరత్తు జరిపి ప్రతిపాదనలు ఖరారు చేస్తారని చెప్పారు. రెవెన్యూ లోటు భర్తీ విషయంలోనూ కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు కసరత్తు జరిపి తుది అంచనాకు వస్తారని చెప్పారు. ఏపీ విభజన చట్టంలోని హామీలన్నింటి అమలును చిత్తశుద్ధితో అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఇప్పటికే ఏపీకి రూ. 3,900 కోట్ల కంటే మించి నిధులు ఇచ్చామన్నారు. దీనికి సంబంధించి తుది లెక్కలు ఖరారు చేయాల్సి ఉందని, ఈ మేరకు ఓ ఫార్ములా రూపొందిస్తున్నామని తెలిపారు.

సంప్రదింపులు పూర్తయ్యాకే రైల్వేజోన్‌పై నిర్ణయం: పీయూష్ గోయల్

రైల్వే జోన్ విషయం ఇంకా కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. రైల్వే జోన్ విషయంలో ఇతర రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. జోన్ విషయంలో సానుకూల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని వివరించారు. రైల్వే జోన్ సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేయాలని మాత్రమే చట్టంలో ఉందని, కాంగ్రెస్ సరిగా చేసి ఉంటే ఈ సమస్యలు వచ్చేవి కావన్నా రు.

హస్తినకు అధికారులు

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ కార్యాలయ ఉన్నతాధికారుల ఆహ్వానం మేరకు ప్రణాళిక మండలి ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థికశాఖ కార్యదర్శి రవిచంద్ర మంగళవారం రాత్రి ఢిల్లీకి బయలుదేరివెళ్ళారు. రాజ్యసభ వాయిదా పడ్డాక అరుణ్‌జైట్లీ కార్యాలయం నుంచి ఏపీ సీఎం కార్యాలయానికి ఫోన్ వచ్చింది. హుటాహుటిన అధికారులను ఢిల్లీ పంపించాలని కోరింది. గత మూడున్నరేళ్ళుగా రాష్ట్రానికి రావలసిన నిధులు, ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాక ఇవ్వవలసిన మొత్తాలు, ఆర్థిక లోటు గణాంకాలను సిద్ధం చేసుకుని కుటుంబరావు, రవిచంద్రలు హస్తినకు బయలుదేరివెళ్ళారు. బుధవారం రోజంతా రాష్ట్ర ఎంపీలతో కలిసి మరోమారు అరుణ్ జైట్లీని, ఆర్థికశాఖ ఉన్నతాధికారులను కలువనున్నారు. తమతో పాటు తీసుకువెళ్ళిన గణాంకాలను అధికారులకు వివరించి రాష్ట్రానికి రావలసిన నిధులపై చర్చించనున్నారు.

ఉభయ సభల్లో గత మూడు రోజులుగా తెదేపా ఎంపీలు ఆందోళన నిర్వహిస్తున్నారు. బుధవారం కూడా ఈ ఆందోళనను కొనసాగించాలని నిర్ణయించారు. ఎంపీలతో అనేకమార్లు సంభాషణలు జరిపిన చంద్రబాబు ఆశించిన ఫలితాలు సాధించే వరకు పోరాటాన్ని ఉధృతం చేయాలని కోరారు. దీంతో బుధవారంసైతం పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించే అవకాశాలు ఉన్నాయి. తెదేపా ఎంపీలకు మద్దతుగా శివసేన, అకాళీదళ్ పార్టీలు కూడా మద్దతునిస్తుండడంతో బుధవారం నినాదాలతో ఉభయ సభలు దద్దరిల్లే అవకాశం ఉందని తెలుస్తోంది.

చేస్తాం.. చూస్తామంటే కుదరదు

ఎంపీలతో టెలికాన్ఫరెన్స్‌లో ఏపీ సీఎం

అమరావతి, ఆంధ్రప్రభ ; కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని తెలియజేసే అన్ని మార్గాలను అనుసరించాలని, రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మిత్రపక్ష ధర్మంగా ప్రజల్లో ఉన్న అసంతృప్తిని కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళాలంటూ పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో తెలుగుదేశం ఎంపీలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తాజా పరిణామాలపై ఆరా తీశారు. ఎంపీలు ఆందోళనను కొనసాగించాల్సిందేనంటూ ప్రోత్సహించారు. ఏపీ సమస్యలపై చేస్తాం, చూస్తామంటే ప్రజలకు సంతృప్తి కలగదని, ఆ స్థాయి ఎప్పుడో దాటిపోయిందని అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగేలా కేంద్రంపై ఒత్తిడికి బహుముఖ వ్యూహాన్ని అవలంభించాలంటూ పిలుపునిచ్చారు. ఇప్పుడు కావాల్సింది హామీలు కాదని చేతల్లో చేసి చూపాలని, స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని అన్నారు. మూడున్నరేళ్లలో ఏపీకి చేసింది కొంతేనని, చేయాల్సింది ఇంకా ఎంతో ఉందన్న విషయాన్ని మర్చిపోరాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపీలతో అన్నారు. ప్రజల ఆకాంక్షలకు పార్లమెంట్‌లో ప్రతిబింబింపజేయడంలో ఇక నుంచి క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎంపీలపై ఉందన్నారు. ఒక హక్కుగా ప్రజల తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామని, ప్రజల డిమాండును ప్రబలంగా వినిపించడం జరుగుతుందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. పార్లమెంట్ సాక్షిగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా వ్యవహరించడమే అందరి ముందు ఉన్న తక్షణ కర్తవ్యమని, ఏపీ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రాజకీయాలలో హుందాగా వ్యవహరించాలని, హుందాగా లేని వ్యాఖ్యలపై ప్రజలే స్పందిస్తారని చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందని, రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఉన్న పార్టీలే ఇప్పుడు పార్లమెంట్‌లో ఉన్నాయని చంద్రబాబునాయుడు ఎంపీలతో అన్నారు. ప్రజలు సంతృప్తి చెందేలా చూడాల్సింది కూడా కేంద్రమేనని స్పష్టం చేశారు.

బీసీలను మోసం చేస్తున్న సర్కార్

- బీసీల అభివృద్ధి కోసమే సాధికారిత కమిటీ : ఉత్తమ్
- పార్టీ బలోపేతానికి కృషి
- నిరుద్యోగులను నిండా ముంచారు
- యువతను చైతన్యవంతం చేయాలి

హైదరాబాద్,ఆంధ్రప్రభ : క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని పెంచాలని టీపీసీసీ బీసీ సాధికార కమిటి నిర్ణయించింది. రాష్ట్రంలో 50 శాతం పైగా బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. మంగళవారం గాంధీభవన్‌లో టీ పీసీసీ బీసీ సాధికారిత కమిటి సమావేశ మైంది. కమిటి చైర్మన్ నాగయ్య అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఏఐసీసీ కార్యదర్శి రాంచంద్ర కుంతియా, టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టివిక్రమార్క, మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, అంజన్‌కుమార్ యాదవ్, దాసోజ్ శ్రావన్‌కుమార్, లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ తదితరులు హాజర య్యారు. టీ పీసీసీకి అనుబంధ విభాగమైన బీసీ సెల్‌కు ఈ కమిటి ప్రత్యామ్నాయం కాదని, పార్టీ బలోపేతం దిశగా సెల్ పని చేస్తుందని, బీసీల అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై కమిటి అధ్యయనం చేస్తుందని ఉత్తమ్ వివరించారు. బీసీలు టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఎలా మోసపోతున్నారనే అంశంపై క్షేత్రస్థాయిలో వివరించాలని నిర్ణయం తీసుకు న్నారు. ఈ సందర్భం దంగా ఉత్తమ్ మాట్లాడుతూ బీసీలకు గొర్రెలు, బర్రెలు, చేపలు ఇస్తామని విద్యకు దూరం చేస్తున్నా రని అన్నారు. గొర్రెల పథకంలో భారీ అవినీతి జరిగిందన్నారు. ప్రగతిశీల ఆలోచనల దిశగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కమిటి చైర్మన్ నాగయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీసీల అభివృద్ధికి ఎలాంటి పథకాలు అమలు చేయాలనే అంశంపైన చర్చిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 రోజుల పాటు పర్యటిస్తామని పార్టీ సీనియర్ నేత మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. బీసీలకు ఏమి కావాలన్నదే చర్చిస్తామన్నారు. పార్టీని బీసీలకు మరింత దగ్గరి చేసేవిధంగా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్సుయాత్ర

టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే.. ఈ ముడున్నరేళ్లలో కేవలం ఏడు వేల ఉద్యోగాలనే ఈ ప్రభుత్వం భర్తీ చేసిందని ఆయన మండిపడ్డారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిని ' నిరుద్యోగ చైతన్య బస్సు యాత్ర ' ను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాంచంద్ర కుంతియా, మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు సీనియర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కేసీఆర్.. ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. కేసీఆర్ కుటుంబంలోనే నలుగురికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. తెలంగాణలో గడీల పాలన తీరును యువజన కాంగ్రెస్ చేపట్టిన బస్సుయాత్ర ద్వారా ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర వ్యప్తంగా బస్సుయాత్రలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. 49 రోజుల పాటు జరిగే ఈ యాత్ర రాష్ట్ర వ్యప్తంగా 119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో కొనసాని నిరుద్యోగులను చైతన్యం చేస్తారని ఆయన వివరించారు. సూట్ బూట్ వేసుకుని విదేశాల్లో తిరుగుతున్న మంత్రి కేటీఆర్ రాష్ట్రానికి ఒక పరిశ్రమను తీసుకురాలేదని, రాష్ట్రంలో 5 వేల పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. నాలుగేళ్ల కాలంలో ఒక డీఎస్సీని కూడా వేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఈ చైతన్యయాత్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, అంజన్‌కు మార్ యాదవ్, యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.




తెరాస వ్యతిరేక శక్తులను ఏకం చేస్తాం



వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ వ్యతిరేక శక్తులను ఏకం చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ రాంచంద్ర కుంతియా అన్నారు. గుజరాత్ తరహాలో అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళ్లుతామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో టీఆర్ ఎస్‌తో పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ వారంలోనే టీఆర్ఎస్, టీడీపీకి చెంది న కొంత మంది ముఖ్యనేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతా రని కుంతియా వెల్లడించారు. మంగళ వారం ఆయన గాంధీ భవన్‌లో టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి, ఇతర పార్టీల నేతలతో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వ మ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకోవచ్చుని, టీజేఏసీ చైర్మన్ కోదండరామ్ పార్టీ పెడితే కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన వివరిం చారు. అయితే కోదండరామ్ మాత్రం కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ కాదని ఆయన పెట్టే పార్టీ తమకు ప్రత్యామ్నా యం కాదని మీడియా అడిగిన ప్రశ్నకకు సమాధానమిచ్చారు. కోదండ రామ్ అంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవం ఉంటుందని, ఆయన గొప్ప వ్యక్తి అని కుంతియా కొనియా డారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తు న్న కేసీఆర్‌ను గద్దె దించేందుకు టీఆర్ఎస్ వ్యతిరేక శక్తులు కాంగ్రెస్‌తో కలిసి రావాలని కుంతియా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ఓడిపోతుందనే తమ పార్టీపై ఆరోపణ లు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

తెరాస, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం



రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో తెరాస ప్రభుత్వం విఫలమైం దని సీఎల్పీ ఉప నేత పొంగులేటి సుధా కర్‌రెడ్డి అన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం ఉందని విమర్శించా రు. మంగళ వారం ఆయన అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్రంపై తెరాస ఎంపీలు ఒత్తిడి చేయడంలేదన్నారు. ఏపీకి చెందిన టీడీపీ, వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో కేంద్రంపై పోరాటం చేస్తున్నారని వివరించారు. నల్లగొండలో జరిగిన శ్రీనువాస్ హత్య కాంగ్రెస్ అంతర్గత కలహాలు మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడటం శోచనీయమన్నారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాలో జరిగిన కాంగ్రెస్ నేతల హత్యలపై సీబీఐ విచార ణ జరిపించాలన్నారు. వాస్తవాలు బయటికి వస్తాయనే సీబీఐ విచారణకు ఆదేశించడంలేదన్నారు.

"Everyday NewsPapers"





ద్వీపదేశంలో ఎమర్జెన్సీ

✦ మరింత ముదిరిన మాల్దీవులు సంక్షోభం ✦ 15 రోజుల అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షుడు ✦ వైరివర్గాలను అణిచివేస్తున్న యమీన్ ✦ సుప్రీంకోర్టు సీజేఐ, మరో న్యాయమూర్తి అరెస్ట్ ✦ భారత్ ఆర్మీ సాయం కోరిన మాజీ అధ్యక్షుడు నషీద్ ✦ బయటి దేశాల ప్రమేయం అవసరం లేదంటూ చైనా వితండ వాదం ✦ చైనా పర్యాటకులు మాల్దీవులు వెళ్లవద్దని హెచ్చరికలు

మాలే: మాల్దీవులు రాజకీయ సంక్షోభం కాస్త ఎమర్జెన్సీగా మారిపోయింది. సుప్రీంకోర్టు తీర్పును బేఖాతరు చేసిన మాల్దీవులు అధ్యక్షుడు అబ్దుల్ యమీన్ దేశంలో 15 రోజుల అత్యవసర ఎమర్జెన్సీని విధించి.. తనకు వ్యతిరేకంగా తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్లా సయీద్, న్యాయమూర్తి అలీ హమీద్‌లను అరెస్ట్ చేయించారు. తన పాలనపై కుట్రపూరితంగా తిరుగుబాటు చేసిన వారందరిని అణిచివేస్తానని యమీన్ బాహాటంగానే ప్రకటించడం గమనార్హం. ప్రతిపక్ష నాయకులను జైలు నుంచి విడుదల చేయడంతో పాటు మాజీ అధ్యక్షుడు నషీద్ ను దేశంలోకి అనుమతించాలన్న సుప్రీంకోర్టు తీర్పుతో అరచకవాదానికి దిగిన యమీన్... తనకు వ్యతిరేకంగా నడిచిన వారందరినీ జైళ్లలో పెట్టిస్తున్నారు. అధ్యక్షుడి ఆదేశాలతో దేశంలో ఆందోళనలు, ర్యాలీలకు తావులేదంటూ పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తున్నారు.

భారత ఆర్మీని పంపండిః నషీద్

మాల్దీవుల్లో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తెరదించేందుకు భారత ఆర్మీని రంగంలోకి దించాలని ఆదేశ మాజీ అధ్యక్షుడు నషీద్ భారత్‌ను అభ్యర్థించారు. న్యాయవ్యవస్థను కూడా లెక్కచేయని మాల్దీవులు అధ్యక్షుడి వ్యవహారశైలి మారాలంటే ప్రపంచ దేశాలు కల్పించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షుడు యమీన్ అరాచకం నుంచి తప్పించుకునేందుకు శ్రీలంకలో తలదాచుకున్న మాజీ అధ్యక్షుడు నషీద్ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ.. భారత ప్రభుత్వం తమ ఆర్మీని తమదేశానికి పంపి.. న్యాయమూర్తులను కాపాడి...ప్రజాస్వామ్యాన్ని బతికించాలని వేడుకున్నారు. మాల్దీవుల్లో ప్రస్తుత ఎమర్జెన్సీ రాజ్యాంగవిరుద్ధమని.. దేశంలో నెలకొన్న ఎమర్జెన్సీ పరిస్థితులకు చరమగీతం పాడేందుకు ప్రపంచ దేశాలు ముందుకు రావాలని కోరారు. యమీన్ వ్యవహారశైలి ఖండిస్తూ అమెరికా సంస్థలు వెంటనేమాల్దీవులుకు అన్ని సేవలు నిలిపివేయాలని విజ్ఞప్తిచేశారు. వ్యవస్థ పర్యాటక రంగానికి పెట్టింది పేరుగా చెప్పుకునే మాల్దీవుల్లో సంక్షోభం ఇదేం తొలిసారికాదు.

నషీద్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 2012లో ఆ దేశంలో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. మాల్దీవులు రాజకీయ సంక్షోభాన్ని నిశితంగా పరిశీలిస్తున్న భారత్ ఇప్పటికే ఆ దేశం శాంతియుత పరిస్థితుల కోసం దౌత్యపరమైన వర్తమానం పంపింది.



న్యాయబద్ధంగా నడుచుకోండిఃఅమెరికా

మాల్దీవులు రాజకీయ సంక్షోభంపై అమెరికా ఘాటుగా స్పందించింది. ఆ దేశ అధ్యక్షుడు యమీన్ వైఖరిని ఖండిస్తూ వెంటనే సాధారణ పరిస్థితుల నెలకొనేలా ప్రయత్నించాలని..సుప్రీంకోర్టు ఆదేశాలను శిరసావహించాలని అమెరికా అధికార ప్రతినిధి హీథర్ నౌర్ట్ స్పష్టం చేశారు. మాల్దీవులు అధ్యక్షుడు, ఆర్మీ, పోలీసులు సుప్రీంకోర్టు తీర్పును భేఖాతరు చేశారని..రాజ్యాంగం, న్యాయాన్ని పక్కన బెట్టారని మండిపడ్డారు. యమీన్ తన వ్యతిరేకులందరినీ విడతల వారీగా జైలుకు పంపడాన్ని తప్పుబట్టారు. మాల్దీవుల్లో ప్రజాస్వామ్య పాలన కొనసాగించాలని అధ్యక్షుడికిసూచించారు. 2013లో ఇతర పార్టీల మద్దతుతో అధ్యక్షుడైన యమీన్ .. ఆ తర్వాత కాలంలో తనకు అడ్డొచ్చిన వారందరినీ జైలుకు పంపుతున్నారని అన్నారు. ఇకనైనా న్యాయబద్ధంగా నడుచుకోకుంటే అమెరికా తనదైన శైలిలో రంగంలోకి దిగుతుందని హెచ్చరించారు.

అంతర్గత చర్చలతోనే ముగింపు ఃచైనా

మాల్దీవులు సంక్షోభం చైనా తనదైన శైలిలో స్పందించింది. మాల్దీవులు విషయంలో బయటి దేశాల ప్రమేయం లేకుండా అంతర్గత చర్చల ద్వారానే సంక్షోభానికి ముగింపు పలకాలని సూచించింది. మాల్దీవులు మాజీ అధ్యక్షుడు నషీద్ భారత్ సాయం కోరిన నేపథ్యంలో చైనా ఈ విధంగా స్పందించినట్లు తెలుస్తోంది. మాల్దీవులుకు భారత్ సహకారం అవసరం లేదని పరోక్షంగా చైనా ఈ ప్రకటన చేసింది. తమ దేశ పర్యాటకుల ద్వారానే మాల్దీవులుకు ఆదాయం ఎక్కువని భావిస్తున్న చైనా.. రెండు కళ్ల సిద్ధాంతాన్ని అనుసరిస్తోంది. ఓవైపు నుంచి తమ దేశ పౌరులెవరూ మాల్దీవులుకు పర్యటనకు వెళ్లవద్దని హెచ్చరిస్తూనే.. సంక్షోభానికి ముగింపు పలికేందుకు బయటి దేశాల ప్రమేయం అవసరంలేదంటూ పేర్కొంది.

ముంబాయి గగనాన చందమామ!

ఏడుస్తున్న పిల్లలను మరిపించడానికి ఆకాశంలో వేలు పెట్టి చూపిస్తూ అదిగో చందమామ అనడం,చందమామ రావే,జాబిల్లి రావే అంటూ గీతాలు ఆలపించడం తల్లులకు అలవాటు. సరిగ్గా వారం (ఫిబ్రవరి ఒకటవ తేదీ) రోజుల క్రితం సంపూర్ణ చంద్ర గ్రహణం సంభవించినప్పుడు సూపర్ మూన్,బ్లూ మూన్‌లను రోదశి వింత గా యావత్ ప్రపంచమూ వీక్షించింది. అమెరికా మొదలు కుగ్రామాల వరకూ అన్ని ప్రాంతాల్లో ప్రజలు ఈ రోదశి వింతను వీక్షించేందుకు ఆరోజున జ్యోతిష్యుల హెచ్చరికలను లెక్కచేయకుండా జనం వీధుల్లోకి వచ్చారు.అసలు గ్రహణం అంటేనే వింత, గ్రహణంనాడు చంద్రుణ్ణి చూడకూడదన్నా జనం భూతద్దాలు తెచ్చుకుని చూస్తారు. రోదశి వింతలు మన దేశంలోనే కాదు,అన్ని దేశాల వారికీ పులకింతే. అలాంటి వింతన 2 రోజుల పాటు వీక్షించే అవకాశం ముంబాయి పౌరులకు లభించింది. నాసా శాస్త్రజ్ఞులు తీసిన ఫోటోల ఆధారంగా ల్యూక్ జెర్రమ్ అనే బ్రిటిష్ కళాకారుడు మ్యూజియం ఆఫ్ మూన్ పేరిట రూపొందించిన 23అడుగుల వెడల్పుగల చందమామ ఆకృతిని ముంబాయి లో గేట్ వే ఆఫ్ ఇండియా వద్ద ఏర్పాటు చేశారు. పౌర్ణమినాడు కనిపించే అసలు చంద్రుని కన్నా ఈ చంద్రుడు వైశాల్యంలో 5 లక్షల రెట్లు తక్కువ. చంద్రుని మీద తొలి మానవుడు నీల్ ఆరమ్ స్ట్రాంగ్ అడుగు పెట్టి వచ్చే జూలై 20 నాటికి ఐదుదశాబ్దాలు పూర్తి అవుతుంది. మహారాష్ట్ర ప్రభుత్వం,బ్రిటిష్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కలిసి ఈ చంద్రబింబాన్ని తయారు చేశారు. ముంబాయి లో బ్రిటిష్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని ఏర్పాటు చేసి 70 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా దీనిని ఏర్పాటు చేశారు. అన్నట్టు ఈ చంద్ర బింబం దేశమంతటా పర్యటిస్తుందట



గేట్ వే ఆఫ్ ఇండియా వద్ద కళాకారుడు ల్యూక్ జెర్రమ్ రూపొందించిన 23అడుగుల వెడల్పుగల చందమామ ఆకృతి

పాక్‌కు సాయం రద్దుపై అమెరికన్ కాంగ్రెస్‌లో బిల్లు

వాషింగ్టన్: పాకిస్తాన్‌కి రక్షణేతర సహాయాన్ని నిలిపివేయడానికి ఉద్దేశించిన బిల్లును అమెరికన్ ప్రతినిధుల సభలో దక్షిణ కరోలినాకి చెందిన మార్క్ శాన్‌ఫోర్డ్, కెంటుకీకి చెందిన థామస్ మాసల్ ప్రవేశపెట్టారు. పాకిస్తాన్‌కి తమ దేశం అందిస్తున్న సాయాన్ని ఆ దేశం ఉగ్రవాదుల కోసం ఖర్చు చేస్తున్న దృష్ట్యా, దానిని నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ సభ్యులు ఈ బిల్లును ప్రవేశ పెట్టారు.పాకిస్తాన్‌కి రక్షణేతర సాయాన్ని నిలిపివేయాలని అమెరికా విదేశాంగ శాఖనూ, అంతర్జాతీయ అభివృద్ధికి అమెరికా సంస్థలకు వారు ఈ బిల్లులో విజ్ఞప్తి చేశారు.అమెరికా అందిస్తున్న సాయంతో పాకిస్తాన్ తమ దేశాన్ని ఉగ్రవాదులకు స్వర్గధామంగా మార్చి వేసిందని వారు పేర్కొన్నారు. పాకిస్తాన్‌కి నిలిపి వేసిన సాయాన్ని అమెరికాలో మౌలిక సదుపాయాలకు వినియోగించాలని వారు కోరారు. అలనాడు అమెరికన్ నగరాలపై ఉగ్రవాదుల దాడులు జరిగిన తర్వాత అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదంపై పోరులో సహకరించేందుకు అప్పటి నుంచి ఇంతవరకూ అమెరికా పాకిస్తాన్‌కి 34బిలియన్ డాలర్ల సాయాన్ని అందించింది ,ఒక్క గత ఏడాదే 526 మిలియన్ డాలర్ల సాయాన్ని అందించింది.

భారత్ దుస్సాహసం సహించం

ఇస్లామాబాద్: ఓ వైపు సరిహద్దుల్లో పాకిస్థాన్ దళాలు కాల్పుల ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ భారత్‌పై ఆకస్మిక కాల్పులకు దిగుతున్న విషయం ప్రపంచం అంతా చూస్తుంటే, పాక్ పాలకులు మాత్రం గురివింద గింజ నీతిని ఫాలో అవుతున్నారు. భారత్‌పై నోరు పారేసుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండే పాక్ రక్షణ మంత్రి ఖుర్రం దస్తగిర్ మరోసారి మాటలు పేలారు. సోమవారం ఇస్లామాబాద్‌లోని పాక్ అధ్యక్ష భవనం వద్ద 'కాశ్మీర్ సంఘీభావ దినోత్సవం' కార్యక్రమాన్ని అధ్యక్షుడు మమ్నూన్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాక్ రక్షణ మంత్రి భారత్ దుస్సాహసం చేస్తే చూస్తూ ఊరుకోం అంటూ మండిపడ్డారు. ఒకవేళ భారత్ అలాంటి నిర్ణయం తీసుకుంటే దాన్ని తిప్పి కొట్టడానికి మన వైపు నుంచి కూడా ప్రతి స్పందన ఉంటుందన్నారు. అయితే ఆ ప్రతిస్పందన ఎంత తీవ్రంగా, ఏ కోణం లో ఉంటుందనేది మనకు మాత్రమే చెందిన అంశం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు.

జాదవ్‌పై పాక్ కక్ష సాధింపు

గూడచర్యం ఆరోపణలతో పాకిస్తాన్ లో మరణ శిక్ష ఎదుర్కొంటున్న భారత మాజీ నేవీ అధికారి కుల్ భూషన్ జాదవ్ పై దాయాది దేశం కక్ష సాధింపు చర్యలకు దిగింది. జాదవ్ ను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత్ అంతర్జాతీయ న్యాయస్థానం ద్వారా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో పాకిస్తాన్ కుయుక్తుయుగా దిగింది. పాక్ పత్రిక డాన్ లో ప్రచురితమైన ఓ కథనం ఇందుకు బలం చేకూరుస్తోంది. జాదవ్ పై గూడచర్యం కేసు తో పాటు ఉగ్రవాద కార్యకలాపాలతో పాటు విద్రోహం వంటి ఆరోపణలు చేసినట్లు డాన్ పేర్కొంది. జాదవ్ పై తప్పుడు కేసులు బనాయించి విచారణ జరుపుతున్నట్లు ఓ అధికారి తెలిపినట్లు డాన్ పత్రిక స్పష్టంచేసింది. అంతర్జాతీయ న్యాయస్థానంలో భారత్ కు అనుకూలంగా తీర్పు వస్తే జాదవ్ ను విడుదల చేయాల్సి వస్తుందని..పాక్ ముందుగానే తప్పుడు కేసులో విచారణలు ప్రారంభినట్లు సమాచారం.

తేనీటి విందుకు కాంగ్రెస్ దూరం

గౌహతి: అస్సాం అసెంబ్లీలో సభ్యుల కోసం ఇచ్చిన టీపార్టీని, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తోన్న ఫొటో సెషన్‌ను కాంగ్రెస్ బహిష్కరించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అబ్దుల్ ఖలేక్ మాట్లాడుతూ అసెంబ్లీని ఒక పార్టీకి చెందిన జెండా రంగులను అవరణలను అలంకరించేందుకు ఉపయోగిసున్నారని ఆరోపించారు. టీ పార్టీకి ఉపయోగించిన టెంట్‌లు ఆకు పచ్చ, కాషాయం రంగులో ఉన్నాయన్నారు. దీంతోపాటు బీజేపీ జెండాలోని రంగులను అలంకరణకు ఉపయోగించారని ఆరోపించారు. కాంపౌండ్‌ను అలంకరించేదుకు ఈ రంగులను వినియోగించారని వీటిపై మీడియాలో అభ్యంతరం వ్యక్తం కావటంతో అనంతరం తొలగించారన్నారు. మీడియాలో ఈ వార్త ప్రధానంగా రావటం వల్లే బీజేపీ జెండాకి చెందిన రంగులను తొలగించారన్నారు. అస్సాం మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గోగోయ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతోపాటు మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. అసెంబ్లీ ఆవరణలోని విలేఖరుల సమావేశంలో ప్రతిపక్ష నాయకుడు దేబాబార సాకియా మాట్లాడుతూ స్పీకర్ ఉదాసీనత కారణంగా అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకోవటం దురదృష్టకరమన్నారు.



మేం చెత్తను పోగుచేసుకునేవాళ్లం కాదు

✦ కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర ఆగ్రహం వక్తం చేసింది. వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన అసంపూర్ణ సమాచారాన్ని ఇచ్చినందుకు కేంద్రంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీం అంటే చెత్త పోగుచేసుకునే వ్యవస్థ కాదని స్పష్టం చేసింది. 845పేజీల అఫిడవిట్‌ను స్వీకరించేందుకు తిరస్కరిస్తూ తమపై చెత్త వేయద్దని వ్యాఖ్యానించింది. కేంద్రం తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది మాట్లాడుతూ తాము 845పేజీల అఫిడవిట్‌ను సమర్పిస్తున్నా మన్నారు. అయితే ధర్మాసనం అడిగినప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేక పోయారు. రాష్ట్ర స్థాయి సలహా మండళ్ల ఏర్పాటు గురించి 22రాష్ట్రాలనుంచి తమకు సమాచారం వచ్చిందని మాత్రమే చెప్పగలిగారు. దీనిపై ధర్మాసనం అసంపూర్ణ సమాచారంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘనవ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016ప్రకారం రాష్ట్రస్థాయి సలహా మండళ్లను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పాటు చేశాయో, లేదో స్పష్టంగా వివరిస్తూ చార్టును సమర్పించాలని జస్టిస్ మదన్ బి లోకూర్, జస్టిస్ దీపక్ గుప్తా ధర్మాసనం ఆదేశించింది. దీనికోసం 3వారాల గడువు ఇచ్చి ఈ ఛార్టులో పేర్కొనవలసిన అంశాలను వివరించింది. కేంద్ర పాలిత ప్రాంతం ఏర్పాటు చేసిన సలహా మండలిలో సభ్యుల పేర్లు, ఏర్పాటైన తేదీ, సమావేశాల వివరాలను తెలియజేయాలని కోరింది. వివరాలు లేకుండా అఫిడవిట్లు దాఖలు చేయడం వల్ల ఉపయోగం లేదని పేర్కొంది. వ్యర్థాల వల్ల వస్తున్న వ్యాధులతో ప్రజలు మరణించటంపై సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. పేరుకుపోయిన చెత్తను, వ్యర్థాలను తొలగించకపోవటంతో దుష్పరిణామాలు సంభవిస్తున్నాయని పేర్కొంది.

హైటెక్ ఉగ్రవాది పరార్

✦ శ్రీనగర్ ఎస్ఎంహెచ్ఎస్ ఆస్పత్రిలో ఉగ్రవాదుల కాల్పులు ✦ ఇద్దరు కానిస్టేబుళ్లు మృతి ✦ ఉగ్రవాది నవీద్‌ను చాకచక్యంగా తప్పించిన మిలిటెంట్లు

శ్రీనగర్: జమ్ము కాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో ఉగ్రవాదులు మరోసారి తెగబడ్డారు. పాకిస్తాన్ ఉగ్రవాదిని తప్పించేందుకు ఎస్ఎంహెచ్ఎస్ ఆస్పత్రిలోకిచొరబడి కాల్పులు జరిపారు. 2014లో దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గాంలో అరెస్టయిన లష్కరీ తోయిబా ఉగ్రవాది మహ్మద్ నవీద్ జట్‌ను తప్పించేందుకు సినీ పక్కీలో ఆస్పత్రిలో చొరబడ్డ ఉగ్రవాదులు అత్యంత చాక్యచక్యంగా అతన్ని తీసుకుని పారిపోయారు. ఎదురుతిరిగిన పోలీసులపై కాల్పులు జరపడంతో ఇద్దరు పోలీసులు మృతి చెందగా..మరో ఇద్దరు గాయపడ్డారు. మృతి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు ముస్తక్ అహ్మద్,బాబర్ అహ్మద్ లుగా అధికారులు పేర్కొన్నారు.రోగులతో రద్దీగా ఉన్న ఆస్పత్రి ప్రాంగణంలో భద్రత కట్టుదిట్టంగా ఉన్నప్పటికీ ఉగ్రవాదులు ముందుగానే వలపన్ని అక్కడికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఘటనపై జమ్ము కాశ్మీర్ డీజీపీ ఎస్పీ వైద్ స్పందిస్తూ.. ఇది చాలా దురదృష్టకమైన ఘటన.. పోలీసుల చెరలో ఉన్న ఉగ్రవాదిని తప్పించేందుకు ఘాతుకానికి పాల్పడ్డారు. తప్పించుకుని పారిపోయిన వారి కోసం వెంటనే రెడ్ అలర్ట్ ప్రకటించాం. అని తెలిపారు. తప్పించుకుపారిపోయిన ఉగ్రవాది నవీద్ జట్ సహా ఆరుగురు ఖైదీలకు చికిత్స నిమిత్తం ఎస్ఎంహెచ్ఎస్ ఆస్పత్రికి తరలించగా ఈ ఘటన జరిగినట్లు మధ్య కాశ్మీర్‌డీఐజీ గులామ్ హసన్ భట్ తెలిపారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మిలిటెంట్లు ఆస్పత్రిలోకి చొరబడి నవీద్ జట్ కు సమీపంగా వెళ్లి ఒకేసారి పోలీసులపై కాల్పులు జరిపినట్లు వెల్లడించారు.



ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన కానిస్టేబుళ్లు

ఎవరీ నవీద్ జట్

పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని బోరెవెల్లా జిల్లా ముల్తానిన్ కు చెందిన నవీద్ జట్ (22)పాఠశాల మధ్యలోనే చదువుకు స్వస్తిచెప్పి ఉగ్రవాదం వైపు మళ్లాడు. చిన్నప్పటి నుంచే పలు ఉగ్రదాడుల్లో పాల్గొనేవాడు. శ్రీనగర్ లోని హైదర్‌పురా ఆర్మీ క్యాంప్‌పై దాడిలో, శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న సిల్వర్ స్టార్ హోటల్ పై జరిపిన ఉగ్రదాడిలో, దక్షిణ కాశ్మీర్‌లోని సీఆర్పీఎఫ్ క్యాంపులపై జరిగిన మూడు దాడుల్లోనూ నవీద్ జట్ హస్తం ఉంది. హైటెక్నాలజీ ఉపయోగించడంలో నేర్పరిగా పేరున్న నవీద్ .. దిక్సూచీలు, జీపీఎస్, వైర్‌లెస్ సెట్‌లపై ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు మొబైల్ ఫోన్లలో స్కైప్ వినియోగంపై పలువురు ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. 2014 ఆగస్టు 24న దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గాంలో పోలీసులు నవీద్ ను అరెస్ట్ చేశారు. భద్రతా కారణాల రీత్యా నవీద్ సహా మరో ఐదుగురు ఖైదీలను శ్రీనగర్ జైలు నుంచి హై సెక్యూరిటీ జైలుకు తరలించేందుకు పోలీసులు ప్రయత్నించగా..డిసెంబర్ 26, 2017 న అందుకు సెషన్స్ కోర్టు అంగీకరించలేదు.



రాజ్యసభను బహిష్కరించిన విపక్షాలు

✦ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపణలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : సభలో తమ గొంతు నొక్కుతున్నారని ఆరోపిస్తూ విపక్షాలు రాజ్యసభ కార్యకలాపాలను బహిష్కరించాయి. వారంరోజులుగా జీరో అవర్ నిర్వహించకుండా సభను మధ్యాహ్నం వరకు వాయిదా వేయడంపై నిరసన వ్యక్తం చేశాయి. మంగళవారం రాజ్యసభ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగడంతో నేరుగా రాజ్యసభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. దీనిపై విపక్షాలు నిరసన ప్రకటించాయి. జీరో అవర్ అనేది సభ్యుల హక్కు అని ఆ సమయంలో ఎంపీలు తమ రాష్ట్రాల్లోని సమస్యలను ప్రస్తావించేందుకు అవకాశమివ్వాలని ప్రతిపక్ష నేత గులాంనబీ ఆజాద్ అన్నారు. తాము ప్రశ్నోత్తరాల సమయాన్ని, ప్రభుత్వ బిల్లులకు అంతరాయం కలిగించడం లేదని గుర్తు చేశారు. అయినప్పటికీ సభలోతమ గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. దీనికి నిరసనగా తాము సభా కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని ఆజాద్ వెల్లడించారు. మరోవైపు పార్లమెంటులో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని టిఎంసి ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అన్నారు. సభ్యుల హక్కులను కాలరాయడం సరికాదని సిపిఐ ఎంపీ డి.రాజా చెప్పారు. సభ బయట ప్రతి పక్షాలగొంతు నొక్కుతారని కనీసం సభలోనైనా తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఎస్పీ ఎంపీ నరేష్ అగర్వాల్ ఆరోపించారు.

హోదాపై దద్దరిల్లిన పార్లమెంట్

✦ రాజ్‌నాథ్ రాయబారాలు, బుజ్జగింపులు ✦ హామీలతో సరిపుచ్చుతూ జైట్లీ ప్రకటనలు ✦ అయినా సంతృప్తిపడని తెదేపా ఎంపీలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఆందోళనతో పార్లమెంటు ఉభయ సభలు దద్ధరిల్లాయి. అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోటాపోటీగా నిరసన ప్రదర్శనలు, నినాదాలతో హోరెత్తించాయి. విభజన హామీలను అమలు చేయాలంటూ ఎంపీలంతా ముక్తకంఠంతో నినదించారు. సభ వెలుపలా, సభలోపలా ఆందోళనతో యావద్దేశం దృష్టిని తమవైపునకు తిప్పుకున్నారు. చివరకు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాయబారాలు సాగించినా ఫలితం లేకపోయింది.

ప్రత్యేక ఆకర్షణగా ఎంపీ శివప్రసాద్ స్కిట్

ఎంపీలకు తోడుగా కేంద్రంలో సహాయ మంత్రిగా ఉన్న వై.ఎస్. చౌదరి (సుజనా) కూడా వచ్చి నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదుకోండి', 'విభజన హామీలు అమలు చేయండి' వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ కాళ్లకు గజ్జెలు, చేతుల్లో చిడతలు పట్టుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశిస్తూ ప్రదర్శించిన స్కిట్ ఈ నిరసన ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సభ లోపల నినాదాల హోరు

సభ ప్రారంభమయ్యే సమయానికి లోపలికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ ఎంపీలు తమ వెంట తెచ్చుకున్న



ప్లకార్డులతో వెల్ లోపలికి దూసుకెళ్లారు. స్పీకర్ పోడియంనకు ఎడమవైపున నిలబడి నినాదాలతో హోరెత్తించారు. ప్రశ్నోత్తరాల సమయం, ఆ తర్వాత జరిగిన జీరో అవర్‌ను సైతం అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ సుమిత్రా మహాజన్ ఎంత వారించినా వినకుండా తమ బెట్టు కొనసాగించారు.

ప్రధానితో సుజనా మంతనాలు

ఇదిలా ఉంటే, ఎంపీలు ఉభయ సభల్లో ఆందోళన కొనసాగిస్తుండగానే, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత, కేంద్ర మంత్రి సుజనా చౌదరి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో పార్లమెంటులోని ఆయన కార్యాలయంలో భేటీ అయ్యారు. సుమారు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో ప్రజల మనోభావాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. కానీ ఉభయ సభల్లో ఎంపీల ఆందోళనలు మాత్రం కొనసాగాయి. దీంతో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. సుజనాను పిలిపించి తెదేపా ఎంపీలతో ఆందోళన విరమింపజేయాలని కోరారు.

సోనియాపై విరుచుకుపడ్డ తెదేపా ఎంపీలు

మధ్యాహ్నం గం. 4 సమయంలో ఆందోళన చేస్తున్న తెదేపా ఎంపీల్లో కేశినేని నాని తన ప్లకార్డును తలకిందులుగా పట్టుకోవడం గమనించిన సోనియా గాంధీ, ఆ విషయాన్ని తెలియజేసే ప్రయత్నం చేశారు. "మీరు చేసిన అడ్డగోలు విభజన కారణంగా రాష్ట్రమే తలకిందులైంది. ప్లకార్డు తలకిందులైతే వచ్చిన నష్టమేమీ లేదు. కానీ రాష్ట్రం మాత్రం చాలా నష్టపోయింది" అంటూ ఆమె వైపు తిరిగి వ్యాఖ్యానించారు.

కట్టుబడి ఉన్నాం, చేస్తాం, చూస్తాం

ఎంతసర్దిచెప్పే ప్రయత్నం చేసినా తెలుగుదేశం ఎంపీలు



ఆందోళన విరమించకపోవడంతో రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తొలుత ఒక ప్రకటన చేశారు. ఇక ప్రత్యేక ప్యాకేజీపై విధి, విధానాలు రూపొందించడానికి త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శిని ఢిల్లీకి పిలిపించి, కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శితో కలిసి కూర్చుంటామని తెలిపారు. విదేశీ సంస్థల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీసుకున్న రుణంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని జైట్లీ పేర్కొన్నారు. ఇక రెవెన్యూ లోటు భర్తీపైనా స్పష్టమైన సూత్రమేదీ లేదని, కొత్త ఫార్ములా రూపొందించడంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం పీయూష్‌గోయల్ కూడా రైల్వే జోన్ అంశంపై స్పష్టతినిచ్చే ప్రయత్నం చేశారు. రైల్వే జోన్ అంశం ఇంకా పరిశీలన దశలోనే ఉందని, పలు రాష్ట్రాలతో మాట్లాడి ఒప్పించాల్సి ఉందని పేర్కొన్నారు.

నిరసన కొనసాగిస్తాం: తోట నరసింహం

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ, రైల్వే మంత్రి పీయూష్ గోయల్ చేసిన ప్రకటనల్లో స్పష్టత లేదని తెలుగుదేశం పార్టీ లోక్‌సభాపక్ష నేత తోట నరసింహం అన్నారు.

"Everyday NewsPapers"

క్రీడాప్రభ


విజయ్ హజారే ట్రోఫీ
ఏపీకి రెండో విజయం

చెన్నై: విజయ్ హజారే ట్రోఫీ గ్రూప్ సి లీగ్ మ్యాచ్‌లో మంగళవారం ముంబై జట్టు గుజరాత్‌పై 41 పరుగుల తేడాతో గెలుపొందగా, డిఫెండింగ్ ఛాంపియన్ తమిళనాడు గోవా చేతిలో ఆరువికెట్ల తేడాతో ఓటమిని పొందింది. ముంబై నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 317 పరుగులు చేయగా, గుజరాత్ 47.4 ఓవర్లలో 276 పరుగులకే ఆలౌట్ అయింది. ముంబై ఆటగాడు లాడ్ 129 బంతుల్లో 125 పరుగులు చేశాడు. ఇందులో 11 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. గోవా, తమిళనాడు మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు 48.5 ఓవర్లలో 210 పరుగులకు ఆలౌట్ కాగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన గోవా జట్టు 46.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేసి విజయం సాధించింది. మధ్య ప్రదేశ్, ఏపీల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఏపీ ఈ టోర్నీలో రెండో విజయాన్ని నమోదుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన మధ్య ప్రదేశ్ 44.2 ఓవర్లలో 184 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఏపీ నాలుగు వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

గ్రూప్ డి లో...

గ్రూప్ డిలో ఛత్తీస్‌గఢ్ జట్టు, సర్వీసెస్ జట్టుపై నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. హైదరాబాద్, జార్ఖండ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 66 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 333 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జార్ఖండ్ జట్టు 46.5 ఓవర్లలో 267 పరుగులు చేసి ఆలౌట్ అయింది. జమ్ము కశ్మీర్, విదర్భల మధ్య జరిగిన మ్యాచ్‌లో విదర్భ 73 పరుగుల తేడాతో విజయం సాధించింది.

వెస్టిండీస్‌లో తొలిసారిగా
డే అండ్ నైట్ టెస్టు మ్యాచ్



కొలంబో: వెస్టిండీస్ తన దేశంలో పర్యటించనున్న శ్రీలంక జట్టుతో తొలి సారిగా డే అండ్ నైట్ టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. శ్రీలంక వచ్చే జూన్‌లో కరేబియన్ దీవుల్లో పర్యటించనుంది. ఈ మేరకు వెస్టిండీస్ క్రికెట్ అధికారులు మంగళవారం ఒక ప్రకటన చేశారు. వెస్టిండీస్ మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను శ్రీలంకతో ఆడనుంది. బార్బడోస్‌లోని కింగ్‌స్టన్ మైదానంలో జూన్ 23న ప్రారంభం కానున్న మూడోది చివరి టెస్ట్ మ్యాచ్ డే అండ్ నైట్ కొనసాగనుంది. వెస్టిండీస్ ఇప్పటివరకు రెండు డే అండ్ నైట్ టెస్టులు ఆడింది. అయితే సొంత గడ్డపైకాదు. కాగా శ్రీలంక యుఏఈలో పాకిస్తాన్‌తో జరిగిన టెస్టును డే అండ్ నైట్ ఆడింది. ఆస్ట్రేలియా తొలిసారిగా 2015లో అడిలైడ్ స్టేడియంలో న్యూజిలాండ్ జట్టుతో టెస్టు మ్యాచ్‌ను ఆడింది.

ఒలింపిక్స్‌కు వైరస్ బెడద

- 1200 మంది భద్రతా సిబ్బంది విధులకు దూరం




ప్యోంగ్ చాంగ్: శీతాకాల ఒలింపిక్స్‌కు వైరస్ బెడద పట్టుకుంది. నోరోవైరస్ భయంతో 1200 మందికి పైగా భద్రతా సిబ్బంది ప్యోంగ్ చాంగ్ క్రీడల విధులనుంచి తప్పుకున్నారు. ఆదివారం 41 మంది భద్రతా సిబ్బంది అనుకోకుండా వాంతులు చేసుకొని డయోరియాకు లోనయ్యారు. అధికారులు వారిని తక్షణమే ఆస్పత్రికి తరలించి పరీక్షలు నిర్వహించగా వారిలో చాలామందికి నోరోవైరస్ ఇన్‌ఫెక్షన్ వచ్చిందని తేలింది. అంటురోగాలను అత్యంత వేగంగా వ్యాపింపచేసే శక్తి ఉన్న ఈ నోరో వైరస్ ఆహారం, నీటి ద్వారా తేలికగా విస్తరిస్తుంది. '1200 మంది భద్రతా సిబ్బందిని వారి విధుల నుంచి తప్పించాము. వారి స్థానంలో 900 మంది సైనికులను విధుల్లో చేర్చుకున్నాము ' అని ప్యోంగ్‌చాంగ్ ఒలింపిక్ నిర్వహణ కమిటీ మీడియాకు వెల్లడించింది. ఈ వైరస్ మూలాలు, వ్యాపిపై ఆరోగ్య శాఖ అధికారులు శోధిస్తున్నారు. ఒక సెక్యూరిటీ కంపెనీకి చెందిన ఈ భద్రతా సిబ్బంది, ఉద్యోగులకు అథ్లెట్ల గ్రామంకు దూరంగా యువత శిక్షణ కేంద్రంలో వసతి కల్పించారు.

వివాదాస్పద జెండాలను ప్రదర్శించొద్దు: ద. కొరియా



సియోల్: శీతాకాల ఒలింపిక్స్‌లో వివాదాస్పద ప్రదేశాలను చూపెట్టే జెండాలను ప్రదర్శనకు దక్షిణా కొరి యా చెక్ పెట్టింది. ఇటీవల ప్రాక్టీస్ మ్యాచ్‌ల సందర్భంగా ఉభయ కొరి యాలు ఉమ్మడి జెండాతో మార్చ్ ఫాస్ట్‌చేయడం జెండాలో వివాదా స్పద దీవులుండటాన్ని జపాన్ ఆక్షేపించింది. దీనిపై దక్షిణ కొరియాకు తనరాయ బారుల ద్వారా నిరసనను తెలిపింది. ఈ మేరకు కొరియా ప్రభుత్వం మంగళవారం దక్షిణకొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది. ఈ అదేశాలను జపాన్, ఉత్తర కొరియాలు గౌరవించాలని కోరింది. శుక్రవారం క్రీడల ప్రారంభ కార్యక్రమంలో ఉత్తర, దక్షిణ కొరియాలు కలసి ఒకే జెండాతో మార్చ్ ఫాస్ట్ లో పాల్గొనాలని ఇప్పటికే నిర్ణయించుకున్నాయి. నీలం రంగుతో కూడిన ద్వీప కల్పమున్న జెండాను ఇరు దేశాల క్రీడాకారులు ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారు. మరోపక్క మహిళల ఐస్ హాకీ టీంలు కూడా ఇదే జెండాను ప్రదర్శిం చారు. ఆదివారం స్వీడన్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ సందర్భంగా ఉభయ కొరి యాల ఉమ్మడి జట్లు ఈ జెండాను ప్రదర్శించారు. జెండాపై ఉన్న నీలం చుక్క జపాన్ సముద్రంలో ఉన్న దీవులను సూచిస్తుంది. డోక్డోలని స్థానికంగా పిలిచే ఈ దీవులు దక్షిణ కొరియా నియంత్రణలో ఉన్నాయి. మరోపక్క జపాన్ ఈ దీవులు తమవేనని వాదిస్తోంది. దక్షిణ కొరియా, జపాన్ 2 అమెరికా మిత్ర పక్షాలు కావడం గమనార్హం. తకెషిమాగా పిలిచే ఈ దీవులపై హక్కులను వదులుకోమని జపాన్ రాయబారి నిరసన ప్రకటించడంతో ఉద్రిక్తత తలెత్తింది. శుక్రవారం జపాన్ ప్రధాని క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొననున్న నేపథ్యంలో ఈ జెండాను నిషేధించాలని దక్షిణా కొరియా ప్రకటించింది. ఐవోసి ఈవెంట్లలో కమిటీ నిర్ణయాలను గౌరవిస్తా మని కొరియా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి నోహ్ క్యు డ్యుక్ ప్రకటించారు.





నేటి సాయంత్రం 4: 30 గంటల నుంచి సోనీ టెన్ 1,2,3 ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం

నేటి వన్డేకు కోహ్లీ సేన ఉత్సాహంతో ఉరకలేస్తుండగా.. అతిథ్య జట్టు ప్రముఖ ఆటగాళ్లు లేకుండా బరిలోకి దిగనుంది. ఇప్పటివరకు సఫారీల గడ్డపై వన్డే సిరీస్ గెలవని భారత్ రెండు మ్యాచ్‌లు గెలిచి మూడో మ్యాచ్‌లో గెలిచితీరాలన్న పట్టుదలతో ఉంది. భారత్ గెలిస్తే.. దక్షిణాఫ్రికాతో ఒక సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచిన రికార్డు సొంతమవుతుంది. భారత్ బౌలింగ్, బ్యాటింగ్ రంగాల్లో రాణిస్తుండటం భారత విజయావకాశాలను పెంచుతున్నాయి. పిచ్‌పై పచ్చిక తక్కువ ఉండటంతో బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందని అంచనా.

ఆత్మ విశ్వాసంతో బరిలోకి
సఫారీలతో మూడో వన్డే

- ఇప్పటికే 2-0తో ఆధిక్యంలో భారత్
- గాయాల బారిన దక్షిణాఫ్రికా జట్టు

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టు సిరీస్ క్లీన్ స్వీప్ చేయాలని భావిస్తోంది. ఆరు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉంది. నేడు జరుగునున్న మూడో వన్డేలో గెలిచి సిరీస్‌లో 3-0 ఆధిక్యం సంపాదిస్తే.. సిరీస్ డ్రాగా లేదా గెలిచే అవకాశాలు భారత్‌కు మెరుగవవుతాయి. కాని మొత్తం ఆరు మ్యాచ్‌లు గెలిచి క్లీన్ స్వీప్ చేయడంపై భారత్ కన్నేసింది. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు గాయాలతో ఒకరొకరు జట్టుకు దూరకావడంతో భారత్ లక్ష్యం సులువేనని విశ్లేషకులు అంటున్నారు. దక్షిణాఫ్రికాలో గతంలో రెండు సార్లు భారత్, దక్షిణాఫ్రికాలో పర్యటించిన సమయంలో భారత్ నాలుగు వన్డేల్లో మాత్రమే గెలిచిన దాఖలాలున్నాయి. 1992-93 లో భారత్ తొలుత 2-1 లీడ్ సంపాదించినప్పటికి, ఏడు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-5 తేడాతో దక్షిణా సిరీస్‌ను దక్షిణాఫ్రికాకు కోల్పోయింది. 2010-11లో జరిగిన వన్డే సిరీస్‌లో దక్షిణాఫ్రికా 3-2 తేడాతో భారత్‌పై గెలిచింది. కాని ప్రస్తుత సిరీస్‌లో అతిథ్య జట్టు నొప్పులు పడుతోంది. వారి జట్టులోని హేమా హేమీలు గాయలతో ఆటకు దూరంకావడం భారత్‌కు లాభిస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవేళ దక్షిణాఫ్రికాలో గత చరిత్ర పునరావృతమైతే భారత్‌కు ఎదురీత తప్పదు. అయితే ఆ విధమైన పరిస్థితి రాదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎబి డివిల్లియర్స్, కెప్టెన్ డు ప్లెస్సిస్‌లు ఇద్దరికి చేతి వేళ్లకు గాయాలు కావడంతో వన్డేలనుంచి తప్పుకున్నారు.తాజాగా దవడకుగాయంకాగా వికెట్ కీపర్ డికాక్ కూడా ఆటకు దూరం మయ్యాడు. ఆయన స్థానంలో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు కొత్త ఆటగాడి పేరును ప్రకటించలేదు. దేశీయ వన్డే టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా నిలిచిన హెయిన్‌రిచ్ క్లాసెన్ తన అంతర్జాతీయ కెరియర్‌ను ఈ సిరీస్‌లో ప్రారంభించే అవకాశంముందని అంచనా. అయితే ఈ ప్రయోగం సఫారీలకు లాభించే అవకాశముంది. డికాక్ భారత్‌తో ఆడిన టెస్టు, వన్డేల్లో మొత్తం 8 ఇన్నింగ్స్‌ల్లో ఒక్కసారి కూడా 50 పరుగుల మార్కును చేరుకోలేదు. క్లాసెన్ ఒకవేళ మ్యాచ్ ఆడితే భారత స్పిన్నర్ల ఆట తెలియక పోవడంతో ధైర్యంగా వారిని ఎదుర్కొనే అవకాశాలున్నాయా అన్నది సందేహమే.. ఈ నేపథ్యంలో అతన్ని ఆమ్లాతో కలిసి ఓపెనర్‌గా ఆడించే అవకాశముంది.

సఫారీలను తమ స్పిన్ మాయాజాలంతో బెంబేలిత్తించిన భారత స్పిన్నర్లు యుజువేంద్ర చాహల్, కులదీప్ యాదవ్ తొలి రెండు వన్డేల్లో 13 వికెట్లను పంచుకున్నారు. రెండు వన్డేల్లో దక్షిణాఫ్రికా ఓపెనర్లుగా ఉన్న డికాక్, ఆమ్లాలు ఓపెనింగ్ భాగస్వామ్యం 30 నుంచి 39 పరుగులకే పరిమితమైంది. తొలి వన్డేలో వీరి అనంతరం కెప్టెన్ ప్లెస్సిస్ వచ్చి పరిస్థితిని చక్కదిద్దాడు. అయితే ప్లెస్సిస్ స్పిన్ బంతికే ఔటయ్యాడు. రెండో వన్డేలో ప్లెస్సిస్ ఆటకు దూరంకావడంతో ఆలోటు కొట్టొచ్చినట్లు కన్పించింది. యువ స్కిప్పర్ ఎడెన్ మర్‌క్రమ్ కెప్టెన్‌గా పగ్గాలు చేపట్టి బ్యాటింగ్‌లోను ప్రమోషన్ కొట్టేశాడు. కాని జట్టు స్కోరును ముందుకు కదిలించడంలో విఫలమయ్యాడు. డర్బన్‌లో తొలి వన్డేలో నం.4గా వచ్చి 21 బంతుల్లో 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

సఫారీలు మూడో వన్డేలో ఖాయెలిహ్లే జొండోను పక్కకు పెట్టి అనుభవజ్ఞుడైన ఫెర్హాన్ బెహర్దీను మిడిలార్డర్‌లో బరిలోకి దించే అవకాశముంది. జొండో రెండో వన్డేలో 45 బంతులు ఎదుర్కొని 25 పరుగులు చేశాడు. పలు రిస్కీ షాట్లను జొండో ఆడాడు. అయితే ఆ ఇన్నింగ్స్‌లో జెపి డుమినితో కలిసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మరో ఆప్షన్‌కూడా సఫారీలకుంది డేవిడ్ మిల్లర్‌ను తప్పించి బెహ్రాదీన్, జొండోలకు అవకాశమివ్వవచ్చు. ఏమైనప్పటికి భారత స్పిన్నర్లకు దీటుగా జవాబిచ్చే ఆటగాళ్లకే ప్రాధాన్యమిచ్చే అవకాశముంది. కాగా గాయంతో ఉన్నప్పటికి ప్లెస్సిస్ డ్రెస్సింగ్ రూంలో జట్టు నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. వీరి నిర్ణయాలు బుధవారం నాడు పిచ్ పరిస్థితిని గమనించిన తర్వాత బయటపడనున్నాయి.

భారత జట్టులో మార్పులు ఉండక పోవచ్చు

భారత్ పరిస్థితి సఫారీల జట్టుతో పోలిస్తే ఆశాజనకంగా ఉంది. భారత ఓపెనర్ల విషయంలో అన్ని ఆలోచించి సాధ్యమైన జంటనే బరిలోకి దించుతోంది. అదే తీరు మిగతా మ్యచ్‌లకు కొనసాగించే అవకాశముంది. 35 టెస్టుల్లో 11 మంది ఆటగాళ్ల కూర్పులో ఎప్పుడు కూడా ఒకేవిధమైన ఆటగాళ్లతో కూడిన జట్టును ఆడించలేదని కోహ్లీ పేరు పొందినప్పటికి వన్డేల్లో ఆ తీరును కోహ్లీ అనుసరించకపోవచ్చు. ఉన్న జట్టుతోనే మూడో వన్డేను ఆడే అవకాశముంది. ఒకే జట్టు నిలకడగా కొనసాగుతున్న తీరు ఆటగాళ్లలో ఉత్సాహాన్ని పెంచే అవకాశముంది. దక్షిణాఫ్రికాలో ఆజట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో ఇప్పటి వరకు భారత్ ఒక్కసారి కూడా మూడు వన్డేలు గెలవలేదు.

న్యూలాండ్ మైదానంలో భారత్...

1992 నుంచి ఇప్పటివరకు భారత్ ఈ మైదానంలో నాలుగు వన్డేలు ఆడగా, రెండు గెలిచి రెండు ఓడిపోయింది. 2010-11 సిరీస్‌లో ఇక్కడ మూడు వన్డేలు దక్షిణాఫ్రికాతో భారత్ ఆడగా రెండింటిలో ఓడి ఒక వన్డేలో గెలిచింది. రెండో వన్డేలో గెలుపుతో భారత్ ఐసీసీ ర్యాంకుల్లో అగ్ర స్థానం పొందింది. మ్యాచ్‌లు జరుగుతున్న కొద్దీ ర్యాంకింగ్‌లు మారుతుంటాయి. సఫారీలు భారత్‌ను ఎలాగైనా మళ్లీ రెండో ర్యాంకులోకి నెట్టివేసేందుకు వ్యూహాన్ని పన్నుతాయానటంలో ఎలాంటి సందేహం లేదు.

జట్లు:

భారత్: విరాట్ కోహ్లీ(కెప్టెన్), శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, ఆజింక్యా రహానే, ఎంఎస్ ధోనీ(వికెట్ కీపర్) కేదార్ జాదవ్, హార్దిక్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, కులదీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, జస్‌ప్రీత్ బుమ్రా, మనీష్ పాండే, దినేష్ కార్తీక్, శ్రేయాస్ అయ్యర్, అక్సర్ పటేల్, మహ్మద్ షమీ, శార్దూల్ ఠాకూర్,

దక్షిణాఫ్రికా: ఏడెన్ మర్‌క్రం(కెప్టెన్), హెయిన్‌రిచ్ క్లాసెన్(వికెట్ కీపర్), హషీం ఆమ్లా, జెపి డుమిని, డేవిడ్ మిల్లర్, క్రిస్ మోరిస్, కగిసో రబాడా, మోర్నె మోర్కెల్, ఇమ్రాన్ తాహిర్, తాబారిజ్ శంసీ, ఆండిలె పెహ్లూక్‌వాయో, లుంగిసాని ఎన్గిడి, ఫర్హాన్ బెహ్రాద్దీన్, ఖాయా జొండో

ఆసియా ఛాంపియన్‌షిప్‌లో
భారత్ శుభారంభం

- సింధు నేతృత్వంలో భారత జట్టు హాంగ్‌కాంగ్‌పై విజయం
- తర్వాత రౌండ్‌లో జపాన్‌జట్టుతో ఢీ



అలోర్ సెటార్(మలేసియా): ఒలిపింక్ రజత పతక విజేత పివి సింధు నేతృత్వంలోని షట్లర్ జట్టు మంగళవారం మలేసియాలో ప్రారంభమైన ఆసియా బ్యాడ్మింటన్ టీం ఛాంపియన్‌షిప్ పోటీల్లో హాంగ్ కాంగ్‌పై 3-2 తేడాతో గెలిచి శుభారంభం చేసింది. లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సైనా నెహ్వాల్ గాయం కారణంగా టోర్నీకి దూరంగా ఉంది. తొలి మ్యాచ్‌లో సింధు తన అనుభవాన్ని చాటింది. సింగిల్స్‌లో హాంగ్‌కాంగ్ క్రీడాకారిణి యుప్ ప్యు యిన్‌పై 21-12, 21-18 తేడాతో గెలిచింది. కాగా డబుల్స్‌లో సింధు, సిక్కి రెడ్డితో కలిసి ఎన్‌జి టిజ్ యావు, యుయెన్ సిన్ యాంగ్ జంటపై 21-15, 15-21, 21-14 తేడాతో విజయం సాధించింది. మరో డబుల్స్ మ్యాచ్‌లో ఆశ్వనీ పొన్నప్ప, ప్రజక్తా సావంత్ జంట ఎన్‌జి వింగ్‌యంగ్, యెయుంగ్ ఎన్గా తింగ్‌లపై 22-20, 20-22, 10-21 తేడాతో ఓటమిని చవిచూసింది. వీరి మధ్య మ్యాచ్ 52 నిమిషాలపాటు పోరు కొనసాగింది.

మహిళల రెండవ సింగిల్స్ మ్యాచ్‌లో శ్రీ కృష్ణప్రియ కుదారవల్లి చెయుంగ్ యింగ్ మెయి మధ్య జరిగిన రసవత్తర పోరులో చెయుంగ్ 19-21, 21-18, 20-11 తేడాతో గెలిచింది. మూడో సింగిల్స్ మ్యాచ్‌లో రుత్వికా శివాని గద్దె ఓటమి నుంచి భారత్‌ను రక్షించింది. యెయుంగ్ సమ్ యీపై 16-21, 21-16, 21-13 తేడాతో విజయం సాధించింది. ఈ టోర్నీలో ఛాంపియన్ షిప్ సాధించిన జట్టు ఉబర్‌కప్‌కు సెమీస్‌కు నేరుగా అర్హత పొందుతుంది. ఉబర్ కప్ ఫైనల్ మే నెలలో బ్యాంకాక్‌లో జరుగనుంది. గురువారం, భారత్ వరల్డ్ నెం.2 అకానె యమగుచి, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ నొజోమి ఒకురాలతో కూడిన జపాన్ జట్టుతో తలపడనుంది.



సింధు తపస్వినికి నాయిని అభినందన

హైదరాబాద్, ఆంధ్రప్రభ: డల్లాస్ అంతర్జాతీయ తైక్వాండ్ చాంపియన్ షిప్-2018 పోటీల్లో పాల్గొనడానికి వెలుతున్న కాలేను సిందు తపస్విని రాష్ట్ర హోం, కార్మిక శాఖ మంత్రి నాయినీ నర్సింహ్మారెడ్డి మంగళవారం సచివాల యంలో అభినందించారు. ఈ నెల10వ తేదీ నుంచి పోటీలు డల్లాస్‌లో జరుగనున్నాయి.

17న జాతీయ క్రీడాకారులకు సన్మానం: శాట్స్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : జాతీయ స్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను సన్మానిం చాడానికి తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) నిర్ణయించింది. సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఈ నెల 17న, సాయంత్రం 4 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు శాట్స్ వెల్లడించింది. ఈ కార్యక్రమాన్ని శాట్స్, ఒలింపిక్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ సంయుక్తంగా నిర్వహించనున్నాయి. తెలంగాణకు చెందిన అన్ని క్రీడా సంఘాలు, క్రీడాకారు లు తమ పతకాల వివరాలను ఈ నెల 8లోగా శాట్స్ కార్యాలయంలో లేదా ఒలింపిక్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ కార్యాలయంలో గాని సమర్పించాలని పేర్కొంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ కోచ్‌లకు స్పోర్ట్స్ కిట్లు అందజేయనుంది. రాష్ట్రంలో కుస్తీ క్రీడను ప్రోత్సహించడానికి సంస్థ 100 మంది కుస్తీ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి.. 10 అకాడమీలకు (దంగల్ లకు) కుస్తీ క్రీడా సామాగ్రిని ఈ సందర్భంగా అందజేయనున్నట్లు నిర్వాహక సంస్థ తెలిపింది.ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి టి.పద్మా రావు, కార్యదర్శి బుర్ర వెంకటేశం ఐఏఎస్, ప్రభుత్వ సలహాదారులు పాపారావు, సంస్థ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, శాట్స్ వీసీ అండ్ ఎండీ ఎ.దినకర్ బాబు ఒలింపిక్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ అధ్యక్షులు కే. రంగారావు, కార్యదర్శి, ప్రేమ్ రాజ్ మరియు తదితరులు పాల్గొనున్నారు.

Published & Printed by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812
RNI Regd.No.32178/1977, Printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT.

"Everyday NewsPapers"

ఆంధ్రప్రభ లైఫ్ I
lifepage2012@gmail.com
బుధవారం 7 ఫిబ్రవరి 2018



చెంచుల జీవితాల్లో చైతన్యం!

'హింస ద్వారా సాధించేది ఏమీ లేదు...ఏ సమస్యకూ హింస పరిష్కారం కాదు.. మార్పుని సాధించాలంటే మనసులను గెలవాలి... మనుషులను కాదు!' - చారుసిన్హా, ఐజీపీ.

నేను-నా ప్రజలు

దేశానికి తనవంతు సేవచేయాలి....తానేంటో నిరూపించుకోవాలి.... బాల్యం నుండే ఆమెతో పాటు పెరిగిన బలమైన ఆశయం అది. ఆ ఆశయ-ఎమే ఆమెను ఐపీఎస్ అధికారిగా మార్చింది.... పురుషాధిక్యత ఎక్కువగా ఉండే పోలీస్ ఉద్యోగంలో చేరి అడుగడుగునా.. తన ఉనికిని చాటుకునేలా చేసింది. సిన్సియర్ పోలీసు అధికారిణిగా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆమే ఐపీఎస్ ఆఫీసర్...ప్రస్తుత పోలీస్ ట్రైనింగ్ అండ్ లా విభాగం ఐజీ చారుసిన్హా! ఆమె ఉద్యోగ ప్రస్థానంలోకి తొంగిచూస్తే.. ఎక్కడా ఎక్కువ కాలం పనిచేసిన దాఖలాలు కనిపించవు.. చిత్తూరు జిల్లా ఎస్పీగా చేరిన రెండు మాసాల్లోనే బదిలీకి గురికావడం ఆమె నిజాయితీకి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. చారుసిన్హా.. పుట్టింది ఉత్తరప్రదేశ్ లోని బరేలిలో. తండ్రి ఎస్.ఎం.సిన్హా ఇక్రిశాట్ ఉద్యోగి కావటంతో హైదరాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో బీఏ (ఇ.హెచ్.పి), సెంట్రల్ యూనివర్సిటీ లో ఎంఏ(పొలిటికల్ సైన్స్) చదువుకున్నారు. 1996 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన చారుసిన్హా తన ఉద్యోగ జీవితంలో ఏ వి భాగంలో పనిచేసినా తనదైన ముద్రవేశారు. ' గెలవాల్సింది మనుషులను కాదు... మనసులను' అంటారామె. ఇదే పంథాతో కెరీర్‌లో ముందుకు సాగుతున్నచారు సిన్హా...తను పనిచేసిన ప్రదేశాల్లోని ప్రజలతో మమేకమైన తీరుని... ఆంధ్రప్రభ లైఫ్‌తో పంచుకున్నారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే....!

☆ 2వేల క్లైమోర్ మైన్స్, ఏకే47తో జిల్లా దళ నాయకుడు లొంగుబాటు

☆ నెత్తురు నేల రాలకుండా నక్సల్స్‌లో మార్పు

చెంచులు- కరువు దాడులు

నేను ...ప్రకాశం జిల్లాలో ఎస్పీగా పనిచేసే రోజులు... చెంచులు కరువు దాడులు జరిపేవారు. బియ్యం, సబ్బులు, టూత్ పేస్టులు, నిత్యావసర సరుకులు ఎత్తుకెళ్లేవారు.. డబ్బుల జోలికి వెళ్లేవారు కాదు. తీసుకెళ్లేవి కూడా పెద్దమొత్తంలో కాదు. ఒకటి, రెండు, మూడు అలా. ఎన్ని సార్లు కరువుదాడులు జరిగినా కేవలం బియ్యం, సబ్బులు, టూత్ పేస్ట్‌లు, బ్రష్‌లు తదితరాలు మాత్రమే పోవటం నాకెందుకో వింతగా తోచింది. దాని వెనుక ఏదో కారణం ఉందనిపించింది. కారణాలు శోధించాను. ప్రభుత్వాలు ఐటీడీఏల ద్వారా చెంచుల సంక్షేమానికి కోట్లు వెచ్చిస్తున్నా....దాని ఫలాలు వారికి దక్కడం లేదన్న చేదు నిజం నా విచారణలో తేలింది. ఆకలి మంటలను చల్లార్చుకునేందుకు చెంచులు కరువు దాడులు చేస్తున్నారన్న నగ్నసత్యం తెలిశాక గుండె తరుక్కు పోయింది. దీనికి తోడు వారి ఆకలి రాజ్యంలోకి నక్సల్స్ ప్రవేశించి...వారిని సానుభూతి పరులుగా మార్చుకోవడం.. యువతను తమతో చేర్చుకోవడంతో.. చెంచు పెంటల్లో ఎప్పుడూ ఏదో అభద్రతా భావం! పరిస్థితిపై పూర్తిగా అవగాహన వచ్చిన తర్వాత, సమస్యకు పరిష్కారం కూంబింగ్‌లు, ఎదురు దాడులు కాదనిపించింది. అయితే ప్రభుత్వ పాలసీ ప్రకారం నక్సల్స్ కోసం ఓ పక్క కూబింగ్‌లు సాగుతుండేవి. శిక్షఅంటే మార్పు తేవడం..అంతేకానీ దండించడం కాదనేది నా నమ్మకం.. అందుకే ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తూనే... చెంచుల్లో చైతన్యం కోసం కృషిచేశాను. అక్కడి చెంచు పెంటలకు ..పూర్తిగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండేవి కాదు. చిరుమర్తి లాంటి మారుమూల ప్రాంతాల చెంచులకు మార్కాపురం తప్ప వేరే ప్రపంచం తెలీదు. వాళ్లు మార్కాపురం వచ్చినా ఉదయం సినిమా థియేటర్లోకి వెళితే రాత్రి బయటకు వచ్చేవారు. మార్నింగ్ షో, మ్యాట్నీ, ఫస్ట్ షో అదే థియేటర్‌లో అదే సినిమా చూసేవారంటే వాళ్ల అమాయకత్వం అర్థం చేసుకోవచ్చు. అందుకే వారికి బాహ్యప్రపంచాన్ని పరిచయం చేశా. అవగాహన పెంచా. 6000 మంది చెంచు పిల్లలు చీరాల ఏరియాలో పలు ప్రాంతాలను చూసే ఏర్పాట్లు చేశా. వారికి సముద్రం చూపించాం. అంతవరకు వారికి సముద్రం అంటూ ఒకటి ఉంటుందని తెలియదంటే అతిశయోక్తికాదు. హైదరాబాద్‌కు తీసుకు వచ్చి, బిర్లామందిర్, గోల్కొండ, అసెంబ్లీ తదితర ప్రదేశాలు చూపించాం. అప్పుడు వారి ఆనందానికి అవధులు లేవు. మరోవైపు..వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నాం. చదువుపట్ల మక్కువ పెంచాం. వారి పిల్లలు బడికి వెళ్లి చదువుకునేలా చెంచుల్లో అవగాహన తెచ్చాము. మొత్తానికి అన్నల సానుభూతి మైకం నుంచి బయటపడేశాం. నా కార్యక్రమాలు.. ఆవేశంతో నక్సల్స్‌లో చేరిన చెంచు యువతలో మార్పుకు దోహదం చేశాయి. నా సామాజిక దృక్పథం, దాన్ని ఆచరణలో పెట్టిన విధానం..దళ సభ్యులు ఆయుధాలతో లొంగిపోయలా చేసింది. ఓ ఫైన్ డే.. ఒక డీసీఎస్ తన సభ్యులతో సహా లొంగిపోయాడు. ఏకే 47గన్‌తో సహా 2000 క్లైమోర్ మైన్స్ ను స్వాధీనంచేశాడు. మొత్తానికి ప్రకాశం జిల్లాలో ఉద్యోగం చేసిన కాలంలో చెంచులతో సన్నిహి తంగా మెలిగాను..వారిలో చైతన్యం తెచ్చేందుకు కృషిచేసాను. వాళ్లు మావోలకు మద్దతు ఇవ్వకుండా వారిలో అవగాహన కల్పించాను. చివరకు చెంచుపెంటల్లో చైతన్యం నింపగలిగాను. అది నాఉద్యోగ జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చిన అంశం.



తల్లుల్లో మార్పు తెచ్చా!

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో, కడప జిల్లా ప ులివెందులలో ఎఎస్పీగా పనిచేశా. పశ్చిమ గోదావరి జిల్లాలో ఫేక్ వస్తువుల దందా సాగేది. పోలీసు అధికారిగా దాడులు, నకిలీ వస్తువులను సీజ్ చేయడం లాంటివి డ్యూటీలో భాగంగా చేశాను. అయితే అక్కడ ప్రజల పక్షాన నిలిచిన ఘటనలు లేవనే చెప్పాలి. కానీ కడపజిల్లాలో పనిచేసినప్పుడు మాత్రం అక్కడి మహిళల తీరు బాధేసింది. వారు తమ పిల్లలను ఫ్యాక్షనిజం వైపు ప్రోత్సహించడం నన్ను ఆలోచింప చేసింది. తమ భర్తను చంపారనో, తమ మామను చంపారనో అలా కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న పగను మనసులో పెంచుకునేవారు. ఆపై భర్తను, పిల్లలను సైతం... ప్రత్యర్థులను అంతంచేయమంటూ మహిళలే ప్రోత్సహించేవారు. శపథాలు చేసేవారు. లోతుగా ఆలోచిస్తే వారికి కుటుంబమే ప్రపంచం కావడంతో... చంపడం చంపుకోవడమే వారికి తెలిసింది. కారణం నిరక్షరాస్యత. అందుకే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాను. మహిళలు మారితే సగం ఫ్యాక్షనిజం పోతుందనేది నా విశ్వాసం. అందుకే తల్లులు తమ పిల్లలను పగలవైపు కాకుండా, బడులవైపు పంపించేలా ప్రోత్సహించాను. నాకు తెలుసు నేను చేసే పని వెంటనే ఫలితం ఇవ్వదని. కానీ నేను నాటిన ఆ చైత్యన్యపు మొక్క భవిష్యత్తులో ఫలిస్తుందని ఆలా చేశా. ప్రస్తుతం ఆ మొక్క పెరిగి పెద్దదైంది. ఫలాలు ఇస్తోంది. ఇప్పుడు కడప జిల్లాలో చాలా మంది తమ పిల్లలను పగలకు దూరంగా పట్టణాలలో చదివిస్తున్నారు. విదేశాలకు పంపిస్తున్నారు. నేను అనంతపురం రేంజ్ ఐజీగా వెళ్లినప్పుడు ఆ మార్పు చూశాను. చాలా సంతోషించాను. నా కళ్లముందే నేను నాటిన విత్తు..పెరిగి పెద్దదై ఫలాలు ఇస్తున్నందుకు.

3000 మందికి ఓటర్ ఐడీ కార్డులు

మహబూబ్‌గర్ జిల్లాలో పనిచేయడం అదో కొత్త అనుభవం. అక్కడి చెంచులు, మత్స్యకారుల పిల్లల్లో ఎక్కువగా బుద్ధిమాంద్యం, అంగవైకల్యం కనిపించాయి. కారణం మేనరికాలు. పిల్లల పరిస్థితికి కారణాలు తెలియచెప్పి.. వారిలో అవగాహన పెంచాను. ఇక్కడా మావోల సమస్య ఉంది. కానీ ఉద్యోగ రీత్యా చెంచులను, మత్స్యకారులను కలిసినప్పుడు వారి సమస్యలు...వింటే నిజంగా బాధేసింది. వారికి రేషన్ కార్డులు లేవు. ఓటర్ ఐడీ కార్డులు లేవు. మగవారు తాగుడుకి బానిసలు కావడంతో కుటుంబాలు చిద్రమవుతున్నాయి. దీనికి ముఖ్య కారణం నిరక్షరాస్యత. అందుకే చెంచు పెంటలు, మత్స్యకారుల గూడెంలలో బెల్టుషాపులు మూయించా. చివరకు కల్లు విక్రయాలు లేకుండా చేశా. అదీ అక్కడి మహిళల కోర్కె మేరకే! ఇక సంబంధిత అధికారులతో మాట్లాడి రేషన్ కార్డులు ఇప్పించాను. ముఖ్యంగా 3000 మందికి ఓటర్ ఐడీ కార్డులు ఇప్పించగలిగాను. అప్పటి వరకు వారికి ఓటు వేయడం తెలీదు. ఇక అనారోగ్యం బారిన పడిన వారి పిల్లలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నా. ఫిజియో థెరపీ ఏర్పాటు చేయించా. మొత్తానికి రేషన్‌కార్డులను ఇప్పించి... ముఖ్యంగా ఓటర్ లిస్టులో వారి పేర్లను నమోదు చేయించడం ద్వారా వారి కి భారత పౌరులుగా గుర్తింపు ఇవ్వగలిగాను.

ఎయిడ్స్ బాధితుల పక్షాన..!

చిత్తూరు జిల్లాలో ఎస్పీగా పనిచేసింది కేవలం రెండు మాసాలు మాత్రమే..ఆ కొద్ది కాలంలోనే ఎయిడ్స్ బాధిత మహిళలు, వారి పిల్లల పక్షాన నిలవడం తృప్తినిచ్చింది. ఎయిడ్స్ అంటేనే జనం భయంతో పారిపోతున్న రోజులవి! అది సాకుగా చూపి కొన్ని కుటుంబాల వారు.. కోడలు, పిల్లల పట్ల అమానవీయంగా ప్రవర్తించిన ఘటనలు సాటి మనిషిగా నన్ను కలచి వేశాయి. కొడుకు ఎయిడ్స్‌తో మరణిస్తే..కోడలిని, వారి పి ల్లలను వెలివేసేవారు. అటు కుటుంబం చేత, ఇటు సమాజం చేత వెలివేయబ డి అవమానకర మైన బతుకులు బతకాల్సి రావడం...బాధకలిగించింది. కొడుకు ఎయిడ్స్‌తో మరణిస్తే శిక్ష అతని భార్యకు, పిల్లలకా? అనే ప్రశ్న నన్ను వేధించింది. అంతేకాదు నిజంగా వారికి ఎయిడ్స్ ఉందా...అన్న ఆలోచన కూడా వారికి ఉండేది కాదు. ఆస్తి పంచివ్వాల్సి వస్తుందన్న స్వార్థంతో అలా చేసినవారున్నారు. హెచ్‌ఐవి ఉన్నా... వైద్యసాయం అందితే చాలా కాలం బతికే ఛాన్స్ ఉంది. అలా కుటుంబాల నుంచి గెంటివేయబడిన మహిళలు, పి ల్లల పక్షాన నిలబడగలిగాను. కొంతమంది బాధిత మహిళలకు వారి భర్తల ఆస్తిని ఇప్పించా. కొందరికి ఆర్థికంగా ప్రోత్సాహం, వైద్య సాయం అందేలా చర్యలు తీసుకున్నా. ఎవరమైనా ఒకనాడు చనిపోవాల్సిందే. కానీ చావుకూడా అవమానకరంగా రావడం బాధాకరం. అందుకే ఎయిడ్స్ బాధిత మహిళలు, వారి పిల్లలు జీవితం ఉన్నంత వరకు సమాజంలో గౌరవంగా బతికేలా చేయాలని అనుకున్నా. ఆ దిశగా కృషి చేశాను. చిత్తూరులో ఉన్న అనతికాలంలోనే 60 మంది వరకు మహిళలకు, వారి పిల్లలకు ప ునరావాసం కల్పించగలిగాను.

వివిధ విభాగాల్లో...

ఇక మెదక్ జిల్లాలో యాంటీ ఎక్స్ట్రిమిస్ట్ ఆపరేషన్స్ ఓఎస్‌డీగా , ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీగా, యాంటీ కరెప్షన్ బ్యూరో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేశాను. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల మాదిరిగా పోలీసు ఉద్యోగం....పూల బాటకాదు... ముఖ్యంగా మహిళలకు. దారి పొడుగునా చిక్కు ముళ్లుంటాయి. అప్పట్లో ఈ వ్యవస్థలో మేల్ డామినేషన్ ఎక్కువే! ఉద్యోగంలో చేరిన కొత్తలో ...అదో పెద్ద సమస్య. రాను రాను పరిస్థితులు మారాయి. ఎస్పీగా పదోన్నతి పొందిన తర్వాత అలాంటి సమస్యలు ఎదుర్కోలేదు. ప్రస్తుతం అలాంటి సమస్యను... ఏ మహిళా ఐపీఎస్‌లు ఎదుర్కోవడం లేదు. పరిస్థితులు పూర్తిగా మరిపోయాయి. ఇప్పుడు అంతా హ్యాపీ!

- చొల్లేటి వేంకటేశ్వరా చారి

ఫ్లవర్ డెకరేషన్ ఐడియాస్

షూలతో... పూల షో!

చెప్పులు గుమ్మం బయటే ఉండాలనే మాట నిజమే కానీ...ఇక్కడ కనబడుతున్న షూలు మాత్రం అలాంటివి కాదు. ఎంచక్కా షోకేసుల్లో అందాలు విరజిమ్మే పూలరథాలు. సాధారణంగా ఎవరికైనా అభినందించాలనుకుంటే పూలను చేతులకు అందిస్తాము కానీ...ఇలా కాళ్లకు వేసుకునే బూట్లలో ఉంచడమేంటి అనిపిస్తుంది కదా వీటిని చూస్తే.... కానీ...హైహీల్ షూలలో పూలను అమరిస్తే..పూలనావలనే తలపిస్తూ...మరో ఆలోచనకు తావీయకుండా చేస్తున్నాయి. వాడిన షూలకు రకరకాల రంగులు వేసి అలంకరణలు చేసి ఇలా ఫ్లవర్‌వేజ్ లుగా తయారుచేయవచ్చు. లేదా ఏ కారణంగానైనా వాడకుండా మూలన పడేసిన హైహీల్ షూలను ఇలా వాడేయవచ్చు. అభిరుచిని బట్టి అందమైన కొత్త షూలను కొని పూలతో అలంకరించుకున్నా మరింత అందంగా తయారై లివింగ్ రూముని లవ్‌లీగా మార్చేస్తాయి. తాజాపూలతో కానీ లేదా ప్లాస్టిక్ పూలతో కానీ ఇలాంటి అలంకరణలు చేయవచ్చు. పూలతో పాటు రకరకాల లేసులు, పూసలు, ఇతర అలంకరణ సామగ్రిని సైతం ఈ షూల అలంకరణలో వాడటం గమనించవచ్చు.







మీది ముచ్చటైన జంటేనా..?

భార్యభర్తల జీవితాలు అన్యోన్యంగా పూలబాటలా సాగిపోవాలంటే...వారిలో ఉండాల్సిన లక్షణాలు ఏమిటి....అనుకూలమైన లైఫ్‌పాట్నర్ అనిపించుకోవాలంటే ఎలా ఉండాలి...ఈ ప్రశ్నలకు మానసిక నిపుణులు ఇస్తున్న సలహాలు సూచనలు తెలుసుకుందాం-

భిన్నత్వం ఉన్నా...ఆమోదించాలి...

ఒక వ్యక్తి వ్యక్తిత్వం... అతను పెరిగిన వాతావరణం, కుటుంబ విలువలు, ఎదుర్కొన్న పరిస్థితులు, ఎదురైన అనుభవాలు మొదలైన వాటిపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ఒక వ్యక్తిలో ప్రశ్నించే మనస్తత్వం ఉందంటే... అందుకు కారణం అతను పెరిగిన వాతావరణం కావచ్చు. అయితే అతని లోని ఈ లక్షణం...అతని భార్యకు నచ్చకపోవచ్చు. అప్పుడు పరిస్థితి ఏమిటి? ఇలా ఒకరికి నచ్చని గుణాలు మరొకరిలో భార్యాభర్తల్లో చాలా ఉంటాయి. వాటన్నింటినీ...ఇద్దరూ ఆమోదించాలని లేదు కూడా. కానీ ఒకరి గురించి ఒకరు పూర్తిగా తెలుసుకుని ఉండటం మాత్రం అవసరం. జీవితభాగస్వామిలో తమకు నచ్చని లక్షణాలు ఉన్నపుడు... వాటన్నింటినీ ఆమోదించకపోయినా...వ్యతిరేకత చూపకుండా ఉంటే అది మంచి దాంపత్యమే అవుతుంది. అందుకే ఇరువురూ పరస్పరం ఒకరి గురించి ఒకరు పూర్తిగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. వాటిని లోపాలుగా కాక...ఆ వ్యక్తి వ్యక్తిగత లక్షణాలుగా గుర్తించి గౌరవించాలి. భార్యాభర్తల్లో ఉండాల్సిన మొదటి మంచి లక్షణం ఇది.

మంచి షేరింగ్ ఉండాలి....

జీవితంలో ఎదురయ్యే మంచిచెడులను మనసు విప్పి పంచుకోగలిగిన మొదటి వ్యక్తి (వివాహితులకు) జీవిత భాగస్వామే. ఎందుకంటే మనస్ఫూర్తిగా తమని అర్థం చేసుకోగలరన్న నమ్మకం...లైఫ్‌పాట్నర్‌మీదే ఉంటుంది. అయితే అలా పంచుకోగలిగినంత అన్యోన్యత ఉండాలి. అలా విజయంలో... జీవిత భాగస్వామితో ఆనందాన్ని పంచుకోగలిగినా, బాధలో ఓదార్పు పొందగలిగినా...మీది మంచి దాంపత్యమే. మీరు మంచి భాగస్వామే. అలా చేయలేకపోతే మాత్రం ఆలోచించుకోవాల్సిందే.

నవ్వులు దొర్లాలి

ఉప్పులేని కూర రుచిగా లేనట్టే... హాస్యం పండని దాంపత్యం అన్యోన్యంగా సాగదు. తమ భాగస్వామితో హాస్యాన్ని పండించే కబుర్లు చెప్పుకుని ఆనందించడం, ఒకరు చెప్పేది ఒకరు సరిగ్గా అర్థం చేసుకుని నవ్వుకోవటం...ఈ రెండూ ఉంటే అది అన్యోన్య దాంపత్యమే. అలా హాస్యాన్ని పంచుకునే ఆలుమగలఆలోచనా స్థాయి ఒకేరకంగా ఉందని భావించవచ్చు.

వాదన... విషాదాన్ని నింపకూడదు....

భార్యాభర్తల మధ్య జరిగే వాదోపవాదాలు...వారి అనుబంధానికి అద్దం పడతాయట. వాదులాటలు, చిన్నచిన్న కలహాలు వచ్చినప్పుడు ఆతడు లేదా ఆమె ప్రవర్తించే తీరుని బట్టి వారు ఎలాంటి భాగస్వామి అనేది చెప్పవచ్చట. వాదులాట చివరికి విషాదాంతంగా మారి ఇరువురి మధ్య అంతులేని అగాథం ఏర్పడితే...వారి అన్యోన్యతలో లోపం ఉందని అర్థం. అలా కాకుండా ఎంత వాదులాడుకున్నా తరువాత ఒకరిని ఒకరు మరింతగా అర్థం చేసుకుని కలిసిపోతే...వారి మధ్య అన్యోన్యతకు కొదవ లేదని భావించాలి.

క్షమించాలంటే...ముందు అర్థం చేసుకోవాలి

ప్రతి మనిషి జీవితంలో తెలుసో తెలియకో తప్పులు చేయడం సహజం. అసలు తప్పులు చేయని మనిషి ఉండడంటే అతిశయోక్తికాదు. భార్యాభర్తలు ఒకరి తప్పులను ఒకరు ఎలా స్వీకరిస్తున్నారు...అనేది వారి అన్యోనతపై ఆధారపడి ఉంటుంది. జీవిత భాగస్వామి తప్పులను క్షమించగలరా లేదా అనేది కూడా అన్యోన్య దాంపత్యానికి చాలా కీలకం. ఒకరిపై ఒకరికి ఎంతో ప్రేమ ఉన్న భార్యాభర్తల్లో చాలామంది ..ఒకరు తప్పు చేస్తే మరొకరు క్షమించుకునే స్థితిలో ఉండరు. మాటలతో చేతలతో తప్పుచేసిన జీవిత భాగస్వామిని హింసించాలనే అనుకుంటారు. అందుకే భార్యాభర్తల బంధం బలంగా ఉండాలంటే ప్రేమ ఉంటే చాలదు. అవతలివారి మనస్తత్వాన్ని, భావోద్వేగాలను అర్థం చేసుకోవాలి. అప్పుడే జరిగిన విషయాన్ని పాజిటివ్‌గా తీసుకుని ఒకరిని ఒకరు క్షమించుకోగలుగుతారు.

మార్పులు ఆమోదించాలి...

వయసులో ఉన్నప్పుడు భార్యాభర్తల మధ్య ఉండే ప్రేమ సముద్ర కెరటాల్లాంటిది. అది ఎప్పుడూ ఉప్పొంగుతూ క్రేజీగా కూడా ఉంటుంది. కానీ కాలం గడుస్తున్నకొద్దీ అందులో మార్పులు రావడం సహజం. ఆ మార్పులను ఇద్దరూ సంయమనంతో ఆహ్వానించాలి. అందుకు అనుకూలంగా తమను తాము మలచుకోవాలి. అలాంటి పరిపక్వత ఉన్న భాగస్వాములు ఎప్పుడూ మార్పులను అడ్డుకోరు...వాటికి భయపడరు.. స్వాగతిస్తారు. మార్పులు తెచ్చిపెట్టే అసంతృప్తులు ఏవైనా సరే అవి దాంపత్యజీవితాన్ని మసకబార్చకూడదు. అప్పుడే దాంపత్య నావ... లాహిరి లాహిరి లాహిరిలో అంటూ సంసార సాగరంలో ప్రశాంతంగా ప్రయాణం చేయగలుగుతుంది.

"Everyday NewsPapers"



అష్టవిధ లక్షణాలను శ్రీవైష్ణవుడు కలిగి ఉండాలి. అతడు ఎటువంటి వాడైనా శ్రేష్ఠుడవుతాడు. అతడే శ్రీమంతుడు, అతడే సర్వశ్రేష్ఠుడైన యతి, అతడే సమస్త జ్ఞానం కలిగిన పండితుడు. అతనికీయవచ్చు, అతడిస్తే తీసుకోవచ్చు. అతడు నాలానే భగవంతుడు అంటాడు చక్రి.

చింతన

మంగళ కైశికి గానామృతం

'హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలం'

కలియుగంలో హరిభక్తి ఒక్కటే మానవుని ఉద్ధరించే మార్గం. అంతేకాదు **'కలౌ కేశవ కీర్తనమ్'**అని కలి యుగంలో సంకీర్తన వల్లనే ముక్తిని పొందడం సాధ్యమని ఎందరో నిరూపించారు. కీర్తన భక్తి అందరికీ అందు బాటులో ఉండేది, ఆచరణయోగ్యమైనది. కొందరికి దేవాలయ ప్రవేశార్హత లేదన్నది ఒకనాటి సమాజం. కాని నాటి రోజుల్లోనే ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్త మాల్యదలో మాల దాసరిని మహాత్మునిగా వర్ణించిన ఘట్టం పరమాద్భుతం. వరాహ పురాణం నుంచి సేకరించిన ఈ కథను కృష్ణరాయలు తీర్చిదిద్దిన వైనం అనితర సాధ్యం.

అర్ధరాత్రి ఒక జంగు పిల్లి కోళ్ళ గూటిలో ప్రవేశించింది. కోళ్ళన్నీ ఒక్కసారిగా భయంతో కొక్కొరోకో అని అరిచాయి. అదిరిపడి నిద్ర లేచాడు మాలదాసరి. వెంటనే లేచి తోలు చొక్కా ధరించాడు. నెత్తిన కుళ్ళాయి (టోపీవంటిది) ధరించాడు. భుజాలపై శంఖ చక్రాలు, చెవులకు పోగులు. చేతిలో మొగలి ఆకులతో చేసిన గొడుగు పట్టుకున్నాడు. భుజానికి సొరకాయ దండె (తంబురా), మెడలో తులసిపేరు, బెదురుచూపుల ఎర్రని కళ్ళు బయలుదేరాడు. అక్కడికి ఎనిమిదిమైళ్ళ దూరంలోని కురుంగుడి దేవాలయానికి బ్రాహ్మీ ముహూర్తంలో. రోజూ వెళ్లి అక్కడి స్వామిని మంగళ కైశికీ రాగంతో పాషాణాలు సైతం నీరయేటట్టు తన వీణను వాయించి మధ్యాహ్నం వరకూ ఆనందతాండవమాడి భగవత్ సేవలో తరించడం అతని జీవితం.

కాని ఆ రోజు రాత్రి కోళ్లు కూయడం వల్ల ఆ జామునే బయలుదేరాడు. దారిలో మరుల మాతంగి తీగను తొక్కాడు. (ఈ తీగను తొక్కితేదారి తప్పుతారు). దారి తప్పాడు. దట్టమైన అడవి. కాలికి ఉత్తరేణి ముళ్ళు, పల్లేరు కాయలు గుచ్చుకుంటున్నాయి. శ్రీహరి గానంలో మునిగి తేలుతున్న అతనికి ఎంతకీ గమ్యం కనపడటంలేదు. అలా కటిక చీకటిలో తిరిగితిరిగి తెల్లవారే సమయానికి రెండు క్రోసుల నిడివి కలిగిన, అనేక శాఖోపశాఖలుగా విస్తరించిన మర్రిచెట్టు వద్దకు చేరాడు. అది మహాకాళుని శ్మశానంలా ఉంది. ఎక్కడ చూసినా మెదడు జుర్రేసిన కపాలాలు, మాంసాన్ని పళ్ళతో గీకి పడేసిన బొమికలు, ముళ్ళ కంపలపై పడేసి ఉన్న చర్మం, మనుషుల్ని చంపగా మిగిలిపోయిన వారి వెంట్రుకల గుట్టలు, ఎలుకలు, రాబందులు. ఎవరో కొడతారన్నట్టుగా భయం భయంగా ఎముకలెత్తుకు పోతున్న కుక్కలు దర్శనమిచ్చాయి. ఇదంతా చూసి దాసరి ఇక్కడేవో పిశాచాలుంటాయనుకున్నాడు.

ఇంతలో చెట్టుపై నుంచి వికృతమైన కేకలతో కిందకు దూకాడు ఒక బ్రహ్మ రాక్షసుడు. ఒక మనిషి కళేబరాన్ని గోచి గుడ్డగా పెట్టుకుని ఏనుగులాంటి తల, పెద్దవైన కోరలు, కిందకు జారిపోతున్న పెద్ద బొజ్జ, పేగులను జంధ్యాలుగా వేసుకుని ఆ రాక్షసుడు దాసరి ముందుకు దూకాడు. దాసరి ఒకప్పుడు సైన్యంలో పనిచేసాడు. అందుకే ధైర్యంగా బ్రహ్మ రాక్షసుడిని ఎదుర్కొని తన జోడమ్ముల ఆయుధంతో పొడవబోయాడు. వాటిని విరిచేశాడు రాక్షసుడు. చేతులతోనే హోరాహోరి పోరాడాడు. చివరకు ఆడ పిశాచాల సాయంతో బ్రహ్మ రాక్షసుడు దాసరిని బంధించాడు. 'ఓరి మానవా! నాతో పోరాడుతావా, నిన్ను ఇనుప చువ్వలకు గుచ్చి కాల్చి, పుర్రెలో తాటికల్లు తీసుకుని తాగుతూ తింటాను' అని రాక్షసుడు అతనిని తీసికెళ్లాడు.

దానికి సమాధానంగా దాసరి' ఓ రాక్షసోత్తమా! దేవతలు సైతం నిన్ను జయించలేరు. కంచంలోకి వచ్చిన అన్నం లాంటివాడను నేను. నేనెక్కడకు పోలేను. ఈ జన్మ పోవడమంటే మోక్షానికి పోవడమే కదా. అశాశ్వతమైన ఈ శరీరాన్ని రోగాలు, రొష్టులతో పోగొట్టుకోవడం కన్నా అకలిగొన్న నీలాంటి వారిని పోషించడం ఎంత గొప్ప విషయం అన్నాడు. దానికి బ్రహ్మ రాక్షసుడు, 'ఆహా నా కూర నాకు కొత్త చదువు చెబుతున్నది. నీవెన్ని చదువులు చదివినా నిన్ను నేను తినక తప్పదు' అన్నాడు.

దానికి దాసరి, 'అయ్యా! రాక్షసా! అన్నీ ఎరిగిన వాడవు. నేను మనుషుణ్ని. ఏ శాస్త్రాలు చదవని వాడిని. నీకు సమాధానం చెప్పలేను. నా ప్రార్థన ఆలకించి నా విన్నపాన్ని విను. నేను నీతో ఇంతసేపు మాట్లాడాను కాబట్టి మనిద్దరం స్నేహితులం. నా వ్రతం పరిసమాప్తి చేసేందుకుగాను సహకరించు' అన్నాడు. ఈ సమీపంలోని తిరక్కురు గుడిలో ఉన్న విష్ణువుని నియమంగా గానం చేసి వస్తుంటాను. వర్షమైనా, ఎండైనా, రోగమైనా, ఏ కష్టమొచ్చినా నిత్య సంకీర్తన మానను. ఈ రోజు ఆఖరుగా స్వామి వారికి సంకీర్తన చేసి వస్తాను. నీవు ఏ ఒట్టు వేయమన్నా వేస్తాను. 'నేను తిరిగి రాకపోయితినేని విష్ణువుతో మరియొక వేల్పు సమానముగా చెప్పిన పాతకునౌదు' అన్నాడు. దానితో రాక్షసుడు దాసరిని విడిచిపెట్టాడు. కట్టు కోయ నుంచి విడిచిన దూడ తల్లి వద్దకు వెళ్లినట్టు దాసరి పరుగున పరుగున కురుంగుడి చేరుకున్నాడు. చివరిసారిగా తన్మయత్వంతో గానం చేసి మంగళ కైశికి రాగాలాపనతో భగవత్ భక్తిలో ఓలలాడాడు. తిరిగి బ్రహ్మ రాక్షసుని వద్దకు వచ్చాడు.

'ఓయి రాక్షసా! నీ చెర వదిలి, స్వామి సేవ చేసి ఎల్ల బంధములు వదలివచ్చే సాను. ఆయనను స్వర, రూప, గుణ, విభ్రమములతో భజించటంతో మోక్షం నా దగ్గరకు వచ్చింది. నా శరీరాన్ని స్వీకరించి నాకు మోక్షం కలిగించు. ఒక ప్రాణి ఆకలి తీర్చడం పరమేశ్వరుని పూజించడమే. ఇదిగో నీవు నన్ను విడిచినపుడు కాళ్లు, చేతులు, పొట్ట, కళ్ళు, ఏ అవయవాలు ఎలా ఉన్నాయో ఇప్పుడు మళ్ళీ అన్ని అవయవాలు నీ దగ్గరకు వచ్చాయి. నేను దేన్ని దాచలేదు' అన్నాడు. దానితో బ్రహ్మ రాక్షసుని కళ్లలో ఆనంద బాష్పాలు, సంతోషం, గగుర్పాటు సంభవించాయి. కొండ వంటి శరీరం గల ఆ రాక్షసుడు, దాసరి వద్దు పరిగెత్తుకు వచ్చి హరిదాసుకు ప్రదక్షిణ చేసి తన చేతులతో ప్రపత్తులు చేస్తూ అతని పాదాలపై వ్రాలి అతని పాదాలను ఒక్కొక్కటిగా తన నెత్తిపై పెట్టుకున్నాడు. 'దేవతలయందు, రాక్షసుల యందు, మునులు, రాజులు మొదలగు వారి యందు నీ సత్యము లేదు. నీ సత్యమే నీ సిద్ధాంతం' అన్నాడు. దానికి దాసరి నీవు నా గానవ్రతాన్ని నెరవేర్చావు అని ఆ రాక్షసుడిని కౌగలించుకున్నాడు. 'భయంకరమైన ఆకలితో ఉన్నా నన్ను విడిచిపెట్టావు. నీకు నా పై స్నేహం, ప్రేమ ఉంటే నా ఈ దేహాన్ని భుజించు' అన్నాడు. దానికి రాక్షసుడు, 'హరిహరీ! ఓ దాసరోత్తమా! ఇట్లా మాట్లాడతావేమిటయ్యా. ఇన్నాళ్ల నుంచి ఒక గొప్ప వ్యక్తి కోసం ఎదురు చూసాను. ఆ ఉత్తముడి వల్ల ఈ జన్మ పోగొట్టుకుందామనుకున్నాను. ఓ స్వామీ నన్ను రక్షించు' అన్నాడు. అంతేకాదు 'మీ గాన ఫలం గురించి తెలుసుకున్నాను. దానిలో అర్ధభాగమివ్వు. తరగని గని అయిన నీ కీర్తనా గానంతో నన్ను కృతార్థుడిని చెయ్యి' అన్నాడు. అందుకు దాసరి అంగీకరించకపోవడంతో కనీసం 'నీ పాటలో పావు వంతు ఇవ్వు. పోనీ ఉదయాన పాడిన కడపటి పాటైనా ఇచ్చి నన్ను బ్రోవుమయ్యా' అని హరిదాసు పాదాలపై వ్రాలాడు రాక్షసుడు. దానికి సమాధానంగా దాసరి, 'ఈ శరీరం ఏ క్షణాన పడిపోతుందో తెలియదు. ఏ క్షణానైనా నీటి బుడగలా పేలిపోతుంది కనుక నా గాన ఫలం చిటికెడు కూడా ఇవ్వన'ని ఖండితంగా చెప్పాడు.


అప్పుడు రాక్షసుడు తన పూర్వజన్మ వృత్తాంతం చెప్పాడు. 'నేను పూర్వ జన్మలో సోమవర్మ అనే బ్రాహ్మణుణ్ని. యజన, యాజన, అధ్యయన, అధ్యాపన, దాన ప్రతిగ్రహాలనే షట్కర్మ నిరహితుడినై ధనార్జనే పరమార్థంగా ప్రాయశ్చిత్తాదులు వంటి వాటితో ప్రజలను మోసం చేసి డబ్బు సంపాదించి, దానిని వడ్డీలమీద వడ్డీలకిచ్చి కోట్లు రాబట్టాను. ఒక రోజు అడవిలో బందిపోటు దొంగల చేతిలో పడి ప్రాణాలు పోగొట్టుకున్నాను. ఆ జన్మలోని పాపంతో ఈ బ్రహ్మ రాక్షస రూపాన్ని పొందాను. ఇప్పుడు మళ్లీ ఎంతో మందిని చంపిన పాప భారాన్ని మోస్తున్నాను. నన్ను కాపాడు' అని బ్రహ్మ రాక్షసుడు మొర పెట్టుకున్నాడు. దాసరి బ్రహ్మ రాక్షసుని తలపై చేయి ఉంచి, 'నాయనా! నా గానం ఆ దేవదేవుని ముఖోల్లాసం నుంచి వచ్చింది. నా అజ్ఞాన కైంకర్యం దానం చేసే ధైర్యం నాకెక్కడిది? ఆ భగవంతుడు నన్ను తప్పక రక్షిస్తాడు' అన్నాడు.

'సత్యం విధాతుం నిజ భృత్యుభాషితం' తన భక్తుడు పలికిన మాటను నిజం చేయడానికి భగవంతుడు సోమశర్మ రాక్షసత్వాన్ని పోగొట్టి శిఖా యజ్ఞోపవీతాలతో, ద్వాదశ ఊర్ధ్వ పుండ్రాలతో, తులసీ, నళినాక్షమాలలతో, కాషాయవస్త్రంతో, జలం నిండిన కమండలంతో, చేతిలో దివ్య ప్రబంధాలతో **శ్రీమతే నారాయణాయైనమః** అనే పెదవులతో అతను శ్రీవైష్ణవుడిగా నిలబడేట్లు అనుగ్రహించాడు. అపర భాగవతుని సేవాభాగ్యం వల్ల బ్రహ్మరాక్షసత్వం పోయి వైష్ణవుడిగా నిలిచిన సోమ శర్మ దాసరికి ప్రణమిల్లాడు.

అష్టవిధ లక్షణాలను శ్రీవైష్ణవుడు కలిగి ఉండాలి. అతడు ఏ కులంవాడైనా బ్రాహ్మణ శ్రేష్ఠుడవుతాడు. అతడే శ్రీమంతుడు, అతదడే సర్వశ్రేష్ఠుడైన యతి, అతడే సమస్త జ్ఞానం కలిగిన పండితుడు. అతనికీయవచ్చు, అతడిస్తే తీసుకోవచ్చు. అతడు నాలానే భగవంతుడు అంటాడు చక్రి.

- **డాక్టర్ గాది శ్రీనివాస్**
9989079742

విష్ణువుకు గరుడుని వరం



గరుడేశ్వర లింగం

గరుత్మంతుడు విష్ణువు వాహనం. ఆయన మహా తేజోమూర్తి, మహా బలశాలి. అతని తల్లి కొన్ని కారణాల వల్ల తన సవతితో పందెం కాసి ఆమె చేసిన మోసం వల్ల ఓడిపోయింది. దానితో దాస్యం చేయ వలసి వచ్చింది. ఆ దాస్య విముక్తికి తమకు అమృతం ఇవ్వాలని కోరింది సవతి తల్లి. తల్లి దాస్య విముక్తికి అమృతం తేవడానికి బయలు దేరాడు గరుత్మంతుడు. పక్షిరాజు స్వర్గంలో అమృతం ఉన్న కోశాగారాన్ని సమీపిస్తుండగా దేవతలు భయపడ్డారు. తమ పైకి ఎవరో యుద్ధానికి వస్తున్నారని సన్నద్ధులయ్యారు. వాహనాలనెక్కి కూర్చున్నారు. కవచాలను ధరించారు. వచ్చేవాడు సూర్య, అగ్నులతో సమానమైన తేజస్సుతో ఉన్నాడు. తమకు తెలియని దేవతా, దానవుడా ఎవరూ అని ఆలోచిస్తూనే ఉన్నారు. ఇంతలో గరుత్మంతుడు ఒక్క సారి రెక్కలు దులపగా ఆ గాలికి వారంతా తమ వాహనాలపై నుంచి కిందపడ్డారు. అస్త్ర శస్త్రధారులైన కోశాగార రక్షకులు ఉలిక్కిపడ్డారు. వారందరూ తేరుకునే లోగానే గరుడుడు కోశాగారంలోకి మహా వేగంతో ప్రవేశించాడు.

ఇక అమృతానికి రక్షగా దేవతలు ఉంచిన కర్తరీ యంత్రం మనో వేగంతో అమృత భాండం చుట్టూ తిరుగుతూంటుంది. ఏది అడ్డు వచ్చినా దానిని ఖండఖండాలు చేస్తుంది. అందువల్ల ఎవరూ అమృత భాండాన్ని తాకలేరు. ఆ కర్తరీ యంత్రాన్ని దాటి అమృతం తెచ్చుకోవాలి. అమృతానికి ఇంత పకడ్బందీ రక్షణ ఏర్పాటు చేసినందుకు గరుత్మంతుడు దేవతలను మెచ్చుకున్నాడు. అయితే అమృతాన్ని తీసికెళ్లడం తప్పా అని ఆలోచించాడు. అయితే తనలో తానిలా అనుకున్నాడు 'నా కోసం అమృతం తీసికెళ్ళాలి అని నేను రాలేదు. నా తల్లి దాస్య విముక్తి కోసం అమృతాన్ని తీసికెళ్ళదలిచాను. వృద్ధులైన తల్లితండ్రుల కోసంగాని, చిన్నపిల్లలు గలవారి కోసంగాని, ఉత్తములైన భార్య కోసం గాని తప్పు చేస్తే అది తప్పు కాదు అని తలిచాడు. తన తనువును వెయ్యావ వంతుకు తగ్గించి ఆ యంత్రం కింద ప్రవేశించాడు. వాయువును శరీరంలో బంధించి, బలం కూడగట్టుకుని యంత్రాన్ని భేదించి అమృతం తీసుకుని ఆకాశమార్గాన బయలు దేరాడు. అతనికి ఎదురు వెళ్ళడానికి దేవతలు భయపడ్డారు. వారు అమృత అపహరణ గురించి చక్రికి వివరించారు. ఆయన గరుత్మంతుని ఎదిరించాడు. కొంతసేపు పోరాడాక అతని పరాక్రమం చూసి, అతను తల్లి దాస్య విముక్తికై ఈ సాహసానికి పాల్పడ్డాడని గ్రహించాడు. అందువల్ల 'నేను ప్రసన్నుడనయ్యాను, ఏమి కావాలో కోరుకో' అన్నాడు. గరుత్మంతుడు నవ్వి 'నేనే ప్రసన్నుడనైనాను. నీవే రెండు కోరికలు కోరుకో' అన్నాడు. అందుకు చక్రి, 'ఓ పక్షీంద్రా! నువ్వు నా వాహనం కమ్ము. నీవు ఈ అమృతాన్ని తీసికెళ్లి నీ తల్లి దాస్య విముక్తి చేసి అమృతాన్ని సర్పాలు స్వీకరించడానికి ముందే తెచ్చి దేవతలకియ్యి' అన్నాడు. హరి రెండు కోరికలు తీరుస్తానని చెప్పి గరుడుడు అమృతం సర్పాలకిచ్చి వారు దానిని స్వీకరించే లోగానే దేవతలకిచ్చి వేశాడు. తర్వాత తల్లిని సమీపించాడు గరుడుడు. అతని తల్లి, 'దాస్య పాపవిముక్తి కోసం నేను కాశీకి వెళుతున్నాను' అంది. అంతేకాక 'కాశీని స్మరించి నంత మాత్రానే పాపాలు నశిస్తాయి. విశ్వేశ్వరుని అనుగ్రహం వల్ల గర్భవాసం రాదు. ఆయన అను గ్రహం ఉంటేనే గాని కాశీ గురించి ఆలోచన రాదు. కాశీ ఎవ్వరి మనస్సులోకి రాదో వారు పశు సమానులు. కాశీ దర్శించనిదే నర జన్మ రావటం దుర్లభం. వారణాసిని దర్శించిన వారు, కాలాన్ని జయి ంచినవారు పాపాలకు దూరమై పునర్జన్మరహితు లవుతారు' అంది. ఈ మాటలు విన్న గరుత్మంతుడు తల్లితో ప్రయాణమై కాశీ చేరుకున్నాడు. ఆయన అక్కడ శాంభవీ లింగాన్ని స్థాపించాడు. తల్లి ఖఖోల్కుడు అనే ఆదిత్యుని ప్రతిష్ఠించి తపస్సు చేయసాగింది. వారి భక్తికి మెచ్చిన శివుడు, సూర్యుడు ప్రసన్నులై గరుడ స్థాపిత లింగం నుంచి ఉమాపతి ఉదయించాడు. గరుడా! నీవు స్థాపించిన ఈ లింగం గరుడేశ్వరమనే పేర ఖ్యాతి పొందు తుంది. విష్ణువైనా, నేనైనా ఒక్కటే మా మధ్య భేదం లేదు. నీవు విష్ణువుకు వాహనం కావాలి అని చెప్పి అతనికి వరాలిచ్చి అంతర్ధానమయ్యాడు. గరుడుడు విష్ణువుకు వాహనమయ్యాడు.

- **లక్ష్మణరేఖ గోపాలకృష్ణ**
9493053206

వజ్రంలాంటి శరీరానికి మంత్రం



ఓం నమో నారసింహాయ
వజ్రదంష్ట్రాయ వజ్రిణే।
వజ్రదేహాయ వజ్రాయ నమో వజ్ర
నఖాయచ ॥

మంత్ర జప విధానం:
ప్రాతఃకాలమునే లేచి స్నానాదులు ముగించుకుని పరిశుద్ధమైన

ధర్మం-మర్మం

వస్త్రాలు ధరించి నుదుటన తిలకం దిద్దుకుని పూజామందిరంలో దీపారాధన చేసి తమ నిత్యకృత్యాలైన సంధ్యావందనాది కార్యక్రమాలను ముగించుకుని నిశ్చలమైన, పరిశుద్ధమైన మనస్సుతో తమ శక్తికి అను గుణంగా మంత్రాన్ని జపించాలి.



- డా॥ కందాడై రామానుజాచార్య

దినఫలాలు

మేషరాశి: కోర్టు సంబంధిత వ్యవహారాల్లో సానుకూలత ఉంటుంది. పనులలో శ్రమ అధికంగా ఉంటుంది. ఆరోగ్యంలో మంచి మార్పులు చేకూరుతాయి. శుభవార్తలు వింటారు. ఆదాయంలో మెరుగైన వాతావరణం ప్రారంభమవుతుంది.

వృషభరాశి: అసహన పరిస్థితులు ఆర్థికంగా కొనసాగుతాయి. ప్రయాణాల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు పొందుతారు. కుటుంబ వ్యవహారాల్లో చిరుసమస్యలు ఎదురవుతాయి. ఆదాయ మార్గాలు అన్వేషించగలుగుతారు.

మిథున రాశి: వాహన నిర్ణయాలు లాభిస్తాయి. గృహకార్యాలు, కార్యక్రమాలు కలసి వస్తాయి. మానసిక ధైర్యం పెరుగుతుంది. ఆర్థిక అవమాన పరిస్థితులు కొనసాగుతాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలి. గతంలోని ఒప్పులు ఇప్పుడు తప్పులుగా మారతాయి. అధిక ప్రయత్నాలతో ఆదాయ పరంగా అనుకూల పరిస్థితులు ఉంటాయి.

కర్కాటక రాశి: దూరప్రయాణాలు కలసి వస్తాయి. అభివృద్ధి కుటుంబరీత్యా ఆనందాన్ని కలిగిస్తుంది. పిల్లల విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. ఆలోచనదోషాల ద్వారా సమస్యలు, అవమానాలు ఉంటాయి. కాబట్టి జాగ్రత్తలు పాటించాలి. ఆదాయ మార్గాలు అనుకూలం.

సింహ రాశి: ఆర్థిక ప్రయత్నాలు ఊరట కలిగిస్తాయి. వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పర్వాలేదు. ఆర్థిక విషయాల్లో సులువుగా అవకాశాలు లభిస్తాయి. ఆదాయంలో ఆశాజనకమైన వాతావరణం ఉంటుంది.

కన్యా రాశి: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలం. ఆహ్లాద పరిస్థితులు గృహ రీత్యా ఉంటాయి. సంబంధ, బాంధవ్యాల విషయంలో మనస్పర్థలు చోటు చేసుకుంటాయి. కాబట్టి జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి విషయాల్లో చిరాకులు కొనసాగుతాయి. ఆదాయ మార్గాలు సులభతరమవుతాయి

తులారాశి: విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. కళారంగంలో ప్రతిభ గుర్తించబడుతుంది. ముఖ్యమైన పనులలో జాప్యాలు కొనసాగుతాయి. ఆరోగ్యంలో అనుకూలత ఉంటుంది. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.


వృశ్చికరాశి: వ్యాపార ఒప్పందాలు అనుకూలం. ఉద్యోగ వ్యవహారాల్లో ఆశించిన ఫలితాలు లభిస్తాయి. మానసిక చిరాకులు కొనసాగుతాయి. ఆరోగ్యంలో ఖర్చులు పెరుగుతాయి. చేపట్టే కార్యాలలో వేగం తగ్గుతుంది. ఆదాయంలో అనుకూల/ప్రతికూలతలు ఉంటాయి.

ధనూ రాశి: ఉద్యోగ ప్రయత్నాలు లభిస్తాయి. ఆదాయంలో అనుకూల పరిస్థితులు ప్రారంభం. వేగంగా నిర్ణయాలు తీసుకోలేకపోతారు. ఆరోగ్యంలో ఖర్చులు తగ్గుతాయి. గతంలోని పొరపాట్లు సరిదిద్దుకోగలుగుతారు. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: ఆరోగ్య పరీక్షలు మేలును కలిగిస్తాయి. విదేశీ లావాదేవీలు ఊరట కలిగిస్తాయి. ఆరోగ్య రక్షణ తప్పనిసరి. ఆరోగ్య ఖర్చులు పెరుగుతాయి. మంచికి పోయి చెడు కోరి తెచ్చుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు గట్టి ప్రయత్నాలతో మాత్రమే సాధ్యం.

కుంభరాశి: నూతన స్నేహాల ద్వారా లబ్ది చేకూరుతుంది. గృహకార్యాలు, కార్యక్రమాలు ఉపకరి స్తాయి. శుభవార్తలు వింటారు. ఆరోగ్య క్రమశిక్షణ ఏర్ప డుతుంది. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. వ్యాపార అనుకూలత ఉంటుంది. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

మీనరాశి: విద్యా ప్రయత్నాలు అనుకూలం. నూతన స్నేహాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యంలో ఆకస్మిక ప్రతికూలత ఉంటుంది. ఆరోగ్య ఖర్చులు పెరుగుతాయి. కోర్టు వ్యవహారాల్లో ప్రతికూల ప్రభావం ఉంటుంది. ఆదాయంలో అనుకూల మార్పులు గోచరిస్తాయి.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com

భగవద్గీత



ద్వంద్వ మోహితులు భగవంతుణ్ణి అర్థం చేసుకోలేరు

అధ్యాయం 7

శ్లోకం 27:

ఇచ్ఛాద్వేషసముత్థేన
ద్వంద్వమోహేన భారత।
సర్వభూతాని సమ్మోహం
సర్గే యాంతి పరంతప ॥

తాత్పర్యం

ఓ భరతవంశీయుడా! పరంతపా! కోరిక ద్వేషాల వలన కలిగిన ద్వంద్వములచే మోహితులైన జీవులందరు మోహమునందే జీవించుచున్నారు.

భాష్యం

జీవుడు సహజ సిద్ధంగా భగవంతుని అనుచరుడు. అది మరచిన జీవులు మాయలోపడి ఇచ్ఛాద్వేషాలకు లోనవుతారు. నేను భగవంతునితో సమా నమవ్వాలనే కోరికను, భగవంతుడైన శ్రీకృష్ణుడికి ఒక వ్యక్తిత్వము లేదు అనే ద్వేషాన్ని కలిగి ఉంటారు. ఇటువంటి భావనల వలన వారు గౌరవం, అగౌరవం, మంచి, చెడు, సుఖము, దుఃఖము, స్త్రీపురుషుడు అనే ద్వంద్వాలతో సతమతమౌతూ ఉంటారు. అటువంటి దురదృష్టవంతులు భగవం తుణ్ణి అర్థం చేసుకోలేరు.

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యధాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

Google play | iOS iTunes

ప్రత్యేకం



నేటి యువతలో పుస్తకాలు చేత్తో పట్టుకుని చదివే ఓపిక లేకపోయినా ఆన్‌లైన్‌లో తమకు నచ్చిన పుస్తకాలను డౌన్‌లోడ్ చేసుకుని చదువుతున్నారు. సావీశర్మ రాసిన పుస్తకం అలాంటి యువతను ఎంతోమందిని మేల్కొలిపింది. ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా ఆ పుస్తకం వందరోజుల్లో లక్షకాపీలు ఆన్‌లైన్లో అమ్ముడుపోయాయి. ఇంత సంచలనం సృష్టించిన రచయిత్రి సావీశర్మ వివరాలు మీకోసం..



ఆమె రచనకు నెటిజన్లు ఫిదా!

ఆమె సూరత్‌కి చెందినవారు. చార్టెడ్ అకౌంటెన్సీని వదిలిపెట్టి రచయితగా మారారు. వయసు 24సంవత్సరాలు. చిన్నవయసులోనే ఆమె రచించిన పుస్తకాన్ని సొంత ఖర్చుతో ముద్రించారు. ఆ పుస్తకం నేడు లక్షకాపీల అమ్మకానికి చేరుకోవడం ఆశ్చర్యకరమైన విషయం. ''నేను రాసినది మంచి కథ. ఇది తప్ప కుండా విజయవంతమవుతుందని పబ్లిషర్స్ ఎవరికీ ఇవ్వ కుండా నేనే ముద్రించాను'' అని అంటున్నారు సావీశర్మ. ఈ రచనా ప్రక్రియ ఎలా సాగిందో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం.

''నేను ఈసంవత్సరం సిఏ ఫైనల్స్ పూర్తిచేయాల్సి ఉంది. కాని మీరా, వివాన్‌ల కథ నన్ను రచనలవైపు మళ్లించింది. ఆ కథలోని స్ఫూర్తే నా జీవితాన్ని మార్చేసింది. ఈ పుస్తక రచనలో నేను లీనమైపోయాను. నేను ఇన్ని రచనలు సాగించాలనే సంకల్పంతో ఈ రంగంలోకి రాలేదు. మంచి కథలను వినూత్న శైలిలో అందరికీ అందజేయాలన్న ఆశయంతోనే వచ్చాను'' అని ఆమె చెప్పారు. సమాజంలో మార్పు ఏవిధంగా ఉండాలని కోరుకుంటున్నానో దానిని రచనల్లో ప్రవేశపెట్టగలిగానని ఆమె తృప్తిగా చెప్పారు.

తను రాసిన పుస్తక విజయంపై స్పందిస్తూ...

''ఇది ప్రత్యేకమైనది. లక్షకాపీలు అన్న మాట కాదుగాని ఇంతమంది నా నవలను ఇష్టపడి చదువుతున్నారే అన్న భావన ఎంతో తృప్తిగా ఉంది. దీనిని చాలామంది ఆన్‌లైన్ సైట్‌లో, సోషల్ మీడియాలో చదవడం ఇంకా ఆశ్చర్యం. ఇది నన్ను బాగా ప్రభావితం చేసింది. ఈ విజయం స్ఫూర్తితో ఇంకా మరిన్ని మంచి పుస్తకాలు రచిస్తా. నేను రాసిన ప్రతి మాట ప్రజల మనసులను, ఆత్మలను తాకగలిగినందుకు చాలా సంతోషంగా ఉంది'' అని అన్నారు. నా పాఠకుల నుంచి రోజూ ఎన్నో మెసేజ్‌లు, మెయిల్స్ వస్తున్నాయి.

ఇది కేవలం ఒక కథ పుస్తకం కాదు. మా జీవితంలో విడదీయరాని భాగమైందని వాళ్లు కోడ్ చేస్తున్నది చదువుతుంటే ఎంతో ఆనందంగా ఉంటుంది. ఈ పుస్తకం చదివి ఒక్కరు తమ జీవితాన్ని మార్చుకొన్నా నేను విజయం సాధించినట్టే అని ఆమె అన్నారు.


నాజీవితంలో అన్నివిధాలా నమ్మకాన్ని కోల్పోయాను. ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. ఆ సమయంలోనే ఈ పుస్తకం చదివాను. బతకడానికి ఒక కారణాన్ని నాకు నిర్దేశించింది ఈ పుస్తకం. నా కలలను సాకారం చేసుకోవడానికి కావలసిన ఆత్మ విశ్వాసాన్ని కలిగించింది అని పదిహేడేళ్ల కుర్రాడు నాకు మెయిల్ పెట్టాడు అని చెప్పారు. ఇంతకన్నా గొప్ప విజయం ఏముంటుంది. నాజీవితంలో ఇది మరపురాని సంఘటన'' అని చెప్పారు.

స్వీయముద్రణకు కారణమేమిటంటే...

నారచన ఎలాగున్నా నేనే ముద్రించాలని ముందుగానే నిర్ణయం తీసుకొన్నాను. సాంప్రదాయపద్ధతుల ప్రకారం ఈ పుస్తకం ముద్రణకు వెళ్లి ఉంటే ఇంకా కొన్ని నెలలు ఆగిఉండాల్సి వచ్చేది. నేను అలా ఉండకూడదనుకొన్నాను. నేను రాసింది మంచి కథ అని నాకు నమ్మకం ఉంది. అది ప్రపంచానికి చూపించాలనుకున్నాను. అదే నమ్మకంతో ముద్రణ చేయించాను. నాకథలోని బలం, సోషల్‌మీడియా, ఇంటర్నెట్ వీటన్నిటి మీద నాకు నమ్మకం ఉంది. వాటితోనే నేను ముందుకు కదిలానని ఎంతో ఆత్మ విశ్వాసంతో అంటున్నారు ఆమె.

పుస్తకంలోని పరిస్థితులు, క్యారెక్టర్ల గురించి...

నా మొదటి పుస్తకమైన 'ఎవ్రీవన్ హాజ్ ఎ స్టోరీ' పుస్తకం స్నేహితులు, కలలు, జీవితంలో ఉండే ప్రేమ, రోమాన్స్ వంటి విషయాల అనుసంధానంతో రచించబడిన స్ఫూర్తిదాయకమైన స్టోరీ. ఇందులో కథ మీరాది. ఆమె రచయిత. ఆమె ఎప్పుడూ మిలియన్ జీవితాలు తన రచనలతో స్పందించాలని కోరుకుంటూ అటువంటి కథకోసం వెతుకుతూ ఉంటుంది. వివాన్ ఒక బ్యాంక్‌లో అసిస్టెంట్ బ్రాంచ్



మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ప్రపంచమంతటా విహరించాలన్నదే అతని కల. కబీర్ ఒక కేఫ్ మేనేజర్. అక్కడంతా ఆయన సొంతంగా చూసుకుంటున్నాడు. నిషా ఆ కేఫ్‌కి వచ్చే కస్టమర్. ఆమె ఎప్పుడూ నిరాశగా ఉంటుంది. ఆమె తన రహస్యాలన్నీ గుప్తంగా ఉంచుతుంది. ప్రతి ఒక్కరికి సొంత కథ ఉంటుందనేదే ఈ పుస్తకంలోని అల్లుకున్న పాత్రల మధ్య సారాంశం. వివాన్, మీరాల మధ్య స్నేహం చిగురించి, తర్వాత ప్రేమగా మారి వారి జీవితాల్లో ఆనందం ఎలా నిండుతుందో తెలియజేసేదే ఈ కథ సారాంశం.

నా రెండవ పుస్తకం 'దిస్ ఈజ్ నాట్ యువర్ స్టోరీ'. ఇది ధైర్యానికి, నమ్మకానికి, స్వీయ ఆవిష్కరణకి సంబంధించినది. ఇది శౌర్య కథ. సిఏ చదివిన విద్యార్థి తన కలలను ఏవిధంగా నెరవేర్చుకుంటాడన్నదే సారాంశం. మిరయ కథ కూడా ఉంది. ఆమె ఒక ఇంటీరియర్ డిజైనర్ ఆమె అనుభవ్ అనే వ్యక్తిని ప్రేమిస్తుంది. అతను స్వయం ఉపాధిమార్గాలతో ఇతరుల జీవితాలకు వెలుగును ప్రసాదిస్తుంటాడు. ఈ పుస్తకాన్ని చదివితే ప్రతి ఒక్కరూ తమ జీవితంలో జరిగిన స్వంత కథలను తప్పకుండా రాసుకునే ప్రయత్నం చేస్తారని ఆమె అన్నారు.

అద్భుతమైన రచనాశైలి...

నేను పుస్తకాన్ని ప్రారంభించే ముందు నా ఆత్మను సిద్ధపరచుకుంటాను. నేనేదైతే మెసేజ్ చెప్పాలనుకుంటున్నానో దాన్నే మనసులో తలచుకుంటూ ఉంటాను. ఒక పుస్తకం తయారుకావాలంటే నాలుగైదు నెలల పడుతుంది. రాయడం అయ్యాక దాన్ని ఎడిటింగ్ చేయడానికి ఒక నెల పడుతుంది. నా చుట్టుపక్కల ఉన్న వ్యక్తులను పరిశీలించటం, వారి అనుభవాలను తెలుసుకోవటం ద్వారా నా కథలకు కావలసిన సమాచారాన్ని వెతికి పట్టుకుంటాను. ప్రతి క్యారెక్టర్ కూడా మన నిత్యజీవితంలో మనకు తారసపడే వ్యక్తుల కథలే. కథలు రాసేటప్పుడు కష్టమైనది ఏమిటంటే ప్రతిరోజూ ఉదయాన్నే లేచి ఆ కథను రాయడానికి కావలసిన ఆత్మవిశ్వాసాన్ని నింపుకోవడం అని ఆమె అంటున్నారు.

కాల్పనిక సాహిత్యానికే ప్రోత్సాహం లభిస్తోందా?

బిలియన్ జనం ఉన్న భారతదేశంలో మిలియన్ కాపీలు అమ్మకాలు జరపటమంటే మామూలు విషయం కాదు. భారతదేశంలో యువత ఎక్కువగా సాహిత్యం లేదా కాల్పనిక సాహిత్యాన్నే ఇష్టపడుతున్నారు. ఇప్పుడు సోషల్‌మీడియాలో ఇంటర్నెట్‌లో ఎన్నో పుస్తకాలు ఆన్‌లైన్‌లో దొరుకుతున్నవి. ఎక్కడికీ వెళ్లకుండా కళ్లముందే కావలసిన పుస్తకం దొరుకుతుంటే చదవకుండా ఎలా ఉండగలుగుతారు. ఈవిధంగా పాఠకులను పెంచాలన్నదే భారతదేశంలో జరుగుతున్న ప్రయత్నం. కాల్పనిక సాహిత్యం ఎక్కువ పాఠకులను ఆసక్తిగా పుస్తకం వైపు లాగడానికి ఉపయోగపడుతుంది. కొంతమంది పాఠకులు సమయానుకూలంగా ఉన్నవి చదువుతారు. కొంతమంది నెమ్మదినెమ్మదిగా చదువుతారు.

పుస్తకాల అమ్మకంలో మార్కెట్ పాత్ర...

డిజిటల్ మార్కెటింగ్ నా పుస్తకాల అమ్మకంలో కీలకపాత్ర వహించింది. నా పుస్తకం ముద్రణ అయిపోయిన తరువాత మంచి ఆసక్తికరమైన పోస్టింగ్‌తో సోషల్‌మీడియాలో పెట్టాను. అది వైరల్‌గా జనంలోకి ప్రవహించింది. ప్రజలు నా పుస్తకంలో ప్రతి లైన్‌ని చదవడానికి ఉత్సాహాన్ని చూపడం నాకుచాలా ఆనందాన్ని కలిగించింది. కొన్ని ఫేస్‌బుక్ యాడ్స్ కూడా తయారుచేసి పెట్టాను. అవి కూడా చాలా అద్భుతాలను సృష్టించాయి. నా పుస్తకాలు అమెజాన్, యాష్‌వన్ వెబ్‌సైట్లలో బాగా అమ్ముడుపోయాయి.

సందేశమేమిటంటే...

ఇప్పుడు వస్తున్న రచనల్లో ప్రతి ఒక్కరు తమ ఇగోలను సంతృప్తిపరిచే విధంగా రాసుకుంటున్నారు. వాళ్లు తమ పుస్తకాలలో ఇతరులను నిందించకుండా రాయగలిగితే అది ఎంతో విజయం అవుతుందని అన్నారు.

వయోలిన్‌పై 'కృష్ణ' మాయ!

కర్నాటక సంగీతమంటే ఆమెకు ప్రాణం. కేవలం తాను నేర్చుకోవడమే కాకుండా ఆ సంగీతం గురించి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి, దానిని నేర్చుకునేలా చేయాలనే తపన ఆమెలో చిన్నవయసులోనే మొదలైంది. ఆ తపనతోనే ఆమె నిరంతరం దానికోసం శ్రమిస్తూనే ఉన్నారు. ఆమె మరెవరో కాదు అపూర్వ కృష్ణ.

అపూర్వ కృష్ణ వయోలిన్ వాద్యకారిణి. వయస్సు 21సంవత్సరాలు. ఆమె సంగీత కళాకారిణుల కుటుంబానికి చెందినవారు. ప్రముఖ సంగీతకారుడు రాజగోపాలయ్యర్, మృదంగకారుడు ఆర్. కృష్ణమూర్తి ఆమె అమ్మమ్మగారికి చెందినవారు. గాత్ర సంగీత విద్వాంసురాలు శకుంతలా మూర్తి ఆమె అమ్మమ్మ. తల్లిదండ్రులు మురళీకృష్ణ ఆరతి మూర్తి. వీరందరూ ఆమెలోని కళను ప్రోత్సహిస్తున్నవారే. ఆమెకు ఎక్కువగా ఆసక్తి ఉన్న సంగీతం కర్నాటక సంగీతమే. ఆరు సంవత్సరాల వయసులోనే ఆమె కాలిఫోర్నియాలో ఉంటూ వయోలిన్ నేర్చుకోవడం మొదలుపెట్టారు. అక్కడ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వయోలిన్ వాద్యకారుడు లాల్గుడి శ్రీమతి బ్రహ్మానందం, ఆమె కుమార్తె అనూరాధ శ్రీధర్ దగ్గర నేర్చుకున్నారు. రెండు సంవత్సరాల క్రితమే ఆమె థిల్లానాలను వయోలిన్‌మీద శృతిచేయగలుగుతున్నారు.

ఆమె తన లక్ష్యసాధనలో భాగంగానే విదేశాల్లో జరిగే టరీసియో ట్రస్ట్ యంగ్ ఆర్టిస్ట్‌గ్రాంట్స్- 2017లో పాల్గొన్నారు. ఈ పోటీలో ఆమె 'బహుదారి' అనే రాగాన్ని పెర్క్యూసిన్ వాద్యకారులైన వినోద్ శ్యామ్, సునాద్ అనూర్‌లతో వాయించగలిగారు. వాళ్లతో పాటు ఆమె వాయించిన సంగీతానికి అందరూ ఆశ్చర్యచకితులైనారు. ఆ సంగీతానికి మెచ్చుకుని ఆ పోటీలో టాప్5లో ఆమెకు 3వస్థానం ఇచ్చారు. బహుమతి కింద 5000డాలర్లు మనీని ఆమెకు అందజేశారు.

కర్నాటక సంగీతాన్ని నలుదిశలా వ్యాప్తి చేయడానికి, అందరిలో దీనిపట్ల అవగాహన కలిగించడానికి కావలసిన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ఆమెకు డబ్బులు అవసరమై ఉందని, దీనికోసమే ఆమె ఈ పోటీలోకి వస్తున్నానని, ఈ గ్రాంట్‌కోసం దరఖాస్తు చేసినప్పుడు, ఆర్గనైజర్స్‌ని కలిసి ఈ పోటీలో పాల్గొనడానికి గల కారణమేమిటో ఆమె వాళ్లకు తెలియజేశారు. ఆమె ఇప్పటికే కర్నాటక సంగీతంలోని ప్రముఖ కూటమిలో ముఖ్యులైన పేరున్న సంగీతకారులైన అరుణా సాయిరామ్, చిత్రవీణ ఎన్.రవికిరణ్‌ల జాబితాలో చేరారు. ఈ సంవత్సరం చెన్నైలో జరిగిన మార్గాజి మ్యూజికల్ ఫెస్టివల్‌లో ఆమె పాల్గొని తన ప్రతిభను చాటారు. అపూర్వ నివాసం బెంగళూరు. ఆమె శంకర్ మహదేవన్‌తో కలిసి బెంగళూరులో గణేష్ ఉత్సవ్‌లో జరిగిన సంగీత కచేరీలో పాడారు. ఆయన 'సపోన్సే భరే నైనా' అనే పాటను పాడుతుంటే ఆమె దానికి తాళం అందించారు. చెప్పుకోదగ్గ విషయమేమిటంటే ఆయన మొదలుపెట్టిన సింధుభైరవి రాగం క్రమేణా ప్రాంతీయ పాటలోకి మారిపోవడం చాలా ఆశ్చర్యమనిపించింది అని ఆమె అన్నారు. ఆమె బెర్కలీ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ నుండి స్కాలర్‌షిప్‌ను కూడా పొందారు. అక్కడ ఆమెకు బల్గేరియన్ సంగీతం, రాక్, ఫంక్ ఫ్యూజన్లను కూడా పాడే అలవాటుంది.

ఆమె వీడియోలా తయారుచేసిన భారతదేశరాగం మొదటి థిల్లానా కంపోజిషన్‌తో రంజనీ రాగంలో చేశారు. ఈ రాగంతో ప్రపంచంలో ఉన్న కర్నాటక సంగీత ప్రేమికులైన ముప్పయి వేల మంది నుండి ఆమె ప్రశంసలు పొందారు. ఈమధ్యనే ఆమె మొబైల్ యాప్‌లో 'త్వాంగ్' అనే పేరుతో కొత్తగా కనిపెట్టిన వివిధ థిల్లానాలను విడుదల చేశారు. ఆమె కార్యక్రమంలో భాగంగా అపూర్వ, ఆమె టీమ్ సభ్యులు మొదటి సంగీత అవగాహన సదస్సును బదరికాశ్రమంలో మాదేహళ్లి గ్రామం తుమ్‌కూర్ జిల్లాలో వెయ్యి మంది పిల్లలకు తెలియజేశారు. ఇలాంటి ప్రయత్నాలు చేస్తుంటే ప్రతి ఒక్కరికి కర్నాటక సంగీతం మీద ఆసక్తి కలుగుతుందని, మా తరువాత కార్యక్రమం కోయంబత్తూర్‌లో అమేజ్ ఫౌండేషన్‌లో జరపబోతున్నామని ఆమె తెలిపారు.

అవార్డు



వెబ్‌డిజైనింగ్‌లో రజిత రికార్డు

ఇంటర్నెట్ లో కొత్తగా వెబ్ సైట్ డెవలప్ చేయాలంటే దానిమీద బాగా వర్క్ చేయాల్సి ఉంటుంది. దానికోసం చాలా కష్టపడాలి. ఎన్నో డిజైన్లు చేయాలి. సాఫ్ట్‌వేర్ కోడింగ్ రాయాలి. అందుకు చాలా రోజుల సమయమే పడుతుంది. అయితే వెబ్ డిజైనింగ్ చేసే అందరి దృష్టిలో ఈ విషయం కరెక్టే కావచ్చు. కానీ, ఇలాంటి వెబ్ సైట్ ను డిజైన్ చేసేందుకు ఆమెకు చాలా తక్కువ సమయమే పట్టింది. చేయాలనే తపన, చేయగల సామర్థ్యముంటే ఏపనినైనా అనుకున్న సమయానికంటే ముందుగానే చేయవచ్చునని నిరూపించారు రజిత. ఆమె 40రోజుల్లో 101 వెబ్ సైట్లను డిజైన్ చేసింది. అదెలాగో తెలుసుకుందాం.

ప్రతిభ

ఆమె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలోని నరసరావుపేటలోని పెట్లూరివారి పాలెంకి చెందినది. ఆమెది సామాన్య మధ్యతరగతి కుటుంబం. తండ్రి రాఘవయ్యరైతు. అక్క, కవల సోదరి తమ్ముడు ఉన్నారు. అందరూ ఉన్నత చదువులు చదువుకుంటున్నారు. ఆమె నర్సరావుపేట ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ఆమె కాలేజీలో స్టార్టప్ విభాగం ఏర్పాటు చేశారు. దీనిలో రజిత కూడా పాల్గొంది. కేవలం దాని గురించి తెలుసుకోవాలని నేర్చుకుంటున్న ఆమెలో ఈ రంగంలో ఏదో ఒకటి సాధించాలనే పట్టుదల మొదలైంది. నెమ్మదిగా వెబ్ డిజైనింగ్ కోర్సులో ఎక్కువ ఆసక్తి చూపుతూ దానిలోని మెలకువలను తక్కువ కాలంలోనే సంపాదించింది. ఈకోర్సు అయిపోయిన తరువాత ఆమె సొంతంగా ఆల్‌టెక్ ట్రెండ్ పేరుతో తానే సీఈవోగా ఒకస్టార్టప్ కంపెనీ ఏర్పాటు చేసింది. అందులో తన కాలేజీ విద్యార్థులు 12మందిని ఉద్యోగులుగా నియమించింది. ఆమె ప్రతిభ, శక్తిసామర్థ్యాలను తెలుసుకున్న కంపెనీల నుంచి ఇప్పుడు ఆమెకు వెబ్ డిజైనింగ్ ఆర్డర్లు చాలానే వస్తున్నాయి. త్వరలో తన కంపెనీ సేవలను హైదరాబాద్‌లో విస్తరించనున్నానని చెప్పింది. గూగుల్ వంటి పలు ప్రముఖుల కంపెనీల నుండి కూడా రజితకు కావల్సిన సపోర్ట్ అందుతుంది. ఈక్రమంలో ఆమె కేవలం వెబ్‌డిజైనింగ్ మాత్రమే కాకుండా, యాప్ డెవలపింగ్, ఎస్ఈవో వంటి సేవలను సైతం, తన కంపెనీ ద్వారా అందిస్తోంది. నలభైరోజుల్లో 101 వెబ్‌సైట్లను రూపొందించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది.

ఆమె ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం, కాలేజీ యాజమాన్యం ప్రశంసలను, రివార్డులను ఆమెకు అందించాయి. మారుమూల గ్రామీణ వాసులకు ఉపయోగపడేవిధంగా, సులువుగా వారికి అర్థమయ్యే రీతిలో వెబ్‌సైట్లను తయారు చేయాలన్నదే ఆమె ఆశయమని రజిత చెబుతుంది. ఆమె ఆశయం నెరవేరాలని మనసారా కోరుకుందాం.

